
కోపకంచి

(చరిత్ర)



స్వాతంత్ర్య విజయ ప్రతీకము

920.91
VEN

పంచి వెంకటేశ్వరరావు

ఎం

ల జగత్కల్యాణ సంధాయకుడు, పరమ మహేశ్వరుడు

కొనకంచిగ్రామ వాసుల సదా బ్రోచుచున్న

శ్రీ రామనరేంద్రస్వామివారికి

భక్తిపూర్వకముగ సమర్పించబడినది.

— గ్రంథకర్త

AOUA103B 109

కోవకంచి

(చరిత్ర)

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
10,060

రచయిత:

కొనకంచి వెంకటేశ్వరరావు

పర్వస్వామ్యములు :

రచయితపి.

1974

తొలి ముద్రణ :

ఆనంద

మార్చి.



T
920.91
NEN

వెల : రు 6-00

ప్రాప్తిస్థానము :

కొనకంచి వెంకటేశ్వరరావు.

కొనకంచి - P, O.

కృష్ణా జిల్లా.


6

ముద్రణ :

విశ్వశ్రీ ఆర్ట్ ప్రెస్,

నరసరావుపేట;

గుంటూరు జిల్లా.



గ్రంథ రచయిత :

శ్రీ కొనకంచి వెంకటేశ్వరరావు



విషయసూచిక

పరిచయము	
ఉపోద్ఘాతము	
అభిప్రాయములు	
గ్రామము – ఉనికి :–	1
[భౌగోళికస్థితి]	
ఎల్లలు – విస్తీర్ణము – జనాభా – శివారు	2
గ్రామనామము	3
చారిత్రక ప్రాముఖ్యత :–	5
హనుమదాలయములోని శాసనము	10
ఆలయములు :–	19
హనుమదాలయము	19
శివాలయము	24
శ్రీరామభజనమందిరము	27
శ్రీరామాలయము	29
సమర్పణ వివరములు – సమర్పించినవారలు	31
గ్రామదేవతలు	34
ఈశ్వరమ్మస్తంభము	35
అలేకస్వామిమఠము	36
బొద్రాయి	37
బొడ్డురాయి – పునఃప్రతిష్ఠామహోత్సవము	41
తోటలు :–	43
బావులు :–	46
శ్రీరాములు పంటచెఱువు	51

రెండవ భాగము

గ్రంథాలయోద్యమము :— 52
గ్రంథాలయస్థాపన 53
సమ్మేళనము 55
పురాణపఠనము 55
రిజిష్టరీ 56
శ్రీయుత దేశోద్ధారకుని ఆధిపత్యము 56
ప్రముఖుల సందర్శనము 57
అనుబంధ ప్రతిష్టాపనలు 57
చర్చాసంఘము 58
సుజ్ఞానప్రద 59
రాత్రిపాఠశాల 60
ప్రజాసేవకసంఘము 61
తాలూకా ప్రథమగ్రంథాలయ మహాసభ 61
ఇతరవివరములు 62

మూడవ భాగము

జాతీయోద్యమము :— 69
హరిజనసేవ 77
బాపూజీ ఉత్తరము 78
1941 — శిక్షలు 84
1942 అగస్టు సంఘటనలు 88
డిటెన్షను చేయబడినవారు 88
1942 కాంగ్రెసు భవననిర్మాణము 91
జవహర్‌లాల్ సందేశము 92
కాకుమాను విశ్వనాథం మెమోరియల్ హాల్ 102
ప్రస్తుత గ్రామకాంగ్రెసు పాలకవర్గము 103
ఆంధ్రకేసరీ భవనట్రస్టు కమిటీ 103

నాల్గవ భాగము

వివిధ సంస్థలు :—	104
గ్రామపంచాయతీ	104
సౌకర్యములు	104
గృహపరిశ్రమలు	105
సకలార్థ సహకారపరపతిసంఘము	106
సహకార పరపతిసంఘము ప్రస్తుత పాలకవర్గము	110
దేవాలయకమిటీ	110
ఫీల్డులేబరు కో - ఆపరేటీవ్ సొసైటీ	113
పంచాయతీకోర్టు	115
సమితి ప్రాథమికపాఠశాల	116
శ్రీ నలబోతు రామనాధం - జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలచరిత్ర	118
భవన నిర్మాణము	118
విరాళములు	119
ఇతర సదుపాయములు	120
కృతజ్ఞత	121
హైస్కూలుకమిటీ	122
భవననిర్మాణ నిర్వాహకులు	123
టిఫిన్ షెడ్డు	123
దక్షిణ పార్శ్వపు షెడ్డు	123
రక్షిత సీటిసరఫరాపథకము	124
జాతీయజండా స్థూపము	124
కళావేదిక	124
కళావేదిక - స్టేజీ	124
కాంపౌండు - గేటు - విగ్రహములు	125
పాఠశాల గంట	125
విద్యుచ్ఛక్తి సదుపాయము	125

సరస్వతీ విగ్రహము – బహూకరణ 125
ప్రకాశం – జలాశయము 125
వారిక బహుమానములు 125
జాతీయ నాయకుల చిత్రపటముల ఆర్టుగ్యాలరీ 127
ఉన్నత పాఠశాల సాధించిన ఘనవిజయములు 128
శ్రీ అనుముల రామగోవిందశర్మ మెమోరియల్ లోకల్
ఫండు ఆసుపత్రి & మాతా శిశు పోషణాలయము 128
కుటుంబ నియంత్రణ సంక్షేమ ఉపకేంద్రము 131
పోస్టాఫీసు 131
చర్చి 133
పీర్ల చావిడి 134
కొనకంచి చేనేత సహకార సంఘము 136
కొనకంచి లేబరు – కాంట్రాక్టు – కో–ఆపరేటివ్ సొసైటీ 137

ఐదవ భాగము

శ్రీ కాకుమాను విశ్వనాథం – పాల సహకార సంఘము 138
శ్రీ రామగోవిందశర్మ మెమోరియల్ హరిజన బాలుర హాస్టల్ 139
శ్రీ నెల్లూరు ఆదివాసి బి. సి. బీదవిద్యార్థుల హాస్టల్ 140
శ్రీమతి సదాలక్ష్మి ఆదివాసి బి. సి. బీదబాలికల హాస్టలు 140
శ్రీ కాకాని వెంకటరత్నం హరిజన ఎలిమెంటరీ స్కూలు 140
ఇతర సదుపాయములు 140
కచేరీ సావిడి 140
విద్యుచ్ఛక్తి 141
వైద్య సౌకర్యము 142
రైలు సమీపము 142
బృందావన భజన సమాజము 143
మహిళా మండలి 143
గ్రామాధికారులు 145

మునసబుగిరి 145
కరణీకము 146
మణేదారు 147
మంగళు 147
మహమ్మదీయులు 148
మాదుగులు 149
మాలలు 151

ఆరవభాగము

సాంస్కృతిక కార్యకలాపములు :— 153
సాహిత్యసేవ 153
నాటకప్రదర్శనములు 154
జాతీయ ఆరోగ్యశిబువారమహోత్సవము – 1935 156
సన్మానోత్సవములు 157
సంస్మరణ దినోత్సవము 158
గురుపూజ 158
ధర్మప్రతిష్ఠాపనలు – జాతీయనాయకుల విగ్రహములు :— 159
గాంధీజీ 159
సుభాస్‌చంద్రబోస్ 159
ఆచార్యరంగా 160
ప్రకాశంపంతులు 160
గాంధీజీ (హరిజనపల్లె) 160
ఈశ్వరమ్మ స్తంభము (హరిజనపల్లె) 161
గాంధీమైదానవేదిక 161
చలివేంద్రబావి 161
గాంధీజీ విశ్రాంతిమందిరము 162
సంఘ సంస్కరణోద్యమము 162
సాంఘిక ఆర్థిక రాజకీయపరిస్థితులు 165

ఏ డ వ భా గ ము

ప్ర ము ఖ వ్య క్తు లు :— 169

WHO'S WHO

కాకుమాను పిచ్చయ్యచౌదరిగారు 169
కొనకంచి చక్రధరరావుగారు 171
చిఱ్ఱావూరు వీరభద్రాచార్యులుగారు 173
కొఱ్ఱికంచి పురుషోత్తమరాపుగారు 174
నకిరికంటి వెంకయ్యగారు 176
అనుముల రామగోవిందశర్మగారు 177
నలబోతు రామనాధంగారు (పాఠశాల వ్యవస్థాపకుడు) 179
జంపాని లచ్చయ్యగారు 181
కాకుమాను విశ్వనాధంగారు 182
జుట్టిక పీటరుగారు 183
నెల్లెం వెంకటనరసయ్యగారు 184
కనగాల మూర్తెయ్యగారు 184
నకరికంటి విశ్వనాధంగారు 185
అనుబంధము 187

—:•:—

పరిచయవాక్యము

నేడు చారిత్రక పరిశోధనకు ఎంతో ప్రాముఖ్యతవచ్చినది. చరిత్రను పరిశోధించుటకై ఎన్నెన్నో ప్రయత్నాలు సాగుచున్నవి. ప్రతి యుగపు చరిత్రకూడ అప్పటి అవశేషాలనుబట్టి సాధింపబడుచున్నది. అట్టిచో, ఇటీవలి చరిత్రను పరిశోధించి ప్రకటింపవలసిన అవసరమెంతేని కలదుకదా! అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు కొన్ని వైజ్ఞానిక సంస్థలు, ప్రజ్ఞావంతులగు కొందరువ్యక్తులు నిరంతరము కృషిచేయుచూ కాలగర్భమున కలిసిపోయిన పెక్కు చరిత్రాంశములను వెలికితీసి ప్రకటించుటకు తీవ్రమైన ప్రయత్నములు చేయుచున్నారు. ఆ నిరవధిక ప్రయత్నములో ఒక భాగమే ఈ గ్రంథరచయిత చేసినకృషి.

దేశచరిత్రలో గ్రామచరిత్రలు ముఖ్యాంగములు కాగలవు. కాని గ్రామచరిత్రలుగురించి పరిశోధిస్తున్నవారు బహుఅరుదు. గ్రామ చరిత్రలులేనిదే దేశచరిత్ర సమగ్రముకానేరదు. అందుకేకాబోలు శ్రీ కొనకంచి వెంకటేశ్వరరావుగారు ఎంతో శ్రద్ధతీసికొని దాదాపు మూడుసంవత్సరాలు పరిశోధనజరిపి తన స్వగ్రామమగు కొనకంచి చరిత్రను కూలంకషముగతరచి గ్రంథస్థముచేసియున్నారు.

ప్రతి గ్రామానికి ఒక చరిత్రఉన్నది. అట్లే కొనకంచి గ్రామానికి చరిత్రకలదు. ఇదియొక ప్రాచీన గ్రామము. దీనికి ప్రాచీనచరిత్ర ఎంతగలదో, ఆధునికచరిత్రకూడ అంతకలదు. ఇటీవల చరిత్ర చాలమందికి తెలియును. కాని ప్రాచీనచరిత్రకు ఆధారాలుతక్కువ. అందుకే ఇందుకు నిరంతరపరిశోధన అవసరమైనది. ఈ విషయంలో శ్రీ వెంకటేశ్వరరావుగారు తీసికొనినశ్రమ, చేసినకృషి అత్యంతప్రశంసనీయమైనది.

నా స్వగ్రామముకూడ కొనకంచియే. ఆందువలన కొనకంచిచరిత్ర ప్రకటింపబడునని తెలిసినపుడు నా సంతోషమునకు మేరలేదు. ప్రతి

గ్రామానికి ఒకపేరున్నది. ఆపేరెందుకువచ్చినదో చెప్పుటకష్టము. కొన్ని గ్రామాలపేర్లకు అర్థములేదేమో! కంచి సామ్రాజ్యము ఈ గ్రామము వరకు విస్తరింపబడుటవలన ఆ సామ్రాజ్యమునకు ఇది కొన (చివర) గ్రామముకనుక దీనికి 'కొనకంచి' యని పేరొచ్చినదని గ్రంథకర్త రాయుట సహేతుకముగనేయున్నది. ఏమైనను దక్షిణ భారతములో సుప్రసిద్ధ క్షేత్రరాజమగు 'కంచి' పేరు ఈ గ్రామమునకుండుట ఆ గ్రామ ప్రాశస్త్యమును, ప్రాముఖ్యతను తెలుపుటయేగాక స్థలమహాత్మ్యమును చాటుచున్నది. ఈ గ్రామమునకు 1200 సంవత్సరములపై బడిన చరిత్రకలదని ఈ గ్రంథకర్త బుజువుచేసియున్నారు. ఇది చాలకష్టమైన పని. ఇదానిని సాధించినందుకు నా మిత్రుని అభినందిస్తున్నాను. ఈ గ్రామములోగల పురాతనాలయములు ఈ పరిశోధనను బలపరుస్తున్నవి.

'కొనకంచి'కి గల గత అర్ధశతాబ్ది చరిత్ర చాలభాగము నాకుమ తెలియును. నేటి ఆ గ్రామాభివృద్ధి పరిణామములో నాకును అత్యల్పమగు పాత్రగలదు. కాని ఉద్యోగినానేను ఎక్కువకాలం గ్రామాంతరములం దుండు టచే గ్రామపరిస్థితిని తరచుతెలిసికొనుచు సంతసించుటతోడనేత్పత్తిపడితిని.

ఈ గ్రంథకర్తయగు శ్రీ కొనకంచి వెంకటేశ్వరరావుగారు నాకు ఆబాల్యమిత్రుడు. చిన్నతనము నుండియు వీరికి విజ్ఞాన సముపార్జనయం దాసక్తి మెండు. అదృష్టవశాత్తు ఆయన ఉపాధ్యాయుడుగనే జీవితరంగము నందు ప్రవేశించి ఉపాధ్యాయుడుగనే ఉద్యోగవిరమణచేసియుండెను. అం దెక్కువకాలము కొనకంచిలో నేపనిచేసెను. ఆదర్శోపాధ్యాయుడుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొనెను. అసంఖ్యాకులగు వారి శిష్యబృందం ఆయ నకు గావించిన గురుపూజా మహోత్సవము తిలకించు భాగ్యము నాకు కలిగి నది. కొనకంచిలో హైస్కూలు స్థాపనకేమి, దాని అభివృద్ధిని సాధించుట కేమి ఆయనచేసినకృషి గ్రామచరిత్రలో సువర్ణాక్షరములతోలిఖింపతగినది. కొనకంచిలో ప్రారంభింపబడిన ప్రతి సంస్థయొక్క స్థాపనకు, ఆభివృద్ధికి వారికి ప్రధానపాత్రకలదు. బాలభక్త గ్రంథాలయస్థాపకులలో ప్రథములు, రామచంద్ర బాలభక్తగ్రంథాలయ నిర్వాహణకర్తలలో ముఖ్యులు. ఒకపే

మిటి కొనకంచి గత అర్ధశతాబ్దపు చరిత్రతో వీరి జీవితము పెనవేసికొని యున్నది. కనుక కొనకంచి చరిత్ర వ్రాయుటకు వీరికంటె అర్హులెవరూ ఉండరు.అందుననే ఈ చరిత్ర వ్రాయుటకు వీరిని ఎక్కువ ప్రోత్సహించిన వారిలో నే నొకడను.

పంచాయతీ ఆఫీసరుగ గ్రామాలతో నాకు ఎక్కువ సంబంధమున్నది. కొన్ని గ్రామ చరిత్రలు వ్రాయుటకుకూడ ప్రోత్సహించితిని. కొన్ని పూర్తిగ వ్రాయబడినవి. కొన్ని అసంపూర్తిగ వదలబడినవి. ఈ గ్రామ చరిత్ర సాధ్యమైనంతవరకు సమగ్రముగ వ్రాయబడిన దని భావిస్తున్నాను. గ్రంథకర్త విద్యాధికుడు, మేధావి, బహు విజ్ఞాని. కొనకంచి వాతావరణము ఆయనను పూర్ణమైన మనీషిగా రూపొందించినది. సులభశైలిలో ఎంతటి కఠినమైన చరిత్రాంశమునైనను సూటిగ చెప్పుటలో ఆయనకు ఆయనే సాటి. రచన సరళముగ సాగినది. గ్రంథము చదువుట ప్రారంభించినయెడల ఆసాంతమువరకు చదివినగాని వదలిపెట్టుట జరుగదు.

ఈ గ్రంథము రచించి కొనకంచి చరిత్రలో ఒక ప్రముఖ స్థానమును శ్రీ వెంకటేశ్వరరావుగారు సంపాదించుకొనినారు. ఆయన జీవితము ధన్యమైనది, ధన్యతమైనదికూడ.

నరసరావుపేట,
ఆనంద
సంవత్సరాది.

చిట్టూరు నాగభూషణాచార్యులు,
ఎడిటర్ : "పంచాయతీరాజ్యం" పక్ష పత్రిక:
"విశ్వశిల్పి" మాస పత్రిక:
(Retired Block Development officer)

ఉపోద్ఘాతము

జవహర్‌లాల్ అభిప్రాయములో చరిత్రఅంటే కేవలము కొందరు రాజులు, రాణులు, యోధాగ్రేసరుల జీవితగాధమాత్రమేగాదు. ఒక దేశము లేక ప్రదేశముయొక్క జనులగురించి వారలెటులజీవించినది యేమిచేసినది, యెటుల ఆలోచించినది వారల కష్టసుఖములనుగురించి తెలుపునది. పూర్వులకెదురై నసమస్యలనువారలెటులపరిష్కారమొనర్చిరో తెలిసికొనిన అదేవిధముగ కష్టముల నెదుర్కొనవలసివచ్చినపుడు సుల భముగ పరిష్కారమార్గములు గోచరించును. గతమునుగూర్చి చదివినపుడు ప్రజలు పురోభివృద్ధి జెందుచున్నది, వెనుకకు తరలుచున్నది తెలియ నగును. గతించిన మహాపురుషుల జీవితములనుండి కొంత నేర్చుకొను టకు ప్రయత్నించవలెను. వా స్తవమైన మహాపురుషులకు, స్త్రీలకు సింహా సనములు, కిరీటములు, ఆభరణములు, బిరుదుల ప్రదర్శన మవసర ముండదు.

చరిత్రను నిరంతరము ప్రవహించుచున్న నదితో పోల్చవచ్చును. అప్పుడప్పుడు మార్గము మారవచ్చును. కొన్ని సమయములందు యొక మలపు హఠాత్తుగావించి, మరియొకమలపు ప్రారంభించవచ్చును. అవి ఆక స్మికముగ వచ్చునవికావు. ఒకదానిచ్ఛాయలో ఒకటి యమిడిపుండును. చరిత్ర మానవుని అంతులేని అభివృద్ధి అవకాశముల పెరుగుదలను బోధిం చును. నేటి జీవితమునకు పునాదులు వెనుకటితరమునకుజెందిన చరిత్రలో వెళ్లుపాతుకొని వుండినందున గతించినదానినిగురించి తెలిసికొనుటకు ప్రయత్నించవలెను. గత చరిత్ర నేటిచరిత్రలో కలిసిపోయి సుఖదుఃఖ ములతో ముడివడినప్పుడే చరిత్రకు వా స్తవికచేకూరును. ఇదిప్రస్తుతానికి సంబంధించిన గతానిని తెలుసుకొనుటకు ప్రయత్నమే. ఇందిరకు లేఖల ద్వారా తానుభావించినది ప్రపంచచరిత్రకు కారణమైనదని తెల్పినాడు జవ హర్ పండితుడు.

చరిత్ర పాతక్రొత్తల మేలుకలియికగురించి బోధించును. భారత దేశ పురోభివృద్ధికి గ్రామమేపునాది. సుస్థిర గ్రామపరిపాలన రామరాజ్యము

నకు దార్శనీయమును. గ్రామములు భారతదేశ నిజస్వరూపమునకు ప్రతి బింబములు గ్రామచరిత్ర, తాలూకా, జిల్లా, రాష్ట్రచరిత్రలోని భాగమై దేశచరిత్రకు పునాదియగును. కావున ఈ గ్రామ చరిత్రవ్రాయుట సమంజసమని భావించితిని. ప్రతి గ్రామమునకు చరిత్రగలదనుట నిర్వివాదాంశము. ఒక దేశ, సంస్కృతి, నాగరికతలు నిర్దేశించుటకు వెల్లడించుటకు గ్రామములే నిలయములు. గ్రామములందు కలతలులేక కలసికట్టుగ పరస్పర సహకారముతో ప్రజాజీవనము వెలసినపుడు 'దేశమంటే మన్ను గాదోయ్ దేశమంటే మనుష్యులోయ్' అను నానుడి సార్థకమగును. జీవన సదుపాయమునకి తరులపై యాధారపడక స్వచ్ఛందవృత్తులతో ఎవరికి వారు స్వావలంబనతో. ఉపాధికల్పన చేసికొనిననాడు గ్రామములు స్వయంపోషకముగ, పాడిపంటలతో స్వయంసమృద్ధిగ విరాజిల్లును. ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుచు ప్రజాశ్రేయస్సు పరిరక్షింపబడును.

హిందూమతమందలి సమతాభావము. క్రైస్తవమతమందలి ప్రేమ తత్వము, బౌద్ధమందలి జీవకారుణ్యము ఇస్లామునందున్న సోదరత్వము "సర్వేజనాః సుఖినోభవంతు" అనెడి వేదవాక్య సత్యమును నిరూపించును. అన్నిమతముల సారాంశమైన యీ సత్యమునుగ్రహించి గాంధీ మహాత్ముడు మానవకల్యాణమాకాంక్షించి వసుధైకరాజ్యము, మానవ శ్రేయస్సుకు శరణ్యమని చాటినాడు. అట్టి వ్యవస్థ నేటి పరిస్థితులనుబట్టి ప్రపంచమున నెలకొనుట అసంభవమని తలచినను, ఉన్నతమైన ఆదర్శములతో నీతి నిజాయితీలతో విశాలదృక్పథమవలంబించి మానవాభ్యుదయమునకు పాటుబడుట, సమాజాభివృద్ధికి తోడ్పడుట ప్రతిఒక్కరి కర్తవ్యమనిగుర్తించి వర్తించిననాడు విద్వేషములు, దురాక్రమణలు, దౌర్జన్య హింసాకాండలు నశించును. వాటిస్థానమున పరస్పర సదవగాహన, విశ్వాసము, ప్రేమ, సమతాభావము, సమకూరి మానవుడు దైవస్వరూపుడుగమారును. అప్పుడు తన నిజస్వరూపమునుగ్రహించి నిరాడంబరముగ నిత్యసంతుష్టితో, నిత్యసంతోషముతో, నిస్వార్థపరుడై నడచుకొని పరహితమునకు పాటుబడును. సమాజమునందు తానొకడనని;

సమాజశ్రేయస్సుపై తనశ్రేయస్సు ఆధారపడివున్నదని తెలిసికొని సమాజాభివృద్ధికై కృషిచేయును. ఈ సూత్రము వ్యక్తులకేగాక దేశములకు కూడ వర్తించుననుటలో అతిశయోక్తి కనుపించదు. అటువంటి పరిస్థితియే ఏర్పడినప్పుడు ఇందిరాగాంధీలక్షించిన సమతాసమాజస్థాపన సాధించుట సులభతరమగును. పరిపీడనము, లంచగొండితనము నిర్మూలింపబడును. ప్రజలు దేశపనరుల నభివృద్ధిజేసికొని జాతీయాదాయము పెంపొందించి సమానముగ అనుభవించుచు సర్వ స్వాతంత్ర్య సమానత్వములతో సుఖశాంతులతో మనుగడ సాగింతురు. మానవత్వ విలువలగ్రహించి మనుజులు మసలుకొనినానాడు మానవశ్రేయస్సు సిద్ధించును.

జాతి, మత, కుల ప్రాంతీయభాషా దురభిమానములనశించి ప్రజలందరు ఒక్కటియే యను భావసమ్మేళనము భావసమైక్యత సంభవించినపుడు చీకటులు స్వార్థులు స్వార్థచింతనలు రూపుమాసి అచ్చోటున ప్రజాస్వామిక ప్రజారాజ్యము చిరస్థాయిగ వర్ధిల్లును. దేశమందు శాంతిభద్రతలు నెలకొనుటయేగాక దేశసుస్థిరతచేకూరును. శత్రుభయములేకుండును. అట్టి సమయమున నవ్యభారతము మూడుపువ్వులు ఆరుకాయలుగ అభివృద్ధిగాంచి ఆదర్శప్రాయమైన పౌరులతో విరాజిల్లుచు, స్వాతంత్ర్య సమానత్వములుగలిగిన ప్రజాస్వామికరాజ్యము, స్వర్గసీమగ పేర్వడసి ప్రపంచమున ఉన్నతస్థాన మలంకరించును. అందుకే అట్టి శుభసమయమే తెంచుటకుగాను మనుషులప్రవృత్తియందు మార్పునకే జాతీయోద్యమమున ఉత్పన్నమైన ఉత్సాహశక్తుల సంఘటితపరచి భారతాభ్యుదయమను ఏకైక లక్ష్యసాధనకు ప్రయత్నించవలసివున్నది. జాతిలో నైతికస్థాయి పెంపువలకు భావవిప్లవమును తీసికొనివచ్చి నిరంతరము కృషిచేయవలసిన కర్తవ్యము యువకులపై హెచ్చుగానున్నది.

మనవి :— శాసనముల ఆధారముననుసరించి ఈ గ్రామము శివశతాబ్దమునుండి వున్నటుల తెలియుచున్నది. కాని అంతకు పూర్వము గూడ యీ గ్రామమున్నటుల ఊహించవచ్చును. అందులకు నిదర్శనముగ స్థానిక గ్రంథాలయమందుంచబడిన శిథిలమైనబుద్ధుని శిలావిగ్రహ

శిరస్సుభాగము. ఇది భావిత్రవ్యకమున బయటపడినదట. ఇయ్యది ప్రార్థనామందిరమున వుండినటువంటిదని భావించవచ్చును. దీనినిబట్టి యా ప్రాంతమున బౌద్ధమతవ్యాప్తిగాంచినముల విదితమగును. మరియు దాపులోవున్న జగ్గయ్యపేట బౌద్ధస్తూపశిధిలములు తార్కాణముగ జెప్పవచ్చును, ఈ విషయమును ఎక్కువగా పరిశోధించి ప్రాయుటకు శక్తి జాలక వదలివేసినాను. విజ్ఞులెవరేని యిందుకు పూనుకొని మరికొన్ని పురాతన చరిత్రాంశముల వెలికితీసెదరని ఆశించుచున్నాను. క్రీస్తు పూర్వము బుద్ధునికాలమునుండియు ఈ గ్రామము వుండివుండవచ్చును.

చరిత్ర పాఠముల గ్రహించి వెనుకటి తరము గ్రామ వాసులు గ్రామాభివృద్ధికై యెటుల ప్రయత్నించిరో తెలిసికొని నేటి యువజనులు గ్రామాభ్యుదయమునకు తదనుగుణముగ దేశాభ్యుదయమునకు నూతన విధానముల నవలంబించి, నిర్మాణ కార్యదక్షతల ప్రోదిజేసికొని, చరిత్ర చైతన్యస్రవంతికి అడ్డుకట్టలువేయక, ప్రజాసేవచేసి, ప్రజల మన్ననల చూరగొని, ప్రజాసేవాదురంధరులుగ వాసిగాంచి, ప్రజాసేవయే పరమాత్మ సేవగ భావించెదరని ఆశించుచున్నాను. అటుల వారిచే సాగించబడు నిర్మాణ కార్యక్రమమునకు యీ గ్రామ చరిత్రాంశములు యేమాత్రము తోడ్పడినను యీ నా కృషి సార్థకమైనదని భావించెదను.

ఈ గ్రంథ విషయసేకరణ కుపకరించిన శాసనముల రిపోర్టుల చరిత్ర గ్రంథముల పరిశీలన రెండు సంవత్సరముల కాలముపట్టినను, నా పరిశ్రమ ఫలితము యీ చిన్ని పుస్తకమున ప్రచురించగలిగినందులకు సంతృప్త హృదయుడ నైతిని. గాని ఇందు విషయ విరుద్ధము లేమైన వున్నచో అవి ప్రమాదవశమున సంభవించినవని తలచి ఔదార్య భావమున జూచెదరని విశ్వసించుచున్నాను. విషయములను నా శక్తి సామర్థ్యము లున్నంతవరకు సేకరించగలితి ననియు, క్రొత్తవాటిని చేర్చ వలసివుండినగాని, వున్నవాటిని మార్పుచేయవలసివుండినగాని వాటిని నా దృష్టికి తీసికొనివచ్చిన మలి ప్రచురణమున చేర్చెదనని సవినయముగ మనవిజేయుచున్నాను.

కృతజ్ఞత :— ఈ గ్రంథ ముద్రణకు వలయు ద్రవ్యమును హెచ్చుగా నొసంగి, పౌరులం దెవరేని దాతలుగ నుండవలసినధిగ కోరినపుడు మాతృశ్రీయందున్న భక్తి ప్రపత్తులతో నామె స్మారకార్థముగ 'గ్రామ చరిత్ర' శాశ్వత విషయముగ గుర్తించి తాను ముద్రణ దాతగ నుందునని ముందుకువచ్చి తన విచక్షణాశక్తిని, ఔదార్యమును ప్రకటించిన శ్రీ సాతులూరి రాఘవయ్యగారికిని, గ్రామాభిమానముతో విరివిగ విరాళముల నందజేసిన ఔదార్యవంతులైన పౌరులకును. విజ్ఞులకును, నాయందున్న వాత్సల్యమున అధిక శ్రమతీసికొని గ్రంథము ద్రణ గావించి ఈ గ్రంథమునకు పరిచయము వ్రాసిన 'పంచాయతీరాజ్యం', 'విశ్వశిల్పి' పత్రికా సంపాదకులైన శ్రీ చిట్టూరు నాగభూషణాచార్యులుగారికిని: సమాచార సేకరణకు తోడ్పడిన మిత్రులందరికిని, అత్యంత శ్రమకోర్చి గ్రంథము ముద్రప్రతిప్రాయుటలో తోడ్పడినమిత్రుడు, ప్రాథమిక పాఠశాలోపాధ్యాయుడు శ్రీ ఈటుకూరి రామమోహనరావుగారికిని నా హృదయపూర్వక కృతజ్ఞత తెలుపుకొనుచున్నాను. మరియు ఈ గ్రంథరచనకు ప్రోత్సాహకులై, నన్ను కార్యోన్ముఖునిగావించిన మిత్రులు సర్వశ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు, రేపాల బుచ్చిరామశేషయ్య, కోయ రంగనాయకులుగార్లకు, 'కపుతరం చరిత్ర' మార్గదర్శికముగ తోడ్పడినందులకు రచయిత శ్రీ తాళ్లూరి మంగపతిరావుగారికిని నా హార్దికాభివందనములు. ఈ గ్రంథము ముద్రప్రతిప్రాయుటలో తోడ్పడిన చిరంజీవులు రఫీ అహమ్మద్ క్విద్వాయ్, చిట్టూరి భాస్కరరావులకు, కొనకంచి వెంకటరాజలక్ష్మికి నా శుభాశీస్సులు.

— గ్రంథకర్త.

కేపకంచి

గ్రామము - ఉనికి

[భౌగోళిక స్థితి]

కృష్ణా మండలమున నందిగామ తాలూకాలోని పురాతన ప్రసిద్ధమైనది కొనకంచి గ్రామము. మచిలీపట్టణమునుండి హైదరాబాదు పోవు ట్రంకురోడ్డు 80 వ మైలురాయివద్ద నుండి ఒకటిన్నరమైళ్ళ దూరము దక్షిణముగనున్నది. ట్రంకురోడ్డునుండి వేదాద్రివరకు వేయబడిన మెటల్ రోడ్డు యీ గ్రామ మధ్యమునుండి పోవుచున్నది. కృష్ణానదీతీరమందుగల పవిత్ర నృసింహక్షేత్రము - వేదాద్రి యీ గ్రామమునకు ఆరుమైళ్ళదూరమునగలదు. గ్రామమునకు నైఋతిదిక్కునగల శ్రీరాములు పంటచెరువు ఇప్పటి కేదార క్షేత్రముల వర్షానుకూల పరిస్థితి ననుసరించి సస్యశ్యామల మొనర్చుచుండును. ఈగ్రామం భూమధ్యరేఖకు ఉత్తరంగా 16.60° అక్షాంశరేఖమీదను గ్రీన్‌విచ్‌కి తూర్పుగా 80.50° రేఖాంశము మీదను గలదు. రెండున్నరమైళ్ళదూరమున పశ్చిమమున చిట్టడవి, కొండలుగలవు. గ్రామము చెలుకల నాలుగు చింతతోపులు గలవు. గ్రామమధ్యమున భారతస్వాతంత్ర్య దినోత్సవ చిహ్నముగ నెలకొల్పబడివున్న ఏబదిఅడుగుల ఎత్తుగల జాతీయ స్థూపము ఈ గ్రామమునకు మకుటాయమానమై గ్రామపు టొన్నత్యాన్ని చాటుచున్నది. చుట్టుపట్టుగ్రామాదులకు వర్తక వాణిజ్యములకు కేంద్రస్థానమై ప్రభుత్వ బస్సు, రాకపోకల సౌకర్యము గలిగి విద్యుత్ దీపాలంకరణతో విరాజిల్లుచున్నది. కృష్ణాజిల్లాలో ఇది యొక ముఖ్యగ్రామము.

ఎల్లలు:– ఈగ్రామమునకు ప్రాగ్భాగమున నవాబుపేటగలదు. పేరునుబట్టి యిది కుతుబ్‌షాహీలకు, పూర్వ మీభాగము నేలిన రాజులగు మహమ్మదీయులచే నిర్మింపబడి యుండవచ్చును. షేరు మహమ్మదుపేట అనుగ్రామముకూడ నిట్టిదే. దక్షిణమున తక్కెళ్ళపాడు, బెల్లంకొండవారి పాలెం, నైఋతిమూలన బండిపాలెం పెదవరంగ్రామములు కలవు. పశ్చిమమున గుండబోయినపాలెం, పోచంపల్లిగ్రామములు వాయువ్య భాగమున గౌరవరం, ఉత్తరమున ముండ్లపాడు ఉన్నవి. ముండ్లపాడు నకు మునులపట్టు యను పూర్వనామము గలదనియును. అది యిప్పుడీ విధముగ నపభ్రంశమై పోయెననియును చెప్పుదురు.

విస్తీర్ణము:– పై ఎల్లల మధ్యస్థముగనుండు నీగ్రామ మొత్తం పరిమాణము ఎ 46–05ట్లు. గ్రామమునకుజెందిన పల్లము ఎ186–85ట్లు మెరక ఎ 3110–16 ట్లు పల్లపుభూమి చెరువు నిండినపుడు మాత్రమే సాగుచేయబడును. జన సౌకర్యమునకు వలయు దొంకలు, పుంతలుగల భూమి ఎ 361–99 ట్లు కలదు. పల్లం శిస్తు రు 2248–90 లు. మెరక శిస్తు రు 6773–90 లు (తరం శిస్తు పరికారము)

జనాభా:– 1971 సం॥న పురుషులు 1366, స్త్రీలు 1291. మొత్తం 2657 మంది. ఇందు సుమారు హిందువులు 2200. మహమ్మదీయులు 200. క్రిష్టియన్లు 250. ఇండ్లు 464. పశువులు 1805. అరకలు 176.

శివారు:– ఈగ్రామమున కనుబంధముగ బండిపాలెం అను శివారు గ్రామము గలదు. సాధారణముగ దూరముగ నుండెడి భూములు సాగు కందుబాటుగ నుండమిచే వానికి సన్నిహితముగ నుండు స్థానముల యందేర్పరుపబడిన ఈలాటి జనసమూహ స్థానములే శివారులు. అందు

3 . 20



గ్రంథముద్రణ దాత

శ్రీ సాతులూరి రాఘవయ్య గారు

ఆగస్టు విప్లవ సందర్భమున అరెస్టయిన స్వాతంత్ర్య సమరయోధుడు.

1967 లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ సభ్యుడు.

కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు.

హరిజన సేవా పరాయణుడు.

తనతల్లి కీ. శే. వెంకటనర్సమ్మగారి జ్ఞాపకార్థము యీగ్రంథముద్రణకు

రు. 500/- లు భూరి విరాళమిచ్చిన దాత.



కీ॥ శే॥ సాతులూరి వెంకటనరసమ్మగారు

[శ్రీ సాతులూరి రాఘవయ్యగారి మాతృశ్రీ]

జననం : 1892 మరణం : 20-6-1972

వలన ఈలాటిగ్రామములకు గ్రామోద్యోగులు ప్రత్యేకముగ నుండరు. ఈ శివారుగ్రామమునకు పశ్చిమమునన్ను గుండబోయినపాలెం నుండి కొన్ని పురుషాంతరముల క్రింద కొందరు వైతులేతెంచి ఈశివారుయం దావాస మేర్పరచుకొనిరి. అందుచే నిది కొనకంచి, గుండబోయినపాలెం గ్రామాదులకు శివారుగ్రామముగ పరిగణింపబడుచుండెడిది. ఈ శివారు గ్రామమునందలి ప్రాగ్భాగము దాదాపుమూడువంతులు కొనకంచికిందను పశ్చిమభాగము ఒకవంతు గుండబోయినపాలెం క్రిందను నుండెడిది. ఈ విధముగా నుండుటవలన గ్రామవాసులు అసౌకర్యము, అసంతృప్తినొంది ప్రత్యేక రెవిన్యూగ్రామముగ ఏర్పడుటకు ప్రయత్నించిరి. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారి కృషి ఫలితముగ 1957 జనవరినెలలో గవ ర్న మెంటువారిచే ప్రత్యేకగ్రామముగ ప్రకటింపబడినది.

గ్రామనామము:– ఈగ్రామమునకు "కొనకంచి"యను నామము ప్రస్తుతము వాడుకగానున్నను, శ్రీ హనుమాలయమునన్ను శాసనము నందు "కొండకంచి"అని వ్రాయబడియున్నది. "శాకాబ్దే గజతర్కభేన్దు గణితౌ శ్రీ కొండకంచీ స్థితః" శ్రీశైలమునుండి కొనగిరి మల్లికార్జున పర్వతము (కొంగర మల్లాయగట్టు) వరకు నొకేపర్వతపంక్తి గలదని యును, పంక్తిచివరిసున్నదిగాన కొనగిరియని దానికి పేరుకలిగినదనియు, కొనగిరినంటియున్న "కొన" శబ్దమును, ఇంతే కంచిక్షేత్రములలో నొకటి యైనందున "కంచీ"శబ్దమును రెండుపదముల కలయికయే "కొన కంచి' యయ్యెననియును నొకయైతిహ్యము కలదు. జనులలో సాధారణ ముగ కొనకంచి యని వాడబడుచున్నను కొన్ని వ్రాతపూతలలో "న" కు బదులుగ "ణ"ను ఉపయోగించుట యపభ్రంశముగానోపును. ఇక శాసనములోనున్న "కొండ" పదమిటీవల నుత్పన్నమైనదా? లేక మొదటి నుండీయు "కొన" శబ్దమే సరియా? అని చర్చించినచో నొకవిధముగ

నీరెండును సత్యేతరములుగానట్లు కాన్పించుచున్నవి. పర్వతపంక్తి కాను కొని పోచంపల్లి గుండబోయినపాలెములు ప్రస్తుతము కాన్పించుచున్నటూ సనాతనకాలమున నీ గ్రామములు లేవనియును ఆ పర్వతసానువుల కనతి దూరమున నీ 'కొనకంచి' గ్రామమే దూర స్థలవాసుల దృష్టికి కొంచల కానుకొనియున్న గ్రామముగ కన్పించుచుండె ననియును, అందుచే నాపే రాకాలమున ప్రచురితమైయుండి రానురాను ఈనామ ముత్పన్నమై 'కొన కంచి' యనునదియే నిలిచియుండనోపును. ఈ గ్రామము "కొనకంచి" యని పేర్వడుటకు మరియొక విధముగ చెప్పుట కవకాశము గలదు. త్రిలోచనపల్లవుడు కరికాలచోడునిచే ఓడింపబడువరకు •క్రీ॥ శ॥ 560 ప్రాంతమున పల్లవసామ్రాజ్యము దక్షిణ ఆంధ్రదేశము కర్మరాష్ట్రము, పుండరాష్ట్రము (ఇప్పటి నెల్లూరుజిల్లా) హిరణ్యరాష్ట్రము (కడపజిల్లా) శాతవాహనరాష్ట్రము (బళ్ళారిజిల్లా) వెంగోరాష్ట్రము (చిత్తూరుజిల్లా) వరకు కృష్ణానది దక్షిణభాగము సరిహద్దుగ పల్లవుల ఆధీన మందుండె ననుట తథ్యము. కాని సింహవిష్ణు కుమారుడు మహేంద్రవర్మ క్రీ. శ. (600–630) కాలమున పల్లవులఅధికారము కృష్ణానది కుత్తరమునగూడ వ్యాపించినదని చరిత్ర తెల్పుచున్నది. కంచిసామ్రాజ్యము కృష్ణానది కుత్తరభాగమునన్న 'కొనకంచి' గ్రామమువరకు విస్తరించియుండనోపు. కంచిసామ్రాజ్యమున నెలకొనియున్నవని చెప్పబడు 108 కంచిక్షేత్రము లలో ఈ గ్రామనామములోని 'కంచి'శబ్దమునుబట్టి యియ్యదొక క్షేత్రముగ నుండుట సంభవమగును. కావున కంచి సామ్రాజ్యము చివర అనగా కొనయందున్న 'కంచి' క్షేత్రమునకు 'కొనకంచి'యని నామము స్థిరపడి యుండును.

• 'ఆంధ్రులచరిత్ర' రచయిత: భట్టిప్రోలు హనుమంతరావు


చారిత్రక ప్రాశస్త్యము

తూర్పుచాళుక్యులలో మొదటి విజయాదిత్యుని కుమారుడగు నాలవ విష్ణువర్ధనుని మరణానంతర మాతని కుమారులు విజయాదిత్యుడు, భీమసలిక (చాళుక్యభీముడు) వేంగిరాజ్యముకొరకై కలహించిరి. రాష్ట్రికూటరాజగు మూడవగోవిందరాజు భీమసలికపక్షము వహించెను. రాష్ట్రికూటులకు పశ్చిమగాంగులు సహాయకులై నిల్చిరి. ఈ చాళుక్య రెండవ విజయాదిత్యుడు మహేంద్రసమ విక్రముడు. సమర కర్కశుడు. విష్ణువర్ధనుని జ్యేష్ఠపుత్రుడగుటచే సింహాసనమునకు నీతడే న్యాయమైన వారసుడు. ఈతడు తన్నెదుర్కొన్న శత్రుమండలముతో పండ్రెండుసంవత్సరములు హోరాహోరి సంగ్రామ మొనర్చి వారందరిని ఓడించి వేంగి సింహాసన మధిష్ఠించెను. ఈతని *అకుంఠిత పరాక్రమమునకు మెచ్చి లోకమీతని 'నరేంద్ర మృగరాజు' చాళుక్యార్జునుడు మున్నగు బిరుదములతో భూషించినది. నరేంద్రమృగరాజు 108 యుద్ధములుచేసి శత్రుసంహారమొనర్చెను, వీనిలో జనహింస జరిగినందున పాపభీరుడైన ఈమహారాజు 108 శివాలయములు ప్రతిష్ఠించి పుణ్యము సంపాదించెనట. వేంగీ చాళుక్యభూపతులలో రెండవవిజయాదిత్యుడు క్రీ శ. 806-846. మహోన్నత స్థానమలంకరించి అనేక అగ్రహారములు దానముచేసెను. ఈతడు పరమ మాహేశ్వరుడు. ఈతనిచే స్థాపితము గావింపబడిన శివాలయములలో 'కొనకంచి'లోని శివాలయము తప్పక ఒకటిఅయిఉండునని ప్రభుత్వ పురావస్తుశాఖవారు ప్రచురించిన నెం. 270/24 శాసన వ్యాఖ్యానమునందు పేర్కొనిరి. కావున ఈ దేవాలయము క్రీ. శ. 806 ప్రాంతమున ప్రతి

---


* ఆంధ్రులచరిత్ర - సంస్కృతి' రచయిత: ఖండవల్లి లక్ష్మీరంజనం; ఖండవల్లి బాలేందుశేఖరం.

ష్ఠింపబడినందున ఇప్పటికి దాదాపు 1166 సంవత్సరముల క్రితమే ఈ గ్రామము కలదని నిరూపించబడదగును. ఈరాజునకు 'నరేంద్రమృగ రాజు' అను బిరుదముకలదు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయమునం దున్న శిలాశాసనమునందు ఈ దేవునిపేరు శ్రీకంఠుడని పేర్కొనబడి నప్పటికిని ఈ రాజనరేంద్రుడు ప్రతిష్ఠించిన కారణమున 'రాజనరేంద్ర స్వామివారని' ఈ దేవునకు వ్యవహారనామము స్థిరపడియుండును. శివుని సహస్రనామములలో రాజనరేంద్ర నామ మెచ్చటను కాన్పించని కారణ మునకూడ రాజనరేంద్రస్వామివారి నామము పై విధముగ వ్యాప్తిగాంచిన దనుట నిస్సందేహముగ చెప్పవచ్చును. విజయవాడ కాపేరు విజయా దిత్యునివలననే వచ్చినదనికూడ కొందరి అభిప్రాయము. ఇప్పటికిని హనుమదాలయములోని శిలాఫలకమునం దొక భాగమునం దున్న శాసన మునుబట్టి పురావస్తుశాఖవారి వ్యాఖ్యానము నెం. 269/24 (చాళుక్యచో డులు) రాజేంద్రచోళుడు శకము 1068 (క్రీ.శ. 1146)లో 60 మివ ర్తనల భూమి 'కొండకంచి' శ్రీకంఠేశ్వరునకు దాన మిచ్చినటుల తెలి యవచ్చుచున్నది. ఈ శాసనము కొంత భాగము సంస్కృతమునను, మటికొంత భాగము తెలుగునను కలదు. ఈ రాజు వెలనాడు రాజవంశ స్థుడని ప్రాయబడియున్నది. వెలనాటి చోడులు దుర్జయ వంశజులు. వీరు కాంచీపుర చాళుక్యచోడ చక్రవర్తులకు సామంతులును, మిత్రులునై ఆంధ్ర దేశాధికారమునందు నియుక్తులైరి. ప్రభుభక్తి సూచకముగ వెల నాటి చోడులు తమ వీరికల నామధేయములను తమ కుమారులకు పెట్టు చుండిరి. కావున వీరిలోగూడ కులోత్తుంగచోడ, రాజేంద్రచోడ, మున్నగు నామములు కానవచ్చుచుండును. వీరి రాజ్యము ఉత్తరమున మహేంద్ర గిరినుండి దక్షిణమున పాకనాటివరకును వ్యాపించినది. వీరి రాజధాని ధనదపురము (చందవోలు), మహాప్రభావాన్వితమైయుండెనట. వెలనాటి



శ్రీ రా మా ల యం

శ్రీ రామాలయ దాతలు :—



శ్రీ కనగాల నరసయ్యగారు



శ్రీ శివకోటి వెంకటగురునాథంగారు

చోడులు పరిపాలనము చేయుకాలమున దేశమునందెన్నియో మార్పులు వచ్చెను. అందు ముఖ్యమైనది, మత విప్లవము. శైవవైష్ణవములు రెండును మహాశక్తితో విజృంభించెను. ఈరాజు శివభక్తుడని చెప్పుటకు ఈగ్రామమందలి శివాలయమునకు భూదానమొనర్చుట యొక తార్కాణముగ పేర్కొన వచ్చును.

వెలనాటి చోడుల ప్రభుత్వము దుర్బలమై పట్టుదప్పినకాలములో ఆంధ్రదేశమునం దెన్నియో సామంతకుటుంబములు తలఎత్తినవి. వీనిలో గుడిమెట్ల, విజయవాడ రాజధానులుగ త్యాగివారును ధాన్యకటకము అను ధరణికోట రాజధానిగ 'కోట' వంశమువారును, కోనదేశమును హైహాయులును, కొణిదెశ, పొత్తడి రాజధానులుగ తెలుగుచోడ రాజులును, కొండపడమటిదేశమున కమ్మనాయకులును, పల్నాటిసీమను హైహయవంశమువారును పరిపాలనచేయుచుండిరి. "త్యాగి"వారు కాకతీయ చక్రవర్తులకాలమున 'గుడిమెట్ల' రాజధానిగ నందిగామసీమను సామంత మహామండలేశ్వరులుగ పరిపాలన చేసియుండిరి. నందిగామ తాలూకాలో ప్రభుత్వ పురావస్తుశాఖవారు సర్వేచేసి దాదాపు 20 శాసనముల సేకరించి సమీక్షత మొనర్చిన సమాచారమునుబట్టి శకము 1083 (కీ. శ. 1161–62) నుండి శకము 1215 (కీ. శ. 1293–94) వరకు 12 వ, 13 వ శతాబ్దముల మధ్య త్యాగివారు పరిపాలన సాగించిరని తెలియవచ్చుచున్నది. శాసన వ్యాఖ్యానము నెం. 283/24 బట్టి వీరు దుర్జయవంశజులనియు సూర్యవంశ క్షత్రియజాతికి చెందినట్లును కన్పట్టుచున్నది. వస్తుతః విప్పరుల కుటుంబమని తెలియనగును. "త్యాగి"అను సంస్కృత శబ్దమునకు వికృతిరూపము చాగి అగుటచే చాగివంశమువారని పేరువచ్చినది. శాసన వ్యాఖ్యానము నెం. 300/24 నుబట్టి ఈ వంశావళి ఈక్రిందివిధముగ చూపబడినది.

దుర్జయ
|
ముప్ప
|
దొర I అనే (త్యాగి) – భార్య చిన్నాంబిక
|
పోత I – భార్య రాజాంబిక
|
త్యాగి అనే (దొర II)
|
త్యాగిపోత II (S. 1121)

త్యాగిపోత 1121 వ శకమునాటికి అధికారము వహించుటను బట్టి ఒక్కొక్కరి పాలన 25 సంవత్సరములుగ లెక్కవేసినచో దుర్జయుని వంశము, శకము 971 గా నిర్ణయించదగును. *1123 శకమున నందిగామసీమ కాసుకొనియున్న నతవాటిసీమకు ముఖ్యపట్టణముగ 'మడపల్లె' నేలినది మహామండలేశ్వర రుద్రదేవమహారాజనియు 1181 వ శకమున త్యాగి మన్మగణపతి, బరిహత్కల్లాచిపుర (పెనుగంచిప్రోలు) ఏలియుండెననియు తెలియుచున్నది. మరియు నెం. 313/24 శాసన రిపోర్టును బట్టి ముప్పభూపాలుడు, మండలేశ్వరుడుగ నాల్గు శిరోభూషణములు జెహరి, శంఖ అనక, కహల అనునవి రాజేంద్రచోడునినుండి పొందెననియు నెం 301/24 ముత్యాల శాసన రిపోర్టునుబట్టి మహామండలేశ్వర శ్రీ నరశింహవర్ధనత్యాగి పోతరాజుయొక్క దిగ్విజయపాలనము నక్షత్ర సూర్యచంద్రాదు లుండువరకు ఉచ్ఛదశలో వర్ధిల్లుచుండుననియు

---

*S. P. Ind. Volume VI Page 159 ఆంధ్రుల చరిత్ర – చిలుకూరి నారాయణరావు

సర్వస్వతంత్రరాజులలో లెక్కింపబడినటులను ఉల్లేఖించబడినవి. ఈతని కాలమున క్రీ. శ 1199 కాకతీయగణపతి దాడులకు ఈరాజు తప్పించు కొని అతనితో సఖ్యమున బంధుత్వము నేర్పరచుకొని యుండెనని తెలియుచున్నది. ఈతడు ముత్యాలయందు ముక్తేశ్వరమహాదేవాలయ మును కట్టించినటులను త్రిపురాంతక - కాశ్మీరమల్లేశ్వర విశ్వనాథ చోడ నారాయణ స్థానంబుల కనక కలశంబుల బెట్టించి సింహగిరియందు (సింహాచలము) నరశింహునకు సాగిపోత సముద్రంబును చెరువు కటించి శ్రీపర్వతంబున (శ్రీశైలము) మల్లికార్జున దేవునిముందట నందికేశ్వ రుని ప్రతిష్ఠించి దేవభోగంబులకై కంభముపాడు, పుచ్చింతాల, బూద వాడ మొదలగుగ్రామములనిచ్చి బ్రాహ్మణోపభోగంబులుగ ననేక నగ్ర హారంబుల నిచ్చినట్లు బెజవాడమల్లేశ్వరస్వామి దేవాలయమునగల శా సనము చెప్పుచున్నది. ఈతని సమకాలీనుడు త్యాగిమన్మగణపతి (పెను గంచిపోలు నేలిన) నతనాటసీమ నేలిన బుద్దరాజు, రుద్రరాజు, మాధవ రాజు మొదలగువారు నొక్కకుదురులోని వారుగ కన్పించెదరు. త్యాగి పోతరాజు యోగానంద నరసింహస్వామివారి (వేదాద్రి) భక్తుడగుటచే "నరసింహవర్ధన" అను బిరుదు వహించెను. ఈ సాగి పోతరాజు గుడి మెట్లలో పరిపాలనము చేయుచుండగ వేములవాడ భీమకవి విషమాక్షర ప్రయోగముచేసి తిట్టుచు ఈక్రిందిపద్యముచే శపించగా అతడు మరణించె నని ఒక కథ చెప్పుదురు. భీమకవి గుడిమెట్లకు పోయినప్పుడు సరియైన ఆదరణ చూపక యాతని గుర్రమును కట్టిపెట్టించి విడువనందున ఈ పద్యము చెప్పబడెనని యందురు.

చ. "హయమది సీత, పోత వసుధాధిపు డారయ రావణుండు, ని
శ్చయముగ నేను రాఘవుడ, సహ్యజ వారిధి, మారుడంజనా
ప్రియతనయుండు, లచ్చన విభీషణుడ, డా గుడిమెట్ల లంక, నా
జయమును బోతరక్కసుని చావును నేడవనాడు చూడుడీ."

హనుమదాలయము లోని శాసనము

ఈ శాసనము చిఱుమామిళ్ళవారి కోట మంచి స్థితియం దున్న ప్పు డా కోట సింహదా రమునకు సన్నిహితముగ నుండె ననియును, కోట ఖిలమైపోయిన యనంతర మప్పటి వారలు దీనిని తెచ్చి హనుమ దాలయమున చేర్చిరనియును చెప్పుదురు. శాసనము మూరెడు పెడల్పును, గజంన్నర యెత్తును గల నలుముఖములు గల నల్లరాతిపై చెక్కబడి యున్నది. మూడు పైపులను శాసన లిపి గలదు. కాని ప్రభుత్వమువారి యొద్దనుండి శాసన ప్రతులను గైకొనుటకేతెంచిన యొక యధికారి దీనిని పరీక్షించినప్పుడు యొక ప్రక్క లిపి కొంతవరకే కనుపించినది. చదు వుట కవకాశ మొదవిన రెండు ప్రక్కల గల శాసనము లొకేసారి ప్రక టింపబడినవి కావు. ఒకటి రాజేంద్రచోళుల నాటిది. దానిలోని శకవర్ష ములు 1068 యని చెప్పబడినది. రెండవ ప్రక్క గుడిమెట్ల ప్రభువగు మహామండలేశ్వర పోతరాజు కాలమునాటిది. ఇది ప్రభుపక్షమున ప్రాయ బడినది కాదు. వారి అనుమతిన వారి కాపు కుట్టంసెట్టియును, కురివి సెట్టియును రాజనరేంద్రస్వామివారి కిచ్చిన ధర్మములను పేర్కొను చున్నది. శాసన లిపి తెలుగున వున్నది. బెజవాడకు చెందిన తెలిక-1000 కులమునకు చెందిన అప్పిశెట్టి కుమారులైన వీరు నరేంద్రేశ్వర దేవాల యమునకు వెల్ల వేయించి నారాయణదేవ, బ్రహ్మదేవ విగ్రహములు ప్రతిష్ఠించిరనియు, పరివార దేవతల గుడులకు వెల్ల వేయించి భూ దాన ముల నొసంగి రెండు వరుసల దీప స్తంభముల నిచ్చియుండిరని తెలుపు చున్నది.

చోళ రాజేంద్రుని శాసన మిట్లున్నది :—

1. ఆ సీవాసేతు శీతాచల
2. మవనితలం పాలయన్‌లీ

3. లయేవ, ప్రా (తే) జోసుర
4. గానతి పరకర భూత భూ
5. పాలచక్రాఃశక్రాచ శ్చక్ర
6. వ ర్తీ ఈరణ వితరణ యో
7. భాసు సూనూపమానో
8. బ్రహ్మాండౌ బండ పాండు
9. తివితతయె శోభ్రాజిరా
10. జేంద్ర చోళః (శా) కాబ్దిగ
11. జతక ఈ చే (న్ధ్ర) గణితౌ
12. శ్రీ కొండకంచీస్థిత
13. శ్రీ కణ్ణయ..... దేవమా
14. త్రుకము దాతు క్షేత్రం
15. పవిత్రాత్మకం పోతప్ప
16. నివ ర్తీ ఈనం పరిమితం
17. కొంగొండ (పూ) వో ఈ ర్తరే
18. పాశ్వే ఈ విశ్వ సురేంద్ర వంది
19 తనరేంద్రే శాసనామే
20. ముదాం" ఉ త్తరమున
21. వెలుగదుంగుంటి పాత్ర
22. పాగుడమున కిచ్చె
23. రడ్డిచెఱ్వు దేవరకు
24. నివేద్యమున కిచ్చిం రియ్యడ్డు
25. చెఱ్వు వెనకమళి
26. పుర్వం కొంటిమ

మహామండలేశ్వర చాగి పోతరాజు కాలమునాటిది శాసన లిపి "తెలుగు"

రెండవ ప్రక్క శాసనము :—

1. స్వ స్తి సమధి గత పంచమహా
2. శబ్ద మహామండలేశ్వ
3. ర పదవీ విరాజమాన
4. శ్రీమన్మహామండలేశ్వ
5. ర పోతరాజులు గుడిమెట్ల
6. రాజధానిగా రాజ్యంబు
7. నాధవాడిం జేయుచుం
8. డంగా వారికాంపు అప్పి
9. శెట్టి బీరమ కొడుకులు క
10. ట్టిమ శెట్టియుం, కుటీవి
11. సెట్టియు నీయన పండ్ల
12. ము సూరమయు నరేం
13. ద్రేశ్వర దేవర గుడికి సు
14. న్నము వెట్టి నారాయణ
15. దేవర బ్రహ్మదేవరలంబ్రతి
16. ష్టలు సేసి పరివార దే
17. వతుల గుడకు సున్నము
18. లెట్టిగోరాచెఱువు క్రో
19. ండది చెరువు నివేద్య
20. మునకుం పాత్ర పాగుడ
21. మునకుం గానిచ్చె॥ స్వ స్తి
22. యమనియమ ధమ్మ పరా

23. యణబ్రహ్మ సంభవ-మను
24. వంశ కులాన్వయ సకల
25. కలావిదులైన శ్రీమతు
26. బెజవాడ తెలికివేమర కు
27. లుండైన కుట్స్వాకెట్టి దీప
28. మాలలు వేయించె
29. స్వదత్తం పరదత్తం వా యో
30. హరేతి వసుంధరా షష్టివ్వన్
31. ష ఽ సహస్రాణి విష్టాయాం
32. జాయతే క్రిమి

మూడవ భాగమందు వ్రాయబడిన శాసనము చాల భాగము శిధిలమైనది. కొనకంచి నరేంద్రస్వామివారికి కోడూరపుర నాయకుడు-సూర్యవంశజుడు – కాశ్యప గోత్రుడైన ..... కొంత భూమి దానము చేసినట్లు గలదు. దాత పేరు కాన్పించుటలేదు. బహుశ: ఈతడు తూర్పు చాళుక్య రాజైన నరేంద్ర మృగరాజ.... రెండవ విజయాదిత్యుని కాలము నాటివా డని చెప్పవచ్చునని శాసన వ్యాఖ్యాతలు తెలిపియున్నారు. మఱి యొక శాసనము శివాలయమున కెదురుగ నున్న మంటప సమీపమున నున్నది. అందు "పుష్య శు ద్ధ తెలుగు" చెంపూరు వాస్తవ్యుడు వేదన కొనకంచి హనుమద్దేవాలయమున "దీప స్తంభము" ప్రతిష్ఠించెను. అని తెలుపుచున్నది. ఈ శాసనములనుబట్టి ఆ కాలమున పాగుడమున (నిత్య నై వేద్యమునకు) యిచ్చితిమని వ్రాయు నాచారము గలదు. మొగడం గంటి యన మెట్టభూమి యనియే యర్థము. అపుడు రెడ్డిచెఱువు, ఎద్దు చెఱ్వులను రెండు చెఱ్వులున్న ట్లీ శాసనమున పేర్కొన బడినది. ఇప్పుడు మాన్యములుగ శ్రీ రాజనరేంద్రస్వామివారికి జరుగుచున్న

రెండు మెట్ట పల్లపు భూములు యీ శాసనాధారమువలన రాజేంద్రచోళ నిచే లభించినవే యని చెప్పవచ్చును. కుట్టమశెట్టి. కుట్విశెట్టి యను వారలు ప్రతిష్ఠించిన నారాయణదేవర, బ్రహ్మదేవరలకు పాత్రపాగుడ మునకై గోరాచెఱువు, కొండచెఱువులను ఇచ్చిరి. ఈ నారాయణదేవర ప్రతిష్ట జరిగిన ఆలయ స్థాన మిప్పుడు తెలిసికొనుటకు వీలు లేనట్లుగ కాలగర్భమున లీనమైనట్లే వాటి కొసగిన చెఱువులు, వానిక్రింది పల్లపు భూములుకూడ ఇప్పుడు లేకుండబోయినవి. ఈ నారాయణాలయ మిప్పటి శివాలయమున కుత్తరమున నుండెనీ దని జన ప్రతీతి యొకటి గలదు. కాని అందు చిహ్నములేవి యిప్పుడు కాన్పింపవు. శాసనమున తెలుప బడిన 'తెలిక'కులస్థులు నూనెగానుగలనాడించి నూనెతీయువృత్తిగలవారని తోచుచున్నది. ప్రకృత కాలమున నిచ్చటనేగాక తాలూకాయందు సయి తము ఈ వృత్తి నవలంబించినవారు అరుదుగ కన్పట్టెదరు. ఆ కాల మున నువ్వుల పంట ఎక్కువగా నున్నదని, నూనె తీయువారలుండిరని చెప్పవచ్చును. ఆకాలమున ఈలాటి శాశ్వత పుణ్యకార్యము లొనర్ప గల శక్తియును, బుద్ధియును గలియుండిన వా రెందరో కలరని మన మూహింపవచ్చును. వారు ప్రతిష్ఠించిన విష్ణ్వాలయము ఈశ్వరోద్దేశ్యము వలన నశియించినను వానికి లభించిన పరమార్థములో కొంత కలుగ దనియే భావింపవచ్చును. ఈ గ్రామమున విష్ణ్వాలయము లేని కొంత యిటీవల ఔదార్యవంతులు కొందఱు పూర్తిగావించిరి. శిథిలమై పోయిన విష్ణ్వాలయమందలి విష్ణుమూర్తి శిలావిగ్రహము కొలది కాలము క్రిందట పాటిదొడ్డలో దొరుకగా నా విగ్రహమును 'సుబ్బాయిగూడెం' గ్రామస్థులు గైకొని వెళ్ళి ప్రతిష్ఠగావించిరి. గుడిమెట్టియందుగల శిలాశాసనమునందు 1190 శకసంవత్సరము (క్రీ. శ. 1268) కాకతీయ 'రుద్రదేవ' 'గన్న మల'చే పర్వదినంబున దేవాలయములకు భూదానమీయబడినట్లు చెప్ప

బడినది. అందు "కొనకంచి" గూడ ఉదహరింపబడినది. మరియొక శాసనమున 1699 శక వర్షమున (క్రీ. శ; 1777) 'కొనకంచి గ్రామసరిహద్దు' (పొలిమేర) నిర్ణయించుట కొక రాతిని యేర్పరచినట్లును గలదు. ఈ శాసనముల ప్రతులు **A topographical list of the inscriptions of the Madras Presidency** యందు గలవు. మద్రాసు సివిల్ సర్వీసు ఉద్యోగి మెకంజీ దొరగారిచే 1883 వ సంవత్సరమున ప్రచురింపబడిన కృష్ణాజిల్లా మాన్యుయలునందు ఈగ్రామమును గూర్చి యిచ్చట నొక పురాతనపు కోట యుండినట్లు నాలుగు శాసనము లున్నట్లు అం దొకటి క్రీ. శ. 1146వ సంవత్సరమునాటి రాజేంద్ర చోళుని దాన శాసనమైనటుల వ్రాయబడి యున్నది. ఇప్పటికిని ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ప్రాంగణమున ఈ శిలా శాసనము గలదు. ఈగ్రామము ఇంతకు పూర్వము ఇప్పుడున్న చోటున కొక్కింత దూరమున దండుదాటకు అరమైలు దక్షిణమున ఉండెడిదనియు ఇప్పటి గ్రామము చీఱుమామిళ్ళవారి కోట యనియు, గ్రామము చుట్టు ఏడు చిన్న చెరువు లుండినట్లును కొందరు చెప్పుదురు. కాని అది వాస్తవమని విశ్వసించుట కాధారము కన్పట్టదు. ప్రాచీన గ్రామ స్థాన మని చెప్పబడు చోటునందు నేటికిని ఒక ఆంజనేయస్వామి విగ్రహము గలదు. కాని అది ఒక చిన్న గ్రామము. నాగవరము అయి వుండవచ్చును. నాగవరపు వాగు అడ్డాని నానుకొని యుండుటచే దాని కా పేరు కలిగెను. చిరుమామిళ్ళవారి కోట బురుజు స్థలములందు ఆగ్నేయముగా నేటి రామాలయము, ఈశాన్యమున సమితి ప్రాథమిక పాఠశాల, వాయువ్యమున గ్రంథాలయము కట్టబడినవి. గుడిమెట్ల శాసనమునందు పేర్కొనబడిన "గన్నమల" కాకతీయ రాజ్యమునకు మహామంత్రిగ పనిచేసిన నాగయ గన్న మంత్రి అయి ఉండనోపు. రాజు, మంత్రి యిరువురచే భూదానము

లొసంగబడియుండును. వీరి కాలమున శైవమతము ఆంధ్రదేశమున వ్యాపించినపుడు రాజులుకూడ తన్మతావలంబకులై రి. వీరశైవమతమును స్థాపించినవాడు బసవేశ్వరుడు. ఈ మతమువారు వేద ప్రమాణము నంగీకరింపరు. వర్ణాశ్రమ విభేదము వారికి లేదు. శివుడే పరమ దైవమని నమ్మి పూజించినవా రెల్లరును ముక్తిచెందుదు రని వారి తలంపు. వీర శైవులు అన్యమతముల ప్రామాణ్యము నంగీకరింపరు. కాకతీయులు శైవులగుటంజేసి అనేక శివాలయములకు భూదానము లొనర్చిరి. కాక తీయ ప్రభువగు ప్రతాపరుద్రుడు ఢిల్లీ సుల్తాన్ సైన్యముచే జిక్కి బందీ కృతుడుగ గోదావరి దాటి పెళ్లుచున్న సందర్భమున ఆతని ఆస్థానకవి విద్యానాథు డది కనిపెట్టి తాను స్నానము చేయుచుండ మొసలి పట్టినదని అరచి, రక్షింపుడని తురుష్క సైనికుల నర్థించి ఒక యుక్తిచే ప్రతాప రుద్రుని గొంపోవుచున్న పడవయందు ప్రవేశించుటయు, రహస్యముగా రాజముద్రికను సంగ్రహించి తాను రాజుపనుపున రాజధాని నగరము చేరు కొనుటకు గ్రామమునుండి గ్రామమునకు పల్లకీలపై ప్రయాణముచేయుచూ "కొనకంచి" గ్రామ కరణము నింట విడిదిచేసినట్లు ఒక యైతిహ్యము కలదు. విద్యానాథుడు వ్రాసిన ప్రతాపరుద్రుని "యశోభూషణము" నందు "కొనకంచి" ప్రస్తావన యుండుటచే ఈ యైతిహ్యమును విశ్వసించుట కవకాశము గలదు. ఇక శాసన విషయములను ముగించుటకు ముందుగా శాసనములందు చెప్పబడిన చెరువులను గూర్చి యొకింత వ్రాయుట యుక్తము. ఇప్పుడు ఈ గ్రామమున గలది శ్రీరాములు పంటచెరువను వదొక్కటియే. తక్కిన చెరువులు శాసనములకాలమున మంచి స్థితియం దుండనోపును. యోచించి చూడ పూర్వకాలమున చెరువులుగ నుండి ఇప్పుడు భిలమైనట్లు స్ఫురియించెడి చిహ్నములుగల స్థానములు కొన్ని కొన్పించుచున్నవి.

1. మొండికట్ట:— ఇది గ్రామమునకు పడమర పోచంపల్లి గ్రామ పొలిమేరలోనున్నను పొలిమేరకానుకొని యుండుటవలన దాని క్రింది పొలమంతయును ఈగ్రామముదే కావలయును. అప్పటి పొలిమేర లిట్లు లేకుండును. ఒక వాగు కట్టముగ ఈచెరువు వేయబడినది. కాని కాలవశమున నది తెగిపోయినది. కట్ట కాన్పించును.

2. గ్రామమునకు తూర్పున ప్రవహించుచున్న ఈదులవాగు కట్టముగ చెరువుకట్ట కట్టబడినది. ఇదియును తెగిపోయినది. కట్ట చిహ్నములు నెట్టెంవారి పచ్చికబీడులలోనుంచి కొంతయును, చిన్నంవారి పచ్చిక బీడులలో కొంతయును కాన్పించును. ఈ కట్ట వర్షమునకు కోత పడినపుడు అడుగుపొడవు 10 అంగుళముల వెడల్పుగల పెద్దపెద్ద ఇటుకలు బయల్పడినవి. బహుశః ఇయ్యవి చెరువు తూము కట్టుబడికి ఉపయోగించబడియుండును.

3. నాగవరపు వాగువద్ద అడ్డముగ కట్టబడినది, తర్వాత తెగిపోయినది. ఇటీవల నచ్చట తూము బండలుగూడ దొరకెను. ఈ స్థానమునగూడ కట్ట చిహ్నములు రోడ్డుకు పశ్చిమముగ బాగుగ కాన్పించును.

4. నవాబుపేట పొలిమేర నానుకొని ఈగ్రామమున కాగ్నేయ భాగమున ప్రస్తుతము నవాబుపేట కైతు స్వాధీనమునందున్న యొక మెరకభూమిలో కట్ట గాన్పించును. దానికి వరువగనున్న వాగే ఆ చెరువును తుదముట్టించి యుండును ఈ చెరువులను వేయించినవారలు నీటి నరికట్టెడి తావులంజూచి నిర్మించినను కొంతకాలమున కవి నశియించిపోయినవి. తిరిగి వీనిని జలాశయములుగ నొనర్చినచో మరల వీనిక్రింద పల్లపుసాగు జరుగుట కెంతయో యవకాశముకలదుగాని యిప్పటి పాలకులీ పురాతన తటాకములను పునఃప్రతిష్ఠచేయుచున్న ట్లెచ్చటను

గాన్పించుట లేదు. పూర్వకాలమున హైందవరాజన్యు లిట్టి జీవనాధార ముల నేర్పరచి ప్రజాపోషణము గావించు చుండిరి. ఇప్పు డీ చెరువుల లోపలి వెలుపలి భాగములు రైతాధీనములై ప్రభుత్వాదాయమునకు కొరత కలుగనీయకుండుటంజేసియును, రైతులకుగూడ చెరువు లోతటు భూములు ఫలదాయకములుగ నుండుటవలనను, పాలక పాలితులయం దెవ్వరికిని ఇవి పూర్వరూపమునకు రావలయు ననుకోక్కో లేకున్నది. అయినను "అంబోధి స్థలతాం స్థలం జలధితాం" అని ఒకానొక మహాకవి నుడివినట్లు అఘటనా, ఘటనాచతురుడును, జగన్నాటక సూత్రధారి యును నగు నా పరమేశ్వరుడు ఒకప్పుడు చెరువులుగను, పల్లపుభూము లుగను నున్న స్థానముల నిప్పు డెవ్విధముగ వాని జలాధారములను పటాపంచలు గావించి మెరకభూములుగ మార్చివై చెనో అట్లే భవిష్య త్కాలమున వాని కరుణా కటాక్షము లించుక ప్రసరించినచో నివి యన్ని యును పూర్వస్వరూపమును ధరియించుటలో యాశ్చర్యమేమియు లేదు. పై శాసనములలో చెప్పిన రెడ్డిచెరువు, ఎద్దు చెరువు, గోరాచెరువు, కొండ చెర్వు యనున వీనాలుగే అయి ఉండునని తోచుచున్నది.

కల్యాణమంటపమున కానుకొనియున్న శిలాశాసనమునందు హనుమంతునికి, చెంపు నాగయ్య సమర్పించిన తిరువడి స్తంభము, స్వల్ప విషయమేయైననూ ఆయన తనకుగల భక్తిప్రపత్తుల నీవిధముగ భవిష్య త్ప్రపంచమున కెరుకపరచిరి. ఇప్పు డీ చెంపూరివారుగాని చెంపూయను పేరుగలవారుగాని ఈగ్రామమున లేరు. ఒకకాలమున పై పేరుగలవారలు హనుమద్భక్తు లుండియుందురు. ఆధునికకాలమున నిట్టి విషయములను గూర్చి శ్రద్ధచేయువారు అరుదుగ నున్నారు. పరమేశ్వరుడు అద్భుత రచనా సమర్థుడు. వాని సంకల్పముండినచో నిట్టి పరమ భక్తాగ్రేసరు లీ స్థానమునం దుద్భవించు టబ్బురము కాదు.

ఆలయములు

*హనుమదాలయము:- దీనిని ప్రప్రథమమునం దెవ్వరు ప్రతిష్ఠాపన గావించినది తెలిసికొనుటకు సాధనము లేమియును లేవు. ఈ దురవస్థ యొక ఈ యాలయమునకే కాదు. హనుమదాలయములున్న ప్రతి స్థానమునందును వాని ప్రతిష్ఠాపకులు తత్ప్రతిష్ఠా విషయకములగు సంగతులను భవిష్యత్తరములవారికి దెలియునటుల గావింప దలపెట్టక తామొనర్ప దలచిన పుణ్యకార్యమును నెరవేర్చుట యందే కృతకృత్యత గలదని భావించి మిన్నకుండిరి. అందువలన మనకు కాల నిర్ణయాదుల కేమార్గమును లేకున్నను సందర్భములనుబట్టి యిది బహుసనాతనకాలము క్రిందిదని చెప్పుట కభ్యంతరము కాన్పింపదు. ప్రతిష్ఠాపకులు సుమారు రెండుసెంట్ల పరిమాణముగల స్థానమునందు రెండుగజముల ఎత్తుగల పాటిమట్టిదిబ్బ, చదునుగ నేర్పరచి దాని మధ్యభాగమున హనుమంతుని స్థాపించిరి. ప్రపత్తి స్వరూపముగనున్న మారుతిగాక కొద్దిపాటి వీరాంజనేయ విగ్రహముకూడ పెద్దవిగ్రహమునకు తూర్పుగనున్నది. ఈ రెండును నొక్కసారి ప్రతిష్ఠింపబడియెనని చెప్పుట యసమంజసముగ గన్పట్టుచున్నది. ఏకాలముననో వీరాంజనేయ విగ్రహ మక్కడలపు ధార్మిక పురుషుడెవ్వనికో లభ్యమై యుండుననియును, దానిని ప్రపత్త్యాంజనేయుని ప్రక్కన ప్రతిష్ఠించియుండుననియును ఊహింప దగియున్నది చిరుమామిళ్ళవారికోట యొక్క సింహద్వారమునకు మిగుల సన్నిహితముగ నుండుటవలన వారల వైభవము వికాసమునొందియున్న దినములలో నీ హనుమానులు గూడ చాలభక్తి శ్రద్ధలతో పూజింపబడి యుండ

---

*శ్రీ కొనకంచి చక్రధరరావుగారు రచించిన వ్యాసము "సుజ్ఞానప్రద" యను లిఖిత మాసపత్రిక నుండి.

వచ్చునని కొంద రభిప్రాయపడుచున్నారు. కాని వారికాలముగడచిపోయి కోట పాడుపడిన పిమ్మట చాలకాలము దనుక నాలుగు కొద్దిపాటి నిలువు రాళ్లను, పైన బోర్లించిన యొక పరుప్రబండయును మాత్రమే గుడిగా నుండి లోపలిభాగము ఒక మనుష్యుడుగూడ సరిగకూర్చుంట కవకాశము లేనంతటి సంకుచితముగ నున్నందున జమీందారుల పరిపాలనకాలమున వారి భక్తిశ్రద్ధలీ మారుతివైపున కాకర్షింపబడియే యున్నచో వారి కాలమునం దీస్థాన మొక పెద్ద యాలయముగ మారియుండవలసినదే. అట్లు కానందువలన పూర్వోక్తాభిప్రాయము సరియైనది గాదేమోనని సందియము కలుగుచున్నదని శ్రీ కొనకంచి చక్రధరరావుగారు వ్రాసి యుండిరి. పూజాపురస్కారముల స్థితి యెట్లుండినను దాదాపుగ నూట ముప్పదిసంవత్సరముల క్రిందటి దనుక నీ యాలయము పె నవివరించిన సంకుచితావస్థయందే యుండెనట, ఈ దుస్థితిని గమనించి ఈ గ్రామ వాసుడును, భగవద్భక్తుడును నగు నట్లా యజ్ఞనారాయణ యను బ్రాహ్మణుడు స్వీయార్జిత ద్రవ్యమును వ్యర్థము గావింపక ఈ యాలయమును గట్టించి శాశ్వత స్మరణీయుడయ్యెను. ఒక సంస్కృతకవి "శబ్దేస్తుశేఖరఃపుత్రోమంజూషా మమ కన్యకా" అని నుడివి తనకు సంతానములేని కొఅంత నీ గ్రంథములు తీర్చినవనియును వీనిమూలమున తనపేరు శాశ్వతముగ లోకమున నుండుననియును చిత్తశాంతిని వహించెను. ఈ యజ్ఞనారాయణగారుకూడ సంతానములేనివాడే యగుటవలన ఈ సత్ప్రీతి ష్ఠాపనచేసి సంతృప్తి జెందియుండవచ్చును. ఈ యుత్కృష్టమగు పవి త్రకార్యమునర్చి తాను ధన్యడగుటయేగాక సంతానహీన లోకమునకుగూడ మార గదర్శి యయ్యెను.

సుమారు వేయిరూప్యములు వ్యయమొనర్చి యంత్ర స్థాపనము చెడకుండ నుభయ మారుతుల యడుగుభాగము నొక దిబ్బగవిడచి

దాదాపుగ నై దారు గజముల లోతువరకు చుట్టుగల బిడువును తీయించి దానినంతను రాతితో నింపి యాపై న నాలయమును గట్టించెను. ఈ నిర్మాణము జరిగి దాదాపు ఎనుబదియైదు సంవత్సరములు గానోపును. ఆలయ నిర్మాణకాలమున బాల్యావస్థయందున్న శ్రీ కొనకంచి చక్రధరరావుగారు అచ్చటికరిగి నిర్మాణ కార్యములను చూచుచుండెడివారమని చెప్పిరి. మరియు చాలవరకు పని పూర్తియైనపిమ్మట శిఖర నిర్మాణముగాకముందే యా పుణ్యమూర్తి చనిపోవుటచే శేషమును శ్రీ అసుముల ఆదినారాయణయను బ్రాహ్మణుడు పూర్తిచేయించెను. ఈ బ్రాహ్మణుడు కాలినడకతో కాశీయాత్ర కరిగి వచ్చినవాడు. యజ్ఞనారాయణగారు చూపిన మార్గమునసుసరించి తానుసూ సంతానరహితుడే యగుట కతన తనకుగల యాస్తి నీవిధముగ పారమార్థిక దృష్టితో వ్యయపరచెను. తరువాత కొలది కాలమున కీ ఆదినారాయణగారు పింగళనామ సంవత్సర అధికభాద్రపద శుద్ధ ఏకాదశీరోజున సాయంకాలము ఏకాదశీయుపవాసముతో పరిపూర్ణారోగ్యవంతుడై యుండి భగవత్సార్థన చేసికొనుచు వీధియరుగుపై కూర్చొని అనాయాసముగ యొక్క నిమిసమున ఏవ్యాధియునులేక ప్రాణములను పరిత్యజించెను. మంచివానికి మరణమే సాక్ష్యమనుట కిది ప్రబలతార్కాణము. శిఖరముపైని చక్ర ప్రతిష్ఠ కొర కొక నిడుపాటిమేకు స్థాపింపబడియుండెను. దానిపైని చక్రమును ప్రతిష్ఠించకముందే ఆదినారాయణగారు మరణించుటచే భగవద్భక్తుడును సత్కార్యాసక్తుడునునగు శ్రీ మాదల వెంకటస్వామి యనుతై తు ఆ కార్యమును నెరవేర్చెను. ఈవిధముగ మువ్వురి శ్రద్ధాసక్తుల యొక్కయు త్యాగముల యొక్కయు ఫలితముగ నిప్పుడున్న యాలయ నిర్మాణము జరిగెను. ముఖమంటపమునగల గంటను శ్రీ చక్రధరరావుగారి తండ్రియైన శ్రీ కొనకంచి వెంకటప్పయ్య గారిచే సమర్పించబడినది. ఆగంటపై విరోధికృతు నామసంవత్సర

శ్రావణ శు ద్ధ ఏకాదశి రోజున సమర్పించబడినట్లున్నది. కొన్నియాలయముల లోని పెద్ద పెద్ద గంటలుగూడ చక్కనిధ్వని నొసగునవిగా నుండవు. కాని ఈఆలయములోని గంట ఎట్టి నిర్మల మానసముతో నర్పింపబడి నదో దాని ధ్వనిని బట్టియే విశదమగుచున్నది. శ్రవణానందకరమగు నా ఘంటానాదము భక్తుల హృదయముల కతి మనోహరముగ యత్యాకర్షణీయముగ నుండును. ఆలయములను ప్రతిష్ఠించినవారలలో కొంద రాకార్య పరిసమాప్తి యందేదృష్టియుంచెదరు. గాని విగ్రహసౌందర్యమును గణన జేయరు. అందువలననే కొన్ని గ్రామములలోని ఆలయము లందలి విగ్రహములు రూపసౌష్ఠవము లేక యుండును. కాని ఈ గ్రామ హనుమద్విగ్రహస్థాపకులు మిక్కిలిదూరాన్వేషణాసహితులు. ఆశిల్పిబహు ప్రౌఢ. ఈఆలయములోని విగ్రహమునందు జీవకళ యుట్టిపడుచుండును. సర్వాంగ సుందరముగ నుండును. ప్రతినిత్యము చాలమంది స్త్రీ పురుషులు సాయంసమయమునం దిప్పటికిని వచ్చి ప్రదక్షిణ నమస్కారములాచరించి గంటనుమ్రోగించి కూర్చుండి వెళ్ళుచుందురు. జ్వరాది బాధాపీడితులగువా రలుతరచుగవచ్చి ప్రదక్షిణలనుచేయుచుందురు. దైవవిశ్వాసబలమువలన వారి కారోగ్యము లభించుచుండును. చాలమహిమాన్వితుడని ఈదేవుడు పేరుగాంచుటచే చుట్టుపట్టు గ్రామాదుల నుండికూడ ప్రజలు ఈ ఆలయ మును సందర్శించి తమ మ్రొక్కుబడులను చెల్లించెదరు. ఆలయమున కెదురుగనున్న రాతిస్తంభముకూడ బహుపురాతనమైనదేకాని ఆ స్తంభము స్థానచలనమొందుటచే యువజనచిరుతల భజనసమాజమువారు ప్రోగు చేసిన చందాలద్రవ్యముతో గ్రామస్థులతోడ్పాటున శ్రీ చిన్నం చన్నయ్య గారిఆధ్వర్యము క్రింద రాతి ధ్వజస్తంభము 1938 సంవత్సరమునపునఃప్రతిష్ఠించబడినది. ఈ ప్రతిష్ఠకు దాదాపు మూడువేలరూపాయలు ఖర్చు

కాబడినది. బీదల కన్నదానమునకై భగవద్భక్తులు శ్రీయుతులు శిరిపురపు బాపనయ్య, రేపాల శేషయ్య మున్నగు వారలు కొన్ని బియ్యం బస్తాల నిచ్చియు, ఇతర సామగ్రుల సమకూర్చియు సహాయపడిరి. దేవాలయమందలి ముఖమంటపము శిథిలావస్థకు వచ్చినది. ప్రాంగణమునకు గేటు, మెట్లు కట్టించుట. ముఖమంటప నిర్మాణము ఔదార్యవంతులు పూర్తిచేసి దేవాలయ పునరుద్ధరణకు పూనుకొందురని ఆశింపబడుచున్నది.

ఆలయ ప్రాంగణమున నైరుతిమూలన శాసనములుగల నల్లరాతి స్తంభమున్నది. ఈ శిలాస్తంభము చతుష్కోణాకృతిగ నుండి ప్రతి కోణము చక్కగ తీర్చి దిద్దబడి యున్నది. మూడు పైపుల శాసనములు ఎదుటి భాగమున నొకసర్పము తనఫణము నిప్పుకొని యున్నటుల చెక్కబడియున్నది. శాసన వివరములు లోగడనే చరిత్ర ప్రాముఖ్యమున తెలుపబడినవి. ఈ శాసనము ప్రక్కగ వేరొక నాగస్త్రీ విగ్రహము నల్లరాతిపై చెక్కబడియున్నది. ముఖము, ఉదరము మనుష్యరూపముగను, దిగువభాగము సర్పరూపముగను చిత్రింపబడియున్నది. శిరమున ఫణము లలంకరింపబడియున్నవి. ఈలాటి సర్పవిగ్రహము లొక కాలమున భరతఖండమున గల జనసామాన్య మంతటిచే పూజింపబడుచుండెనని శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారి ఆంధ్రచరిత్రము వలన తెలియుచున్నది. ఆదేవిధముగ నీ విగ్రహముగూడ నొకకాలమున బాగుగ పూజింపబడి యుండవచ్చును. ఇప్పుడు నాగులచవితినాడు మాత్రము స్త్రీలీ విగ్రహమును పూజింతురు. ఈ విగ్రహము నానుకొని యిటీవలివరకు ఒక పెద్ద వేపవృక్ష ముండెడిది. అయ్యది నూరుసంవత్సరముల ప్రాయము గలదని వృద్ధులు చెప్పుదురు. ఈ దేవునికి చాల కాలముదనుక నిత్యనైవేద్యము లేకుండెను. కాని సుమారు డెబ్బది సంవత్సరముల క్రితము ఈ గ్రామ కరణము శ్రీ కొనకంచి వెంకటరామనరసయ్యగారు పూర్వపు


లెక్కలను పరిశోధించి శిపుని వనుకొనుచున్న మాన్యపు భూములలో హనుమంతుని పేరుగూడ గలదు గాన నై వేద్య ముభయ దేవళముల కును జరుగవలసినదని ప్రభుత్వమువారికో వ్యవహారమునప్పి యెట్టకేలకు వారిచే నంగీకృతముగావించిరి. తదాది నీ యాలయమునగూడ నిత్య దీపా రాదన నై వేద్యములు జరుగుచున్నవి.

శి వా ల య ము :—


ఈ ఆలయమందున్న దేవునిపేరు రాజనరేంద్రస్వామియని వ్యవహరించెదరు. ఈ పేరెట్లవచ్చినది చరిత్రాంశమున పేర్కొన బడినది. మూలవిరాటులు శిలావిగ్రహములు 1. లింగరూపము 2. పార్వతి. రెండును ఒకే ఆలయమందున్నవి. విఘ్నేశ్వర విగ్రహము ముఖ మంటపమునకలదు. ఉత్సవమూర్తులు శంకరుడు పార్వతి, గంగ, చండికేశ్వరుడు పంచలోహ విగ్రహములు. శ్రీ అయ్యదేవర లక్ష్మినరసింహ్యంగారు సంతానప్రాప్తికొఱకు నాగప్రతిష్ఠచేసి, ఇత్తడి గోముఖఘటము అభిషేకమునిమిత్తము సమర్పించియుండిరి. శ్రీ కనగాల సత్యనారాయణగారుకూడ నాగప్రతిష్ఠచేసియుండిరి. రెండు సర్ప శిలా విగ్రహములు వరుసగ ధ్వజ సమీపమునగలవు. ఈ దేవునికి శ్రీమతి మహంకాళి పిచ్చమ్మగారు తన భర్త నరసింహమయ్యగారి జ్ఞాపకచిహ్న ముగ అశ్వవాహనము, శ్రీ అనుముల సుబ్బయ్యగారు నందివాహనము సమర్పించియుండిరి. పర్వతవాహనము దేవాలయ ట్రస్టు కమిటీవారిచే దేవాలయ ఫండ్సునుండి చేయించబడినది. గంటను శ్రీమతులు కాకుమాను రుక్మిణమ్మగారును, నాగఫణి తొడుగును చెరుకుమల్లి రామతులశమ్మ గారును సమర్పించియుండిరి.


దేవాలయము చుట్టును విశాలమైన ఆవరణ, ముంభాగమున ధ్వజస్తంభము, నందీశ్వరుడు, ఆగ్నేయముగ యజ్ఞశాలభవంతి, పశ్చిమ

ಮಲಗುವ ಕೋಣೆಯ ಪೀಠೋಪಕರಣಗಳು (೧)



ಕೂರುವ ಕೋಣೆಯ ಪೀಠೋಪಕರಣಗಳು (೧)






హనుమదాలయము

మున పూరిఇల్లు, దక్షిణమున కల్యాణమంటపము కలిగియున్నది. ఆలయ ప్రాంగణమున ద్వారమందలి యినుపగేటు శ్రీ కోడూరి బిచ్చముచే ధర్మ మొసంగబడెను. దేవాలయమునకు 14 ఎకరముల మెట్ట 4 ఎకరముల పల్లంభూమి మాన్యములుగలవు. రాజేంద్రచోళు డొసగిన 60 మివర్తనల భూమి యిదియే అయియుండవచ్చును. ప్రస్తుతము ఈ భూములపై సంవత్సరాదాయము సుమారు నాల్గువేలరూపాయలు. పూర్వమునుండి ఈ భూములు అచ్చకుని స్వాధీనానుభవములో నుండినందున కల్యాణోత్సవము జరుపుట కితరవిధములైన ఆదాయము లేకుండెను. శ్రీ బెజవాడ నాగిరెడ్డి యను ధార్మికుడు గవర్నమెంటువారివద్ద గైకొన్న పోరంబోకు స్థలమందు చింతతోపు నాటించి (నాగిరెడ్డి తోపు) అద్దానిపై వచ్చు ఆదాయము కల్యాణోత్సవాదులకు వినియోగించి, చాలకాలము దేవాలయ ధర్మకర్తృత్వము నిర్వహించి యీ స్వామిని సేవించినాడు. పిమ్మట అతని వారసులు ప్రస్తుతం గండేపల్లి కాపురస్థులు రామయ్య సోదరులు కల్యాణ సందర్భమున తలంబ్రాలు పంపు నాచారము పేర్పడినది. నాగిరెడ్డి తదనంతరము గ్రామమున్సబ్ శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు దేవాలయ యాజమాన్యము వహించి అరకలవారీ గ్రామ పరవడి చందా ఎకరము ఒకటికి అర్ధరూపాయి చొప్పున వసూలుచరచి తోపు ఆదాయముతోపాటు దేవాదాయము నభివృద్ధిచరచి కల్యాణోత్సవాదుల నిర్విఘ్నముగ నిర్వహించినారు. ఎదుర్కోల సమయమున కల్యాణోత్సవమునందు కొన్ని వందల చిన్నచిన్న కాగడాలు వెలిగించి దీపోత్సవముజరుపుట కన్నుల పండువుగ నుండును. మరియు జ్వాలాతోరణము ప్రమిదలతో దీపాలంకరణ, కడుశోభాయమానముగ నుండి జనాకర్షణ కలిగియున్నవి. ఈ దీపాల కాగడాలు శ్రీ కొత్త అప్పయ్య అతనికుమారులు జీవించిఉండగా రామయ్య గురుపిచ్చయ్యలు ఆనువంశికముగ తయారుచేసి యిచ్చుచు,


స్వామివారిని సేవించుట వారికిగల భక్తి విశ్వానములు చాటుచున్నవి. ఈ స్వామివారికి నిత్యనై వేద్యార్చ నాదు లొనర్చుచు ముప్పది నలుబది సంవత్సరములు ఈ గ్రామమందు నివసించియుండిన అర్చకులు శ్రీ పల్లికూన జాలయ్య, శ్రీ పుల్లయ్య జాలయ్యగారి కుమారుడు నరసింహ్యం గారలు ప్రజల యాదరాభిమానము లెంతయో చూరగొనినారు. శ్రీ నర సింహ్యముగారు జగ్గయ్యపేటకు తరలి వెళ్ళిన తరువాత శ్రీ భైరవభొట్ల రామశర్మగారు అర్చకుడుగ ఏర్పాటు గావింపబడిరి. వీరి మరణానంత రము వీరి మేనల్లుడు శ్రీ కొంకపాక సత్యనారాయణ గ్రామములోని మూడుదేవాలయముల అర్చకత్వమునకు నెలసరి వేతనముపై ఏర్పాటు చేయబడియున్నాడు. అర్చకుల నివాసముకొరకై నిర్మాణము గావించ బడిన దేవాలయపు పెంకుటిల్లు పూర్తిగ శిథిలమై నిరుపయోగముగనున్నది. భక్తిపరుల ఔదార్యము నర్థించిగాని దేవాలయ నిధులనుండిగాని ముఖ మంటపనిర్మాణము గావించి ఆవరణలో పూలతోటవేసి ప్రాంగణమున రాళ్లు పఱపించి కల్యాణమంటపమును విశాలమొనర్చి దేవాలయ పున రుద్ధరణ కార్యక్రమమును చేపట్టెదరని ఆశింపబడుచున్నది.

పూర్వమునుండి యున్న ధ్వజస్తంభము గ్రామమున సంభ వించిన అగ్నిప్రమాదమునకు గురియై నశించిపోయినందున 1946 సంవ త్సరమున దేవాలయ కమిటీవారిచే నూతన ధ్వజప్రతిష్ట గావింపబడెను అప్పుడు తాత్కాలిక కరణముగ పనిచేయుచున్న శ్రీ కొమరగిరి గురు ప్రసాదరావుగారు రైతులవద్దనుండి వసూలుచేసిన వరవడిచందాలెక్కలు మిక్కిలి శ్రమతో తయారుచేసి ధ్వజ ప్రతిష్ఠాకార్యక్రమమునకు తోడ్పా టొనర్చిన విషయము మరువరానిది. ఈ ప్రతిష్ఠకు రు. 2078-11-6 లు ఖర్చు కాబడినది. దేవాలయ కమిటీ కార్యదర్శియగు ఈ గ్రంథరచయి తయు శ్రీ చిన్నం చెన్నయ్యయు గ్రామస్థుల సహకారముతో ప్రతిష్ఠా



కీ॥ శే॥ నలబోతు రామనాధంగారు

హైకోర్టు జడ్జి



ಚಿತ್ರ ೧ ಮೈಸೂರು ಅರಮನೆ

నిర్వహణ జయప్రదముగ నిర్వ ర్తించిరి. 1959 లో ఈదేవాలయమునకు ప్రభుత్వము వారిచే అధికారయు క్తముగ నొకట్రస్టు కమిటీ ఏర్పాటుచేయ బడెను. తదాది ట్రస్టు కమిటీయే దేవాలయ నిర్వహణ యాజమాన్యము వహించి పనిచేయుచున్నది. పూర్వ మీగ్రామమున కచేరీ సావిడి ప్రక్క నున్న ఖాళీ స్థలమున ఒక రథముండెడిది. రథోత్సవమునకు పేలాది ప్రజలు చుట్టుపట్టు గ్రామాదులనుండి వచ్చెడివారని ప్రతీతి. ఆ రథము అదియుంచబడిన చోటునందలి గోడలు శిథిలమైనవి. రథ నిర్మాణముచేసి యీ ఉత్సవమును సలుపుట యాశించ దగినదే.

శ్రీరామ భజన మందిరము:-

1916 వ సంవత్సరములో శ్రీరామచంద్ర గ్రంథాలయము స్థాపించుటకు పూర్వమే శ్రీరామ భజన సమాజమువారు రామ మందిర నిర్మాణము నిమిత్తము స్థలసేకరణకు పూనుకొనిరి. గ్రామ మధ్యమందు గవర్నమెంటుస్థలము 2 సెంట్లకొఱకు ప్రయత్నించి ప్రభుత్వమువారి ఆర్డరు నెం. 21/27-12-1913 ప్రకారము తాలూకా తహసీల్దారు మున్షీ మహమ్మద్ మొహిద్దీన్ సాహెబ్‌గారియొదనుండి 22-1-1914 న శ్రీ కొనకంచి సీతారామయ్యగారిపేరిట పట్టానుపొందిరి. ప్రారంభమున ఈ భజన సమాజమును శ్రీయుతులు 1. కొనకంచి పురుషోత్తమరావు, 2. పల్లికూన నరసింహము, 3. భైరవభొట్ల రామశాస్త్రి, 4. జంపాని లచ్చయ్య 5. కాకుమాను పిచ్చయ్య మొదలగువారు స్థాపించియుండిరి. మందిర నిర్మాణమునకు గ్రామస్థులయొద్దనుండి చందాలు వసూలుచేసి శ్రీ కొనకంచి పురుషోత్తమరావు సమాజసభ్యులు కొందఱు పెంకుకప్పుట మొదలగు పనులను స్వంతముగా తామే నిర్వహించిరి. ప్రతి శనివారము భజనలుచేయుట శ్రీరామనవమి ఉత్సవములు కడుపైభవముగ జరుపబడుట గ్రామస్థులందు భగవద్విశ్వాసముల పెంపొందించుటకు మూలకారణమైనవి

శ్రీరామనవమి ఉత్సవములందు వారముర్రోజుల కార్యక్రమముతో గ్రామ కూడలి ప్రదేశములందు పందిళ్ళువేసి అవి ఋష్యాశ్రమములుగా పరిగ ణింపబడి శ్రీరామకథను శ్రీ పల్లికూన నరసింహంగారు రాముడు, హను మంతుడు వేషములను స్వయముగావేసి ప్రత్యక్షముగా యక్షగానరూపమున ప్రజలకు చూపెట్టెడివారు. ఇయ్యది మిక్కిలి జనాకర్షణీయముగా సుబోధ కముగానుండెడిది. శ్రీరామచంద్ర గ్రంథాలయముకూడ రామమందిరము నందే స్థాపించబడి జరుపబడుచుండెను. ఇటుల చాలకాలము భజనసమా జము గ్రంథాలయము ఒకే మందిరమున నిరంతరాయముగా జరిగినపిమ్మట గ్రంథాలయమునకు నూతన భవనమేర్పడెను. 10_7_1940 న 13 మందితో కూడిన శ్రీరామభజనమండలి యేర్పడినపుడు భజనమండలివారికి మంది రమును మరమ్మత్తుచేసికొని భజనజరుపుకొనుటకు ఆమోదించుచు తీర్మా నము నెం. 37/3_7_40 ప్రకారము గ్రంథాలయమువారు మందిరము నొసం గిరి. ఈ భజనమండలియందు శ్రీయుతులు 1. గుగ్గిళ్ళ రామనాధం అధ్య క్షులుగను, 2. కోయ జగన్నాధం కార్యదర్శిగను, 3. చిన్నం వెంకట ప్పయ్య కోశాధ్యక్షులుగను, 4 కొనకంచి పురుషోత్తమరావు, 5. నెట్టెం అంకయ్య, 6. చిన్నం చెన్నయ్య, 7. ఐనంపూడి రాములు, 8. జమ్ముల రామయ్య, 9. నారసాని యల్లమందయ్య, 10. కసుకుర్తి తిరు పతయ్య, 11. నారసాని అప్పయ్య, 12. కన్నేటి గురవయ్య, 13. తూములూరి బ్రహ్మచారి సభ్యులుగా ఎన్నుకొనబడిరి. 10 సంవత్సరముల తరువాత 28_3_1950. శ్రీయుతులు 1 కొనకంచి సీతారామారావు అధ్య క్షులుగను, 2. సామినేని రామకోటయ్య కార్యదర్శిగను, సభ్యులుగా 3. కనగాల పున్నయ్య, 4. గుగ్గిళ్ళ రామనాధం, 5. దేవరకొండ గోపయ్య భజనమండలి కార్యనిర్వాహకవర్గ మేర్పడెను. నేటివఱకు ఈ కమిటీయే పని చేయుచుండుట వారి కార్యదక్షతను నిరూపించుచున్నది.

285A

జాతీయ జండా స్థూపము

దాత: శ్రీ కొనకంచి వెంకటేశ్వరరావుగారు

హైస్కూలు కమిటీ కార్యదర్శి

25A



చిరంజీవి నలబోతు లక్ష్మినరసింహ్మారావు

(కీ॥ శే॥ నలబోతు రామనాథంగారి ఏకైక పుత్రుడు)



శ్రీ దేవరపల్లి సత్యనారాయణరెడ్డిగారు

ఉన్నత పాఠశాల ప్రాంగణ ద్వారమ్ము దాత

ఊరికట్టడి నసుసరించి గ్రామములో జరుపబడుచున్న వివాహముల సంద
ర్భమున భజనమందిర కొనుకగా అర్ధరూపాయి వసూలుచేయు ఆచారము
కలదు. అటుల వసూలుచేయబడిన ద్రవ్యముతో 1968 వఱుష్ణ నిత్యదీపా
రాధన భక్తుడు శ్రీ గుగిళ్ళ రామనాధంచే నిర్వహింపబడుచుండెను గ్రామ
సరుకులరవాణా లేబిల్సుద్వారా వసూలుచేయబడిన రూ117-50లు మొత్త
ముతో 14-11-1967 న రామమందిరమునకు భజనసమాజమువారు రిపేర్స్
చేయించిరి. 1966 లో సిమెంట్ మూలవిరాట్ సీతారామలక్ష్మణ విగ్రహ
ములు శ్రీ కనగాల నరసయ్యగారును ఉత్సవవిగ్రహములను 1968 సంలో
శ్రీ కోయ జగన్నాధదాస్‌గారును భక్తిపూర్వకముగా సమర్పించిరి మంది
రమునకు విద్యుచ్ఛక్తికి ఏర్పాటుకైనఖర్చు రూ 200/- లు శ్రీ కొత్త
బ్రహ్మానందం, శ్రీమతి నల్లగొండ రాజమ్మగారలు చెరి సగము భరించిరి.
కరెంట్ ప్రారంభోత్సవముజూన శ్రీ తుర్లపాటి మార్కండేశ్వరరావు
గారి పాటకచేరి సీతాదేవిగారి హరికథ జరుపబడెను. బృందావన భజన
సమాజమువారిచే (చెక్క-భజన) హార్మోనియం, మృదంగము గరుడ
స్తంభము సమర్పించబడెను. శ్రీ గోళ్ళ రంగయ్య శ్రీరామపట్టాభిషేకము
మున్నగు అరడజను పెదసైజు పటములను మందిరమునకు ధర్మమొసం
గెను. నందిగామ సమితివారొసంగిన సగము కంట్రిబ్యూషనుతో
రూ 120/- లు వెచ్చించి డబల్‌రీడు హార్మోనియం, క్రొత్తడోలక్,
10 జతల తాళములు భజనమండలివారిచే సేకరించబడెను.

శ్రీ రా మా ల య ము :—

ఈగ్రామమున పూర్వ మొకప్పుడు నారాయణదేవ అను విష్ణ్వాలయ
ముండెనీ దనియు, అది శిధిలమైపోయిన పిమ్మట విష్ణ్వాలయము లేనికొఱ
తనుగు ర్తించి గ్రామస్థుల ప్రోత్సాహమున భక్తిపరులు, ఔదార్యవంతు
లైన శ్రీయుతులు కనగాలనరసయ్య రూ5,000లుఇచ్చి, సింగుము త్తయ్య


రూ3,400లుస్మా, శివకోటివెంకటగురునాధం రూ3,500లుస్మా విరాళము లొసంగి రామమందిరమును రామాలయముగ రూపొందించుట కవకాశము కల్పించిరి. ఆలయము 7-2-1969న శంకుస్థాపనగావింపబడి 9 అడుగుల లోతుపునాదితో సిమెంట్‌కాంక్రీట్‌వేసి చక్క నిడిజైన్‌తో నిర్మాణముగావింప బడెను. ఈ ఆలయ పరిపూర్తికి మిక్కిలి శ్రద్ధాసక్తులతో దీక్షతో శ్రీ సామినేని రామకోటయ్యగారు చేసినకృషి ప్రశంసాపాత్రము. ఆలయ నిర్మాణసందర్భమున గ్రామస్థులు ఉన్నత విద్యాలయ విద్యార్థులు శ్రమ దానముచేయుట గమనార్హము. శ్రీ బండి నాగయ్య శ్రీ మళ్ళ కృష్ణ తాపీ పనివారలుగా పనిచేసిరి. దైవానుగ్రహమున అచిరకాలముననే నిర్మాణము పూర్తిగావింపబడి 10-4-1970 సాధారణ నామసంవత్సర చైత్రశుద్ధ పంచమి శుక్రవారము ఉదయం 11 గంటల 15 నిముషములకు రోహిణీ నక్షత్రయుక్త మిథునలగ్న పుష్కరాంశమునందు శ్రీ రామాలయ ప్రవేశ మహోత్సవము దాతలు 1. సర్వశ్రీ శివకోటి వెంకటగురునాధం, 2 కనగాల నరసయ్య, 3. సింగు ముత్తయ్యగారలచేతను, శ్రీ కనగాల నరసయ్య దంపతులచే హనుమత్సమేత శ్రీ సీతారామలక్ష్మణ ద్వారపాలక ధ్వజప్రతిష్ఠ మహోత్సవమున్నూ అత్యంతవైభవముగా జరుపబడినది. ఈ సందర్భమున 8-4-70 అంకురార్పణ అగ్నిమథనము, వాస్తుపూజ, పరియగ్నికరణ దీక్షాధారణయున్నూ 9-4-70 పంచగవ్య, పంచామృతాది వాసన, లక్షణోద్ధారణ, నయనోన్మీలన, క్షీరాధివాస, జలాధివాస ప్రభృ తబలి, గ్రామప్రదక్షిణ, నిత్యహోమ, ధాన్యాధివాస, ధ్వజాధివాస, హోమములున్నూ 10-4-70 న విగ్రహములప్రతిష్ఠ, యంత్రస్థాపన, రత్నన్యాస, ఓషధిన్యాస, జీవన్యాస, పూర్ణాహుతి, దృష్టికుంభావహన, దిక్పూబలి ఆశీర్వచనము, శాంతిహోమాదికలాపములు మంగొల్లువా స్తవ్యులు ఆచార్య బ్రహ్మశ్రీ మేడేపల్లి యోగానందశర్మగారు శాస్త్రోక్త

ముగా జరిపించిరి. 11-4-70 శ్రీ మరడాన సాంబశివరావు భాగవతార్ గారిచే (సీతాకల్యాణము) హరికథాకాలక్షేపము, 14-4-70 హైస్కూల్ బాలికలచే బుట్టకథ శ్రీ చిట్టూరి భాస్కరరావుచే లైట్‌మ్యూజిక్ 16-4-70 కొనకంచి యువకమండలివారిచే నాటకప్రదర్శనము 17-4-70 కొనకంచి మహిళామండలివారిచే గీతాపారాయణము 19-4-70 శ్రీ రాపర్ల జనార్దనరావు (M A., B. Ed ,) Lecturer గారిచే భగవద్గీతాప్రాశస్త్యమునుగుఱించి ఉపన్యాసము నిర్వహింపబడినవి. ఈ వారముదినములు ఉదయము ప్రభాతసేవ రాత్రి భజనకాలక్షేపములు శ్రీ కొనకంచి సీతారామారావు బృందమువారిచే జరుపబడినవి. ప్రతిష్ఠలకై నఖర్చు రూ 3,000లు శ్రీ కనగాల నరసయ్యగారు భరించుటయేగాక నిత్యనైవేద్యమునకై 2 ఎకరముల 5 సెంట్లు భూదానమొసంగిరి. ధ్వజస్తంభమునకు ఇత్తడి తొడుగు వేయించుటకు వాగ్దానముగావించిరి. 1968 సంవత్సరమునుండి శ్రీ కనగాల నరసయ్యగారి కుమారుడు శ్రీ కనగాల సత్యనారాయణగారు వంశపారంపర్యముగ శాశ్వతముగ ఆలయపారిశుధ్యవిద్యుచ్ఛక్తి ఖర్చుల నొసంగుచున్నదాత. ఈ ఆలయ పరిపూర్తికి నిర్వహణకుకావలసిన యేర్పాట్లనుగుఱించి తోడ్పడిన ధార్మికులను పేర్కొనుట సమంజసమని భావింతును.


సమర్పణ వివరములు	సమర్పించిన వారలు
1	2
1. మూలవిరాట్టుల మకరతోరణం	కీ. శే. జమ్ముల వెంకటప్పయ్యగారి భార్య రంగమ్మగారు (లచ్చపాలెం)
2. ముఖమంటప ఇనుప తలుపులు కృష్ణార్జునుల – గీతాసందేశము విష్ణుమూర్తి శేషపాన్పు (తూర్పువైపుది)	శ్రీ చలవాది వెంకటసుబ్బయ్యగారు

1	2
3. త్రిమూర్తులు (దక్షిణము)	శ్రీ జూపూడి రాజయ్యగారు (నందిగామ)
4 రామాంజనేయుల విగ్రహములు (ఉత్తరము)	శ్రీ కొత్త వెంకటసత్యనారాయణ గారి భార్య ధనమ్మగారు
5. ఉత్సవమూర్తులు (పంచలోహ విగ్రహములు)	1. శ్రీ కొనకంచి వెంకటేశ్వరరావు గారి భార్య అరుంధతమ్మగారు
	2. శ్రీ కొనకంచి బ్రహ్మానందరావు గారి భార్య సేతుసావిత్రి కమలమ్మగారు
	3 శ్రీ కొనకంచి విశ్వనాథరావుగారి భార్య విమలమ్మగారు
6. గరుడవాహనమూర్తి	కీ॥ శే॥ తల్లి పున్నమ్మ, తండ్రి సూర్యనారాయణగారల జ్ఞాపకార్థము శ్రీ బొబ్బెళ్ళపాటి వెంకటబలరామారావుగారు (హైదరాబాదు) 17_10_72 (విజయదశమి)
7. భూచక్ర గొడుగు	శ్రీ కొత్తపల్లి తిరుపతయ్యగారి కు॥ శేషగిరిరావుగారు 17_10_72
8. ఉత్సవమూర్తుల మకరతోరణం	శ్రీమతి వలవల తులశమ్మగారి కు॥ రామమోహనరావుగారు (విజయవాడ) 17_10_72
9. భూదానములు :	
14 సెంట్లు పల్లం భూమి	శ్రీ గుగ్గిళ్ళ రామనాథంగారు
14 సెంట్లు పల్లం భూమి సమర్పించిన తేది 10_5_71	శ్రీ నార్నె రామయ్యగారు

ప్రతిష్ఠాపకులు శ్రీ కనగాల నరసయ్య దంపతులు




శ్రీ సీతా రామ లక్ష్మణ స్వామివారల మూలవిరాట్టులు



ఉత్సవ మూర్తులు

దాతలు :— శ్రీమతి కొనకంచి అరుంధతమ్మ, శ్రీమతి కొనకంచి సీతా సావిత్రికమలమ్మ, శ్రీమతి కొనకంచి విమలమ్మ.

32B



శ్రీ సామినేని రామకోటయ్యగారు

శ్రీ రామాలయ నిర్మాత



శ్రీ చలవాది వెంకటసుబ్బయ్యగారు

శ్రీ రామాలయ ముఖమంటపద్వారము - దాత

1	2
10. ఆలయం విద్యుచ్ఛక్తిఏర్పాటు 11. ఆలయ పరిపూర్తికి ఒక్కొక్కరు రూ 116/- లు ధర్మ మొసంగినవారు 18-3-70	శ్రీ కొత్త బ్రహ్మానందంగారు శ్రీమతి నల్లగొండ రాజమ్మగారు సర్వశ్రీ 1 కనగాల పున్నయ్య, 2 చిన్నం చెన్నయ్య, 3 కనగాల వెంకటేశ్వర్లు, 4 మానుకొండ సత్యనారాయణ భార్య రాఘవమ్మ, 5 సామినేని బిచ్చమయ్య, 6 వల్లూరిపల్లి తాతారావు (డాకరం), 7 రాచర్ల వెంకటేశ్వరు (జగ్గయ్యపేట), 8 వేముల వేదాద్రి (జగ్గయ్యపేట), 9 రేపాల లక్ష్మీనారాయణ, 10 నార్నె వెంకటగురునాధం, 11 నకరికంటి వెంకటేశ్వర్లు, 12 రేపాల రామయ్య, 13 టూటుకూరి సుబ్బారావు, 14 కనగాల వీరయ్య, 15 కసుకుర్తి వెంకటేశ్వరు, 16 కనగాల మూరయ్య, 17 కాకుమాను అప్పయ్య కు॥ వెంకటనారాయణ 18 సామినేని బక్కయ్య కు॥ వెంకయ్య, 19 సామినేని రాములు భార్య కాంతమ్మ, 20 డాక్టరు దుగ్గిరాల సత్యనారాయణ (మధిర), 21 సామినేని పిచ్చయ్య కు॥ రాఘవయ్య, 22 సామినేని వీరయ్య కు॥ రాఘవయ్య, 23 తోట బంగారు (జగ్గయ్యపేట).

గ్రా మ దే వ త లు :—

పురాతనకాలమునుండి యీ గ్రామమున ముప్పురుదేవతలు. 1. అంకమ్మ, 2. గంటలమ్మ, 3 ముత్యాలమ్మ కలరు. ఈ దేవతలను ఎవరు ప్రతిష్ఠించిరో తెలియవచ్చుటలేదు. బహుశ: ఈ గ్రామ మిచట నెలకొనినపుడె గ్రామస్థులు ఈ దేవతలను ప్రతిష్ఠించి యుండవచ్చును. శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు [గ్రామమునసబు] అంకమ్మ, గంటలమ్మ దేవతలకు సరియగుగదులను పెంకుటిగదులను కట్టించిరని పెద్దలు చెప్పె దరు. ముత్యాలమ్మగుడి గ్రామమున కుత్తరభాగమున ఒకరైతు భూమి యందున్నది. అంకమ్మ, గంటలమ్మ దేవతలగుడులు గ్రామమునకు తూర్పుగా పబ్లిక్ గ్రామకంఠస్థలమునందున్నవి. ముత్యాలమ్మ విగ్రహ మునకు అంగవై కల్యముకలిగిన కారణమున నూతన విగ్రహముచేయించి పొట్టురాయి పునఃప్రతిష్ఠ మహోత్సవసందర్భమున (22-4-1970) ప్రతి ష్ఠించబడెను. నెల్టెంవారి వంశస్థులు సర్వశ్రీ నెల్టెం సీతారామయ్య, నెల్టెం అనంతరామయ్య, పుల్లయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు మొదలగు వారు గ్రామరాశివారొసంగిన రూ 400 లనుచేర్చి తాము రూ 600 లను భరించి మొత్తం రూ 1000 లు ఖర్చుపెట్టి నూతనముగ సిమెంట్ కాంక్రీట్ స్లాబ్ వేసి గుడినికట్టించిరి. గ్రామమందేవేని పశువులపీడలు కలరా మశూచి వ్యాధులు సంభవించినపుడు కలవుకాటకములు మున్నగు ఆపదసమయ ములందు ఈ దేవతలను కొలుచుచుందురు. నెల్టెంవారి వంశమున పెద్ద కుటుంబమున ఒకరితరువాత ఒకరు గ్రామ పెద్దకాపులుగ వ్యవహరించుచు గ్రామదేవతల ఉత్సవాదులుజరిపించుట సాంప్రదాయకముగ వచ్చుచున్నది. సంవత్సరాది ఏరువాకపౌర్ణమి దినములందు గ్రామదేవతలకు బోనములు చేయుట ఆచారమైనది. ఈ దేవతల పూజాదికములు సలుపుటకు కుమ్మ రులు పూజరులుగా వ్యవహరింతురు. కొలుపుల సందర్భమున అన్ని

కులములవారుపిండివంటలతోసహా నివేదనములుచెల్లించెదరు. ఎవరి విశ్వాసము లెట్లున్నను ఈ దేవతలకొలుపు సమయమున జాతర (జంతుబలి) సలుపు ఆచారము నేటివఱకు జరుగుచుండుట అనాగరికలక్షణమని చెప్పకతప్పదు పామరులందేగాక విద్యావంతులలోకూడ యిటి మూఢాచారములందున్న విశ్వాసము క్షీణించకపోవుట చింతనీయమైన విషయము. పబ్లిక్‌స్థలములందు జాతరలు గావించబడు ఆచారము నిర్మూలనముచేయుటకు సంఘసంస్కర్తలు ముందుకువచ్చెదరని ఆశించవచ్చును. ముప్పది నలుబది సంవత్సరములక్రితము యీ కొలుపులు మిగుల ఉత్సాహవంతముగ ప్రభలుకట్టి ఊరేగింపుజరుపుట చూడముచ్చటగనుండెడిది. అట్టి ఉత్సవవేడుకలు నేడు అరుదైపోయినవి.

ఈశ్వరమ్మస్తంభము:—

ఇయ్యది విజయస్తంభమునకు ప్రక్కగా నెలకొల్పబడియున్నది. బ్రహ్మంగారి మఠస్థుడైన విశ్వబ్రాహ్మణకులస్తుడు శ్రీ రామబ్రహ్మంగారు అను నొక తపశ్శాలి, మంత్రవేత్త పూర్వమొకప్పుడు ఈ గ్రామమునకువిచ్చేసి గ్రామక్షేమమునకై గ్రామస్థులకోరికపై గ్రామమధ్యమున ఈస్తంభమునుస్థాపించియుండెనట. మరియు జగ్గయ్యపేటభద్రాచలములందుకూడ ఇట్టి ఈశ్వరమ్మస్థంభములను ఆయనప్రతిష్ఠచేసియుండెను. ఇది కొయ్యస్తంభము. సుమారు 8 అడుగుల ఎత్తుండును. దీనిక్రింద యంత్రస్థాపన జరుపబడినదని తెలియుచున్నది. చాలకాలము ఎండలకు ఎండి వానలకుతడిసి జీర్ణస్థితిలో పడిపోవుచుండుటగాంచి ధార్మికులు శ్రీయుతులు చిట్టావూరి నాగభూషణాచార్యులు ఈయన సోదరుడు బ్రహ్మానందాచార్యులుగారలు తమతండ్రి వీరభద్రయ్యగారి జ్ఞాపకచిహ్నముగా నుండునటుల ఈ ఈశ్వరస్తంభమునకు 8-1-1950 న ఇత్తడితొడుగును వేయించిరి. అడుగుభాగమున గజమెత్తు గచ్చుదిమ్మె కట్టించిరి. స్తంభము

పూ ర్తిగ శిధిలమైనట్లు కాన్పించినందున మరల ది22-4-70న గ్రామస్థులు నూతన స్తంభమును అదేపాదునందు నెలకొల్పి పూర్వపు యంత్రస్థాపన చెదరిపోకుండజేసిరి. శ్రీ చిట్టూరి సోదరులు ధర్మమొసంగిన ఇత్తడి తొడుగును తిరిగి వేయించి సిమెంటుదిమ్మె నూతనముగ కట్టించిరి. ఏరు వాక పౌర్ణమిరోజున ఈ స్తంభమునకు తప్పనిసరిగ పూజాదులొనర్ప బడుట ఆచారమైయున్నది. ఇట్టి స్తంభము ఈ గ్రామమందుండుట యొక విశిష్టతగ కాన్పించును. ఈ స్తంభస్థాపన జరిగినపుడే చిఱుమామిళ్ళవారి కోట బురుజులపై రెండుదిశల యీ మంత్రవేత్త జెండాలు ప్రతిష్ఠించె నట. ఆ బురుజులు ఆ జెండాలు నేడు చరిత్రలో చెరిగిపోయినవి.

అ లే క స్వా మి మ ఠ ము :—

1915 సంవత్సరప్రాంతమున అలేకస్వామియను ఓడ్రదేశ స్థుడు జైనమతావలంబి యీ గ్రామమునకువచ్చెను. ఆయనగారికి గ్రామ మున కొందఱుశిష్యులేర్పడుటవలన ఇచ్చట ఆయన స్థిరనివాసమేర్పరచు కొనెను. ప్రస్తుతము పాలంకి ఆదెమ్మఇల్లు ఒకప్పుడు అలేకస్వామి మఠము. దానికితోడు కొద్దిభూమి యీ మఠమునకు గ్రామస్థులు కొని యిచ్చిరి. ప్రతిదినము వేకువనేలేచి కాలకృత్యములు తీర్చుకొని స్నాన మాచరించి బిగ్గఱగా 'అలేక్' అను వచనములతో ప్రార్థన సలుపుచుండెడి వాడు. తలనుండి పాదములవఱకు జటాజూటము మిక్కిలి పెద్దదిగాఉండి పిన్నలకు భయముగొల్పెడిది. దానిని చుట్టుగాముడిచి తలపైనుంచినపుడు ఒకనల్లని త్రాచుచుట్టువలె కన్పించెడిది. కలరా, మశూచి గ్రామములందు ప్రబలినపుడు బాగుచేయుచు భూతవైద్యమునందు ప్రసిద్ధుడని పేర్వడసెను. మఠమునందున్న హోమగుండమున నిత్యాగ్నిహోత్రముండెడిది. ప్రార్థ నానంతరము రోగముల నివారణకై వచ్చిన ఆర్తులకు గోమూత్ర తీర్థమును హోమగుండములోని భస్మమునిచ్చి ప్రసాదమొసంగి పంపెడివాడు.

ప్రతిసంవత్సరము కా ర్తీకపౌర్ణమిరోజున అమృతభాండమునెత్తుట ఒక ఆచారముగలదు. ఆ దినమున కడుదూరప్రాంతమునందున్న యీతని శిష్యులు, గ్రామస్థులు చుట్టుపట్ల గ్రామాదులప్రజలు వేలమందివిచ్చేసి, యీయుత్సవమునపాల్గొనివారు. అమృతభాండఉత్సవమున'అలేక్‌భజన' చేయుట కొన్ని (మృణ్మయభాండములనిండ) పాలు, రకరకములపండ్లు పంచదారకలిపిన ప్రసాదమును పంచిపెట్టుట జరుపబడును. ఈ ప్రసాదమ్ము నేటి ఫ్రూట్‌సాలట్ మాదిరిగ కడురుచికరముగ అమృతప్రాయముగ నుండెడిదనిన అతిశయోక్తికానేరదు. వర్ణ వివక్షతలేక అందరును ఈ ప్రసాదమును స్వీకరించెడివారు. ఈ మఠముదాపున ఒక జైన మందిరము ప్రార్థనలకొఱకు నిర్మాణము గావింపబడినది. అది ఒక శూన్యమందిరము. ఇప్పటికిని అది గ్రంథాలయావరణమంచు చెక్కుచెదరక నిలిచియున్నది. దీపపువెలుతురునకు పురుగులు నశించునను ఉద్దేశ్యముతో సాయంకాల మునకు పూర్వమేభుజించి అహింసాసిద్ధాంతమును తు. చ. పాటించెడివాడు. 15 సం॥లకాలము శాయమ్మ అను శిష్యురాలితో ఈ గ్రామమందునివసించి ఈయనయందు భక్తివిశ్వాసములు తగ్గిపోయిన సమయమున ఇచట మఠముఆస్తిని అమ్మికొని గుంటూరునందొక ఆశ్రమము నెలకొల్పి కొలది సంవత్సరములపిమ్మట చనిపోయినాడు.


బొ ద్దా యి (బొ ద్దు రా యి):—

బొద్దురాయిగ్రామమున కూరడిపోసి వీధులనేర్పఅచునప్పుడు ఆ గ్రామమున నివసింపనుండెడి ప్రజలశాంతి భద్రతలను కాపాడుచుండు టకై గ్రామ మధ్యరంగమునందొకానొక మంత్రశాస్త్రధురీణునిచే యంత్ర స్థాపనచేయించి దానిపై నిబొద్దురాతినినిల్పుట సనాతనాచారము. ఆ యంత్ర మొక దేవతనుద్దేశించి స్థాపింపబడుటచే దాని కధిష్ఠాతయగు దేవతవలన కోరికలు సిద్ధించుచుండునను విశ్వాసమే ఈ స్థాపనకు కారణము. భౌతిక


శాస్త్ర పరిశోధనలు విజృంభించి పంచభూతములచే నానావిధములుగ నూడిగములనుచేయించుకొన్న నిప్పటి నవీన నాగరికతా కాలమునందీలాటి నమ్మకములు తగ్గిపోపుచున్ననూ జానపదులయందింకనూ సనాతన పద్ధతులయందే విశ్వాసము నిలచియున్నది. ఇందువలననే ఇప్పటికిని గ్రామమునకేదేని పశువ్యాధి లేక వాంతి, బేధి మున్నగు వ్యాధులు మనుజులకు తటస్థించినపుడా దేవతల సహాయమువలన నా యాపదలనుండి విముక్తి నొందుటను నమ్మకముతో బొడ్డాతికడను శక్తిదేవళములకడను బలుల నర్పించుట మున్నగు వామాచారకృత్యములు జరుగుచున్నవి. ఆధునికులలో కొందరీపద్ధతి హింసాకరమని ప్రయోజన రాహిత్యమని తెలుసికొనుటకు తగిన పరిజ్ఞానము కలిగిన వారలుగనున్నను మూఢాచారములతో బంధింపబడినసంఘము నెదుర్కొనుటకు శక్తిచాలనివారై తటస్థింపమును వహించియున్నారు. ఈ గ్రామదేవతి బహుకాలము గడచినదిగాన ప్రబంధమమున గ్రామ నిర్మాణకాలమున బొడ్రాయి నెక్కడస్థాపించిరో యిప్పటివారికెవ్వరికినితెలియదు. బొడ్రాయిలేనిది గొప్పలోపమని తలచి యీ కొఱతను నివారించుటకుగాను 12-8-1917 కు సరియగు పింగళ వత్సర శ్రావణబహుళ ఏం ఆదివారమునాడు బొడ్రాయిస్థాపన జరుపబడెను. ఈ గ్రామాధికారియగు శ్రీ కాకుమాను పిచ్చయ్యగారి దినచర్య పుస్తకమునందాపినమున జరిగినసంగతి యంతయు గ్రంథస్థముగావింప బడియున్నది. అందున్న విషయములు ఈదిగువ పొందుపరచబడినైనది.

"దాదాపుగ రెండుమాసములనుండి కలరావ్యాధి అంకురితమై నేటిదనుక రమారమి పదునిదినను దనవాత పైచికొనియెను. ఈ గ్రామము ఆరోగ్యయుతమైనచని భావించియున్నందుకు ఇట్లు జరుగుటకేదేని కారణముండవలయును. పరమార్థ విచారణ సిద్ధాంతమునసరించి అంతయును భగవన్నిర్ణయమనునది అంగీకార్హమేయైనను ప్రపంచమునకుపాదేయమగు

B.G.A



నమితి ప్రాథమిక పాఠశాల




శ్రీ అనుముల రామగోవిందశర్మ మెమోరియల్

లోకల్‌ఫండు ఆస్పుపత్రి & మాతా శిశు పోషణాలయము



డాక్టరు శ్రీ కైవారపు హరిగోపాలకృష్ణమూర్తి గారు

ప్రసూతి వైద్య నిష్ణాతుడు



శ్రీ॥ చే॥ వకరికంటి విశ్వనాథంగారు

ఆసుపత్రి భవన నిర్మాత

కార్యకారణ సంబంధమునుబట్టి పామర జనాంగీకారమగు విషయములను కొంతవఱకు విశ్వసింపకతప్పదు. బొడ్రాయి యనునది ప్రతిగ్రామమునకు దానిని నిర్మాణకాలములో స్థాపించబడునది. మా గ్రామము అతి పురాతన మనుటకు దీనిపాటిమన్నే సాదృశ్యము. సాధారణముగ నొక శతాబ్దము కొక యడుగుపాటిమంటి వృద్ధిని లెక్కగాగైకొని చూచినచో దాదాపుగ పదునాలుగు అడుగులలోతు దనుకపాటిమన్నుగల ఈ గ్రామము పదునాలుగు శతాబ్దములక్రిందటిదని చెప్పుటకు సందియములేదు. ఇట్టి స్థితిలో గ్రామ సృష్ట్యాదినిస్థాపించిన బొడ్రాయియందణగియున్నదో ఇప్పటికి జీవించియున్న వృద్ధులకేతెలియదు. కొందఱు పోయినదనెదరు. కొందఱు భూమియందణగియున్నదనెదరు. ఎటులైననేమి ? బొడ్డురాయిలేకుండుట గ్రామక్షేమమునకు భంగకరమని భావించెడు జనప్రతీతిని అనుసరించుట అనావశ్యకముగాదు. ఈ యంశము కొంతకాలమునుండి హృద్రోగమైయున్నను కలరావ్యాధినివారణకు చికిత్సచేయుచున్న శ్రీ సద్గురు సచ్చిదానంద అలేకస్వామి (లక్ష్మణదాసు) ఈ లోపమును తీర్చుటకై వాగ్దానమొనర్చి టంజేసి తత్ప్రయత్నమును గావించితిమి. గ్రామ మధ్యమున యంత్రస్థాపనచేసి బొడ్రాయిని స్థాపింపజేయుట యను మహాకార్యము మా గ్రామమునందెన్ని శతాబ్దములక్రింద జరిగినదోగాని నాటికి నేటమ్మహాకార్యము మా కాలమున జరుగుట తటస్థించినందుకు ఈ దినమును మిక్కిలి సుదినముగను, మా జీవితములలోనికెల్ల మిక్కిలి పవిత్రమైనదియును యుత్కృష్టమైనదియును నగు సంతోషదివసముగను భావింపవలసియున్నది. ఎటుచూచినను పదియంగుళములు వెడల్పుగల రేకుపైని శ్రీ స్వామివారి యానతిప్రకారము శ్రీ చిట్టూరి వీరభద్రయ్యయను మా గ్రామవాస్తవ్యుడగు విశ్వబ్రాహ్మణుడు చక్కగ తెలుగు ఓఙ్కారాక్షరములు గల బీజాక్షర సమన్వితమగు చక్రమును చక్కగ సిద్ధపఱచెను. ఉత్సాహ

పూరితులగు మా గ్రామయువకులు మంచి పొలపురాయిని మిగులశ్రమతో సాధించి మూడుజతల ఎద్దులనుగట్టిన బండిపై దెచ్చి గ్రామమధ్యమున దింపిరి. సాధన సామగ్రియంతయు గతదినమున సిద్ధపఱచుకొని ఉదయానంతరము ఎనిమిది ముప్పాతిక గడియలకు కన్యాలగ్న నిర్ణయముచేసి తత్పూర్వమే వాద్యములతో యంత్రమును నిర్ణీతస్థానముకు మహదుత్సవముతోచేర్చిరి. జనులందఱు మహదానందభరితులై తలకొక కొబ్బరికాయ గైకొనివచ్చిరి. వాద్యములు చెవులు చిల్లులుపడుచున్నట్లు మ్రోగుచుండెను. పూజార్థమై తెచ్చిన పసుపు కుంకుమలు కుప్పలు కుప్పలుగ పడియుండెను. ఫలహారము పళ్ళెములకొలదిగ నిండుచుండెను. సకాలమే తెంచెను. భగవత్పూజనచేసి బొడ్డాతికై త్రవ్విన స్థానముకడ శ్రీ స్వామికి మడిమెలదనుక వ్రేలాడుచున్న జటలతో మహాఋషి శ్రేష్ఠునివలె నిలువంబడి 'హేమహాప్రభో యిస్ గావూ(కూ సర్వమంగళకరో' యని ఉచ్చైస్వనముతో పలుకుసరికి వారిధ్వనితోపాటు వెడలిన జయ జయా రావములు నింగిముట్టెను. చప్పట్లధ్వని భూనభోంతరము వ్యాపించెను. కొబ్బరికాయల పటా పటా రావము లొకగంటదనుక మ్రోగినవనిన నతిశయోక్తి కాజాలదు. ఇట్లు స్థాపనకార్యము పూర్తియైనవెనుక సూటఎనిమిది బండెలనీళ్లు శాంత్యర్థమై పోసిరి. నలుబది దినములదనుక నిశ్లేపోయుచుండుటకు స్వామి యాజ్ఞయయ్యెను. ఆ పిమ్మట శాంతిపూర్తిగాబడును. వ్రేక్షకులగు ప్రజలకు ఫలహారములు పంచిపెట్టునప్పటికి మార్తాండుడు మధ్యాహ్నము నతిక్రమించెను. అందఱును తమ తమ స్థానములకేగిరి. ఈ మహత్కార్యమును అనేక శతాబ్దములకుపిమ్మట మా కాలములో చేయగలిగితిమను సంతోషమును మరల నొకసారితెల్పుచు నీ విషయమును గ్రంథస్థము గావించితిమి. ఘటముల స్థిరములు సంపదలు బుద్బుదప్రాయములు. ఈలాటి ప్రతిష్ఠాపనములు చిరస్థాయులు. దైవము సహాయపడి

నచో నీ ప్రతిష్ఠాపన మెన్నో శతాబ్దుల దనుకనో స్థాయిగనుంటునని విశ్వసించుచున్నాము, ఈ స్థాపన దినమునుతెలిపెడి శాసనము నొకదానిని దీనిప్రక్కన "గ్రామ రక్షణార్థ మీ బొడ్డురాతి క్రింద శాలివాహన శకము 1839 నకు సరియగు పింగళవత్సర శ్రావణ బహుళ ౦౦ లు ఆదివారము ఉదయము కన్యాలగ్నమున శ్రీ అవధూత సద్గురు సచ్చిదానంద సరస్వతీ స్వాములగు లక్ష్మణదాసను యలేఖస్వామిచే యంత్ర స్థాపనము గావింప బడినది."యను నక్షరములతో శాసన ముంచబడెను. సత్కార్యానుష్ఠాన మునకును పాపకార్య విముఖత్వమునకును వలయు శక్తియుక్తులను దైవము ప్రసాదించుగాత. తథాస్తు."

"ఓం శాంతి శాంతి శాంతిః"

శ్రీ కాకుమాను పిచ్చయ్యగారి డైరీపుస్తకమునుండి శ్రీ కొనకంచి చక్రధరరావుపంతులుగారు సుజ్ఞాన ప్రద లిఖితమాసపత్రిక యందు ఉల్లేఖించి యుండిరి,

బొడ్డురాయి – పునఃప్రతిష్ఠా మహోత్సవము :—

బొడ్డురాయి స్థానచలనముచే గ్రామశ్రేయస్సును కాంక్షించి తిరిగి ప్రతిష్ఠించవలెనను సంకల్పము గ్రామప్రజలందు గలిగెను. తత్కారణమున ప్రతిష్ఠానిర్వహణకొఱకు మూడుకమిటీలు ఏర్పాటుచేయబడెను. ఒకటవకమిటీయందు సర్వశ్రీ 1. నెల్లెం అనంతరామయ్య, 2. కనగాల పున్నయ్య, 3. వకిరికికంటి వెంకటేశ్వర్లు, 4. కాకుమాను చౌదరయ్య 5. నలబోతు రామనాథం, 6. మానుకొండ సీతారామయ్య సభ్యులుగను రెండవకమిటీయందు సర్వశ్రీ 1. కాకుమాను ఆదినారాయణ, 2. చిన్నం ప్రసాదు, 3. కన్నేటి వెంకటప్పయ్య, 4. నెల్లెం నరసింహారావు, 5. కాకుమాను రామకోటేశ్వరరావు సభ్యులుగను, మూడవకమిటీయందు

సర్వశ్రీ 1. చిన్నం చెన్నయ్య, 2. మాదల పరంధామయ్య, 3. నెల్టెం సీతారామయ్య, 4. కనగాల మాధవరావు, 5. మాదల హనుమయ్య, 6. మానుకొండ నారాయణ, 7. ముగత జానకిరామయ్య సభ్యులుగను నియామకము చేయబడిరి. ఈ మూడుకమిటీలకు తోడుగా మానేజ్‌మెంట్ చేయుటకు శ్రీ నకరికంటి విశ్వనాధం, కోశాధిపతిగా శ్రీ కొనకంచి చిన వెంకటేశ్వరరావు చందాలు వగైరా వసూలు పరచుటకు శ్రీ దేవరపల్లి సత్యనారాయణరెడ్డి, ధాన్యము, కందులు వసూలు చేయుటకు శ్రీ కనగాల వెంకటేశ్వర్లు, శ్రీ కనగాల సత్యనారాయణ మరికొందరు యువకులు పెద్దలు యేర్పాటుగావింపబడిన వీ రందఱు తమ శక్తి సామర్థ్యముల ప్రదర్శించి గ్రామ పౌరుల సహకారముతో ప్రతిష్టా కార్యక్రమమును జయప్రద మొనర్చిరి. చందాల మూలమున రూ 1000 లును, 1968–69 సం॥ గ్రామ రాశిపాటల ద్రవ్యము రూ 2000 లును, 1969–70 సం॥ గ్రామరాశిపాటల ద్రవ్యము రూ 1000 లును, ఇతరముగా సేకరింపబడిన రూ 1100 లును మొత్తం రూ 5,100 లు ఖర్చుచేయబడెను.

18–4 79 అంకురార్పణ; 20–4 70, 21–4–70 నిత్య హోమాది కార్యక్రమములు పూర్తిచేయబడిన పిమ్మట 22–4–70 సాధారణ నామ సంవత్సర చైత్ర బహుళ పాడ్యమి బుధవారము స్వాతీ నక్షత్ర యుక్త మిధున లగ్నమందు ఉదయం గం. 10–50 ని. లకు ప్రతిష్టా మహోత్సము కడుపై భవముగ జరుపబడెను. దీనితోపాటు ముత్యా లమ్మ విగ్రహ, ఈశ్వరమ్మ స్తంభ ప్రతిష్టలుగూడ జరిగెను. గ్రామ పక్ష మున పెద్దకాపు శ్రీ నెల్టెం సీతారామయ్యగారు సతీ సమేతముగ పీటలపై కూర్చుండి ప్రతిష్టా కార్యక్రమముజరిపించిరి. తెనాలి తాలూకా వడ్లమూడి వాస్తవ్యులు శ్రీ జగద్గురు శ్రీ కంచికామకోటి పీఠాధిపతిచే ఆగమవాచ స్పతి బిరుదునందిన శ్రీ వడ్లమూడి మల్లికార్జునదీక్షితులుగారు ప్రతిష్టాచా

ర్యులుగ నుండిరి. అదే రోజున పగలు 12 గంటలకు గ్రామ పశు సంప దాభివృద్ధి నుద్దేశించి "పృషోత్సర్జనము" (ఆబోతునువేయుట) జరిగెను. శాంతికొరకు సాయంకాలము 20 బస్తాల బియ్యము వంటచేయబడి చుట్టు పట్టు గ్రామాదులనుండి వచ్చిన వేలాది బీద ప్రజల 'కన్నదానము' చేయ బడెను, రాత్రి వైజ్ఞానిక ప్రదర్శనములతో కార్యక్రమము ముగింపుచేయ బడెను. ఈ బొడ్డురాయి పునఃప్రతిష్ఠ 55 సం॥ల తదనంతరము గ్రామ ప్రజల అభీష్టానుసారము గ్రామ క్షేమము నుద్దేశించి జరుపబడుట గ్రామ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టమని చెప్పనగును.

తోటలు

ఈ గ్రామములో (1) కాకుమాను వారితోట – స్థాపకుడు: శ్రీ కాకుమాను చెంచయ్య (2) నకరికంటి వారి తోట – స్థాపకుడు: శ్రీ నకరికంటి పుల్లయ్య (3) చిన్నం వారి తోట – స్థాపకుడు: శ్రీ చిన్నం లక్ష్మయ్య (4) కొత్తవారి తోట – స్థాపకుడు: శ్రీ కొత్త రామయ్య (5) నారినవారితోట – స్థాపకుడు: శ్రీ నారిన వెంకయ్య (6) మాదలవారి తోట – స్థాపకుడు: శ్రీ మాదల వెంకటస్వామి (7) అప్పయ్యగారితోట– స్థాపకుడు: శ్రీ కొణకంచి వెంకటప్పయ్య (8) నాగిరెడ్డితోట – స్థాపకుడు: శ్రీ బెజవాడ నాగిరెడ్డి. వీనిలో మూడు గ్రామమున కుత్తర భాగమునను మూడు ప్రాగ్భాగమునను ఒకటి దక్షిణమునను గలవు. వీనిలో నాగిరెడ్డితోట తక్కినవానికంటె ప్రాచీనము. శేషించిన వన్నియును నూరు సంవత్సరముల లోపున వేయబడినవి. ఈ తోటలలో కొత్తవారి తోట మాత్రము ప్రస్తుతము తోట పైరులు సాగుచేయబడుచు జీవనోపాధి కొఱకుపయోగింపబడుచున్నది. కొణకంచివారి తోట నామరూపములు లేకుండ పోయినది. నార్నెవారితోట నశింపైనది. తక్కినవాని నిప్పుడు

బీటిభూములుగ పశువుల మేత కుపయోగించుకొనుచు ఫలవృక్షములేమైన నుండినచో వాని ఫలముల నాయా స్థాపకుల వంశీయు లనుభవించు చున్నారు. తోటనువేయుటకై ప్రయత్నించిన మనుజుడు ప్రప్రథమమున చిన్న చిన్న మొక్కలను నాటి వానిని కాపాడుట కెంతయో శ్రమనొంద వలసిన వాడగుచున్నాడు. అవి ఫలముల కందెకి కాలము దనుక కొన్ని వత్సరములు దాని సేవ్యమువలన లభియించెడి యాదాయమును పోగొట్టు కొనుచున్నాడు. ఇట్టి శ్రమను, నష్టమును భరియించుటయం దా స్థాపకు నికి కొంత పారమార్థిక చింతన ముండకపోదు. ఇయ్యది సప్త సంతాన ములలో నొక్కటి "శ్లో॥ తటాకం ధన నిక్షేపం బ్రహ్మస్థాప్యం శివాల యం, ఆరామ కృతి కూపాని సప్త సంతాన ముచ్యతే" అను నార్యోక్తి ననుసరించియే ఈ కార్య ముపక్రమింప బడుచున్నది. తాత్కాలిక ఫల దాయకములగు జామ, దానిమ్మ, నిమ్మ, నారింజ, అనటి మున్నగు ఫల వృక్షములను వేయు నాతడు తాత్కాలి కాదాయమును వాంఛించుటకు కొంత యవకాశముండును కాని; చింతలు, మామిళ్ల, నేరేళ్ల మొదలు గాగల వృక్షములతో తోటలు వేయు నాతని కాచెట్లను వేయుటలో కొంత విశాల భావ ముండుననుట యందాక్షేపణ ముండజాలదు. వృక్షము పక్షుల కావాస స్థానముగ పరమాత్మునిచే నియమితమై యున్నది. దాని కోటర ముల యం దెన్నియో పక్షులు వసియించుచుండును. ఊర్ధ్వ శాఖల యం దెన్నియో పక్షులు గూండ్లను కట్టుకొనును. ఉడుతలు మున్నగు నల్ప ప్రాణికోట్లెన్నిటికో వృక్షమాధారము. ఇట్టి మహోపకారమగు వృక్ష మును స్థాపించిన మానవుడు స్వాభావికముగనే యొక మహత్తర కృత్య మును గావించిన వాడగుచున్నాడు. ఇందువలననే పెద్దలు దీనిని సప్త సంతానములలో నొకటిగ చేర్చియున్నారు. సర్వస్వమును ప్రజాసేవ కర్పించుట యనునంతటి ప్రబల త్యాగము నా స్థాపకులు చేయ సాహ

సింపకున్నను మన చారిత్రమునం దా తోటలను స్థాపించిన యుదారచిత్తు
లను స్మరియించుట చారిత్రమునకు వన్నెదెచ్చుటయే యగును. ఇక
సర్వస్వమును ప్రజోపయోగమున కర్పించిన పుణ్యమూ ర్తి ఎవరైన
నున్నచో నాతడు పరమ పూజనీయుడని వేరుగ జెప్పనక్కరలేదు. అట్టి
వాడు బెజవాడ నాగిరెడ్డి. ఈతడు దాదాపుగ పది ఎకరముల పైశాల్యం
గల సుక్షేత్రములో తోటను పైచి దాని ఫలము ననుభవించుటకు ప్రజ
లందరను బాధ్యులుగ నొనర్చి ధర్మార్పముగ నొసగి కీర్తివంతు డాయెను.
తదుపరి ప్రజాభీష్టము ననుసరించి తాను స్థాపించిన తోట ఆదాయమును
శ్రీ రాజనరేంద్రస్వామివారి కల్యాణోత్సవమునకు తానే ధర్మకర్తగ
వ్యవహరించి వినియోగించుచుండెడివాడు. ఇప్పటికి సుమారు డెబ్బది,
ఎనుబది సంవత్సరములనుండి నాగిరెడ్డి తోపు ఆదాయము శ్రీస్వామివారికే
చెందుచున్నది. మటియు ఈ తోపు పంచార జాతులవారికి నీడ నిచ్చుచు
బీదసాదలకు ప్రయోజనకారిగనున్నది. గాన నాగిరెడ్డి పేరు పెపకు లంద
రిలో చుక్కలలోని చంద్రునివలె నతి ప్రకాశవంతమై దనరారుచుండ
గలదు. ఇట్టి మహోదారకార్యమును కేవల పరమార్థ బుద్ధితో ప్రజాసే
వయే పరమాత్మ సేవ యని తలచి పరమేశ్వరార్పణముగ నొనర్చుట
సామాన్య కార్యముగాదు. రాజాధిరాజులు సయితము తమ సామ్రాజ్యము
లను విడచి రికహస్తములతోడనే నశియించిరి. మన నాగిరెడ్డికూడ
యట్లే తనవెంట నేమియు గొంపోవలేదు. గాని తాను జీవించియుండగనే
మానవుని జీవిత పరమార్థము తెలిసికొనగలిగెను. తా నొనర్చిన యత్య
దారకార్యమువలన నేటికిని ప్రతి మనుజునిచేతను నాగిరెడ్డి స్మరియింప
బడుచున్నాడు. ఇట్టి త్యాగశీలుని, ఇట్టి పరమార్థవేత్తను పుత్రునిగాబడసిన
ఈ గ్రామ మాత ఎంతయు ధన్యురాలు.

చిరుమామిళ్ళవారి తోపు, సుబ్బరాజు తోపు అనునవి తింత్రిణీ
(చింతలు) వృక్షసమాకీర్ణములై యుండెను. కాని వానిని వానియందలి

సత్వముగలవార లమ్ముకొనియున్నందున, కొనినవారలు చెట్లను నరకి వైచి సేవ్యపు భూముల నొనర్చుకొనిరి. ఇటీవల కాలమున కొలది సంవత్సరములక్రిందట కనగాల నరసయ్య మామిడితోటను, గుగ్గిళ్ళ రామనాధం, పందిటి పెదనరిసిరెడి చిన్న తోటలను వేసిరి. ఇవి యిప్పుడిప్పుడే ఫలసాయము నిచ్చుచున్నవి. తోటలు వేయుటలో మటీయొక పరమార్థము గలదనుట సత్యేతరముగాదు. వర్షాధారమునకు వృక్షము లావశ్యకమని శాస్త్రవేత్తలు నుడుపుటంబట్టి నేటికాలమున పబ్లిక్ సంస్థలందు వనమహోత్సవములు ప్రతి సంవత్సరము జరుపుచుండుట యాచారమైనదిగదా: పరిశుభ్రమైన, నిర్మలమైన గాలి నొసంగుటకుకూడ వృక్షముల యావశ్యకతెంతేని గలదు. అందుచే పచ్చని వృక్షరాజములతో, వనములతో విరాజిల్లు గ్రామములు సౌభాగ్యవంతములని చెప్పదగును.

బావులు

పూర్వము ప్రజోపయోగము నిమిత్తము పెద్ద పెద్ద దిగుడు బావులు త్రవ్వించి భావిచుట్టును లోతు రాతి కట్టడము చేయించి మెట్లు కట్టించెడివారు. సప్త సంతానములలో బావులుగూడ చేరియున్నందున బావులు త్రవ్వించుటొక పుణ్య కార్యముగ భావించుట గలదు. గిలక ఏర్పాటు చేయబడని చేదుడుబావులుకూడ ఉండెడివి. ఈ గ్రామమున ముఖ్యముగా చెప్పదగినవి పండ్రెండు బావులు గలవు. ఇందు నాలుగు బావులు పూర్తిగ శిధిలమై పూడిపోయినవి.

1. ఉన్నమువారి బావి;— గ్రామమున కుత్తరముగ నారసానివారి దొడ్డి కానుకొని యున్నబావి. ఇది దీని నెవరు త్రవ్వించిరో తెలియదు. దీని జల పెట్టదని పుష్కలముగ నీరుండెడిదని చెప్పెదరు. నారసాని నరసింహం ఈ బావికి మోటవేసి నీరు పారించుకొని తోటవేసెడివాడు. బావి రాతి కట్టడము పడిపోయి చాలభాగము పూడిపోయినది.

2. అచ్చన్న బావి:— దీనిని అచ్చన్న అనునతడు త్రవ్వించి యుండనోపు. దీని జలలు గొప్పవనియు, ఒకేపర్యాయము మూడు, నాలుగు మోటల నీరందజేయగలిగి తూర్పు మాగాణి భూమి సుమారు 40 ఎకరములు సాగు చేయబడినదాయు వృద్ధులు చెప్పుదురు. ఇప్పు డిది పూర్తిగ పూడిపోయినది. బావి స్థలమును పరిక్కరైతు లాక్రమణ చేసియున్నారు.

3. దక్షిణపు బావి:— త్రవ్వించిన దెవ్వరో తెలియదు. దక్షిణాదినుండి వచ్చిన కొందరు రైతులు ఈ ప్రదేశమున మేకలుమేపు చుండగా ఒకమేక బావి కనుపించకుండా నాక్రమించుకొని పెద్ద వృక్ష ములుగ పెరిగిపోయిన పొదలలోనుండి బావిలోనికి దిగి నీరు త్రాగి వచ్చుటగాంచి అచ్చట బావియున్నదని గ్రహించిరి. ఊరికి దక్షిణముగ నున్నందున దీని కీ పేరు వచ్చియుండవచ్చును. దీని నీరు త్రాగుటకు మంచినీరై నందున శ్రీ మానుకొండ నరసయ్య, విరాళములు పోగుచేసి చేదుబావిగ మార్పించి రాతి కట్టుబడి చేయించినాడు.

4. బుచ్చయ్యగారి బావి:— దీని నెవ్వరు త్రవ్వించిరో ఎరుంగుటకు సాధనములు లేవు. వాసిరెడ్డివారిచే ఆక్రమబిడ్డకరణముగ నొసంగబడి తన్మూలమున చిరుమామిళ్ళవారికి మొఖాసాగ్రామముగనుండి నప్పుడు వారిలో నొకరగు బుచ్చయ్యగారి పరిపాలనా కాలమున తమ కోటకు నై ఋతిమూలననున్న భూమి నెందులకో త్రవ్వించుచుండ రాతితో కప్పబడియున్న నీ బావి లభించెననియును, అప్పటినుండి దీనికి బుచ్చయ్యగారిబావి యనుపేరు వాడుకలోనికి వచ్చెననియును చెప్పుదురు. బావి కమర్పబడియున్న రాతి కట్టడమునుబట్టి ఇది మిక్కిలి సనాతన కాలపు బావి యని చెప్పుట కాక్షేపణము గన్పట్టదు. దీనిలోని నీరు తక్కువగుటయు, పూడిక తీయుటయును సాధారణముగ నెప్పుడును

తటస్థించలేదు. తమ యింట్లో యావరణములయందు విరివిగ బావులను త్రవ్వింపబడని కాలమున చాలమంది దీని నీటిని తెచ్చుకొనుచుండిరి గాని యిప్పు డా యావశ్యకత తప్పిపోయినది. సన్నిహితము నంచున్న యొకటి రెండిండ్లవారలు మాత్ర మిప్పు డీ బావిని వాడుకొనుచున్నారు. దీనిలో నొక పీరు దొరకెననియును, యిప్పుడు పోచంపల్లి గ్రామములో నున్న తల్లిపీరనునదియే యా దొరకిన పీరనియును, ఆ పీరు బుచ్చయ్య గారి కాలమున లభియించుటవలన వారే దాని నాగ్రామమున ప్రతిష్ఠించి రనియును యొక కథ గలదు. ఈ గ్రామమున బ్రతిష్ఠింపక దానిని పోచంపల్లి యం దేల జేర్చిరో దురూహ్యము.

ఇప్పటికిని ప్రతి సంవత్సరము పీర్ల పండుగలో పదియవ నాడు ఈ పీరును బట్టినవాడు వాయిద్యములతో నీ బావికడ కేతెంచి ముమ్మారు ప్రదక్షిణము నర్పించి పోవుచుండును. మరియు నిప్పటికిని యీ గ్రామోద్యోగులు గ్రామపక్షమునం దొక యర్థరూపాయిని కానుకగ నిచ్చుచుందురు. బుచ్చయ్యగారిపేరు – పీరుమూలమునను, బావిమూలము నను శాశ్వతమై దనరారు చున్నది.

5. మాదిగపల్లె బావి:— ఇది మాదిగపల్లె నానుకొని ఒక ర్తె తు భూమిలో వున్నది. మాదిగపల్లె వారందరు దీని యుపయోగము పొందుచున్నారు. కొలదికాలముక్రిందట ప్రభుత్వమువారు దీనిని దిగుడు బావిగ మార్చి సిమెంటు రాళ్ళతో కట్టుబడి చేయించినారు.

6. పీర్ల చావిడి బావి (గాయంవారి బావి) :— ఇది మహమ్మదీయులు నివసించెడి ప్రాంతమునకు సామీప్యమున పీర్ల చావిడి వెనుక భాగమున నున్నది. దీనిని మహమ్మదీయు లెక్కువగ నుపయోగించు కొనుచున్నారు. దీని నీరు మంచి నీరని పేరున్నది. దీనినికూడ ప్రభు త్వమువారు గిరకలతో కూడియున్న దిగుడుబావిగ మార్పించి రాతి కట్టు

బడి చేయించినారు. ఈ బావిని పూర్వము త్రవ్వించిన గాయమువారి వంశజులు యిప్పుడీ గ్రామమున యెవరును లేరు.

7. బసవమ్మ బావి:— ఈ బావి సామీప్యమున నొక విశ్వ బ్రాహ్మణుని యిల్లు గలదు. ఈ బావిని, విశ్వబ్రాహ్మణ కుటుంబమునకు జెందిన బసవమ్మ త్రవ్వించిన దందురు. అందుకే యీబావి కాపేరువచ్చి యుండవచ్చును. ఇది శివాలయమంటపమున కీశాన్యముగనుండి యుండెడిది. ఇప్పు డిది పూ ర్తిగ పూడిపోయి, నామరూపములు లేకుండ పోయినది. ఈ బావి స్థలము శ్రీ వెలదినేని సత్యనారాయణ యావరణ లోనికి వచ్చినది.

8. కమ్మరవారి బావి :— ఇది విశ్వబ్రాహ్మణ కులస్తుడు కోటయ్యచే త్రవ్వించబడినదని చెప్పుదురు. కొంతవరకు దిగుడుబావి. అందు మరల చేదుడుబావిగ నుండెడిది. దీని నీరు చాలమంది జనులు వాడుకొనుచుండెడివారు. ఇప్పుడిది పూ ర్తిగ పూడ్చివేయబడినందున బావి స్థలము శ్రీ కొణకంచి పురుషో త్తమరావుగారు దొడ్డి స్థలముగ నుండుటకు గాను కొనియుండిరి.

9. బుంగబావి :— ఇది చేదుడుబావిగనే యున్నది. ఇది కొణకంచి కరణాల పాటిపెరళ్ల స్థలములో నుండుటచేత, వారల వంశ స్థులెవరో దీనిని త్రవ్వించి యుందురు. దీని యుపయోగ మెవ్వరును యిప్పుడు పొందుచున్నట్లు కాన్పించదు.

10. పరంధామయ్య బావి :— ఇది నాగిరెడ్డిపోపుకు పశ్చిమ ముగ కోయవారి పొలములో పుండెడిది. పూ ర్తి గ శిథిలమైపోయినది. దీనిని శ్రీ మాదల పరంధామయ్య త్రవ్వించుటనుబట్టి దీని కాపేరు వచ్చినది. ఒకప్పు డిది యూరంతటికి మంచినీరుబావిగ యెన్నికగాంచి గ్రామ మందలి పలువురు దీని నీరుపయోగించుకొనెడివారు.

11. మాలపల్లె బావి:— ప్రభుత్వము వారు సిమెంటుతో కట్టుబడి చేయించిన చేదుడుబావులలో యిది ఒకటి. దీని యుపయోగము మాలపల్లెవారు పొందుచున్నారు. ఇది మాలపల్లె యందున్నది.

12. చాకలివీధి బావి;— చాకలి వీధి చివర, ప్రకాశంచౌకు వద్దగలదు. దీనినికూడ ప్రభుత్వమువారు సిమెంటుతో కట్టుబడి చేయించి గిరకల నేర్పాటుచేసియున్నారు. ఇది చాకలివీధి వారందరికి ఉపయోగముగ నున్నది.

పూర్వము దిగుడుబావులు వాడుకలో ఉండుటం జేసి 'నారి కురుపు' వ్యాధి యెక్కువగ ప్రజలను బాధించెడిది. దాని బాధా నివారణకై జలము కశ్మలము గాకుండుటకుగాను యారోగ్యసూత్రముల కనుగుణ్యముగ చేదుడు బావుల త్రవ్వకము వ్యాప్తిగాంచెను. ఇప్పుడీ గ్రామమున చాల యిండ్ల యావరణమందు సొంతబావులు కలవు. కాని త్రాగుటకు యోగ్యమైన నీరుగ చెప్పబడుట కవకాశములేదు. నీటి సౌకర్యముకొఱకై బావులు త్రవ్వించుకున్నారుగాని మంచినీటిబావులరుదు. ఈ సంవత్సరము ప్రభుత్వమువారు నీటిఎద్దడి ప్రదేశములందు మంచినీటిసౌకర్యమునకై రిగ్‌తో డ్రిల్లింగ్‌చేయించి బోర్సు తీయించినారు. అందు మా గ్రామమునకొకటి 120 అడుగుల లోతువఱకు త్రవ్వబడినది. రెండంగుళముల వ్యాసముకల్గిన పైపుతో నిర్విరామముగ నీటిసప్లయి చేయగలదీ బోర్‌వెల్డింగ్ అని రిగ్ సూపర్‌వైజరు చెప్పియున్నారు. బోర్‌వెల్ (Bore Well) గ్రామ మధ్యమున గాంధీస్థానమందుండుటచే గ్రామమంతటను నీటిపంపులువేసి మంచినీరు సప్లయిచేయించవలసిన బాధ్యత పంచాయతీవారు చేపట్టవలసియుండును. ఈ బోర్‌వెల్‌స్కీమునకు గవర్నమెంటువారు రూ 12000 లు కాంక్షనుచేసియుండిరి. అందు పార్టు కంట్రిబ్యూషను గ్రామస్థులు రూ 1500 లు పంచాయతీ రూ 1500 లు

మొత్తం రూ 3000 లు చెల్లించవలసివున్నది. ఈ స్కీమునకు గ్రామస్థులు సహకరించి ఆచరణలోనికి తీసికొనివచ్చెదరని ఆశింపవచ్చును.

శ్రీరాములు పంటచెఱువు

ఈ చెఱువు గ్రామమునకు దక్షిణమున వేదాద్రిరోడ్డునానుకొని హైస్కూల్‌కు పశ్చిమమునగలదు. ఈ గ్రంథరచయిత తాతగారగు కొణకంచి సీతారామయ్యగారి కాలమున త్రవ్వించబడినదని జనవాడుకగలదు. ఇది యెంతవఱకు యథార్థమో ఆధారము కన్పించదు. దీనిపై శాల్యము య. 109–74 ట్లు. దీనివలన పల్లపుసాగు విస్తీర్ణము య. 186–85 టు పుండుటవలనను అధికవర్షములుండిన కాలమున తీరువణాసి విస్తీర్ణము హెచ్చుగనుండుటచేతను ఈ చెఱువు ఒకసారి నిండినంతమాత్రమున నీటిసరి సరిపోదు. రెండుపర్యాయములు నిండినగాని పల్లపుభూమి పూర్తిగ ఫలించదు. 15 సంవత్సరములకుపూర్వము 5,6 సంవత్సరముల కొకపర్యాయము ఈ చెఱువుక్రింద వరిమాగాణి సాగుచేయబడుచుండెడిది. ఇటీవల కొంతవఱకు పరిస్థితి మెరుగైనదికాని గత మూడుసం॥ల నుండి వర్షాభావముచే సకాలమున నీరు రానందునను, కొద్దినీరు ఒకప్పుడు వచ్చినను నీటివనరులు ఆకట్టి యొక్కొడికక్కడే "బందము"లు (అడ్డుకట్టలు) వేసి పల్లముసాగు చేయుచుండుటవలనను యీ చెఱువు ఆధారమువలన మాగాణి సేద్యము చేయుటకు నమ్మకము కన్పించుట లేదు. పూర్వము మొదటితరగతి చెఱువుక్రింద లెక్క కట్టబడినను ప్రయోజనమతి స్వల్పము. నందికొండ కాలువలకు నీరు విడుదల చేయబడినప్పుడు ఈ చెఱువులోనికి నీరు వదలుదురని ఆశతో గ్రామస్థులు వేయికళ్ళతో యీ శుభ సమయమున కెదురు చూచుచున్నారు.

52

[రెండవ భాగము]

గ్రంథాలయోద్యమము

మానవ నాగరికత అభివృద్ధి జెంద నారంభించినది మొదలుగ విజ్ఞాన ప్రచారమునకు పలుపురు పలుమార్గముల కృషి చేయుచున్నారు. వానిలో గ్రంథాలయోద్యమము మిగుల ముఖ్యమైనది. కొందరాంగ్ల మానసపుత్రుల యభిప్రాయానుసారముగ నీ యుద్యమము పాశ్చాత్యుల వలన మనదేశమున ప్రవేశ పెట్టబడినదను వాదము నిరాధారమును, అసత్యమునై యున్నది. భరతఖండమునంతను నేకచ్ఛత్రాధిపత్యముగ పరిపాలించిన హైందవ సార్వభౌములకాలమునం దెన్నియో సుప్రసిద్ధములగు గ్రంథాలయము లున్నటు మనకు చారిత్రిక ప్రమాణములు గలవు. తక్షశిల, నలంద, ధరణికోట, నవద్వీపము, వాకాటి మున్నగు స్థానములం దున్నత తేజోవిరాజితములగు గ్రంథాలయములు నెలకొల్ప బడియుండినట్లు పురాతత్వ పరిశోధకులేకగ్రీవముగ నుడువుచున్నారు. ఇట్టి మహోపకారములగు నీ గ్రంథాలయములు కొంతకాలము రూపు జెడినను, దేశశ్రేయోభిలాషులగు కొందరి పూనిక వలన నీ యుద్యమము మరల పుంజుకున్నది. తంజావూరు రాజ్యము నామమాత్రావశిష్టమై పోయినను యచ్చటి రాజన్యునిచే స్థాపింపబడిన సుప్రసిద్ధగ్రంథాలయము నేటికిని భరతవర్ష ప్రాచీన సాంప్రదాయమును వేనోళ్ళ చాటుచున్నది. ప్రప్రథమమునం దీయుద్యమమున నత్యంత శ్రద్ధ వహించి పనిజేసి యాదర్శమూర్తియై వెలసినది శ్రీ బరోడా సంస్థానాధీశ్వరుడగు సయాజీ గైక్వాడ్ మహారాజని చెప్పుదురు. ఈ యుద్యమ ప్రాముఖ్యతనుగురించి పిమ్మట, బంగాళ, హిందీ, ఆంధ్ర, తమిళ, గుజరాతీ, కేరళ యిత్యాది భాషాప్రయుక్తములగు ప్రాంతముల వివిధ గ్రంథాలయముల స్థాపన

జరిగినది. ఆంధ్రదేశమున ప్రథమమున స్థాపింపబడిన గ్రంథాలయము హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయల గ్రంథనిలయము. తరువాత స్థాపిత మైనది రాజమండ్రిలోని గౌతమీ గ్రంథాలయము. ఆ పిమ్మట నెలకొల్ప బడినవి విజయవాడ శ్రీ రాజారామమోహన గ్రంథాలయము, హనుమ కొండలోని శ్రీ రాజనరేంద్ర గ్రంథాలయము మున్నగునవి.

గ్రంథాలయస్థాపన:—

జనసామాన్యమునందు విజ్ఞానవ్యాప్తినిజేయుటకు గ్రంథాల యోద్యమము మిగుల ముఖ్యమైనదిగభావించి వివిధ భాషా ప్రయుక్తము లగు ప్రాంతములలోని భాషాభిమానులు తమ తమ స్థానములందు వివిధ గ్రంథాలయముల నెలకొల్పి సత్పణితముల నొందుచుండుటగాంచి, విద్యా విజ్ఞానములయందు తొడిమండలవాసులలో చాల వెనుకబడియున్న నంది గామతాలూకాలో నీ యుద్యమమునుస్థాపింప సమకట్టి ప్రప్రథమమున శ్రీయుతులు కీ॥ శే॥ కొణకంచి చక్రధరరావు, కొణకంచి సీతారామయ్య కొణకంచి పురుషోత్తమరావు, కాకుమాను పిచ్చయ్య, నకరికంటి వెంకయ్య, చిట్టూరి వీరభద్రయ్య, జంపాని లచ్చయ్య, భైరవభట్ల రామయ్య, పల్లికూన నరసింహం, పర్చా రామచంద్రరావు, కొణకంచి లక్ష్మీకాంతారావుగారలు గ్రామస్థుల తోడ్పాటుతో 18-7-1916 కు సరి యగు నలనామసంవత్సర ఆషాఢ బహుళ చవితి మంగళవారమునాడు శ్రీ రామచంద్ర గ్రంథాలయము అనుపేరుతో ఒక గ్రంథాలయము స్థాపిం చిరి. కాకుమాను పిచ్చయ్యగారు అధ్యక్షులుగను, అయ్యదేవర లక్ష్మీ నరశింహంగారు కార్యదర్శులుగను గ్రంథాలయము బహుకాలము చక్కగ నిర్వహింపబడెను.

పూర్వోక్త గ్రంథాలయస్థాపనజరిగిన ఐదుసంవత్సరముల పిదప కొణకంచి వెంకటేశ్వరరావు, చిట్టాపూరి నాగభూషణాచార్యులు తమ విద్యార్థి దశయందు పెద్దల గ్రంథాలయమున కసుకరణముగ కొన్ని పుస్తకముల సేకరించి కొణకంచి వెంకటేశ్వరరావు గృహమందు బాలల గ్రంథాలయమును నెలకొల్పిరి. తదుపరి అనుముల రామగోవింద శర్మ, మందడపు బాలవీరరాఘవయ్య, నారసాని నారాయణ, కందుకూరి వెంకటప్పయాచార్యులు మున్నగు కొందరు యువకులు బాలల గ్రంథాలయమునకు కార్యకర్తలుగఏర్పడి బాలభక్తపుస్తక భాండాగారమనుపేరిట 1921వ సంవత్సరములో సరియగు దుర్మతినామసంవత్సర భాద్రపద శుద్ధ చవితిరోజున ఈ గ్రంథాలయమున ప్రారంభోత్సవముచేసిరి. కొంతకాల మునకీ గ్రంథాలయమును శ్రీ నలబోతు రామనాధంగారి గృహమునకు మార్చిరి. పైవేటు ఇండ్లయందుంచుట భావ్యముకాదని తలంచి చందాల మూలమున వసూలుపరచిన ద్రవ్యముతో చింతకాయల వీరప్పపూరి యింటిని స్థలమునుకొని 12 3–25 న ఈ గ్రంథాలయమును అచ్చటికి మార్చి స్వంతగృమును ఏర్పాటుచేసిరి. శ్రీ రేపాల శేషయ్యశ్రేష్ఠిగారు అధ్యక్షులుగను, శ్రీ రామగోవిందశర్మగారు కార్యదర్శిగను, శ్రీ కాకు మాను సీతారామయ్యగారు కోశాధ్యక్షులుగను ఐదుసంవత్సరములుకాలము నిరంతరాయముగ గ్రంథాలయమును సక్రమమగు పద్ధతులపైనడిపి తదభి వృద్ధికి మిగుల తోడ్పడిరి. యువకులందు మధ్యమధ్యన కొన్ని అభిప్రాయ భేధములు పొడసూపి గ్రంథాలయ భవనమునందు 'కన్యకాపరమేశ్వరి' విగ్రహమును ఉంచవలెనని కొందరు 'తిరుపతమ్మ' విగ్రహము నుంచవలె నని మరికొందరు భజనమందిరముకూడ నందేర్పరుపవలెనని కొందరు కొంతకాలము వివాదపడిరి. కాలక్రమేణా ఆ భేదములు సమసిపోయి

యువకులందఱును ఐక్యతతో మహోత్సాహముతో గ్రంథాలయము నభి
వృద్ధి పఱచుటకు పనిచేయసాగిరి.

స మ్మే ళ న ము :—

శ్రీరామచంద్ర గంథాలయ కార్యనిర్మాహకసభ్యులు తండ్రులు
గను, బాలభ క్త గ్రంథాలయ పరిపాలకవర్గసభ్యులు పుత్త్రులుగనుండిన
నీ భాండాగారద్వ్యయములో యువకులపూనికవలన మిక్కిలి శ్రద్ధాసక్తులతో
జనాకర్షణీయంగ జరుపబడుచున్న బాలభ క్తగ్రంథాలయమునుగాంచి రామ
చంద్రగ్రంథాలయ కార్యనిర్వాహకవర్గమువారు ఉభయగ్రంథాలయముల
నొకటిగజేర్చి యాజమాన్యమును యువకుల కప్పగించి 24-4-1926 వ
తేదీన శ్రీరామచంద్ర బాలభ క్త గ్రంథాలయమను పేరును స్థిరపర్చిరి.

పు రా ణ ప ఠ న ము :—

పురాణపఠనమువలన విజ్ఞానవ్యా ప్తి మాత్రమేగాక ఐహికా
ముష్మిక సుఖములలవడునని చెప్పెడి యార్యో క్తిననుసరించి కొణకంచి
చక్రధరరావుగారు యథాశ క్తిగ నర్థముచెప్పుచుండ కొణకంచి పురుషో
త్తమరావుగారు పూర్వకవి ప్రణీతములగు పురాణ ప్రబంధములను సరస
మగు బాహాట ప్రత్యక్షై లితో నాల్గుసంవత్సరములకాలము నిరంతరాయ
ముగ ప్రతిదినము పురాణపఠనము జరిగించిరి. ఆ గర్భ శ్రీమంతులగు
వారలు వేలకొలదిగ ప్రతిఫలములనిచ్చి చేయించగల్గిన నీ యుత్కృష్ట
కార్యమును ఈ గ్రామవాసులు అభిమాన పురస్సరముగ నెరవేర్చిరి.
ఇంతకాలము నిర్విఘ్నముగ పురాణపఠనము జరిగెనన్న దీనికి పరమేశ్వర
కృపాకటాక్ష వీక్షణమే కారణమని వేఱుగ చెప్పనక్కరలేదు. ప్రతి
గ్రంథాంతమునను సమారాధనలు చేయబడుచుండెడివి. గ్రామములోని
పిన్నపెద్దలందరు వినుచుండిరి. అందరకనుకూలముగ సాయంత్రం

ఏడుగంటలు మొదలు పదిగంటలువరను పఠనకాలముగ నేర్పరుపబడి యెను. ఈ విధముగ నాల్గుసంవత్సరముల కాలములో భారత, భాగవత రామాయణములేగాక బ్రహ్మాండ, విష్ణు, మార్కండేయ, పద్మ, వరాహాది పురాణములు దాదాపుగ ఇరువదివరకును చెప్పబడెను.

రిజిష్టరీ:—

గ్రంథాలయము ప్రజాసామాన్యమున కంతకును సమానాధికారముగల ప్రతిష్టాపన యని స్పష్టపరచుటకును, జాతి మత విబేధములు పాటించక విజ్ఞానవృద్ధిని వాంఛించెడి ప్రతిమానవునికిని, ఇందు స్థానము గలదని బహిరంగపరచుటకును, 5–9–1929 వ తేదీన 1860 సం॥ 21వ చట్టప్రకారము ఏలూరునందు జిల్లా రిజిస్ట్రారువారి ఆఫీసునందు దిజిష్టరీ చేయించబడెను. ఈ రచయితయు శ్రీ జంపాని లచ్చయ్యచౌదరియు, రిజిస్ట్రేషను పనిని పూర్తిచేయించుకొనివచ్చిరి. గ్రంథాలయ నిబంధనల పుస్తకము ముద్రింపబడెను.

శ్రీయుత దేశోద్ధారకుని ఆధిపత్యము:—

ప్రతి సంవత్సరాంతమున నొక ప్రముఖుని యాహ్వానించి వారి యాధిపత్యమున సంవత్సరోత్సవముల నెరవేరుపబడుచుండెడి యాచారము ననుసరించి 9–4–30 తేదీన జరిగిన పదునాల్గవ వార్షికోత్సవమునకు, శ్రీయుత విశ్వదాత దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారిని ఆహ్వానించిరి. శ్రీయుతులు దాసు త్రివిక్రమరావు బారట్లగారు అయ్యదేవర కాశేశ్వరరావుగారుకూడ విచ్చేసిరి. ఆవార్షికోత్సవమునకు నాగిరెడ్డి తోటయందు గొప్పపందిరి నిర్మించి వరుసగ మూడుదినములు గ్రామవాసులు మిక్కిలి ఉత్సాహముగ సభలను జరిపిరి. నాయకుల అమూల్య ఉపదేశములు, ఉద్బోధనలు గ్రంథాలయోద్యమాభివృద్ధికి మిగులతోడ్పడిన

వని చెప్పవచ్చును. అప్పటినుండియే ఈ గ్రామమునందు జాతీయోద్య మము విజృంభించినది. అప్పుడే ఉప్పు సత్యాగ్రహముకూడ ప్రారంభ మాయెను. శ్రీ నాగేశ్వరరావుపంతులుగారి రాకకు జ్ఞాపకార్థముగ వారిచే ప్రచురింపబడు "ఆంధ్ర దినపత్రిక" "భారతి" మాసపత్రిక గ్రంథాల యమునకు సగము వెలకు అనుగ్రహింప బడినవి.

ప్ర ము ఖు ల స ం ద ర్శ న ము :—

గ్రంథాలయ వార్షికోత్సవమునకును తదితర సమయము లందునువిచ్చేసి గ్రంథాలయమునుచూచి సదభిప్రాయముల నొసంగిన ప్రముఖులలో (1) శ్రీయుతులు టంగుటూరి ప్రకాశంపంతులు (2) జిల్లా విద్యాశాఖాధికారి జెస్సుమహంతి వెంకటసుబ్బారావు, (3) ప్రొఫెసర్ యన్. జి. రంగా, (4) మాగంటి బాపినీడు, (5) సోమనాధ వెల్లటూరు (6) చెరుకువాడ వెంకటినరసింహం, (7) చెరుకుపల్లి వెంకటప్పయ్య పంతులు, (8) దూపాటి వెంకటరమణకవులు, (9) కవిసమ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ, (9) భోగరాజు పట్టాభిసీతారామయ్య, (10) రాజావాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాద్ (జయంతిపురం రాజా) (11) కోవెలమూడి గోపాలకృష్ణయ్య, (12) కాకాని వేంకటరత్నం, (13) అయ్యంకి వెంకటరమణయ్య, (14) పాతూరి నాగభూషణం, (15) గ్రంథాలయపితామహ గాడిచర్ల హరిసర్వోత్తమరావు మున్నగువారు కలరు.

అ ను బ ం ధ ప్ర తి ష్ఠా ప న లు :—

ఈ గ్రంథాలయమున కనుబంధముగ రెండు బ్రాంచి గ్రంథా లయములను 1. చెవిటికల్లులోను, 2. రాయపట్నంలోను ప్రతిష్ఠించ బడెను. చెవిటికల్లులో కొణకంచి పురుషోత్తమరావుగారును రాయపట్న

ములో అనుముల వెంకట్రామయ్యశర్మగారును, గౌరవకార్యదర్శులుగ పనిచేయుచు గ్రంథాలయమునకు చందాదారులనెక్కువగ చేర్పించియు పుస్తకముల విడుదల యభివృద్ధిఁ అచియు మిగులసహాయపడుచుండెడివారు.

కొన్ని సంవత్సరములు రెండు బ్రాంచి గ్రంథాలయములు చక్కగపనిచేసెను.

చర్చాసంఘము:—

మాతృభాషయందు ధారాళముగ మాట్లాడెడి యభ్యాసములవర్ధిల్లుటకై గ్రంథాలయ కనుబంధముగ నొక చర్చాసంఘము 15-4-1928 న స్థాపించబడిన తదుపరి శారదాయువజన చర్చాసంఘమును స్థిరనామ మేర్పరుపబడినది. ఒక్కొక్కవిషయమున ఖండన మండనవాదనలుజరిపి సిద్ధాంత రూపకమగు తీర్మానములను గ్రంథస్థముగావించి ఉంచబడెడివి. కొన్ని సమయములందు పార్లమెంటరీపద్ధతి ననుసరించి చర్చలు జరుపబడెడివి. అధమము నెలకొకసారి ఈ సమావేశము జరుగుచుండెను. దీనివలన యువకులలో వాదనాశక్తి అభివృద్ధిగాంచెను. స్త్రీలకుగూడ ఇందు తావొసగబడినది. నందిగామ సర్కిల్ సెంటరుక్లాసు టీచర్లకంద రికి వక్తృత్వపు పోటీపరీక్షనల్పి ఈ సంఘముతరపునుండి బహూమతు లొసగబడినవి.

ఈ చర్చాసంఘముయొక్క సమావేశములు గ్రంథాలయము నందేగాక బండిపాలెం, గౌరవరం గ్రామములందు గరుడాచలం క్షేత్రం వద్ద సభ్యులకోరికపై జరుపబడెను. ఈ సంఘచర్చలయందు స్త్రీలుకూడ పాల్గొనుచుండిరి. శ్రీమతి కొణకంచి సుబ్బమ్మాదేవిగారు అనర్గళముగ ఉపన్యసించు శక్తి సంపాదించినది. ఆమె వాదనలు సభ్యులను మిక్కిలి రంజింప జేసెడివి. ఈ చర్చాసంఘమునకు అనుముల రామగోవిందశర్మ గారు కన్వీనరుగ నుండిరి.

సుజ్ఞాన ప్రద :—

గ్రంథాలయమునగల పుస్తకములను చదివినందులకు ఫలితముగ శుద్ధమగు భాషయందు లేఖనా నైపుణ్యమును పాఠకుల కలవరచుటకు; "సుజ్ఞానప్రద"యను లిఖిత మాసపత్రిక 1929 అక్టోబరునుండి స్థాపించబడినది. దీనిలోని వ్యాసములు కొన్ని భాషాంతరీకరణములుగను, స్వకపోల కల్పితములుగ నుండెడివి. ఈ పత్రికను తిలకించి దేశోద్ధారకుడు మిగుల ప్రశంసించెను. ఇయ్యది దేశసేవకుడును, భాషాభిమానియు, జిల్లాబోర్డుమెంబరునగు శ్రీయుత రేపాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి ఆధిపత్యముక్రింద కొంతకాలము నిర్విఘ్నముగ నిర్వహింపబడెను అఖిలభారత గ్రంథాలయ మహాసభ "విజయవాడ"యందు జరుపబడిన సందర్భమున పత్రికా ప్రదర్శనయందు ఈ పత్రిక, సభాధ్యక్షులగు డా॥ జనార్దనరాపునాయుడు (మద్రాస్ కెనెమెరా లైబ్రేరియన్) గారియొక్క ప్రశంసలనందుకొనుట దీని విశిష్టతను చాటుచున్నది. 1929 నుండి 1945 వరకు శ్రీయుతులు కొణకంచి చక్రధరరావు సంపాదకుడుగను; చిట్టూరి నాగభూషణాచార్యులు, కొణకంచి వెంకటేశ్వరరావు సహాయ సంపాదకులుగను, అనుముల రామగోవిందశర్మ ప్రచురణ కర్తగను వ్యవహరించిరి. తదుపరి కొంతకాలము శ్రీయుతులు బండి తిరుపతయ్య సంపాదకుడుగను, కొణకంచి సీతారామారావు సహాయసంపాదకుడుగను పనిచేసి పత్రికనునడపిరి. ఈపత్రికకు తమ అమూల్యరచనలను పంపిన వారిలో శ్రీ బొబ్బెళ్ళపాటి వెంకటసీతారామరావుగారి గేయములు, పద్యములు శ్రీ చక్రధరరావుగారి విమర్శాత్మక వ్యాసములు, శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావు సంపాదకీయములు శ్రీ చిట్టూరి నాగభూషణాచార్యులుగారి కథలు, వ్యాసములు యువజనులను మిక్కిలినాకర్షింపజేసి ఉత్తేజితుల గావింప జేసినవి. శ్రీ అనుముల రామగోవిందశర్మగారి "నా దేశ

యాత్ర" సీరియల్ ప్రసిద్ధివడసినది. సుజ్ఞానప్రద యందలి వ్యాసములలో నొకదానికొకటి తీసిపోవునదిగాక రసవత్తరముగనుండి గ్రంథాలయ సభ్యుల లేఖనా నైపుణిని పెంపొందింప జేసెను. "చర్చా సంఘము" "సుజ్ఞానప్రద"ల మూలమున యువకులెందరో తమ వాదనా, రచనా, శక్తులను నభివృద్ధిపరచుకొని, స్వయంకృషితో విజ్ఞాన సముపార్జనముచేసి దేశారాధనలలో పాల్గొనుట కవకాశమేర్పడినది.

రాత్రి పాఠశాల:—

గ్రంథాలయమున కనుబంధముగ నేర్పరచిన మూడవసంస్థ "రాత్రిపాఠశాల'. పగటివేళ నుదర పోషణకై వెళ్ళెడివారలకు రాత్రి కాలమున విద్యనేర్పెడి యవకాశమును లభింపజేయుటయే ఈ ప్రతిష్ఠాపనలోగల ముఖ్యోద్దేశ్యము. ఈ సంస్థ కర్రిమేపి అభివృద్ధిగాంచి దాదాపు 80 మంది విద్యార్థులతో విరాజిల్లెను. హరిజనులకుకూడ యిందు తావొసగబడెను. ఈ సంస్థను నెలకొల్పుటకు అనేకవిధముల తోడ్పడి తదభివృద్ధికి మూలకారకులైన తాలూకా విద్యాశాఖాధికారియగు శ్రీ దర్భా వెంకట్రామయ్యపంతులుగారికి గ్రామవాసులెంతయో కృతజ్ఞులు. సంవత్సరోత్సవములందు దేశీయ వ్యాయామ క్రీడలను ప్రోత్సహించి చెదురుగుడు, పరుగెత్తుట మున్నగు ఆటలందు పోటీపరీక్షలు సల్పి గెల్చొందిన వారికి బహుమతుల నొసంగుచుండిరి. 1934 ఫిబ్రవరిమాసమున ఈరాత్రి పాఠశాల వార్షికోత్సవము శ్రీ జెన్ను మహంతి వేంకట సుబ్బారావు M E S (జిల్లావిద్యాశాఖాధికారి) అధ్యక్షతన నిర్వహింపబడెను. వయోజనులలో కొందరు అక్షరాస్యులగుటయేగాక సాంఘిక విజ్ఞానమును సంపాదించుకొని గ్రంథాలయమును సద్వినియోగ మొనర్చుకొనుటకు సావకాశమేర్పడినది. వయోజనవిద్యయందు శిక్షణపొందిన శ్రీకొణకంచి వెంకటేశ్వరరావుగారి యాజమాన్యమున ఈపాఠశాల నిర్వహింపబడెను.

ప్రజాసేవకసంఘము :—

క్రమక్రమముగా గ్రంథాలయములోని పుస్తకపఠనమువలన కల్గిన విజ్ఞాన ఫలితముగ ఈ గ్రామములోని బండిపాలెం గ్రామములోని యువకులు కొందరు ప్రజాసేవకసంఘమునుస్థాపించిరి. ఈసంఘము ఆవశ్యకసమయములలో పరోపకారమునకై పాటుపడుచుండెను. నందిగామలో జరిగిన తాలూకా ఉపాధ్యాయుల ప్రథమసభలో అచ్చట కార్యనిర్వాహకవర్గము వారి కోరికపైని ఈ సంఘమువారచటికివెళ్ళి సంతృప్తికరముగ పనిచేసి అభినందనపత్రములను పడసిరి.

తాలూకా ప్రథమ గ్రంథాలయ మహాసభ :—

గ్రంథాలయ ప్రదర్శనము :— గ్రంథాలయోద్యమముతాలూకా యందంతటను వ్యాపింపచేయవలెనని సంకల్పించి ఉత్సాహ పూరితులగు కొందరు విద్యాభిమానులు తాలూకాలో నెచ్చటెచ్చట గ్రంథాలయములున్నవో అచ్చటికివెళ్ళి ఆయాగ్రంథాలయముల చరిత్రను పరిస్థితులను తెలిసికొని గ్రంథస్థముగావించి గ్రంథాలయాభిమానులగు వారినందరిని ప్రతినిధులుగా తాలూకాసభకు విచ్చేయవలసినదిగ నాహ్వానించి వచ్చిరి. ఈగ్రంథరచయితయు శ్రీ అనుముల రామగోవిందశర్మ మొదలగువారు ఈతాలూకా గ్రంథాలయ యాత్రలోపాల్గొని గ్రంథాలయముల చరిత్రను సేకరించిరి. 13.5—34 తేదీన శ్రీ దర్భా వెంకటరామయ్యపంతులుగారి అధ్యక్షతను గ్రంథాలయ వార్షికోత్సవమును, 14—5—34 తేదీన శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యపంతులుగారి యాజమాన్యమున గ్రంథాలయ ప్రదర్శనము శ్రీ దాసు త్రివిక్రమరావు, బారెట్లాగారి అధ్యక్షతను తాలూకా గ్రంథాలయ మహాసభయు జయప్రదముగ నిర్వహింపబడెను. ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, ఉరుదూ పత్రికలు వివిధభాషలలోని నిఘంటువులు విజ్ఞాన సర్వస్వములు గ్రంథాలయోద్యమమునకు సంబంధించిన

మనదేశములోని యితరదేశములలోని మహనీయులయొక్క చిత్రపట ముల భవనముల ఫొటోలు ప్రబోధవాక్యములు మొదలగునవి సుమారు 400 ప్రదర్శింపబడినవి. జనాకర్షణముగనొప్పి ప్రదర్శనము యుద్యమాభి వృద్ధి కెంతయోతోడ్పడెను. ఆ సందర్భముననే గ్రంథాలయ ముచే నడుప బడుచున్న అనుబంధసంస్థలగు 'సుజ్ఞానపరిద' 'చర్చాసంఘము'లయొక్క వార్షికోత్సవము శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావు బారిష్టరుగారి ఆధిపత్య మున జయప్రదముగ జరుపబడెను. తదనంతరము స్త్రీలకొక ప్రత్యేక సభాసమావేశము గావింపబడెను. అందు శ్రీమతి నేలంభొట్ల రామమ్మ గారి అధ్యక్షతన అయ్యదేవరబాలాత్రిపురసుందరమ్మ, కొణకంచి వెంకట సుబ్బమ్మదేవిగారలు గ్రంథాలయము . స్త్రీలకర్తవ్యము అను విషయ ముపై శ్లాఘనీయముగ నుపన్యసించి స్త్రీజనములో గ్రంథాలయాభిమానము పురికొల్పిరి. అద్దానిఫలితముగ గ్రంథాలయమున స్త్రీలశాఖ స్థాపింపబడి స్త్రీలకుచితముగ ఇండ్లకు పుస్తకముల చదువనిచ్చుట కేర్పరుపబడెను. అప్పటినుండి కార్యనిర్వాహకవర్గ సంఘమున స్త్రీలకొక ప్రత్యేకస్థాన మొసంగబడెను. స్త్రీయుద్యమమున మిగుల యభిమానముతో మిక్కిలి కృషిసల్పుచు కార్యనిర్వాహకవర్గ సభ్యురాలుగానుండి శ్రీమతి బొడ్డుపల్లి వెంకమాంబగారు తన విధ్యుక్తధర్మమును ప్రశంసాపాత్రముగ నిర్వ హించిరి. ఆ సందర్భముననే గ్రామయువకులు శ్రీ నేలంభొట్ల శ్రీరా ములుగారి డైరక్షనుక్రింద నాటకప్రదర్శనముగావించి జనామోదమును బడసి నాటకశాఖకూడ గ్రంథాలయోద్యమమున ప్రాముఖ్యస్థానము వహించగలదని ధృవపఱచిరి.

ఇతరవివరములు :—

ఈ గ్రంథాలయము తాలూకాయందంతటను అగ్రస్థానమలంక ంచి తాలూకాకేంద్ర గ్రంథాలయముగ పేర్వడసినది. 1935 వ నాటికి

1500 గ్రంథములతో దినదినాభివృద్ధిగ నలరారుచున్నది. ఆంగ్ల, ఆంధ్ర హిందీపత్రికలు సుమారు ఇరువదివచ్చుచున్నవి. ప్రతిదినము సగటున 25 గురు చదువరులు వచ్చుచుండిరి. 108 మంది చందాదారులుండిరి. అందు ముగురు పోషకులు నెలకు రు 0-4-0 చందానొసంగు 8 మంది ఒకటవతరగతి చందాదారులు నెలకు రు 0-2-0 చందానొసంగు 21 మంది రెండవతరగతి చందాదారులు, నెలకు రు 0-1-0 చందా నొసంగు 76 మూడవ తరగతి చందాదారులు ఉండిరి. మాస పత్రికలను సంవత్సరమున కొకసారి సంపుటములుగ బైండుచేయించి రిఫరెన్సుపుస్తకములుగ భద్రపరచెడివారు. పలువురు దేశాభిమానులు, భాషాభిమానులు, పుస్తకములనిచ్చియు బీరువాలనిచ్చియు నితరపరికరముల సమకూర్చియు ఆనేక విధముల సహాయముచేయుచుండిరి. మహాత్ముల వర్ధంతులు, జయంతులు, జాతీయపండుగలను సల్పుటయు ఎవరేని నాయకులు విచ్చేసినపుడు విజ్ఞానయుతమగు వివిధవిషయములపై ఉపన్యాసముల నిప్పించుటయు ఆచారముగనుండెను. ఈ గ్రంథాలయమునకు శ్రీయుతులు 1. దేశోద్ధారక నాగేశ్వరరావుపంతులు **M. L A** (ఆంధ్రపత్రికాధిపతి), 2. రాజా వాసిరెడ్డి దుర్గాసదాశవేశ్వరప్రసాద్ బహదూర్ (జంయంతిపురం జమీందార్, డిస్ట్రిక్టుబోర్డుమెంబరు), 3. అయ్యదేవర కాశేశ్వరరావుపంతులు **B A. B L.**. 4. కొణకంచి చక్రధరరావుపంతులు (ఆంధ్రపండితుడు) 5. కాకుమాను పిచ్చయ్యచౌదరి, 6. సుంకర వరసింహంపంతులు 7. చిరుమామిళ్ళ విజయపార్థసారధి **B. A.** రాజపోషకులుగనుండిరి. నవీన మానసిక తత్త్వశాస్త్రమునననుసరించి బాలశాఖనొకటి (**Children's Library**) ప్రారంభించవలెననియు అద్దానికి కావలసినగ్రంథములు పత్రికలుపటములు సంపాదించుటజరిగెను. మఱియు సమీపగ్రామాదులలో పరీక్షార్థముగ సంచార గ్రంథాలయము నేర్పాటుచేసి జానపదములలో గ్రంథ

1500 గ్రంథములతో దినదినాభివృద్ధిగ నలరారుచున్నది. ఆంగ్ల, ఆంధ్ర హిందీపత్రికలు సుమారు ఇరువదివచ్చుచున్నవి. ప్రతిదినము సగటున 25 గురు చదువరులు వచ్చుచుండిరి. 108 మంది చందాదారులుండిరి. అందు ముగురు పోషకులు నెలకు రు 0-4-0 చందానొసంగు 8 మంది ఒకటవతరగతి చందాదారులు నెలకు రు 0-2-0 చందానొసంగు 21 మంది రెండవతరగతి చందాదారులు, నెలకు రు 0-1-0 చందా నొసంగు 76 మూడవ తరగతి చందాదారులు ఉండిరి. మాస పత్రికలను సంవత్సర మున కొకసారి సంపుటములుగ బైండుచేయించి రిఫరెన్సుపుస్తకములుగ భద్రపరచెడివారు. పలువురు దేశాభిమానులు, భాషాభిమానులు, పుస్తక ములనిచ్చియు బీరువాలనిచ్చియు నితరపరికరముల సమకూర్చియు ఆనేక విధముల సహాయముచేయుచుండిరి. మహాత్ముల వర్ధంతులు, జయంతులు, జాతీయపండుగలను సల్పుటయు ఎవరేని నాయకులు విచ్చేసినపుడు విజ్ఞాన యుతమగు వివిధవిషయములపై ఉపన్యాసముల నిప్పించుటయు ఆచార ముగనుండెను. ఈ గ్రంథాలయమునకు శ్రీయుతులు 1. దేశోద్ధారక నాగేశ్వరరావుపంతులు **M. L A** (ఆంధ్రపత్రికాధిపతి), 2. రాజా వాసిరెడ్డి దుర్గాసదాశవేశ్వరప్రసాద్ బహదూర్ (జంయంతిపురం జమీం దార్, డిస్ట్రిక్టుబోర్డుమెంబరు), 3. అయ్యదేవర కాశేశ్వరరావుపంతులు **B A. B L.**. 4. కొణకంచి చక్రధరరావుపంతులు (ఆంధ్రపండితుడు) 5. కాకుమాను పిచ్చయ్యచౌదరి, 6. సుంకర వరసింహంపంతులు 7. చిరుమామిళ్ళ విజయపార్థసారధి **B. A**. రాజపోషకులుగనుండిరి. నవీన మానసిక తత్త్వశాస్త్రమునను సరించి బాలశాఖనొకటి (**Children's Library**) ప్రారంభించవలెననియు అద్దానికి కావలసినగ్రంథములు పత్రి కలుపటములు సంపాదించుటజరిగెను. మఱియు సమీపగ్రామాదులలో పరీ క్షార్థముగ సంచార గ్రంథాలయము నేర్పాటుచేసి జానపదములలో గ్రంథ


పఠనాసక్తిని కల్గించవలెనని సంకల్పించగా అందులకగు వ్యయములో మూరురూప్యములు కొందరు భాషాభిమానులు, రు. 300/– కృష్ణాడిస్ట్రిక్టు బోర్డువారిచ్చుటకు వాగ్దానమొసంగిరి. కాని ఈ రెండు ప్రతిష్ఠాపనలును ఎందుచేతనో కార్యరూపమునకువచ్చియుండలేదు. నందిగామతాలూకాబోర్డు వారును, కృష్ణాజిల్లాబోర్డువారును, గవర్నమెంటువారును విశాఖముల నొసగి మిగుల సహాయము చేసిరి. 1934 అక్టోబరుమాసమువలో ప్రదర్శనములతోడను ఉపన్యాసములతోను ఈ గ్రామమునను; కోనాయపాలెం; భీమవరం; గౌరవరం; బండిపాలెం గ్రామాదులయందు గ్రంథాలయవారము ప్రజానురంజకముగ సలుపబడెను. 1935సంవత్సరమున గ్రంథాలయమునందలిగ్రంథములకుక్యాటలాగు, అచ్చొత్తించబడెను. గ్రంథముల పట్టిక అనుబంధము, 1942 సంవత్సరమున ప్రకటించబడెను. 1941 సంవత్సరమున శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను గ్రంథాలయ రజతోత్సవము అత్యంత వైభవముగా జరుపబడెను. గ్రంథాలయమునకు విశాలమైనదియు, ఉపన్యాసముల కుపయుక్తముగ నుండు వదియు నొక స్వంతభవనము లేకుండుట గొప్పకొఱతగా భావించి గ్రంథాలయ కార్యకర్తలు 1937 సంవత్సరమున భవన నిర్మాణపు యత్నము చేపట్టిరి. శ్రీరామచంద్ర గ్రంథాలయ స్థాపకులలో ముఖ్యులును, గ్రామ మున్సబ్‌గారైన శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు 1936 సంవత్సరమున మరణించినందున వారి స్మారకచిహ్నముగ భవన నిర్మాణము చేయు మెంతయు సమంజసమని తలచినంతలో వారికుటుంబసభ్యులు రు. 1200/– లు నగదుయిచ్చి పాలంకి సుబ్బయ్యవద్ద రు. 116/– లకు స్థలముకొని దానమొసంగిరి. గ్రామమధ్యమున అప్పట్లో ప్రస్తుతరామాలయము సమీపముగ ఖాళీగానుండిన నెట్టెంవారి పాటిదొడ్డికొఱకై ప్రయత్నించిరి గాని వారలందుల కంగీకరించని కారణమున ప్రస్తుత భవనస్థలము విశాలముగ

నుండునని తలంచి గ్రంథాలయ కార్యకర్తలు దానముగ నీయఁబడిన సుబ్బయ్య స్థలమునే గ్రహించిరి. ఈ స్థలమందు అలేక స్వామి స్థాపించిన జైనమందిరము పాలంకివారు ప్రార్థన పూజాదికములు సల్పుచున్న కారణమున అడ్డానికి చెఱుపులేకుండగనే మిగతా స్థలమునందు భవన నిర్మాణము ప్రారంభించబడెను. శ్రీ రేపాల శేషయ్యగారు తాలూకాలో గల ఫ్యాక్టరీలయొద్దనుండి విరాళముల సేకరించుటయేగాక గ్రంథాలయ నిర్వహణకు, వార్షికచందాల వేయించిరి. శ్రీయుతులు కొణకంచి వెంకటేశ్వరరావు, నకరికంటి విశ్వనాథం, నలబోతు రామనాథం, కాకుమాను జయరామయ్యగారలు మునగాల, చల్లపలి, ముక్త్యాల వెళ్ళి జమీందారుల సహాయమర్థించగ శ్రీ చల్లపలి రాజాగారు రు. 500/– లు శ్రీ మునగాల రాజాగారు రు. 250/– లు, శ్రీ ముక్త్యాల రాజాగారు రు. 116/– లు, శ్రీ ఆలపాటి కుటుంబరావుగారు రు. 116/– లు విరాళముల నొసంగిరి. మఱియు శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి, శ్రీ అనుముల రామగోవిందశర్మ, యితర వర్కింగ్ కమిటీ మెంబర్లు, విరాళముల సేకరించుటకు అవిరళ కృషి సలిపిరి. శ్రీ అనుముల రామగోవింద శర్మగారి సోదరుడు వెంకట్రామయ్యగారు భవన నిర్మాణమునకు వర్కింగ్ మేనేజరుగా ఏర్పాటుకాబడిరి. గ్రంథాలయ కమిటీవారు దున్నపోతులను కొని గాను గాడించి యితరులకు కంట్రాకు కీయక సొంతముగా భవననిర్మాణపుజేర్పాటులు గావించిరి. కాకుమాను పిచ్చయ్యగారి కుటుంబమువా రొసంగిన రు 2000/– లు, భాషాభిమానులవద్దనుండి సేకరించిన రు 8000/– లు. మొత్తం రు 10,000 లు ఖర్చుపెట్టి మదరాసు నుండి యినుప దూలములు తెప్పించి, ఆరు అడుగులు లోతుగల ఖనాది కట్టడములో భవనముచు పూర్తిగ చెక్కుడు రాళ్లతో కట్టుబడి కట్టుబడిచేయించిరి. మఱొక అంతస్తు వేయుట కవకాశ ముండినప్పుడు

వసతిగ నుండునట్లు డాబా పై భాగమునకూడ షహబాద్ రాళ్ళు పరపించిరి. గ్రంథాలయ భవనము 40 అడుగుల పొడవు, 20 అడుగులవెడల్పుగల విశాలమైనహాలు, నాల్గువైపులచుట్టు వరండాలుగల్గి కృష్ణాజిల్లాలో గల గ్రామగ్రంథాలయ భవనములన్నింట మిక్కిలిపెద్దదిగ బలమైన బిల్డింగుగ నొప్పుచున్నది. 17-6-1937 న శ్రీ భోగరాజు సీతారామయ్య పంతులుగారిచే భవనశంఖుస్థాపనోత్సవము, ది11-6-1949న శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారిచే భవన ప్రారంభోత్సవము గావింపబడెను. ఈ ఉత్సవము అత్యంత పైభవోపేతముగ జరుపబడి యువకులలో గ్రంథాలయాభిమానము సుస్థిరతగాంచినది. గ్రంథాలయము ప్రజల యభిమానసంస్థయైనది. 1948 సంవత్సరమున గ్రంథాలయ భవనము చుట్టు వరండాలు నిర్మాణము చేయబడెను. తూర్పు వరండా రు 500/- లు శ్రీ కొణకంచి చక్రధరరావుగారు విరాళ మొసగుటచే వారి ధర్మపత్ని లక్ష్మీనరసమ్మగారి జ్ఞాపకచిహ్నముగను, పడమటి వరండా రు 500/-లు శ్రీ నుంకర రామరావుగారు విరాళమొసగినందున వారితండ్రి నరసింహం పంతులుగారి జ్ఞాపకచిహ్నముగను, ఉత్తర వరండా రు 409/- లు విరాళ మొసగిన శ్రీ ముత్తవరపు వెంకటప్పయ్యగారి పేరునను, దక్షిణపు వరండా శ్రీ నకరికంటి విశ్వనాధంగారు విరాళ మొసగుటచే వారి తల్లి వెంకటసుబ్బమ్మగారి జ్ఞాపకార్థముగను నిర్మాణము గావింపబడినవి. శ్రీ సామినేని రామకోటయ్యగారి యాజమాన్యమున వరాండాలకు ప్లోరింగు చేయించబడెను. పిమ్మట కొంతకాలమునకు గ్రంథాలయహాలును చదువరుల హూర్తివినియోగమునకు తెచ్చుట కుద్దేశించి పుస్తకముల బీరువాల నుంచుటకుగాను దక్షిణపు వరాండా హూర్తిగ మూసివేసి గదిగనుండునట్లు కట్టుబడి చేయించబడెను. గ్రంథాలయ భవనమునకు తూర్పుభాగమున విశాలమైన స్థలముండినందున బహిరంగ సభలు జరుపుకొనుటకు అను

వసతిగ నుండునట్లు డాబా పై భాగమునకూడ షహబాద్ రాళ్ళు పరపించిరి. గ్రంథాలయ భవనము 40 అడుగుల పొడవు, 20 అడుగులవెడల్పుగల విశాలమైనహాలు, నాలుపెపులచుట్టు వరండాలుగల్గి కృష్ణాజిల్లాలో గల గ్రామగ్రంథాలయ భవనములన్నింట మిక్కిలిపెద్దదిగ బలమైన బిల్డింగుగ నొప్పుచున్నది. 17-6-1937 న శ్రీ భోగరాజు సీతారామయ్య పంతులుగారిచే భవనశంఖుస్థాపనోత్సవము, ది11-6-1949న శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారిచే భవన ప్రారంభోత్సవము గావింపబడెను. ఈ ఉత్సవము ఆత్యంత వైభవోపేతముగ జరుపబడి యువకులలో గ్రంథాలయాభిమానము సుస్థిరతగాంచినది. గ్రంథాలయము ప్రజల యభిమానసంస్థయైనది. 1948 సంవత్సరమున గ్రంథాలయ భవనము చుట్టు వరండాలు నిర్మాణము చేయబడెను. తూర్పు వరండా రు 500/- లు శ్రీ కొణకంచి చక్రధరరావుగారు విరాళ మొసగుటచే వారి ధర్మపత్ని లక్ష్మీనరసమ్మగారి జ్ఞాపకచిహ్నముగను, పడమటి వరండా రు 500/-లు శ్రీ నుంకర రామరావుగారు విరాళమొసగినందున వారితండ్రి నరసింహం పంతులుగారి జ్ఞాపకచిహ్నముగను, ఉత్తర వరండా రు 409/- లు విరాళ మొసగిన శ్రీ ముత్తవరపు వెంకటప్పయ్యగారి పేరునను, దక్షిణపు వరండా శ్రీ నకరికంటి విశ్వనాధంగారు విరాళ మొసగుటచే వారి తల్లి వెంకటసుబ్బమ్మగారి జ్ఞాపకార్థముగను నిర్మాణము గావింపబడినవి. శ్రీ సామినేని రామకోటయ్యగారి యాజమాన్యమున వరాండాలకు ఫ్లోరింగు చేయించబడెను. పిమ్మట కొంతకాలమునకు గ్రంథాలయహాలును చదువరుల పూర్తివినియోగమునకు తెచ్చుట కుద్దేశించి పుస్తకముల బీరువాల నుంచుటకుగాను దక్షిణపు వరాండా పూర్తిగ మూసివేసి గదిగనుండునట్లు కట్టుబడి చేయించబడెను. గ్రంథాలయ భవనమునకు తూర్పుభాగమున విశాలమైన స్థలముండినందున బహిరంగ సభలు జరుపుకొనుటకు అను

66A



శ్రీ రామచంద్ర బాలభక్త గ్రంథాలయము

[జిల్లా గ్రంథాలయ సంస్థ]

కీ॥ శే॥ కాకుమాను పిచ్చయ్యగారి స్మారక చిహ్నము

వుగనుండియున్నది. ఆవరణయందు బావిలేని కొఅతవలన ఉత్తరభాగ
మున ఖాళీస్థలమందు చక్కని పూలతోట పెంచుట కవకాశముండియు
నిరుపయోగముగ నున్నది. కొంపొండుకు ప్రహరిగోడ, గేటు ముఖ్యావ
సరములై యున్నవి. గ్రంథాలయాభిమానము కాంక్షించి వీటిని లోకల్
లైబ్రరీ అథారిటీవారుగాని యితరు లెవరేనిగాని నిర్మాణము గావించెదరని
యాశించదగును. ఈ గ్రంథాలయము ననేకవిధముల యభివృద్ధిచేసి,
అధ్యక్షులుగ, కార్యదర్శులుగ, కోశాధిపతులుగ, కార్యనిర్వాహక సభ్య
లుగ, లైబ్రేరియన్లుగ పనిజేసినవారిలో సర్వశ్రీ రేపాల శేషయ్య
అనుముల రామగోవిందశర్మ, కాకుమాను సీతారామయ్య, రేపాల బుచ్చి
రామశేషయ్యశ్రేష్ఠి, కాకుమాను జయరామయ్య, కాకుమాను రామకోటే
శ్వరరావు, నలబోతు రామనాథం, కొణకంచి వెంకటేశ్వరరావు,
చిట్టావూరి నాగభూషణాచార్యులు, కొణకంచి చినవెంకటేశ్వరరావు,
నకరికంటి విశ్వనాథం, చిట్టావూరి బ్రహ్మానందాచార్యులు, సాతులూరి
రాఘవయ్య, బండి తిరుపతయ్య, కాకుమాను విశ్వనాథం, కొణకంచి
సీతారామరావు, కనగాల సత్యనారాయణ, కోయ రంగనాయకులు.
సామినేని రామకోటయ్యగారలు ముఖ్యులుగ పేర్కొనుట నా పవిత్ర
ధర్మమనిభావించెదను. ఇంకనుకొందరుయువకులు ఈగ్రంథాలయసేవలో
పాల్గొని కృతకృత్యులైరి. వీరల భాషాభిమానము, సేవానురక్తి, ఫలిత
ముగ గ్రంథాలయ మభివృద్ధిగాంచుట, పలువురు స్వశక్తితో విజ్ఞాన సము
పార్జనజేసి, రాజకీయవేత్తలుగ సాహితీపరులుగ, గ్రంథరచయితలుగ,
స్వాతంత్ర్య యోధులుగ పరిణతిగాంచుట సంభవించినదనుట వాస్తవ
విషయము. గ్రంథాలయముద్వారా గ్రామాభ్యుదయమునకు వీరలొనర్చిన
నిరుపమాన సేవ సంస్తవనీయము. ఇట్టి గ్రంథాలయములు గ్రామగ్రామ
మున ప్రభుత్వమువారు నెలకొల్పి సంచార గ్రంథాలయ, పేటికల విరివిగ

నేర్పాటుజేసిన గ్రామీణ ప్రజలలో గ్రంథ పఠనాసక్తి వృద్ధిపొంది విజ్ఞాన మభివృద్ధిగాంచి, శాస్త్రపరిశీలనా దృక్పథము, భావప్రకటనా సామర్థ్యము, హేతువాదము, రచనాపాటవము ప్రబలమగుట తథ్యము.

గ్రంథాలయమునకు శ్రీమతి కనగాలరమణమ్మగారు �య. 0–05 ట్లు పల్లంభూమి దానమొసంగి తమ విద్యాభిమానము వెల్లడించిరి. నలుబదిమూడు సంవత్సరముల దీర్ఘకాలము ప్రైవేటు కమిటి యాధ్వర్యమున నిర్వహింపబడిన యీ గ్రంథాలయము యువకులలో నుత్సాహము తగ్గినందున ప్రైవేటుచందాలమూలమున గ్రంథాలయము నిర్వహించుట కష్టసాధ్యమనితలచి యింకను అభివృద్ధికరముగ జరుపుట కవకాశము లభించునను నుద్దేశ్యముతో జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ వారికి 1959 సంవత్సరము అక్టోబరుమాసమున అప్పగించబడెను. అప్పటి నుండి ఒక లైబ్రేరియన్, ఒక వాచరు యేర్పాటుతో గ్రంథాలయము నిర్వహింపబడుచున్నది. ఇందు ప్రస్తుతం 6606 పుస్తకములు గలవు. 15 పీరియాడికల్సు వార్తాపత్రికలు తెప్పించబడుచున్నవి. నెలసరి చదువరుల సగటు సంఖ్య 50. డిపాజిటర్సు 132 దినమునకు చదువబడు పుస్తకముల సగటు సంఖ్య 20. గ్రంథాలయ అథారిటీవారు యాజమాన్యము స్వీకరించిన పిమ్మట శ్రీ యానాల వెంకటేశ్వరరావుగారు 1964 సంవత్సరమున జర్నలిస్టు శ్రీ కొణకంచి మురళీకృష్ణారావు బి. యస్సి బి. జె. గారి తోడ్పాటుతో జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భమున చక్కని ఫొటో ప్రదర్శన (Photo Exhibition) మేర్పాటు చేసిరి. శ్రీ రేపాల మోహనరావు, శ్రీ కె. నరసింహారావు, శ్రీ కాకాని పిచ్చయ్య లైబ్రేరియనులుగ పనిచేసిన కాలమున గ్రంథాలయ వార్షికోత్సవములు విజయవంతముగ జరుపబడినవి. జిల్లా గ్రంథాలయ అథారిటి వారిచే గ్రంథాలయ భవనమందు విద్యుచ్ఛక్తి ఏర్పాటు గావింపబడినది.

[మూడవ భాగము]

జాతీయోద్యమము

కొణకంచి చరిత్రలో జాతీయోద్యమఘట్టము ఉజ్వలమైనట్టిది. ఆనాడు నలుబదికోట్ల జనాభాకలిగి పదునెనిమిదిలక్షల చదరపుమైళ్ళ విస్తీర్ణమున ఏడులక్షల గ్రామములతో పూర్వము ఐశ్వర్యములతో తుల తూగి అత్యున్నతమైన నాగరికతను పొంది అమూల్య ఖనిజ సంపదల కలవాలమై పాడిపంటలతో విరాజిల్లుచు, ప్రపంచ ప్రఖ్యాతివడసిన మహా పురుషులగనినట్టి భరతఖండము. బ్రిటీషుసామ్రాజ్య దాస్యశృంఖలములచే స్వాతంత్ర్య విహీనమైయుండుట చరిత్రలో విషాదకరమైన దురదృష్ట సంఘటనము. ఈ దేశమునొక్క గాలి, నీరు, పెలుతురు, ఆహార పులన ననుభవించుచు దేశమందు పుట్టిపెరిగి స్థిరనివాసులైన భరతమాత పుత్రులు. దేశదాస్య విమోచనకై పాటుపడువిధిని విస్మరించి స్వార్థ చింతనాపరులై బానిసలై బ్రతుకుటకంటె వేరొండు దేశద్రోహముండ దనిగ్రహించి అవతారపురుషుడును ప్రపంచ కల్యాణసంధాతయునగు మహాత్మాగాంధీగారు కాంగ్రెసోద్యమమును చేపట్టి నడపుచున్నదాది ఈ గ్రామ ప్రజలు శ్రద్ధాసక్తులై యథోచితముగ దేశ సేవలో పాలొను చుండిరి. ఈ గ్రామ జాతీయోద్యమ చరిత్రయందలి ముఖ్యసంఘటనలను పేర్కొనుట భవిష్యత్సంతతివారల కాదర్శోపాయముగ నుండుటకును, దేశసేవానిరతిని వృద్ధిచేయుటకు దోడ్పడునని నా ఆశయము. ఈ సంద ర్భమున గ్రామస్థులలో రాజకీయచైతన్యము కలుగజేయుటకు, విజ్ఞాన వికాసముల కలుగజేయుటకు మూలకంద మీ గ్రామ గ్రంథాలయమే

నని నుడువకతప్పదు. మరియు పూజ్యులు కీ॥ శే॥ శ్రీ కొణకంచి చక్రధరరావుపంతులుగారు రాజకీయగురువు. శ్రీ కొణకంచి వేంకటేశ్వరరావు, శ్రీ చిట్టూరి నాగభూషణాచార్యులుగారలు రాజకీయ ప్రబోధకులు. ఆంధ్ర దినపత్రిక రాజకీయ ప్రచారసాధనము. నందిగామ తాలూకాయందంతటికిని ఎక్కువమంది త్యాగధనులు స్వాతంత్ర్య సమర యోధులను సమకూర్చినఘనత ఈ గ్రామమునకే దక్కినది. 1930 వ సంవత్సరమున నాగిరెడ్డితోపునందు జరుపబడిన గ్రంథాలయ వార్షిక మహాసభ జాతీయోద్యమమునకు నాందిగ జెప్పనగును. అంతకుముందు 1921లో కాకినాడ కాంగ్రెసు మహాసభకు కీ॥ శే॥ శ్రీ కొణకంచి చక్రధరరావు, కీ॥ శే॥ శ్రీ కాకుమాను వేంకటనర్సయ్యగారలు ప్రేక్షకులుగ వెళ్ళియుండిరి. సభకు మహమ్మదాలీ అధ్యక్షులు. మహ్మమ్మదాలీ, షౌకత్‌ఆలీలు గాంధీగారి ముఖ్యఅనుచరులు. దేశమంతటను హిందూమహమ్మదీయ సఖ్యతకు వీరిమువురి ప్రతీకలు. దేశవాసులందరు ఏకోన్ముఖముగ కుల, మత, వర్ణభేధములు లేక దేశస్వాతంత్ర్యమునకై ధన, మాన, ప్రాణములు నొడ్డి పోరాడుచున్నరోజులు. ఆ కాంగ్రెసు మహాసభ ఫలితముగ ఆంధ్ర దేశమున స్వాతంత్ర్య పిపాస హెచ్చినది. స్వాతంత్ర్యకాంక్ష రాజకీయ చైతన్యములు ప్రజ్వరిల్లినవి. సహాయ నిరాకరణోద్యమము విదేశవస్తు బహిష్కరణలు ఉద్రితము వహించినవి. ఆనాటి సభా విశేషములను కీ॥ శే॥ శ్రీ చక్రధరరావుపంతులుగారు గ్రామస్థులకు వివరించి చెప్పుచుండ ప్రజలలో ఉత్సాహము పెల్లుబికినది. 1921 వ సంవత్సరమున నందిగామ హైస్కూలునందు ఆంగ్లవిద్య నభ్యసించుచున్న విద్యార్థులలో ఈ గ్రంథరచయిత చిట్టూరి నాగభూషణాచార్యులు, కాకుమాను సీతారామయ్య మువ్వురుమాత్రమే ఈ గ్రామవాస్తవ్యులు బంధరు - హైద్రాబాదు రోడ్డుపైనవచుబస్సు ఒకటిమాత్రముగలదు అదియును పైవేటు

బస్సుసర్వీసు. మునియేరుపై బ్రిడ్జిలేనికారణమున నది కావలియొడ్డున ఒకటి, యివతలిపై పు ఒకటి బస్సులు నడుపబడుచుండెడివి. నదిలోనడచి గాని, పడవపై గాని పెళ్ళవలసియుండెను. ఆనాడు రాకపోకల సౌకర్యము లరుదు. కొణకంచి సమీపమున ఆరుమైళ్ళమారమునందున్న బస్తీ నంది గామతాలూకా కేంద్రమగుటచే అన్ని ఆఫీసుపనులకు తరచు ఈ గ్రామస్థులు వెళ్ళుచుండెడివారు. మరియు నందిగామయందు జరుపబడు రాజకీయ సభలకు తప్పనిసరిగా హాజరగుచుండెడివారు. నందిగామకు ఒకనాటి సాయంకాలము మూడుగంటలకు గాంధీమహాత్ముడు అరెస్టుచేయబడిన వార్త టెలిగ్రాం వచ్చినది. బ్రిటీషు గవర్నమెంటువారిచర్యకు ప్రజలు ఆగ్రహావేశపరులైరి. ఉన్నతపాఠశాల విద్యార్థులు ఉద్రేకపూరితులైరి. వెంటనే తరగతులను బహిష్కరించి బయటకువచ్చిరి. అందు ఏడవ తరగతి విద్యార్థినాయకుడైన ఈ గ్రంథరచయిత గవర్నమెంటుచర్యకు నిరసనసూచనగా చరిత్ర పుస్తకము లందలి విక్టోరియారాణి, ఎడ్వర్డు పంచమ జార్జి చిత్రపటములను చించి ప్రోగుపెట్టి అగ్నిజ్వాలల కాహుతి చేసెను. విద్యార్థులు తాము ధరించిన విదేశ వస్త్రములను తీసివేసి ఒక గుట్టగచేర్చి దహనసంస్కారముగావించిరి. విద్యార్థుల యూరేగింపు నంది గామ ప్రజలను ఉద్భూతులుగాంచెను. రాణీ స్తంభము యొద్ద జరిగిన బహిరంగ సభయందు పంజాబునుండి వచ్చి నందిగామ హైస్కూలునందు చదువుచున్న మహమ్మదీయ బాలుడు రియాజుద్దీన్, సుంకర సూర్యప్రకాశరావు లుద్రేకపూరితముగ ఉపన్యసించిరి. బ్రిటీషు ప్రభుత్వచర్యకు తమ తీవ్ర నిరసనను తీర్మాన రూపమున తెలియజేసిరి. రియాజుద్దీన్ ఆంగ్లమున నిరసనను వ్యక్తీకరించు ఆంగ్లపద్యములనురచించిచదివెను.

1927 వ సంవత్సరమున ఈ గ్రంథ రచయిత గుంటూరు ఎ.సి. కళాశాలయందు ఇంటర్మీడియట్ చదువుచున్నరోజులలో సైమను

కమిషన్ ఆ పట్టణమునకువిచ్చేసెను. "భారతీయులు స్వరాజ్యముపొందుటకు అర్హులా పరిపాలనాశక్తి సామర్థ్యముకలవారా" అని తెలిసికొని నిర్ణయించుటకుగాను లండను పార్లమెంటువారు సైమను కమీషన్‌ను ఈ దేశమునకుపంపిరి. ఈ చర్యను కాంగ్రెసు నాయకులు గర్హించి తమ పూర్ణవ్యతిరేకతను వెల్లడించవలసినదిగా ఆదేశించిరి. తదనుగుణముగా కాలేజీ విద్యార్థులందరు కాలేజీని బాయ్‌కాట్‌చేసిరి. నల్లజెండాల ప్రదర్శనతోపాటు (సైమను) Simon Go Back అను నినాదములు చేయుచు సైమను సభకబ్బందమువారు వచ్చుమార్గము నడ్డగించి నిలచిరి. జిల్లా కలెక్టరు విద్యార్థులఫొటోలు తీయించుచు "ముమ్మందు గవర్నమెంటు ఉద్యోగము లీయము" అని బెదరించెను. ఈ ప్రదర్శనమందు ఈ రచయితకూడపాల్గొని ప్రముఖపాత్రవహించెను. పోలీసులు విద్యార్థులను బెదరగొట్టి సైమను కమీషనును ఆహ్వానించుట కేర్పడిన సభా సమావేశము కాలేజీయందు జరుపుటకు ప్రయత్నించిరి. కాని నిస్సహాయుడు అయిన ప్రిన్సిపాల్ జె. రాయ్‌స్ట్రిక్ 1500 మంది విద్యార్థులలో 10, 12 గురుతప్ప మిగతావారందరు కాలేజీనివిడచి వెళ్ళినందున సమావేశము నేర్పాటుజేయజాలమికి తన విచారమును వెల్లడించెను. సైమనుకమిషన్ సమావేశము విఫలమాయెను.

అదేసంవత్సరమున మద్రాసునందు జరుపబడిన అఖిలభారత కాంగ్రెసు మహాసభకు ఈ గ్రంథరచయిత అనుముల రామగోవిందశర్మ వాలంటీర్లుగా వెళ్లియుండిరి. ఆసభ కధ్యక్షతవహించినది డాక్టరు అన్సారీ. ఆ సభావేదికనుండి ఆలీసోదరులు సరోజనీదేవి మహాత్మాగాంధీ దేశప్రజలనుద్దేశించి పూరించిన స్వాతంత్ర్య శంఖారావము చిరస్మరణీయము. వయోవృద్ధురాలైన డాక్టరు బిసెంటు యువజన మహాసభ కధ్యక్షత వహించి తనకు యువకులకన్న మిన్నయగు మానసికోత్సాహము శక్తి

గలదనియు దేశస్వాతంత్ర్యమార్జించని యువకు లధములనియు కావించిన
ఉద్రేకపూరితమగు ఉపన్యాసము యువకలోకమును కదలించివైచినది.
మద్రాసు సభావిశేషములను గ్రామప్రజలు తెలిసికున్నపుడుచూపిన శ్రద్ధా
సకులే వారిని ఉత్తేజితులగావించి తదుపరి సంఘటనలకు దారిచేసినవి.

1929 సంవత్సరమున శ్రీ మహాత్మాగాంధీగారు ఖద్దరునిధికై ఆంధ్రదేశపర్యటనకు వచ్చినపుడు జగ్గయ్యపేటనుండి నందిగామకు పయనించుచుండ కొణకంచి అడ్డరోడ్డుమొద్ద గ్రామస్థులపక్షమున శ్రీ కాకు మాను పిచ్చయ్యగారి తోడ్పాటుతో శ్రీ కనగాల మూర్తెయ్య (పెద్దకాపు) గారు రు 101/-లు సమర్పించిరి. స్వరాజ్య భజనమూలమున ధాన్యభిక్ష వసూలుచేయబడెను.

1930 వ సంవత్సరమున లవణసత్యాగ్రహము జరుగుచున్నపుడు నాగిరెడ్డిపాలెమందు 'చోటాకాంగ్రెసు మహాసభ' జరుపబడుచున్నదా యనునట్లు విశాలమైన పెద్దపందిరినినిర్మించి, అందు గ్రంథాలయ వార్షిక మహాసభలు జరుపబడెను. వలంటీర్ల శిబిరములు అతిథులబసలుకూడ ఏర్పాటుచేయబడెను. అనుముల రామగోవిందశర్మగారి సోదరుడు వేంక ట్రామశర్మగారు ఆ సందర్భమునవిచ్చేసిన అతిథులందరకు యుచితభోజన వసతులకల్పించి, పాకములోజులు అన్నసప్తాహముగావించిరి. విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు సభాధ్యక్షతవహించిరి. శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుపంతులుగారు యితరపెద్దలు సభ నలంక రించిరి. చుట్టుపట్ల గ్రామాదులనుండి నాలుగువేలమంది ప్రజలు విచ్చేసిరి. ఆ సందర్భమున యువజనమహాసభకూడ జరుపబడెను. డాక్టరు త్రివిక్రమ రావు సభాధ్యక్షతవహించిరి. సోమనాథ పెల్లటూరుసభయందు పాల్గొనిరి. పీఠికపురు గొప్ప ఆంగ్లోపన్యాసకులైనను తెలుగునందు అనర్గళముగ ఉపన్యశించు ధీశక్తిగలవారు. యువజన సంఘాధ్యక్షులగు ఈ గ్రంథ

రచయిత తన స్వాగతోపన్యాసమున యువజనుల నుద్రేకపరచి బ్రిటీష్ ప్రభుత్వమును తీవ్రముగ విమర్శచేసినాడని పెనుగంచిప్రోలు పోలీసు సైషకు సబ్‌యిన్స్‌పెక్టరు నారాయణరావు షార్టుహాండుచేసి రిపోర్టుచేయగా నందిగామతాలూకా మెజిస్ట్రేటు కమ్ తహసీల్దారు శ్రీ నరసింహారాజు అరెస్టువారెంటుయిచ్చెను. అప్పుడు గుండబోయినపాలెం గ్రామకరణంగా వ్యవహరించుచున్న ఈ రచయిత తండ్రి, కొణకంచి పురుషోత్తమరావు రచయితకు తెలియకుండగనే కృషిచేసి అరెస్టువారెంటు అమలుజరచ కుంటునట్లుచేసిరి. ఈ సభల సందర్భమున శ్రీమతి బొడ్డుపల్లి వెంకమాంబ మహిళాసభ కన్వీనరుగా పనిచేసి స్త్రీలయందు రాజకీయ ప్రచారముగావించెను. ప్రజలలో ప్రచండమైన రాజకీయ ప్రబోధము కలిగెను. అట్టిసఫలితముగ ప్రప్రథముగ ఈ గ్రామమందు ఈ గ్రంథరచయిత మరియు లావు వేంకటేశ్వరరావు చవిటిమన్నుద్వారా ఉప్పువండి సత్యాగ్రహము చేసిరి. ఈ విషయము అప్పట్లో బొంబాయినుండి ప్రచురింపబడుచుండిన **Indian Express** పత్రికయందు ప్రకటింపబడెను. ఆ గ్రామమునుండి శ్రీ అనుముల రామగోవిందశర్మ, శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి శ్రీ నరసాని నారాయణ, శ్రీ మందడపు తిరుపతయ్య, శ్రీ కొత్తపల్లి శేషయ్యగారలు బందరువెళ్ళి లవణసత్యాగ్రహమునపాల్గొనియు ప్రభుత్వమువారిచే అరెస్టుచేయబడనంచున తిరిగివచ్చిరి. ఈ గ్రంథరచయితయు సర్వశ్రీ రావులపాటి మధుసూదనరావు, కేసర లక్ష్మీనరసింహారావు, బండారు వీరమల్లు లనువారొక బృందముగవేర్పడి రాఘవాపురం, కమ్మవారిపాలెం గ్రామములందు కాంగ్రెస్ ప్రచారముగావించి, బందరునుండి సత్యాగ్రహాలు తీసికొనివచ్చిన ఉప్పును చిన్న చిన్న పొట్లములుకట్టి బహిరంగసభలందు వేలము పాటపెట్టిరి. కానీ ఖరీదుచేయని పొట్లమునకు రు 25/- ల నుండి రు 50/- ల వరకు ఉత్సాహముతో ప్రజలు పాట

పాడిరి. ఆ విధముగా వసూలుచేయబడిన ద్రవ్యము తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ సుంకర నరసింహముపంతులుగారికి అందజేయబడెను. ఆనాటి యువకులందున్న స్వాతంత్ర్యసంపాదనాకాంక్ష దీక్ష ఉద్రేకము ఉత్సాహములు చెప్పనలవికానివి. ది 26-1-1930 కొణకంచి బండిపాలెం గ్రామములందు మహాజనసభలు జరుపబడి సంపూర్ణ స్వాతంత్ర్యతీర్మానము ఆమోదింపబడెను. పోలీసువారు దర్యాప్తుచేసివెళ్ళిరి. ఈ గ్రామములో జరిగిన సత్యాగ్రహోద్యమమునకు ప్రోత్సాహకుడని, ఉద్యోగస్తులకు అన్నపానీయ వసతులు కల్పించకుండ గ్రామస్తులచే బాయ్‌కాట్‌చేయించినాడను కారణమున మున్సబ్ శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు ఉద్యోగమునుండి ఒక సంవత్సరము సస్పెండుచేయబడిరి.

1930 సమిష్టి సత్యాగ్రహమున పాల్గొనినందులదులకు శ్రీ అనుముల రామగోవిందశర్మగారికి రెండు సంవత్సరముల ఆరుమాసములు శిక్ష; నూరు రూపాయలు జరిమానా - జరిమానా చెల్లించనిచో ఆరు వారములు శిక్షయుపిధించిరి. జరిమానా వసూలుచేసిరి. "సి" క్లాసు ఖైదీగా వీరు బళ్ళారి సెంట్రల్ జైలునందు శిక్ష ననుభవించిరి. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారికి ఆరు మాసములు శిక్ష, ముప్పది రూపాయలు జరిమానా విధించిరి. "బి" క్లాసు యీయబడినది. జరిమానా వసూలుచేయబడెను. రాజమండ్రి సెంట్రల్ జైలునందు వీరు శిక్ష ననుభవించిరి. శ్రీ మందడపు బాలవీరరాఘవయ్యగారికి ఆరు మాసములుశిక్ష, ముప్పది రూప్యములు జరిమానా విధించబడెను. జరిమానా వసూలుచేయబడెను. వీరు రాజమండ్రి సెంట్రల్ జైలునందు శిక్ష ననుభవించిరి. తరువాత వీరు మువ్వురు గాంధీ యిర్విన్ యొడంబడిక ప్రకారము విడుదలకాబడిరి. సత్యాగ్రహమునందు పాల్గొని, శిక్షల ననుభవించిన ఘనత ప్రప్రథమముగా వీరికే దక్కినది.

1932 వ సంవత్సరములో గ్రామ హరిజన సేవాసంఘము స్థాపింపబడి 1936 వ సంవత్సరము వరకు పనిచేసినది. 1933 వ సంవత్సరములో హరిజన నిధికిగాను గ్రామ పక్షమునుండి రు 101/- లు శ్రీమహాత్మాగాంధీగారికి బెజవాడలో గ్రామ హరిజన సేవా సంఘాధ్యక్షులు శ్రీ కాకుఫ్మాను లక్ష్మీనారాయణగారిచే సమర్పింపబడెను. అదే సంవత్సరమున కృష్ణాపుష్కరములువచ్చినది. గాంధీగారుకూడ ఆసమయమున విజయవాడ విచ్చేసినందున గ్రామ ప్రజ లెక్కువమంది వెళ్ళి వారి సందేశములను విని వచ్చిరి. అచట్ట జరిగిన బ్రహ్మాండమైన సభను చూచు భాగ్యము ఈ రచయితక్కుకూడ కలిగేను. లక్షలాది ప్రజలు సభకు వచ్చిరి. ముఖ్యముగా ఈ సభా విశేషమేమన – స్త్రీలు, బాలికలు తమ ఒంటిమీద గల ఆభరణములు, గాజులు, గొలుసులను తృణప్రాయముగ భావించి, దేశ సేవాతత్పరతతో గాంధీగారికి సమర్పించుట. మహాత్మా గాంధీ ఉపన్యాసము గోపికలను శ్రీకృష్ణ మురళీరవ మాకర్షించిన తెరగున కన్పట్టినది. ఇంటింట రాట్నములు వెలసినవి. ప్రజ లంతయు ఖద్దుధారణకై దీక్ష వహించిరి. పురుషులు సహితము ఖద్దు వడుక నారంభించిరి. కాంగ్రెస్ కార్యకర్తలు స్వయముగ వడకిన నూలుతో తయారయిన వస్త్రములనే ధరించెడివారు. అంటరానితనముయొక్క పటుత్వము సన్నగిల్లినది మాల, మాదిగలకు మహాత్మా గాంధీ హరిజనులని, దరిద్రనారాయణులని పేరిడినందున వారిపట్ల హేయభావము తొలగి సంఘమున సమాదరణ చేయదగిన వ్యక్తులుగ గుర్తింపుచేయుట ప్రారంభమాయెను. మద్యపాన నిషేధము వ్యాపింపగాంచుచుండెను. గ్రామములలో మద్యమున కలవడిన కొందరు ప్రముఖ వ్యక్తులు మానుకొనుటకు దీక్షలుతీసికొనిరి. మహిళలు మద్యపానశాల ముందు పికెటింగ్‌చేయుచుండిరి. వారలను తప్పించుకొని పానశాలయందు ప్రవేశించుట త్రాగుబోతులకు దుస్తరమయ్యెను. మరియు

వారు సంఘబాహ్యులుగ చూడబడుచుండిరి. మద్యనిషేధ పికెటింగ్‌కార్య క్రమమునందు బొడ్డుపల్లి వెంకమాంబ, కోయ నరసమ్మగారలు ప్రముఖ పాత్రవహించిరి. 1932 వ సంవత్సరములో పోలీసువారు శ్రీ దేవాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారి యింటిపై దాడిచేసి విలువైన [illegible] యమును, దేశనాయకుల, దేశభక్తుల చిత్రపటములను ధ్వంసముచేసిరి. అందు మహా విప్లవవీరులైన భగవత్‌సింగు, [illegible] గువారి చిత్రములు గలవు.

NARL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. 10060

హరిజన సేవ :—

హరిజన సేవా సంఘమువారు స్థానికముగ [illegible] రు 307–9–3 లు, పశ్చిమ కృష్ణాజిల్లా హరిజన సేవా సంఘమువారు రు 155–0–0 లు వసూలుపరచి హరిజనులకు విద్య, వైద్య, ఆరోగ్య, పారిశుద్ధ్యాదుల నిమిత్తము ఖర్చుచేసిరి. హరిజనులకు మంచినీటిసౌకర్య మునకు అఖిలభారత హరిజనసేవాసంఘమువారు హరిజన 'పానీఫండు' నుండి రు 400/– లు హరిజనవాడ బావికట్టుబడికి మంజూరుచేసిరి. కాని స్థానిక హరిజనులలోగల వైషమ్యములచే ఆ పని పూర్తికాలేదు. ఆంధ్ర రాష్ట్ర హరిజనసేవాసంఘ సెక్రటరీ శ్రీ మాగంటి బాపినీడు కృష్ణాజిల్లా సంఘ సెక్రటరీ డాక్టరు ఘంటసాల సీతారామశర్మగారలు యీ గ్రామము విచ్చేసి మ్యాజిక్‌లాంతరుద్వారా అంటరానితనమునుగూర్చి ఉపన్యాసము లిచ్చిరి. శ్రీ చెరుకువాడ వేంకటనరసింహముపంతులుగారినికూడ ఆహ్వా నించి అస్పృశ్యతానివారణగూర్చి ప్రబోధము గావించబడెను. 1–8–34 నుండి 5–8–34 వరకు హరిజనసేవాసంఘ పక్షమున అఖిలభారత దినో త్సవము కొణకంచి, బండిపాలెం, గుండబోయినపాలెం, పోచంపల్లి, గౌరవరం గ్రామములందు నిర్ణీత కార్యక్రమము ప్రకారము జరుపబడెను. ఆరోగ్య, విద్య, పారిశుద్ధ్యములగూర్చి ప్రబోధమునల్పాట హరిజనులకు

తప్పెట్లువాయించెకి విద్యయందు పోటీలు నిర్వహించుట మున్నగు కార్య క్రమములు జరుపబడెను. నాగిరెడ్డిపోపునందు జరిగిన మహాసభకు 1000 మంది జనులు చూచుటకువచ్చిరి. అనుముల రామగోవిందశర్మ, కొణ కంచి చక్రధరరావుగారలు హరిజనోద్ధరణగూర్చి ఉపన్యసించిరి. 2-10-34 జరుపబడిన మహాత్ముని 66 వ జన్మదినోత్సవ సందర్భమున నూలువడ కుట, చెప్పులుకుట్టుట, నేతనేయుటలందు పోటీలు బాలురకు ప్రత్యే కించి వ్యక్తిగత పోటీలు నిర్వహింపబడెను. హరిజనులకు తన యింటి యందు భోజనములు పెట్టుచున్నాడనియు హరిజనుల ప్రక్కనకూర్చుండి భుజించుచున్నాడనియు, హరిజనసేవకుడైన అనుముల రామగోవింద శర్మగారిని సంఘమునందు కొంతకాలము వెలివేసిరి. చాకలి, మంగళి, వృత్తులవారిని యీయనకు పనులుచేయకుండ కట్టుబాటుచేసిరి. నిస్సహాయు డైన 'శర్మ'గారు మహాత్మాగాంధీగారికి ఈ విషయములు తెల్పగా వారు ఒకగ్రామములో ఒకానొకవ్యక్తికి జరిగిన అన్యాయమునుగుర్తించి శ్రద్ధ పూర్వకముగా జవాబొసంగిరి.

బాబూజీ ఉత్తరము:—

భాయీ అనుముల గోవిందశర్మాన్.

తుమారా ఖత్ మిలాహై. జిస్ కా బహిష్కార్ హుఆ హై ఉస్ కో డర్నేకా కోయీ కారణ్ నహీ హై. అప్నే కప్డే అప్నే హాథ్సే ధోవే. హజామత్ భీ అప్నేఆప్ కర్లేవే. అస్తరా చలానసకేతో కైంచీఖరీద్లేవే. అప్నే మిత్రోంకె మాఫక్ హజామత్ కారావే. యే ధర్మ కో సమఝ్నేవాలేహై తో వోహి ధర్మ ఉన్కో రక్షా కరేగా. ఉన్ కో ధైర్యదేవేగా విరోధియోంకొ కటువచన నకహో. ఉన్సబ్ కొయీ అత్యాచార్ నకరే. సబ్ కష్టకో బరదాస్త్ కరే.

22-4-33. మోహన్దాసుగాంధీ.

సోదరా: అనుముల రామగోవిందశర్మన్.

నీ ఉత్తరము అందినది. ఎవరికి బహిష్కారమయ్యేనో వార లకు భయపడుటకు ఎట్టికారణమునులేదు. తన బట్టలు తన చేతులతో ఉతికికొనవలెను. క్షౌరముకూడ తనకుతాను చేసికొనవలెను. కతిని నడుప జాలకపోయినయెడల కత్తెరను కొనుక్కొనవలెను. తన మిత్రులద్వారా క్షౌరమును చేయించుకొనవలెను. ఈ ధర్మమును తెలిసికొనగలిగిన వార లైనచో ఆ ధర్మమే వారిని రక్షింపగలదు. వారికి ధైర్యమునీయగలదు. విరోధులనుగూర్చి అప్రియవాక్యములను నుడువవలదు. వారిపైన నేవేని అక్రమకృత్యములను జరుపవలదు అన్ని కష్టములను సహించవలెను.

22-4-33 మోహన్‌దాస్‌గాంధీ

శ్రీ అనుముల రామగోవిందశర్మగారి ఆధ్వర్యమున హరిజన సేవాసంఘమువారు స్థానిక శివాలయమునందు కృష్ణాతీరమందున్న పవిత్ర క్షేత్రమగు వేదాద్రి యోగానంద లక్ష్మీనృసింహాలయమునందును హరిజన దేవాలయ ప్రవేశముగావించి సనాతన పడుల దురాగ్రహమునకు గురి యైరి. తరతరాలనుండి హైవదర్శనమునకు నోచుకొనని హరిజనులందు నూతనోత్సాహము వెల్లివిరిసెను. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి గారు 1932-36 జిల్లా హరిజనసేవాసంఘమునకు కార్యవర్గసభ్యునిగను నాల్గుసంవత్సరములు నందిగామతాలూకా హరిజనసేవాసంఘ అధ్యక్షులు గనుయుండి హరిజనుల గృహవసతిసౌకర్యములకై కృషిసల్పిరి. అంటు దోష నిర్మూలనకు పాటుబడిరి.

25-8-1934 గ్రామకాంగ్రెసుసంఘము స్థాపించబడెను. శ్రీ ముగతా హనుమయ్యచౌదరి అధ్యక్షులుగను, మందడపు బాలవీరరాఘ వయ్యచౌధరి కార్యదర్శిగను, రేపాల బుచ్చిరామయ్యశ్రేష్ఠి కోశాధిపతి గను. కాకుమాను లక్ష్మీనారాయణచౌదరి, మానుకొండ సత్యనారాయణ,

కొణకంచి చక్రధరావు, అనుముల రామగోవిందశర్మగారలు సభ్యులు గను సంఘమేర్పడెను. అప్పటికి తాలూకాకాంగ్రెసు సంఘమేర్పడి యుండలేదు. బహుశ గ్రామకాంగ్రెసు సంఘముకూడ తాలూకాయందం తటిలోనిది యొక్కటియేయని చెప్పవచ్చును. ఈ సంవత్సరములోనే గ్రామకాంగ్రెసు సంఘముయొక్క ఆధ్వర్యమున కృష్ణాజిల్లా పక్షమున కాంగ్రెసు అభ్యర్థిగా కేంద్ర అసెంబ్లీ ఎన్నికలకు నిలిచిన విశ్వదాత దేశోద్ధారక కాశీనాదుని నాగేశ్వరరావుపంతులుగారి విజయమునకై అనుముల రామగోవిందశర్మగారి యింట ఎన్నికల కార్యాలయము ఏర్పరుపబడి అన్ని పోలింగు సెంటర్లలో ఏజెంట్లుగ పనిచేయొటకు ప్రచారము సాగించుటకు వలంటీర్లు పంపబడిరి. శ్రీ అనుముల రామగోవిందశర్మ శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి ఈ గ్రంథరచయిత మరికొందరు కార్యకర్తలు ఎన్నికల ప్రచారము ఏజెంట్ల నియామకము ఓటర్లను ప్రోదిచేయుట కార్యక్రమములను నిర్విఘ్నముగ కొనసాగించి శ్రీపంతులుగారి అఖండవిజయమునకు తోడ్పడిరి. అప్పటినుండి కొణకంచి, బండిపాలెం, పోచంపల్లి, గుండబోయినపాలెం నాలుగు గ్రామములును కాంగ్రెసుకు 'కంచుకోట' యని పేర్వడసినవి. నాటినుండి పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలలో కొణకంచి కేంద్రములోని ఓట్లు ఏ యితర రాజకీయపార్టీలకు పోలుకావని ప్రతీతి. కాని ఆ పేరునకు ఇటీవల కొంత వరకు భంగమువాటిలుట విచారణీయము.

1935 వ సంవత్సరములో కాంగ్రెసు స్వర్ణోత్సవము వారం రోజుల కార్యక్రమముతో ఉపన్యాసములు, బుర్రకథలు, నాటక ప్రదర్శనములు మిక్కిలి జయప్రదముగ జరుపబడెను. ఈ సందర్భమున 300 మంది బీదలకు అన్నదానము గావించబడెను.

1937వ సంవత్సరమున మద్రాసు శాసనసభా ఎన్నికలకు కాంగ్రెసు పక్షమునుండి అభ్యర్థులుగ నిలచిన శ్రీ అయ్యదేవర కాశేశ్వర రావుగారు, శ్రీ నూకల రాఘవయ్యగార్లకు విజయముచేకూర్చుటకై గ్రామ కాంగ్రెసుపక్షమున తాలూకా గ్రామాదు లన్నిటిలో ప్రచారము గావించు టకై వాలంటీర్లు పంపబడిరి. కాంగ్రెసు పక్షాభ్యర్థులుగ కృష్ణాజిల్లాలో గెలుపొందిన శాసనసభ్యులను ఈ గ్రామమున కాహ్వానించి సన్మానము గావింపబడెను. 17-6-1937 న ఆంధ్రనాయకులు అఖిలభారత వర్కింగు కమిటీ సభ్యులైన డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారు ఈ గ్రామ గ్రంథాలయ భవన శంఖుస్థాపనకు విచ్చేసినపుడు గ్రామ కాంగ్రెసు పక్షమున మహాజన సభ జరుపబడి సన్మానపత్ర మొసగబడెను. పిమ్మట ఆంధ్రనాయకులైన శ్రీయుతులు టంగుటూరి ప్రకాశముపంతులు గారు, అయ్యదేవర కాశేశ్వరరావు, బులుసు సాంబమూర్తి, గొల్లపూడి సీతారామశాస్త్రి, చెరుకువాడ నరసింహము, యన్. జి. రంగా, మాగంటి బాపినీడు, గౌతు లచ్చన్న, నీలం సంజీవరెడ్డి, కల్లూరి చంద్రమౌళి, కాకాని వేంకటరత్నము, గొట్టిపాటి బ్రహ్మయ్య మున్నగువారు అనేక సందర్భములలో యీ గ్రామమునకు విచ్చేసి జాతీయోద్యమ ప్రాబల్యము నకు, కాంగ్రెసు సంస్థ సుస్థిరతకు తోడ్పడిరి. ఆంధ్రనాయకులలో ఈ గ్రామమును సందర్శించనివారు లేరనియే చెప్పవచ్చును.

7-8-1938 పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెస్ జనరల్ బాడీ మీటింగు స్థానిక గ్రంథాలయమున జరుపబడెను. 23-9-1938 మద్రాసు ప్రభుత్వ రెవెన్యూమంత్రి ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశముపంతులు గారికి గ్రామ కాంగ్రెసుపక్షమున మెమోరాండం సమర్పింపబడెను 25-12-38నుండి వారమురోజులు దేశోద్ధారక, విశ్వదాత, కళాప్రపూర్ణ కీ॥ శే॥ కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారివర్ధంతి సప్తాహము జరుప

బడెను. రు 24-15-3 పైసలు వసూలుచేయబడి రు 6-13-3 పైసలు. ఖర్చులుపోను రు 18-2-0 లు దేశోద్ధారకనిధికిని రు 24-1-0 వసూలు చేయబడి గుంటూరుజిల్లా తుపానుబాధితుల సహాయనిధికి పంపబడెను. ఈ సంవత్సరమున శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సభ్యుడుగను, జిల్లా కాంగ్రెసు సహాయ కార్యదర్శిగను వ్యవహరించిరి. శ్రీ నలబోతు రామనాథంగారు జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడుగను. శ్రీ అనుముల రామగోవిందశర్మగారు జిల్లా కాంగ్రెసు సభ్యుడుగను మరియు సివిల్‌బోర్డు మెంబరుగ వ్యవహరించిరి. గ్రామ సౌభాగ్య సంఘము స్థాపింపబడి గ్రామపునర్నిర్మాణమునకై కృషిసలుప బడెను. ఈ సంఘమునకు శ్రీ నలబోతు రామనాధంగారు అధ్యక్షులుగను ఈ గ్రంథరచయిత సెక్రటరీగను వ్యవహరించిరి పంచాయతీబోర్డుసంస్థ అప్పటికేర్పడియుండలేదు. గ్రామవీధులను బాగుచేసికొనుట మంచినీటి సౌకర్యములు గ్రామ పారిశుద్ధ్యము మున్నగునవి ఈ సంఘ కార్యక్రమ ములైయున్నవి. 1938 నుండి 1940 వరకు సాగిన మునగాల లింగగిరి పరగణా జమీందార్ విధానవ్యతిరేక ప్రజాపోరాటమున శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి, శ్రీ అనుముల రామగోవిందశర్మగారలుపాల్గొని అనేక కష్టనష్టములకుగురియై తైతు ప్రజానీకముతో ప్రచారముగావించిరి. 30-6-1940 మందసారె తుల సహాయనిధికె రు 12-6-0 లు వసూలుచేసి పంపబడెను. 12-7-40 వైస్రాయి మదరాసు రాకసందర్భమున వారం రోజులు శ్రీ అనుముల రామగోవిందశర్మ శ్రీ మందడపు బాలవీరరాఘ వయ్యగారలమీద పోలీసు నిఘావుంచబడెను. 24-11-40 డాక్టర్ శ్రీ భోగ రాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారి షష్టిపూర్తిమహోత్సవము వైభవో పేతముగ జరుపబడెను.

ప్రపంచములో వివిధదేశములు రష్యా, ఫ్రాన్సు మున్నగునవి దౌర్జన్యయుతమైన సాయుధపోరాటములద్వారా స్వాతంత్ర్య సముపార్జన చేసియుండ గాంధీమహాత్ముడు సత్యాహింస లను రెండు దివ్యాస్త్రముల సుపయోగించి ప్రజలలో ప్రచండ విప్లవమును తీసికొనివచ్చి దేశాభిమానము, స్వాతంత్ర్య కాంక్ష రేకెత్తించి దేశమంతటను కుల మత వర్గ విభేధములు లేక జాతీయ ఐక్యతను సమకూర్చి ప్రజలను ఒక్క మార్గమున నడుచునట్లు చేసి స్వరాజ్య సాధనయే ధ్యేయముగ నుండునట్లు చేసెను. ఆబాలగోపాలము అకుంఠితదీక్షతో స్వాతంత్ర్య సమరమున పాల్గొనిరి. సాంప్రదాయసిద్ధముగ మన దేశ పరిస్థితుల కనుగుణ్యముగ నున్నట్టియు ఎన్నడును ప్రపంచమున కనివిని ఎరుగనట్టి దౌర్జన్యరహిత విప్లవమును విసూత్నముగ కొనసాగించుట ప్రపంచవాసు లందర నాశ్చర్య చకితుల జేయుటయేగాక వారి మన్ననలనుగూడ చూరగొనెను. సత్యముతోకూడిన ఆగ్రహమగుటచే సత్యాగ్రహమనియు న్యాయమైన సార్వజనీన సహజమైన హక్కులకు పోరాటము సల్పుట మన విధియనియు యిందులకు శాసనోల్లంఘనము తప్ప మరొక మార్గములేదని భావించి ప్రజలందరకు నిత్యకృత్యమునకు కావలసిన ఉప్పును స్వేచ్ఛగా వాడుకొనుటకు ప్రజలు తయారుచేసికొనుట, ప్రాథమిక హక్కుగా తలంచి ఉప్పుపై పన్నును ప్రభుత్వము తొలగించనందున లవణ సత్యాగ్రహము ప్రారంభించెను. దాని ఫలితముగ 1935 ఇండియా చట్టము ద్వారా బ్రిటిషు ప్రభుత్వమువారు పరిమితమైన హక్కుల ప్రసాదించుటచే ద్వంద ప్రభుత్వ మేర్పాటు జరిగెను. కాంగ్రెసువారు 1937 సంవత్సరము శాసనసభాప్రవేశముగావించిరి. కాంగ్రెసువారితో మంత్రిమండలిలు ఏర్పాటు గావింపబడెను. రెండవప్రపంచయుద్ధము 1939 సంవత్సరమున ప్రారంభమైనపుడు ప్రభుత్వమువారు కాంగ్రెసు మంత్రులనుగాని, దేశ

ప్రజల అభిప్రాయమునుగాని గణుతింపకయే జర్మనీకి వ్యతిరేకముగ మిత్రమండలియందు మన రాజ్యమును కూడ భాగస్వామిగ చేర్చిరి. ప్రభుత్వ మాయుద్ధమును ప్రజాయుద్ధముగ ప్రకటించి మనదేశ ధనధాన్య ముల యుద్ధమునకై ప్రయోగుచేసి వెచ్చించుటవలన దేశసంపద కడుంగడు క్షీణించి దేశము బీదరికమున పడిపోయెను. కేంద్ర ప్రభుత్వ పరిపాలన బ్రిటిషువారి ఆధీనములో నుండుటచే వారి చెప్పుచేతలలో కీలుబొమ్మలుగ కాంగ్రెసు మంత్రులు నడచుకొనవలసిన దుస్థితి ఏర్పడినది. యిష్టము లేకపోయినను యుద్ధమునకు మద్దతునీయ వలసివచ్చెను. అందులకు కాంగ్రెసు మంత్రులు తమ అసమ్మతిని ప్రకటించి రాజీనామాను చేసిరి. అప్పటివరకు జైళ్ళలో ప్రుగ్గుచున్న కమ్యూనిస్టులు బ్రిటిషు వారిచ్చిన ప్రజాయుద్ధమను నినాదము నంగీకరించి యుద్ధమునకు మద్దతుచేయ సిద్ధముగనున్నారమని చెప్పి కారాగారములనుండి విడుదలలైరి. 1941వ సంవత్సరమున గాంధీగారు వ్యక్తి సత్యాగ్రహమును తలపెట్టెను. ఈ సత్యాగ్రహమున ప్రతియొక్కరు యుద్ధమునకు బ్రిటిషు సామ్రాజ్య వైఖరికి తమ వ్యతిరేకతలను ప్రకటించుట ముఖ్యాంశము. ఈ సత్యాగ్రహమున పాల్గొనిన స్వాతంత్ర్య సమర యోధులకు ఈక్రింద చూపిన విధముగ శిక్షలు విధింపబడెను.

1941


(1) శ్రీ కోయ రంగనాయకులుగారు 6-1-1941 కొణకంచి 1 మా॥ శిక్ష రు 50/- లు జరిమాన చెల్లించనికారణమున 1 మా॥ శిక్ష. బండి జప్తుచేసి రు 28 లు వసూలుచేసిరి. సి. క్లాసు.

(2) అనుముల రామగోవిందశర్మగారు, 30-1-1941 జగ్గయ్యపేట 6 మా॥ శిక్ష. రు 200/- జరిమాన చెల్లించనికారణమున 2 మా॥ శిక్ష బి. క్లాస్ జరిమానాలు విధింపబడెను.

స్వాతంత్ర్య సమర యోధులు




శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారు
కృష్ణా జిల్లా హరిజనసేవా సంఘాధ్యక్షుడు



శ్రీ కోయ రంగనాయకులుగారు
ఆంధ్రకేసరీ భవన ట్రస్టు కమిటీ సభ్యుడు

84B



రిపబ్లిక్ స్మారకము

(3) శ్రీ అనుముల వేంకట్రామశర్మగారు 17-1-1941 పెను గంచిప్రోలు 3 మా॥ శిక్ష. రు 250 లు జరిమాన చెల్లించని కారణమున 2 మా॥ శిక్ష 'సి' క్లాసు జరిమాన విధింపబడెను.

(4) శ్రీ షేక్ సర్దార్ సాహెబుగారు, 17-1-1941 కొణకంచి కోర్టులేచువరకుశిక్ష. 5-8-1941 పోచంపల్లి అరెస్టుచేయబడలేదు.

(5) శ్రీ లింగగిరి రాములుగారు 29-1-1941 కొణకంచి కోర్టులేచువరకుశిక్ష. 5-2-1941 బెజవాడ కోర్టులేచువరకుశిక్ష. 1-7-1941 కంచికచర్లలో స్యూసెన్సుకేసుపెట్టిరి. డిఫెన్సుపెట్టగా కేసుకొట్టివేయ బడెను.

(6) శ్రీ బండి తిరుపతయ్యగారు 18-8-1941 మద్రాసునందు 4 మా॥ శిక్ష.

7-2-1941 నుండి వారంరోజులు గ్రామాదులలో ప్రచారము సల్పి అంటరానితనమును పాటించమనియు 7-4 1941 నుండి వారం రోజులు ప్రచారము సలిపి ఖద్దరుధరించెదమనియు ప్రజలనుండి ప్రమాణ పత్రములు గైకొనబడెను.

ఈ గ్రామమునుండి కాంగ్రెసు ఆదేశానుసారము, రెండవ ప్రపంచయుద్ధము, భారతదేశ ప్రజాయుద్ధము కాదను తలంపుతో యుద్ధ కృషికి యెవ్విధమైన సహాయముచేయకపోవుటయేగాక గ్రామస్తుల యైక్యత పురస్కరించుకొని కోర్టువ్యవహారములన్నియు పంచాయతీ ధర్మ ప్రకారము, గ్రామపెద్దలచే పరిష్కరించుకొనబడెను.

ఏప్రిల్ 41 జాతీయ వార సందర్భమున నిర్మాణ కార్యక్రమ పాఠశాలను నెలకొల్పి దూదిఏకుట, ఏకులుచేయుట వారంరోజులు నేర్ప బడెను. ఉపాధ్యాయుడుగ పోచంపల్లి వాస్తవ్యుడు, గాంధీఆశ్రమవాసి

శ్రీ కొమరగిరి వేంకటప్పారావుగారు పనిచేసిరి ప్రజాసముదాయమునకు విరివిగ నూలు లభింపజేయుటకై ఆంధ్రరత్న నూలుత్పత్తి సంఘము స్థాపించబడి ఏకులు, నూలు తయారుచేయించి సప్లయి చేయబడెను. ప్రప్రథమముగ ఈ గ్రామమునందు యీ పాఠశాలద్వారా వార్ధారాట్నము ప్రవేశపెట్టబడెను. స్త్రీలు, బాలికలు, ఎక్కువమంది ఈపాఠశాలయందు నూలువడకుటయందు శిక్షణపొందిరి. 1940 సంవత్సరమున రద్దయిన తాలూకా కాంగ్రెసు సంఘమునకు ఏజంటుగా నియమింపబడి శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారు యుద్ధ వ్యతిరేక ప్రచారము తీవ్రముగా సల్పిరి. నిర్మాణ కార్యక్రమములోని ముఖ్యాంశములలో నొకటైన ఖద్దరోద్యమమును చేపట్టి తాలూకాలో పలుప్రదేశములందు ఖాదీ ఉత్పత్తి సెంటరుల స్థాపనకు కారణ భూతులైరి. గాంధీగారి అహింసాస్త్రములలో నొకటగు ఖద్దరు ధారణమూలమున భారతీయులందరు నియమబద్ధముగ యీ వ్రత మవలంబించుటచే ఇంగ్లాండునందలి లాంఘుషైరు గ్లాస్కో వస్త్రముల మిల్లులన్నియు మూతపడెను. బ్రిటీషువారు ఇండియాతో జరుపుచున్న వస్త్రవ్యాపారమంతయు స్తంభించిపోయెను. అందుచే వారికి కోటానుకోట్లరూపాయలు నష్టమువాటిల్లెను. ఇండియాలో ప్రభుత్వమును నడపుట యిక దుస్తరమని తెల్లవారు భావించిరి.

1941 వ్యష్టి సత్యాగ్రహము స్వరాజ్య సాధనలో ఒక ముందడుగైనను లక్ష్యసిద్ధి నెరవేరకపోవుటచే 1942 సంత్సరము ఆగష్టు 8 వ తారీఖున అఖిల భారత వర్కింగు కమిటీ బొంబాయిలో దేశనాయకులు సమావేశమై "క్విట్ ఇండియా" తీర్మానమునుచేసిరి. ఆ సందర్భమున బ్రిటీషు ప్రభుత్వము ఒక్కుమ్మడిగా కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుల నందరిని అరెస్టుచేసి ఉద్యమము నడపుటకు నాయకులు లేకుండిన అయ్యది అణగారిపోవునని ఎత్తుగడవేసిరి. కాని వారి ఆశ

యము నెరపేరకపోగా దేశమున స్వాతంత్ర్యాగ్ని జ్వాలలు నలుమూలల్లా వ్యాపించి తమ నాయకుల నరెస్టుచేసినందులకు ప్రజలు తీవ్ర కోపోద్రిక్తులై విప్లవ చర్యల నినుమడింపజేసిరి. కొందరు నాయకులు అండర్ గ్రౌండ్‌లో నుండి ప్రజలు చేయవలసిన విధానములను కరపత్రముల ద్వారా ప్రచారముచేసిరి. వారి ఆదేశములమేరకు కొందరు నడచుకొనిరి. కాని ఎవరికి వారే నాయకులైరి. తంతితీగెలు నరకుట; పోలీసు స్టేషను, పోస్టాఫీసులు ధ్వంసముచేయుట: రైలుపట్టాలు తీసివేయుట; కల్లుతీయబడెడి ఈతచెట్లను, తాటిచెట్లను నరకివేయుట మొదలగు ఆరాచకకృత్యాలకు గడంగిరి. 1942 ఆగష్టు మాసమున ఈ విప్లవము తారాస్థాయినందుకొనుటచే బ్రిటిషుప్రభుత్వము స్తంభించిపోయెను. అరెస్టులు, లాటీ చార్జీలు, తుపాకీకాల్పులు పరిపాటియాయెను. ప్రతి గ్రామము ఒక అభేద్యమయిన దుర్గమాయెను. కొణకంచి దుర్గమున ఈ సమిష్టి సత్యాగ్రహములో యిరువదియైదుగురు యువకులును, ఒక స్త్రీయును పాల్గొనిరి. కల్లు సారా పికెటింగు చేయబడెను. బ్రిటిషు పరిపాలనపట్ల తీవ్రమైన అసమ్మతి తెలుపుచు 21-8-1942 తేదీన గ్రామనౌకర్లు (మొహతాదులు) యిరువురు 1 శ్రీ షేక్ బికార్‌సాహెబ్, 2 శ్రీ షేక్ పకీర్‌మహమ్మద్ గారలు సర్కారు ఉద్యోగములకు రాజీనామాలిచ్చిరి. మరియు లోకల్ ఫండ్ ఆస్పత్రిలో పనిచేయుచున్న నర్సింగ్ ఆర్డర్లీ ఉద్యోగమునకు శ్రీ ములసా నాగయ్యగారు రాజీనామాయిచ్చిరి. గ్రామ కాంగ్రెసు సభ్యులందరును సమిష్టి సత్యాగ్రహ కార్యక్రమములో నిమగ్నులై పనిచేయుచున్న సమయమున రిజర్వుపోలీసులు ఏబదిమందివచ్చి కాంగ్రెసుభవనమును సోదాచేసి అందుగల జాతీయజెండాలు తీసికొని వారంరోజులు భవనము నాక్రమించుకొనియుండిరి.

(1942) ఆగస్టు సంఘటనలు:

శిక్షలు పొందిన స్వాతంత్ర్య సమర యోధులు:—

(1) శ్రీ బండి తిరుపతయ్యగారు: 1 సంవత్సరముశిక్ష 'సి'క్లాసు

(2) కోయ రంగనాయకులుగారు: $2\frac{1}{2}$ సం॥ శిక్ష అపీలులో విడిచిపెట్టబడిరి. 'సి' క్లాసు. 6 మాసముల శిక్ష అనుభవించిన తరువాత విడువబడిరి.

(3) సంగిరెడ్డిగారు: 1 సం॥ శిక్ష, 'సి' క్లాసు అపీలులో విడుదల చేయబడిరి.

(4) నరమట్టు నారాయణగారు: 2 సం॥ శిక్ష. 'సి' క్లాసు అపీలులో 1 సం॥రము తగ్గించిరి.

(5) తుటారపు భద్రయ్యగారు 2 సం॥ శిక్ష 'సి' క్లాసు అపీలులో 1 సంవత్సరము తగ్గించిరి

(6) బండి ముత్తయ్యగారు 1 సం॥ శిక్ష ధర్మ అపీలులో 6 మాసములు తగ్గించిరి.

(7) లావు వీరయ్యగారు 3 సం॥ శిక్ష ధర్మ అపీలులో 1 సం॥ శిక్ష తగ్గించిరి.

డిటెన్షను చేయబడినవారు

1. అనుముల రామగోవిందశర్మగారు	1-10-42	10 రో.
2. రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారు	21-1-43	10 రో.
	5-8-43	10 రో.
	25-1-44	10 రో.

"అరెస్టుచేయబడి సబ్‌జై లులో 15 టు 30 రోజులుంచబడి విడుదల చేయబడినవారలు."

శ్రీయుతులు :

(1)	అడసుమల్లి కోటయ్యగారు	బండిపాలెం
(2)	మక్కెన వేంకటనర్సయ్యగారు	బండిపాలెం
(3)	కోడిగంటి వీరభద్రరావుగారు	కొణకంచి
(4)	షేక్ సర్దార్‌సాహెబ్‌గారు	కొణకంచి
(5)	మాదల రంగయ్యగారు	కొణకంచి
(6)	తిరునఘరి గోపయ్యగారు	కొణకంచి
(7)	ములసా నాగయ్యగారు	బండిపాలెం
(8)	నారసాని నారాయణగారు	కొణకంచి
(9)	కోయ వేంకట జగన్నాధదాసుగారు	కొణకంచి
(10)	లింగగిరి శేషయ్యగారు	కొణకంచి
(11)	మాదల పరంధామయ్యగారు	కొణకంచి
(12)	ఎట్టుం చిన రాఘవయ్యగారు	కొణకంచి
(13)	కోయ వేంకటనర్సమ్మగారు	కొణకంచి

"అరెస్టు చేయబడి కేసు పెట్టబడి డిఫెన్సుచేయగా సబ్‌జై లులో నుంచిన పిమ్మట విడుదలచేయబడినవారలు."

శ్రీయుతులు :

(1) పసుమర్తి అప్పయ్యశాస్త్రిగారు
(2) లింగగిరి రాములుగారు
(3) కొత్త రాములుగారు
(4) పోపూరు భద్రయ్యగారు

"అరెస్టు చేయబడనివారు"

శ్రీయుతులు :

(1) వడ్డెల్లి నారాయణగారు
(2) మాదల వేంకటప్పయ్యగారు
(3) గుగ్గిళ్ళ రామనాధంగారు
(4) మందడపు బాలవీరరాఘవయ్యగారు
(5) కోడిగంటి సత్యనారాయణగారు
(6) కొణకంచి చిన వెంకటేశ్వరరావుగారు
(7) సాతులూరి రాఘవయ్యగారు
(8) అయినంపూడి రాములుగారు
(9) వెలదిసేని సత్యనారాయణగారు

శ్రీ బండి తిరుపతయ్యగారు ప్రత్యేకించి మదరాసువెళ్ళి వ్యష్టి సత్యాగ్రహమొనర్చుట, శ్రీ కోయ రంగనాయకులుగారు ఆగస్టు విప్లవమున యువకులకు నాయకత్వము వహించుట, ఆంధ్రకేసరీ భవనముపై రిజర్వు పోలీసులు దాడిచేసినపుడు స్వాధీనపరచుటకు శ్రీ సాతులూరి రాఘవయ్యగారు నిరోధించుట. వార్‌ఫండు (యుద్ధనిధి) వసూలునకు శ్రీ కొణకంచి చిన వేంకటేశ్వరరావుగారు వ్యతిరేక ప్రచారముచేసి వసూలుగాకుండ చేయుట ప్రత్యేక సంఘటనలుగ పేర్కొనదగినవి. సత్యాగ్రహమున పాల్గొనికుండ ఉద్యమమునకు పరోక్షముగవుండి అనేక విధముల సహాయ సంపత్తులనందజేసిన గ్రామస్తులెందరోగలరు. ప్రత్యక్షముగ, అజ్ఞాతముగ, సేవచేసిన వారలందరు చిరస్మరణీయులు. ఈ ఉద్యమములందు ప్రధాన పాత్ర వహించిన స్వాతంత్ర్య సమరనాయకాగ్రణి శ్రీ అనుముల రామగోవిందశర్మ ఆయనకు కుడిభుజముగనుండిన శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి చరితార్థులు.

1942 కాంగ్రెస్ భవన నిర్మాణం:

మాతృదేశ దాస్య విమోచనకై సంపూర్ణ స్వాతంత్ర్య సము పార్జనకై అరువదిసంవత్సరములనుండి కృషిచేయుచున్న ఏకై కజాతీయ సంస్థయగు అఖిల భారతకాంగ్రెస్ సంఘముయొక్క ఆదేశానుసారముగ కుల మత వర్గ బేధములులేక ఐక్యతతో సత్యాహింసాది ధర్మములను పాటించి దీక్షతో క్రమశిక్షణగలిగి దేశారాధన చేయుట ప్రతిభారతీయుని విధియని గ్రహించి అట్టి దృఢ సంకల్పముతో నిర్మాణ కార్యక్రమమును చేపట్టి నడపుటకు ప్రజాసంస్థలు విరివిగ నెలకొల్పబడవలె ననుటయే గ్రామకాంగ్రెసు భవన నిర్మాణముయొక్క ఆశయమైయున్నది. ఈ గ్రామకాంగ్రెస్ సంస్థ కొక కార్యాలయము కావలయునను సంకల్పము ప్రథమమున శ్రీ అనుముల రామగోవిందశర్మగారికి కలుగగ; వాపు కాంగ్రెసు అభిమానులను సేవకులను ప్రోత్సహించిరి. 13–3–1942 తేదీన గ్రామకాంగ్రెసు జనరల్‌బాడీ మీటింగు జరుపబడెను. ఆ సమావే శములో శర్మగారు తనకు గల్గిన సంకల్పమును విశదపరచిరి. భవన నిర్మాణమునకు 1000 రూప్యములు కావలసియుండునని అంచనావేయబడి అందు సగము మొత్తము నిచ్చెడివారికి 'దాత' అను పేరొసంగి భవనము ముందుభాగమున సిమెంటు అక్షరములతో వారిపేరు చెక్కించుటకును, మరియు 50 రూప్యములు చందా నిచ్చెడివారి ఛాయాపటమును వారిసొంత ఖర్చుతో తయారుచేయించి యిచ్చిన పక్షమున భవనములో నుంచుటకు కూడ తీర్మానము గావింపబడెను. చందాలు ప్రోగుచేయుటకు శ్రీ అను ముల రామగోవిందశర్మ, శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారలను కట్టుబడికి వలయు సామగ్రిని సమకూర్చుటకు కిరాయిలేకుండా బండ్లు సప్లయి కావించుటకై శ్రీయుతులు అనుముల రామగోవిందశర్మ, ముగతా హనుమయ్య, మందడపు బాలవీరరాఘవయ్య, కోయ రంగ

నాయకులు, మాదల వేంకటప్పయ్య, షేక్ సర్దార్ సాహెబ్‌గారలను ఒక ఉపసంఘముగను, వర్కింగ్ మేనేజర్లుగా శ్రీయుతులు రేపాల బుచ్చి రామశేషయ్యశ్రేష్ఠి, కొణకంచి చిన వేంకటేశ్వరరావుగార్లను మరి యొక ఉపసంఘముగను ఏర్పాటు చేయబడెను. ఆయా ఉపసంఘములు కార్యక్రమము ప్రారంభించినంతలో వివిధ విరాళములు తదితర సహాయము లభించెను. ఈ భవన నిర్మాణము గ్రామమధ్యమున నుండవలెనని ప్రజలు వాంఛించిరి. శ్రీ జమ్ముల కోటయ్యగారి కుమారుడు హనుమయ్య గారు, $71\frac{1}{2}$ చ. గ॥ల నివేశన స్థలమునుకొని భవననిర్మాణమునకుగాను దాన మొసంగిరి. పిమ్మట 4–12–39 న విరాళముల సొమ్మునుండి శ్రీ కందుకూరి వెంకటప్పయ్యాచారిగారి యొద్దకొని పై స్థలమునకు కలుపు కొనడమైనది. నందిగామతాలూకా యంతటను గ్రామకాంగ్రెస్ సంఘములలో స్వంతభవనము కలిగియుండినది యిదియొక్కటియేయని చెప్పవచ్చును. 2–4–1942 శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుపంతులుగారిచే భవన నిర్మాణమునకు శంఖుస్థాపనగావింపబడెను. ఈభవననిర్మాణప్రయత్నమునకు పోత్సాహకరముగ దేశనాయకులైన శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారి యొద్దనుండి 11–6–1942 న ఈదిగువ సందేశమురాబడెను.


కొణకంచి గ్రామ కాంగ్రెస్ భవనము:

"This is the house of freedom.
Where all may come. We labour here
for a free India and eqality of all
her children."


Suggested by Jowaharlal Nehru

ఇది అందరకు ప్రవేశించదగిన స్వాతంత్ర్య భవనము. భారతదేశ స్వాతంత్ర్యమునకు భారత సంతానముయొక్క స్వాతంత్ర్య సమానత్వములకు యిచ్చట మేము కృషిచేయుదుము. 11–6–1942

920




ఆంధ్రకేసరీ భవనము



కచేరీ చావిడి

9ZB



కీ॥ శే॥ అనుముల రామగోవిందశర్మగారు
స్వాతంత్ర్య సమర యోధాగ్రణి, త్యాగమూర్తి.



కీ॥ శే॥ కాకుమాను విశ్వనాథంగారు
పంచాయతీ మాజీ సర్పంచ్

శిలాఫలకముపై చెక్కించబడిన పై సందేశము భవనవరాండా గోడలో బిగింపు చేయబడెను. నాల్గుమాసములలో నిర్మాణము పూర్తి గావింపబడెను. భవన ప్రవేశ మహోత్సవము జరుపు సమయమేతెంచినపుడు 1942 ఆగస్టు సంఘటనలు ప్రారంభమయ్యెను. దేశనాయకులు జైళ్ళకువెళ్లిన కారణమున స్థానికకాంగ్రెస్‌వాదులలో నండిగామతాయాకా కాంగ్రెస్ సంఘ వ్యవహారకార్యదర్శిగా పనిచేయుచున్న శ్రీ రేపాల బుచ్చి రామశేషయ్యశ్రేష్ఠిగారిచే భవనప్రవేశమహోత్సవము గావింపబడెను. భవననిర్మాణము జరుగునపుడు ఓవర్సియర్ శ్రీ కొలిపాక అప్పారావు పంతులుగారు తగిన సలహాలనిచ్చియు ఈ గ్రంథరచయిత వర్క్-సూపర్ విజన్ చేయుటకును తోడ్పడిరి. భవననిర్మాణమునకు వసూలైన చందాల మొత్తం 1668/- రూపాయలలో రు 1429-6-9 పైసలు ఖర్చుకాబడెను. ఈ నిర్మాణమున కంతటికిని శ్రీ అనుముల రామగోవిందశర్మగారికృషి కార్యదక్షత మిక్కిలి ప్రశంసాపాత్రము. భవననిర్మాణమునకు ఔదార్యముతో రు 100/- లు భూరివిరాళమొసగిన శ్రీమతి చెరుకుమల్లి రామతులశమ్మగారిపేరును భవనముముందు భాగమున 'దాత' అని సిమెంటు అక్షరములతో కాంగ్రెస్‌సంఘ తీర్మానము నెం. 5/13-3-42 ప్రకారము చెక్కించబడెను. పిమ్మట కొణకంచి గ్రామసంఘముయొక్క ఉపయోగమునిమిత్తం ఈగ్రామవాస్తవ్యులు కనగాల రామయ్యగారి కుమారుడు వెంకయ్యయ్య 2-13 ట్లు శేరీమెరకభూమిన్నీ, లింగాలపాడు గ్రామవాస్తవ్యులు కాకుమాను వెంకటనారయ్యగారి కుమారుడు నాగభూషణం ఒక యెకరము శేరీపల్లపుభూమిన్నీ దానముచేసి దానపత్రము రిజిష్టరుచేయించి యిచ్చినారు. ఈ భవనమునకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు మద్రాసు ప్రభుత్వ మాజీరెవెన్యూమంత్రి మరియు ముఖ్యమంత్రియగు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారిపేరున శాశ్వతస్మరణచిహ్నముగా 'ఆంధ్ర

కేసరి భవనము' అని పేరిడిరి. ఈ భవనము ఆస్తులను శాశ్వతముగ మేనేజిమెంటు చేయుటకుగాను గ్రామకాంగ్రెస్‌సంఘము జనరల్‌బాడీ మీటింగు తీర్మానము నెం. 1/26-9-1943 ప్రకారము ఒక ట్రస్టుకమిటీ ఏర్పరుచుట యుక్తమనితలచి ఈ క్రిందివారిని 1. కొణకంచి గ్రామ కాంగ్రెసుసంఘ ప్రెసిడెంటు (Ex-Officio), 2. శ్రీ అనుముల రామ గోవిందశర్మ, 3. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి, 4. శ్రీ నల బోతు రామనాధం, 5. శ్రీ ముగతా హనుమయ్యగారలను ట్రస్టుబోర్డుగా నియమించి 29-9-43 న ట్రస్టు డీడ్ వ్రాయించి యిచ్చిరి. అప్పటి నుండి ఈ భవన ట్రస్టు కమిటీ పక్షమున ప్రతిసంవత్సరము శ్రీమహాత్మా గాంధీగారి జన్మదినోత్సవము, వర్ధంత్యోత్సవములను అతివైభవముగ జరుపుచు హరిజన బాలబాలికలకు వస్త్రములు, పుస్తకములు యివ్వబడు చుండెను. కొంతకాలము మహాత్మాగాంధీ వయస్సు పరికారము ఎద్దుల జతలను కట్టి బండిపై గాంధీగారి నిలువెత్తు పటమును ఊరేగింపుచేయ బడుచుండెడిది. 1944 వ సంవత్సరమున నిర్మాణ కార్యక్రమ శాఖలుగ కేసరి మాల్టు గృహపరిశ్రమ, ఖద్దరు నూలు ఉత్పత్తి, హరిజన వైద్య సేవ, ప్రారంభింపబడి కొంతకాలము నిర్వహింపబడెను. 1944 అక్టో బరు జన్మదినోత్సవ సందర్భమున వారంరోజుల కార్యక్రమముతో శ్రీ భాగవతార్ ఉమాకాంతం హరిదాసుగారి హరికథ, యిరువదినాలుగు గం టలు సూత్రియజ్ఞము, బాలభాగవతార్ శ్రీ కొణకంచి సీతారామారావు గారి పాటకచ్చేరి పురాణపఠనము ఉపన్యాసములు బుర్రకథలు, నాటక ప్రదర్శనములు, బాలురకు వక్తృత్వపోటీ పరీక్షలు గ్రామమంతట దీపో త్సవములు స్త్రీలకు నూలువడకు పోటీ పరీక్షలు జరుపబడెను. ఈ ఉత్స వమునకు తాలూకాలోని గ్రామాదులనుండి వేలకొలది ప్రజలు విచ్చేసిరి. శ్రీ అయితరాజు జీడికంటి రామారావు శ్రీ నూనె రాములు (పెదమండవ

గ్రామస్తులు) చెరి యిరువదిరూపాయల కిమ్మతులుగల గాంధీ జవహర్ లాల్ సిమెంటు బస్టు విగ్రహములను ధర్మముగ నొసంగిరి. అవి భవనపు గేటు దిమ్మలపై శాశ్వతముగ అమర్చబడినవి. భవన నిర్మాణపు ఖర్చులను ది 10-12-1943 న శ్రీయుతులు 1. కొణకంచి చక్రధర రావు 2. రేపాల శేషయ్య 3. నకరికంటి విశ్వనాధంగారలు ఆడిట్ కమిటీగా నియమింపబడి లెక్కల తనిఖీ గావింపబడెను. వారలు జమా ఖర్చులు సరిగా ఉంచబడినట్లు సర్టిఫికెటు నొసంగిరి. అయిదురూపాయల నుండి నూటపదహారు రూపాయలవరకు నలుబదిమంది చందాదారులు రు. 1668/- లు కట్టుబడి నిమిత్తం చందా యిచ్చియుండిరి. 1944 సంవత్సరమున ఒక రూపాయినుండి యాబదిరూపాలవరకు 70 మందివద్ద నుండి రు. 178-8-0 ల మొత్తమును వార్షికచందా ఏర్పాటు చేయబడెను.

1944 సెప్టెంబరు మాసములో కీ॥ శే॥ మాతా కస్తూరిబాగాంధీ జాతీయస్మారకనిధికై రు. 322/- లు గ్రామప్రజలనుండి వసూలుపరచి నందిగామతాలూకా కన్వీనరు శ్రీ రేపాల శేషయ్యగారికి యీయబడెను. ది 14-11-1941 శ్రీ మహాత్మాగాంధీగారికి నిర్మాణకార్యక్రమ నివేదికను సేవాగ్రాంవెళ్ళిన నిర్మాణ కార్యకర్తలు సర్వశ్రీ కోయ రంగనాయకులు, అనుముల రామగోవిందశర్మ, రేపాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠిగారల ద్వారా అందజేయబడెను. ఈ భవన ప్రాముఖ్యమునుగురించి భవనమును సందర్శించిన ప్రముఖులు శ్రీయుతులు వాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాద్ విశ్వనాధ సత్యనారాయణ, కల్లూరి చంద్రమౌళి, నీలం సంజీవరెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎర్నేని సుబ్రహ్మణ్యం, కాశీనాధుని పూర్ణ మల్లికార్జునుడు, కలపాల సూర్యప్రకాశరావుగార్లు తమ అమూల్య అభిప్రాయములను "భారతీయ చరిత్రలో సుప్రసిద్ధము తేజోవంతమైన శుభదా సమయముతో ఈభవనపు జీవితమారంభమైనదనియు, స్వాతంత్ర్య

పిపాసతో దేశమాత నారాధించు భక్తులకిది పూజామందిరమనియు యిచట నుండి స్వాతంత్ర్య సందేశము, మూలమూలలకు వ్యాపించుగాకయనియు ఈయది గ్రామ స్వరాజ్యమునకు పునాదివేసినదనియు నిర్మాణ కార్యక్రమమునకు కేంద్రమనియు" విజిటర్సు పుస్తకమున పొందుపరచిరి.

ఈ ఆంధ్రకేసరీ భవన ట్రస్టు సంఘము వారియొక్క కృషిని నివేదిక రూపమున శ్రీ కొణకంచి వేంకటేశ్వరరావుగారిచే 1945 సంవత్సరమున ప్రాయించబడి ప్రచురింపబడెను,

1945 సంవత్సరమున గాంధీ జయంత్యుత్సవ సందర్భమున 77 జతల ఎడ్లతో గాంధీమహాత్ముని పటము శోభాయమానముగ అలంకరింపబడిన బండిపై ఊరేగింపు జరుపబడెను. ప్రతిబజారునకు ప్రముదలు పంచియీయబడి రాత్రికాలమున దీపోత్సవము కన్నులపండువగు నట్లు దేదీప్యమానముగ నిర్వహింపబడెను. పై తుకాంగ్రెసు, యువజన కాంగ్రెసు, గ్రామకాంగ్రెసు, ట్రస్సు సంఘమువారి సంయుక్త ఆధ్వర్యమున ఈ ఉత్సవము వారము దినములు చేయబడెను. 3–10–45 న మోహట్టుదాసుగారి హరికథ; 4వ తేదీ సూత్రయజ్ఞము, బండిపాలెం నందు దీపోత్సవము, 5వతేదీ శ్రీ ముదిగొండ ఉమ్మయ్యగారిచే పురాణ పఠనము, 6వ తేదీ బాలురకు వ్యక్తిగత పోటీ, కొణకంచి జాతీయ నాట్యమండలివారిచే "మధుసేవ" నాటక ప్రదర్శనము, 7వ తేదీ మంగొల్లు సోందుసాహెబు, నందిగామ లాల్‌సాహెబుగార్ల సన్నాయి కచ్చేరీ నందిగామ రామానుజం 'డోలు' వాయిద్యము, 8వ తేదీ శ్రీకృష్ణ తులాభారము నాటక ప్రదర్శనము కార్యక్రమములు మిక్కిలి జయప్రదముగ జరుపబడెను. గాంధీమహాత్ముని యీ 77వ జన్మదినోత్సవ సందర్భమున ముఖ్య నిర్మాణ కార్యకర్త గాంధీ ఆశ్రమ నివాసిగనున్న ఎర్నేని సుబ్రహ్మణ్యముగారు జిల్లాపక్షమున కోటిగజముల ఖద్దరుసూలు

గాంధీగారి ఖద్దరు నిధికి సమర్పించుటకు సంకల్పించగా అందు 25 లక్షల గజముల నూలును నందిగామతాలూకా ప్రజలనుండి తాలూకాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారు వసూలు చేసి అందజేసిరి. అందు యీ గ్రామమునుండి 100120 గజముల ఖద్దరు నూలు సమర్పించబడెను. 1946 వ సంవత్సరమునగూడ గాంధీ జయంత్యుత్సవము మిగుల జనాకర్షణీయముగ వివిధ కార్యక్రమములతో నేర్పాటు గావింపబడెను. అందు ముఖ్యముగ శ్రీ హనుమచ్ఛాస్త్రిగారి పాటకచేరీ శ్రీ ఉమామహేశ్వరపండితులవారి ఉపన్యాసము, జాతీయ నాట్యమండలివారిచే భక్త రామదాసు, శ్రీకృష్ణతులాభారము నాటకముల ప్రదర్శనములు పేర్కొన దగినవి.

1945 వ సంవత్సరమున రెండవ ప్రపంచయుద్ధము ముగిసిన పిమ్మట జాతీయ నాయకుల విడుదల జరిగెను. బ్రిటన్‌లో కార్మికపక్షము వారు అధికారములోనికి వచ్చిరి. అట్లీ ప్రధాని అయ్యెను. బ్రిటిష్‌వారు భారతీయుల అసంతృప్తిని గ్రహించిరి. అదియునుగాక ప్రపంచయుద్ధములో ఇంగ్లండు విపరీతముగ నష్టపడుటచేతను బ్రిటిషువారికి భారత దేశముతో జరుపు వర్తక వాణిజ్యములందు లాభములేకపోవుటచేతను భారతీయులపై పెత్తనము చెలాయించుట దుస్తరమని భావించి 'అట్లీ' కార్మికనాయకు డగుటంజేసి స్వాతంత్ర్యేచ్ఛ విలువలను మన్నించి సద్భావమున భారతీయులకు స్వాతంత్ర్య ప్రదానముచేయుట యుక్తమని తలంచెను. 'లార్డ్ మౌంట్‌బాటన్'ను స్వతంత్ర భారతదేశమునకు ప్రథమ గవర్నర్ జనరల్‌గా భారతీయు లంగీకరించిరి. ద్విజాతి సిద్ధాంతము ప్రకారము ముస్లింలీగ్ అధ్యక్షుడైన 'జిన్నా' మహమ్మదీయులకు ప్రత్యేక రాజ్యభాగము కావలెనని పట్టుబట్టుటచే కాంగ్రెసువారికి యిష్టమున్నను లేకపోయినను భారతదేశ విభజన జరుగవలసివచ్చెను. 60 సం॥ల

పోరాట ఫలితముగ 1947 వ సం॥ ఆగస్టు 15 వ తేది భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించెను. కాంగ్రెస్‌పక్షమున నాయకుడుగ నెన్నిక కాబడిన జవహర్‌లాల్ పండితుడు ప్రభుత్వమేర్పరచి ప్రధానియయ్యెను. భారత స్వాతంత్ర్య పోరాటమునందు యీ గ్రామవాసులు పెక్కుమంది పాల్గొని శిక్షల ననుభవించి అనేక త్యాగములొనర్చిన కారణమున భారత దేశ స్వాతంత్ర్య చిహ్నముగా జాతీయస్తూపము $46\frac{1}{2}$ అడుగుల ఎత్తు గలది గ్రామమునకు మధ్యగ గాంధీమైదానమందు నిర్మాణము గావించ బడెను. దీని దిగువభాగమందు •జాతీయోద్యమమునపాల్గొనిన స్వాతంత్ర్య యోధులపేర్లు శిలాఫలకములపై చెక్కించి విజయ స్తంభమునకు(స్తూపము) స్థాపింపబడినవి. దీని శంఖుస్థాపన 5–10–1947 పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి సర్దార్ శ్రీ పేట బాపయ్యగారిచేతను, ప్రారంభోత్సవము 30–1–1949 పశ్చిమకృష్ణాజిల్లా అధ్యక్షులు శ్రీ కాకాని వేంకటరత్నంగార్ల చేతను జరుపబడెను. ఈ స్తూప నిర్మాణమునకు అప్పట్లో యీ గ్రామమందు నివసించియున్న శ్రీ చీదెండ్ల భగవాన్‌శాస్త్రి గారి బంధువగు గుంటూరునివాసి శ్రీమతి మల్లాది భ్రమరాంబగారు శ్రీ శాస్త్రిగారి ప్రోత్సాహమున కావలసిన ద్రవ్యమునిచ్చి దాతగానుండి తమ జాతీయాభిమానమును చెల్లడించిరి. దీనిపై స్వాతంత్ర్య, రిపబ్లిక్ దినోత్సవములందు జాతీయజెండానెగురవేయుట సాంప్రదాయమైవచ్చుచున్నది

1948 వ సం॥న యీ గ్రామమునందు కాంగ్రెస్ స్వచ్ఛంద సేవాదళము యేర్పాటు చేయబడెను. యువకు లందుచేరి కమ్యూనిష్టు బెడద నెదుర్కొనుటకు కట్టు, గటిడీ, సామునేర్చుకొని గ్రామరక్షణకు అండగా నిలువబడి ప్రజాసేవ యొనర్చిరి. గ్రామములో చోర, అగ్ని, ప్రమాదములు సంభవించినపుడు రహస్య పరిశోధనలు గావించి మూల

• వెనుకటి పుటలలో చూడనగును.

కారకుల మట్టుపెట్టి ప్రమాదములను నివారింపగలిగిరి. ఈ సేవాదళము నందు నాయకత్వమువహించి పనిచేసినవారలు: శ్రీయుతులు 1. లింగగిరి రాములు 2. షేక్ మీరాసాహెబ్ కమ్యూనిస్టులు జాతీయాభిమానులను ధనవంతులను భూస్వాములను దారుణ హత్యల గావించి విజృంభించిన కాలమున శ్రీ అనుముల రామగోవిందశర్మగారు చెఱువుకొమ్ముపాలెం కమ్యూనిస్టుల గురించి ప్రభుత్వమువారికి సమాచార మందించిరను నెపమున వారిని నిర్మూలించెదమని ప్రకటన జేసిరి. ఈకారణమున శ్రీశర్మ గారు కొన్నిదినములు రాత్రివేళల ప్రవాసమందుండవలసి వచ్చెను. మరియు గ్రామములోని జాతీయాభిమానులు పెద్దలుకూడ కొందరు రాత్రులందు అజ్ఞాతవాస మనుభవించక తప్పినదికాదు. కమ్యూనిస్టు దాడుల నెదుర్కొనుటకు ప్రభుత్వమువారి ఉత్తరువుల మేరకు గ్రామ పర్యవేక్షకులందు (గ్రామగార్డ్లు) కొన్నినెలలు గ్రామపర్జలు వంతుల వారీగా కాపలా చేయవలసివచ్చెను. జిల్లాలో అన్ని గ్రామములవారును కమ్యూనిస్టుల హింసాకాండ దౌర్జన్యముల నివారించుటకు స్వచ్ఛందముగ యిట్టి కాపలా చర్యల పాటించ వలసినవారైరి.

26-1-1950 రిపబ్లిక్ దినోత్సవ చిహ్నముగ శ్రీ సాతులూరి రాఘవయ్యగారికృషి మూలమున ఒక జాతీయ స్తూపము 18 అడుగుల ఎత్తుగలది సుభాస్‌బోస్ కూడలియందు నిర్మాణము గావింపబడెను. జాతీయ దినోత్సవములందు యీ స్తూపముపై జాతీయజెండా ఎగురవేయుదురు. గజమెత్తుగల ప్లాట్‌ఫారంపై నదీనిప్రక్కన సుభాస్‌చంద్రబోస్ నిలువెత్తు సిమెంట్ విగ్రహముస్థాపన చేయబడినది. ఈ నిర్మాణమునకు జాతీయాభిమానులు సర్వశ్రీ 1. సాతులూరి రాఘవయ్య, 2. నలబోతు రామనాధం 3. కాకుమాను రామకోటేశ్వరరావు, 4. కాకుమాను లక్ష్మీనారాయణ 5 కాకుమాను సీతారామయ్య, 6. కాకుమాను జయరామయ్య, 7. కాకు

మాను వేంకటనరసయ్య, 8. మానుకొండ రంగయ్య, 9. నెల్టెం సీతా రామయ్య, 10. కట్టి రామయ్య, 11. నెల్టెం వేంకటనరసయ్య, 12. ముదిగొండ హనుమయ్య, 13. కొత్త బ్రహ్మానందము, 14. గాలి పిచ్చయ్య, 15. గోళ్ళ గురవయ్య, 16. పెలదిసేని సత్యనారాయణ, 17. కొనకంచి వేంకటేశ్వరరావు, 18. కొనకంచి చక్రధరరావు, 19. చిట్టూరి బ్రహ్మానందాచారి, 20. కక్కెర సూర్యనారాయణ, 21. శివ కోటి వేంకటగురునాథం, 22. పండీటి నరిసిరెడ్డి, 23. ముగత నరసయ్య 24. జమ్ముల లక్ష్మయ్య, 25. చిన్నం చెన్నయ్య, 26. చిన్నం వేంక టప్పయ్య. 27. మానుకొండ శేషయ్య, 28. మాదల పుల్లయ్య, 29. కరి సుబ్బయ్య మున్నగువారు..... విరాళములనిచ్చిరి. శ్రీ బండి నాగయ్య, శ్రీ బత్తుల వెంకయ్యలు నిర్మాతలుగనుండిరి. నేటివరకు స్వాతంత్ర్య భారతదేశమున జరుపబడిన పార్లమెంటు, శాసనసభల ఎన్నికలందు గ్రామస్థులు కాంగ్రెస్ పక్షాభ్యర్థుల విజయమునకై తీవ్ర కృషి సలుపుచుండిరి. 1949 నుండి 53 వరకు కాంగ్రెస్ అభ్యర్థిగా జిల్లా బోర్డు మెంబరుగ వ్యవహరించుటయేగాక 1958 వరకు పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెస్‌కమిటి ప్రధానకార్యదర్శిగ పనిజేసిన శ్రీ రేపాల బుచ్చిరామ శేషయ్యశ్రేష్ఠి వివిధ తాలూకాలలో రాజకీయ పాఠశాలలునడిపి యువకు లను రాజకీయ చైతన్యోద్దీపితుల గావించిరి. 1963 సంవత్సరమున చైనా భారతదేశముపై దండయాత్ర చేసినపుడు రక్షణనిధిని రు. 150/– లు వసూలుచేసి ప్రభుత్వమునకు సమర్పించ బడినది. 1967 వ సం॥న జరిగిన శాసనసభ ఎన్నికలందు పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘాధ్య క్షులైన శ్రీ బండి తిరుపతయ్యగారు కాంగ్రెస్ అభ్యర్థుల విజయమునకై తీవ్రమగు కృషిసలిపి ప్రజల మన్ననలకు పాత్రులైరి. ఈ ఎన్నిక యందు జగ్గయ్యపేట నియోజకవర్గమునుండి కమ్యూనిస్టు అభ్యర్థి పేర్వ

డసిన పార్ల మెంటేరియన్ యగు శ్రీ పిల్ల లమర్రి వేంకటేశ్వర్లుగారిని, యితరులను ఓడించి శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారు కాంగ్రెస్ అభ్యర్థిగ శాసన సభకు ఎన్ను కొనబడిరి. ఈ నియోజకవర్గమందలి హరి జనులకు ఇండ్ల స్థలములు సేకరించుట, బంజరుభూముల పట్టాల కిప్పిం చుట మున్నగు ముఖ్య సమస్యలను పరిష్కరించిరి. 17–10–68 న శ్రీ శ్రేష్ఠిగారు కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులుగా ఏకగ్రీవముగ ఎన్ను కొనబడిరి. దురదృష్టవశమున 1972 రాష్ట్ర శాసనసభ ఎన్నికలందు గ్రామస్థులందు చీలికలేర్పడిన కారణమున కాంగ్రెసపక్ష అభ్యర్థిగనిచ్చిన శ్రీ శ్రేష్ఠిగారు ఓడింపబడుట స్వతంత్రఅభ్యర్థి శ్రీ ముక్త్యాల రాజావారు శ్రీ వి. ఆర్. జి. కె. యమ్. ప్రసాదు గెలుచుటయుజరిగెను. కాని తదు పరి కొలదిమాసములకే శ్రీరాజాగారు చనిపోవుట విషాదకరమైనవిషయం.

ఆంధ్రకేసరి భవన ట్రస్టు కమిటి, గ్రామకాంగ్రెస్ సంఘ ముల పక్షమున శ్రీ ప్రకాశంపంతులుగారి శతజయంత్యుత్సవము 23–8–72 వ తేదీన కృష్ణాజిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటే శ్వరరావుగారి అధ్యక్షతను జరుపబడెను. అందు గౌరవనీయులు, విద్యా శాఖామాత్యులు అయిన శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారిచే స్వాతంత్ర్య సమర యోధులకు దుశ్శాలువల నొసంగబడి సన్మానము చేయబడెను. ఈ సన్మాన కార్యక్రమమునకు కన్వీనర్ అయిన శ్రీ కాకుమాను రామ కోటేశ్వరరావుగారు సన్మానోత్సవము జయప్రదముగ నిర్వహించిరి.

ఈ గ్రామమునకు చిరపరిచితుడు ఉన్నతవిద్యాలయ స్థాపనకు మార్గదర్శియైన పశుగణాభివృద్ధి వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కాకాని వేంకటరత్నంగారు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఉద్యమమున అహర్నిశములు అవిరళ కృషి సలిపి అశువులు బాసినందున వారి ఆకస్మిక మరణమునకు ఆంధ్రకేసరీ భవన ట్రస్టు సంఘము, గ్రామకాంగ్రెసు, విద్యార్థికాంగ్రెసు

యువకమండలులఆధ్వర్యమున 3-1-1973 శ్రీ కొణకంచి వేంకటేశ్వరరావు గారి అధ్యక్షతన సంతాపసభ జరుపబడెను. వీరకాకాని, వీరమరణము యీ జిల్లావాసుల కెనలేని లోటనియు, ప్రత్యేకాంధ్రరాష్ట్ర ఉద్యమమున అసువులుబాసి అమరజీవి యయ్యెనని పలువురు వక్తలు నిడివిరి.

15-8-73 న బందరులో స్వాతంత్ర్య యోధులైన సర్వశ్రీ 1. రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి 2. కోయ రంగనాయకులు, 3. బండి ఉరుపతయ్యలకు తామ్ర పత్రముల బహూకరణ, సన్మానము చేయ బడినది.

కాకుమాను విశ్వనాథం మెమోరియల్ హాల్:—

ఆంధ్రకేసరి భవనముపై శ్రీ కాకుమాను విశ్వనాథము ప్రజా సేవకు జ్ఞాపకచిహ్నముగా యీ మెమోరియల్ హాల్ నిర్మాణము చేయ బడెను. శ్రీ నలబోతు రామనాథంగారు ది 7-2-69 న యీ అంతస్తు నిర్మాణమునకు శంఖుస్థాపన గావించిరి. దాత శ్రీమతి చెరుకుమల్లి రామ తులిశమ్మగారు రూ. 1500/- లు విరాళమునిచ్చి యీ మెమోరియల్ హాల్ నిర్మాణమునకు తోడ్పడిరి. శ్రీయుతులు లంజపల్లి యేశోబ్ 300 రూ., నందిగామ సమితి అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యన్నారాయణప్రసాద్ 200 రూ., శ్రీ చప్పిడి కృష్ణదాసు 200రు.లను విరాళములనిచ్చియుండిరి. శ్రీ కొత్త బ్రహ్మానందంగారు రు 424/-లు సహాయముచేసి స్వంత పర్య వేక్షణ క్రింద కట్టడమును పూర్తి గావించిరి. దీని నిర్మాణమునకు రూ. 2624-34 న. పై. ఖర్చుపెట్టబడెను శ్రీ నలబోతు రామనాథం, కాకుమాను రామకోటేశ్వరరావుగారలు దీనిని పూర్తిచేయుటలో కొంత ద్రవ్యమును వెచ్చించిరి. దీనికి విద్యుచ్ఛక్తి ఏర్పాటుగలదు. ఈ మెమో రియల్ హాలు కాంగ్రెసు కార్యకలాపములకు ముఖ్యముగా నుపయోగ పడుచున్నది.

ప్రస్తుత గ్రామకాంగ్రెసు పాలకవర్గము

1967-1973

అధ్యక్షులు :- శ్రీ కాకుమాను చౌదరయ్య

కార్యదర్శి :- శ్రీ కొత్త బ్రహ్మానందం

కార్యవర్గసభ్యులు :- శ్రీ నార్నె వేంకటగురునాథం
శ్రీ దేవరపల్లి పెదసత్యనారాయణరెడ్డి
శ్రీ ముగతా సుభాసుచంద్రబోసు
శ్రీ గూడెపు కోటయ్య (తండ్రి బ్రహ్మయ్య)
శ్రీ పిడతల రాములు
శ్రీ షేకు మీరాసాహెబు (తండ్రిబికారిసాహెబు)
శ్రీ కాకుమాను లక్ష్మీనారాయణ

ఆంధ్రకేసరీ భవన ట్రస్టు కమిటీ:—

1. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి (మేనేజింగ్ ట్రస్టీ)
2. శ్రీ ముగతా హనుమయ్య
3. శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు
4. శ్రీ కోయ రంగనాయకులు
5. శ్రీ కాకుమాను చౌదరయ్య (గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు).

[నాల్గవ భాగము]

వివిధ సరస్థలు

గ్రామ పంచాయతీ :—

పంచాయతీకోర్టు రద్దుచేయబడిన తదనంతరము 1958 మే మాసమునందు ప్రథమముగా ఈ గ్రామమునందు పంచాయతీబోర్డు ఏర్ప డెను. శ్రీ కాకుమాను విశ్వనాధం అధ్యక్షుడుగా శ్రీయుతులు మానికొండ వీరరాఘవయ్య, తులసి గోపయ్య, సామినేని రామకోటయ్య, మెండి తోక రామయ్య (హరిజన), కనగాల మాధవరావు, సయ్యద్ చినగాలిబ్ సాహెబు, నలబోతు అచ్చమ్మ, సభ్యులుగా ఎన్నికగాబడిరి. మొత్తము సభ్యులు తొమ్మిదిమంది వార్డులు – 9, సిబ్బంది – (1) పార్టుటైముగుమస్తా (2) బిల్లుకలక్టరు ఇండ్లసంఖ్య 464 జనాభాసంఖ్య 2,657 లై సెన్సు వృత్తిపన్ను ద్వారా రు 400/–లును, ఇంటిపన్నువలన రు 2,800/–లును ఆదాయమువచ్చును.

సౌ క ర్య ము లు :—

వీధి విద్యుద్దీపములు 49, రహదార్లు 2 మైళ్ళు, నీటిసరఫరా బావులు–5, రేడియో సెట్టు–1, పఠనమందిరము–1, పశువైద్య చికిత్సాకేం ద్రము–1, పశు వైద్యశాల ప్రత్యేకముగా బండిపాలెమునందు ఏర్పడి నందున ఈ చికిత్సా కేంద్రము మూసివేయబడెను. ప్రతి సంవత్సరము వెసవినందు కొణకంచి అడ్డరోడ్డు మెయిన్ రోడ్డును కలియుచోట ప్రయాణీకుల సౌకర్యము నిమిత్తం చలివేంద్ర నిర్వహించబడు చున్నది. సొంతభవనములేనందున ఆంధ్రకేసరీభవనమునందు పంచాయతీ కార్యాలయము నడుపబడుచున్నది. ఈ గ్రామమునందు ప్రధానవృత్తి వ్యవసాయము నలుబదియేడు కరంటుబావులుకలవు.

గృహ పరిశ్రమలు :—


చేనేతపరిశ్రమ, రాష్ట్రీపరిశ్రమ గ్రామమునందు ముప్పదిమంది సభ్యులచే యువకమండలిఏర్పడి కొంతకాలము నిర్వహించబడినది. మరియు మహిళామండలికూడ నడుపబడినది. కుట్టుమిషను శిక్షణ కేంద్రము స్థాపించబడి 20 మంది మహిళలకు కుట్టుటలో శిక్షణ గరుపబడినది. అందులో 5 వరకు సగముధరీదుపై కుట్టుమిషన్లుకూడ యీయబడినవి. కొంతకాలము గ్రామరక్షణదళము పనిచేసినది. రెండవపర్యాయము పంచాయతీ ఎన్నికలలో శ్రీ కాకుమాను విశ్వనాథముగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. శ్రీయుతులు నకిరికంటి వేంకటేశ్వర్లు, (ఉపాధ్యక్షుడు) గా సామినేని రామకోటయ్య, కనగాల వేంకటేశ్వర్లు, కాకుమాను రామకోటేశ్వరరావు, దూడెపు కోటయ్య, లంజపల్లి యేసోజు, షేకు ఉద్దండుబీ, దేవరపల్లి రాజమ్మలు సభ్యులుగ ఎన్నుకొనబడిరి. షేకు ఉద్దండబీ సక్రమముగా మీటింగులకు హాజరుకానందున సభ్యత్వము కోల్పోయెను. ఆమె స్థానములో శ్రీమతి సంగెపు నాగలక్ష్మి సభ్యురాలుగ ఎన్నుకొనబడెను. పంచాయతీ పక్షమున జాతీయపండుగలు జరుపుట సాంప్రదాయమైన ది 1968 జనవరివరకు శ్రీ కాకుమాను విశ్వనాథము పంచాయతీ అధ్యక్షులుగా పనిచేసి, గ్రామాభ్యుదయమునకు పాటుపడి పంచాయతీపలన ప్రయోజనములను సాధించిరి. ఉపాధ్యక్షుడైన శ్రీ నకిరికంటి వేంకటేశ్వర్లు శ్రీ విశ్వనాథముగారి మరణాంతరము 1968–69 వరకు తాత్కాలికముగా, అధ్యక్షుడుగా పనిజేసిరి. 1969 ఎన్నికలందు గ్రామస్థులు ఐకమత్యముగా శ్రీ నలబోతు రామనాథముగారిని అధ్యక్షులుగను సర్వశ్రీ నెల్లెం అనంతరామయ్య ఉపాధ్యక్షులుగను, సాతులూరి రాఘవయ్య, కనగాల మాధవరావు (తండ్రి రామయ్య) షేక్ జాన్‌సాహెబు, యల్లం క్రిష్ణయ్య, చెరుకూరి ముత్యం (హరిజన స్త్రీ), కోడె రాఘవమ్మ,

మొండితోక రామయ్య (హరిజన) గార్లను సభ్యులుగా, ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి. 1971 వ సం॥రములో శ్రీ రామనాథముగారి మరణానంతరము ఉపఎన్నికయందు శ్రీ ముగతా జానకిరామయ్యగారు సభ్యుడుగా ఎన్నికకాబడి అధ్యక్షులుగాకూడ ఎన్నుకొనబడిరి. ఉత్సాహవంతుడు, యువకుడు అధ్యక్షులైన శ్రీ జానకిరామయ్య పంచాయతీ ప్రభుత్వమువారి సహాయమునర్థించి గ్రామమునందు (Bore Weli) గొట్టపుభావి త్రవ్వించుట గ్రామ నీటిసరఫరాస్కీమునకు పునాది వేర్పడినదని చెప్పనగును. సాధ్యమైనంతత్వరితముగా పంచాయతీవారు ప్రస్తుతము పనిచేయుచున్న పరిమితిగల చిన్నస్కీమును పెద్దదిగామార్పించి నీటి కుళాయిల నేర్పరచి గ్రామ మంచినీటిసౌకర్యము నభివృద్ధిపరచెదరని ఆంశించెదను. మఱియు గాంధీజీ విశ్రాంతిమందిరము పరిపూర్తిగావించి ప్రజోపయోగమునకు సహకరించుట వారి విధియని భావించెదను.

సకలార్థ సహకార పరపతి సంఘము :—

ఈ గ్రామమున వ్యవసాయమే ముఖ్యవృత్తి యగుటవలన వ్యవసాయమునకు పెట్టుబడులు చౌకవడ్డీతో రైతులకు సహకార పరపతి సంఘము ద్వారా అందజేయవలె ననెడి సేవాభావముతో ది 16-6-1926 న 1912 వ సంవత్సరం మద్రాసు VI వ చట్టప్రకారము 22 మంది సభ్యులతో సహకార పరపతి సంఘము రూ 3000/- లు ఋణాధికారముతో స్థాపించబడెను. ప్రథమమున యీ సంఘమున ఐదుగురు పాలకవర్గ సభ్యులుండిరి. సర్వశ్రీ ముగతా హనుమయ్య, ప్రెసిడెంటుగాను, అనుముల రామగోవిందశర్మ కార్యదర్శిగాను, మందడపు బాలవీరరాఘవయ్య, కొణకంచి వేంకటేశ్వరరావు, చిన్నం చెన్నయ్యలు పంచాయతీ డైరక్టరుగా సంఘ విధులను నిర్వర్తించిరి. కొణకంచి శివారు గ్రామమైన బండిపాలెం గ్రామస్థులుగూడా యీ సంఘమునందు మెంబర్లుగానుండి


1,06A




శ్రీ ముగతా హనుమయ్యగారు
సహకార సంఘ & కాంగ్రెసు సంఘ ప్రథమాధ్యక్షులు



శ్రీ ముగతా జానకిరామయ్యగారు
పంచాయతీ సర్పంచ్



శ్రీ నెల్లెం అనంతరామయ్యగారు
పంచాయతీ ఉప సర్పంచ్



శ్రీ వి. తాతారావుగారు
సహకార సంఘముల సూపర్‌వైజరు

ఋణములను పొందియున్నారు. 1942 సం॥ నాటికి సంఘ సభ్యులసంఖ్య 140 మంది సంఘ ఋణాధికారము ఒక లక్షరూపాయలకు పెంచబడినది. 1943 వ సం॥ బండిపాలెం గ్రామస్థులు ప్రత్యేకసంఘము స్థాపించుకొని పరపతి సౌకర్యమును పొందుచుండిరి. 1946 వ సం॥ నుండి సంఘము ద్వారా కంట్రోలు వస్తువులు అనగా కిరసనాయిలు, వస్త్రములు, పంచదార మున్నగు నిత్యావసర సరుకులు సరసమైనధరలను యీ సంఘము ద్వారా అమ్మకము చేయించుట జరిగినది. సంఘము ఆర్థిక సౌష్ఠవమును కలిగి సంఘనిధులను చేకూర్చుకొని యుండుటకుగాను శ్రీయుతులు నకరికంటి విశ్వనాధము, కొణకంచి చక్రధరరావు. నలబోతు రామనాధము, అనుమల సీతారావమ్మ మొదలగువారలనుండి ఫిక్సెడ్ డిపాజిట్లుగా పెద్ద మొత్తములను స్వల్పవడ్డీలతో స్వీకరించి సంఘమునందు నిల్వయుంచుట జరిగినది. గ్రామీణ సంఘములలో యిట్టి ఆర్థిక వనరులను సమకూర్చుకొని సంఘనిర్వహణచేయుట యెంతయో ప్రశంసార్హమైన విషయము. అమరజీవి అనుముల రామగోవిందశర్మగారు ప్రాథమిక సహకార సంఘమునుండి విజయవాడ కో-ఆపరేటివ్ బ్యాంకునకు డెలిగేట్‌గా యెన్నికై బ్యాంకు పాలకవర్గ సభ్యులుగను, ఎక్స్‌క్యూటివ్ కమిటీ మెంబరుగా చాలకాలము పనిచేసి సంఘప్రతిష్ఠను యినుమడింపజేసినారు. 1954 వ సం॥ శర్మగారు చనిపోయినతరువాత శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావుగారు ప్రెసిడెంటుగాను, శ్రీ సాతులూరి రాఘవయ్యగారు కార్యదర్శిగను సర్వశ్రీ కనగాల నరసయ్య, కొత్త వేంకటసత్యనారాయణ, షేక్ బికార్‌సాహెబ్ గార్లతో నూతన పాలకవర్గమేర్పడి, సంఘ నిర్వహణ చేయబడినది. సంఘమునందు సభ్యులు దాదాపు 300 మందియుండి సంఘ ఋణాధికారము రూ 1,20,000 పెంచబడినది. ప్రతి సభ్యుడు స్వల్పవాయిదా అప్పు జామీనులపై రూ 1000/- తీసుకొనుటకు అర్హుడై ఋణసౌకర్యమును పొందు

చుండెను. 1960 సం॥ నుండి వి. సి. సి. బ్యాంకునుండి క్యాష్ క్రెడిట్ సౌకర్యమునుపొంది రైతులకువ్యవసాయము పంటలఅభివృద్ధికిగాను రసాయినిక ఎరువులను జిల్లా మార్కెటింగ్ సొసైటీనుండి తెప్పించి సరసమైనధరలకు రైతులకు శ్రమకలగకుండా సంఘముద్వారా వ్యాపారము జరుపబడుచున్నది. బావులత్రవ్వకము, మోటార్ల కొనుగోలు, పాటిమట్టి వగైరా ఎరువులతో పొలములను బలపెట్టుటకుగాను రైతులకు మధ్యకాలిక అప్పులుగూడా యీయబడుచున్నవి. ఈ సంఘమునందు దాదాపు 200 మంది భూములులేక ఒక యిల్లుమాత్రమే కలిగియుండి రూ 50/ అప్పుతీసుకొనుటకు అర్హతకలిగి ఋణసౌకర్యములను పొందుచున్నారు. వీరిలో చాలామంది హరిజనులు, వెనుకబడిన వర్గములకు చెందినవారును అయిపున్నారు. గ్రామములో ప్రతిఒక్కయింటియందును కనీసము ఒక్కరైనను సభ్యులైయున్నారు. 1967 సం॥ నాటికి సభ్యులసంఖ్య 500 లకు పెరుగుటనుబట్టి సంఘ ఋణాధికారము రూ 1,80,000 లకును వ్యక్తి ఋణాధికారము రూ 4 000 లు వరకును పెంపుచేయుట జరిగినది. స్వల్ప పొయిదా జామీను అప్పుక్రింద రూ 1000/- లును మిగిలిన మొత్తము స్థిరాస్తి తనఖామీద యీయబడును. సంఘమునందలి 1942నుండి 1965సం॥ వరకు ఆడిట్ రిపోర్ట్ దాఖలా నిల్వయున్న డివిడెండు రూ 2005-40 లు సంఘ మెంబర్లకు వారివారి షేర్లపై పంపిణీజరిపి సదరు మొత్తములను సంఘ ఉపయోగనిమిత్తం బిల్డింగ్ కొనుటకుగాను విరాళరూపముగా సేకరించబడినది. యీ మొత్తమునుండి రూ 2000/- లతో 1-4-1968 న 216 చ॥ గజముల స్థలమును, అందలి పెంకుటిల్లును కొని సంఘము పేర 757 నెం॥ డాక్యుమెంటుతో, 1 వ పుస్తకము, 574 వ వాల్యుము, 239, 240 పుటలలో రిజిష్టరు చేయబడి సంఘ స్థిరాస్తిగా నిర్దేశింపబడినది. ఆ స్థలమునందు ఔదార్యవంతులైన దాతల సహాయముతో సహ

కార సంఘ కార్యాలయమునకు నూతన భవననిర్మాణము చేసుకొనవలెనని ఉద్దేశించినంతలో కీ॥ శే॥ నకరికంటి విశ్వనాధముగారి పుత్రులు కృష్ణ బ్రహ్మము, వేంకట రామకృష్ణలు తమ తండ్రిగారి సంస్మరణార్థముగ రు 4116 లు విరాళమొసంగుటకు ,వాగ్దానమొనర్చి తమ ఔదార్యమును ప్రకటించిరి. ఈ సంఘ భవనము శ్రీ కాకాని వేంకటరత్నముగారిపేరిట నిర్మాణము చేయుటకు తీర్మానించబడెను. 1971_72 సంవత్సరములయందు అనావృష్టి మూలముగా కరువు యేర్పడిన పరిస్థితులందు ప్రభుత్వము నియమించిన చౌకడిపోద్వారా బియ్యమును, పంచదారను, యితర కంట్రోలు వస్తువులను సంఘ యాజమాన్యమున సక్రమముగా పంపిణీ చేయుట జరిగియున్నది ప్రజలందరి సహకారభావములతో యిట్టి నిత్యావసర వస్తువులు విక్రయింపబడుట ప్రజలకెంతయో అవసరము, ప్రయోజనకరములునై యున్నవి. 1966 నుండి రిజర్వ్‌బ్యాంకువారు నిర్ణయించిన పొదుపు డిపాజిట్‌ద్వారా సంఘ సభ్యులనుండి కొంత ద్రవ్యము వసూలు పరచి సెంట్రల్ బ్యాంకునందు డిపాజిట్ చేయబడినది. సంఘ క్షేమనిధి రూ 13,127 . 08 లు ఉండియున్నది. ప్రతి సంవత్సరము సహకార సప్తాహములను, జాతీయ పండుగలను సంఘము జరుపుచున్నది. ది 15_2_'71 సహకార సంఘములరిజిష్ట్రారువారి సలహాపై ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కో_ఆపరేటివ్ సొసైటి (న్యూఢిల్లీ) యందు యీ సంఘము మెంబరుగాచేరి షేరుధనముక్రింద రూ 1000/_ లు, ప్రవేశ రుసుము రూ 25/_ లు చెల్లించి యెరువులు ఉత్పత్తిచేయు సంస్థయందు వాటాదారుగా నుండు భాగ్యము పొందియున్నది. సంఘ సాముదాయిక ప్రయోజన నిధినుండి భద్రాచల రాముల దేవాలయ జీర్ణోద్ధరణకును, అగ్నిబాధితుల సహాయనిధికిని, విజయవాడ సెంట్రల్ బ్యాంకు రజతోత్సవమునకు మొదలగు ప్రజోపయోగ కార్యములకు విరాళము లొసంగబడి


నవి. ఈ సొసైటీకి ప్రస్తుతము సముచిత సలహాలు సొసంగి సక్రమ నిర్వహణకు తోడ్పడుచున్నవారు సూపర్వైజరు వి. తాతారావుగారు.

సహకార పరపతి సంఘము — ప్రస్తుత పాలకవర్గము :—

సర్వశ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు, అధ్యక్షుడు; నార్నె వేంకటగురునాథం, ఉపాధ్యక్షుడు; నకరికంటి సుబ్బారావు, కార్యదర్శి; దేవరపల్లి సత్యనారాయణరెడ్డి, ముగతా సుభాస్‌చంద్రబోస్, షేకు ఖాసిం సాహెబు, పిడతల రామయ్య సభ్యులు.


దేవాలయ కమిటీ :—

శివాలయము, ఆంజనేయ దేవాలయముల్ల యాజమాన్యము వహించుటకు శ్రీ కాకుమానుపిచ్చయ్యగారి మరణానంతరము 1939 సం॥న గ్రామస్థులచే దేవాలయకమిటీ యీ దిగువ సభ్యుల్లతో శ్రీయుతులు కాకుమాను సీతారామయ్య అధ్యక్షులుగను, కొణకంచి వేంకటేశ్వరరావు కార్యదర్శిగను, చిన్నం చెన్నయ్య, రేపాల లక్ష్మినరసయ్య, కనగాల రామచంద్రయ్య సభ్యులుగా యెన్నుకొనబడిరి. ఈ కమిటీ 1939 నుండి 1959 వరకు ఈ 20 సం॥లు దేవాలయముల యాజమాన్యము, ఉత్సవముల నిర్వహణ నిరాటంకముగా నెరవేర్చి ప్రజాభిమానము పొందెను. కాకుమాను పిచ్చయ్యగారిదగ్గర నిల్వయుండిన దేవాలయనిధిని లెక్కతేర్చి ప్రజలకు విశదపరచి ప్రజలలో కొందరికుండిన అపోహలను తొలగించి కమిటీ నిర్వహణ విధానమును రూపొందించిరి. తదాది స్వల్పమైన దేవాలయ నిధితో నాగిరెడ్డితోపు యాదాయమును ఆధారము చేసుకొని కళ్యాణోత్సవము, దసరాఉత్సవము నిరంతరాయముగా జరుపబడుచుండెను. దేవాలయభూములు అర్చకుని పోషణనిమిత్తము పూర్వమునుండి ఆయన స్వాధీనానుభవములో యుండినందున దేవాలయ పునరుద్ధరణకు అవకా



శ్రీ కనగాల వెంకటేశ్వర్లు గారు


పై తు పెత్తందారు




శ్రీ కనగాల పున్నయ్య గారు

దేవాలయ కమిటి మేనేజింగ్ ట్రస్టీ

110B



శ్రీ చిన్నం వెంకటప్పయ్య గారు
కైతు పెద్ద



శ్రీ చిన్నం చిన్నయ్య గారు
కైతు - పెత్తండారు

శము లభించకపోయెను. 1946 లో జరిగిన ధ్వజప్రతిష్ఠ గ్రామస్థుల విరాళములనుండి యీ కమిటీ సాధించిన దేవాలయ పునరుద్ధరణ కార్య క్రమములో నొకటి యన్నచగును. మరియు శ్రీ అనుముల రామగోవింద శర్మగారి ప్రోద్బలమున అనుక్షుతముగా విజయదశమినాడు పారువేట ఉత్సవమున జంతుబలి నివారింపబడెను. 1952-53 సం॥లో సర్వశ్రీ యెట్టం క్రిష్ణయ్య, కనగాల పున్నయ్య, నకరికంటి వేంకటేశ్వర్లు, సామినేని రామకోటయ్య, కాకుమాను సీతారామయ్యలతో ఒక ట్రస్టు కమిటి యేర్పడెను. కాని అది తాత్కాలికముగనే పనిచేసెను. 1959 వ సం॥న సర్వశ్రీ కనగాల సత్యనారాయణ మానేజింగ్ ట్రస్టీగా ఎట్టం క్రిష్ణయ్య, చిన్నం చెన్నయ్య, మాదల రంగయ్య, నకరికంటి వేంక టేశ్వర్లు ప్రభుత్వమువారిచే దేవాలయ ట్రస్టుకమిటీగా యేర్పాటుచేయబడిరి. 1964 లో సర్వశ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు మానేజింగ్ ట్రస్టీ గాను, కనగాల సత్యనారాయణ, చిన్నం చెన్నయ్య, మాదల రంగయ్య ఎట్టం క్రిష్ణయ్యలు సభ్యులుగను ట్రస్టుకమిటీ నియామకము జరుపబడి నది. 1970-71 లో శ్రీ కొణకంచి సీతారామారావు మానేజింగ్ ట్రస్టీగా వ్యవహరించిరి. 1972 వ సం॥ నుండి శ్రీయుతులు కనగాల పున్నయ్య మానేజింగ్ ట్రస్టీగాను, కొణకంచి సీతారామారావు, చిన్నం పురుషోత్తం మాదల రంగయ్య, కాకుమాను రామకోటేశ్వరరావు సభ్యులుగను ట్రస్టు కమిటీ పనిచేయుచున్నది. కాకుమాను రామకోటేశ్వరరావుగారు మానే జింగ్ ట్రస్టీగా ఉన్నపుడు ఆంజనేయస్వామి దేవాలయమును పడమర ప్రహరీగోడ కట్టుబడిచేయించి యజ్ఞశాలపై కప్పు పునర్నిర్మాణముచేసి రాళ్ళుపరిపించి శివాలయప్రాంగణ ముఖద్వారము, ప్రహరీగోడలక్కు చూరు కట్టుబడిచేయించి దేవాలయమునకు విద్యుచ్ఛక్తి యేర్పాటు గావింపబడెను.

దళవాయి పాట కమిటీ :—

గ్రామాభ్యుదయము నుద్దేశించి ఉమ్మడి కార్యక్రమముల నిర్వహణకు గ్రామ సముదాయక నిధిని సమకూర్చుటకుగాను 1938 వ సంవత్సరమున యీ కమిటి యేర్పాటు గావింపబడెను. ఆ సంవత్సరమున యేర్పడిన దేవాలయ కమిటీ సభ్యులే యీ కమిటీయందుకూడా సభ్యులుగా యెన్నిక కాబడిరి. గ్రామ పోరంబోకు డొంకలందు నిత్యము రాక పోకలు సాగించు పశువులవలన లభించు యెరువును, పందిపెంట యెరువును ప్రోగుచేసుకొనుటకు వేలంపాటవేయుట, గ్రామమునుండి యెగుమతిచేయబడు ధాన్యము, పప్పుదినుసులువగైరాలపై విధించబడుపన్నులు. పశువుల అమ్మకముపై వేయబడు సుంకముల మూలమున యీ కమిటీకి ఆదాయము వచ్చెడిది. అట్లు ప్రోగైన ద్రవ్యమును గ్రామమునందు పశువుల జబ్బులు వచ్చినపుడు వానిని బాగుచేయించుటకు, గ్రామ దేవతల యుత్సవములు జరుపుటకు గ్రామ పక్షమున చేయబడు దాన ధర్మములకు వినియోగించుచుండిరి. మరియు వివిధ సంస్థలకు ఒక నిర్ణీత పద్ధతి ననుసరించి గ్రామరాశికిగాను రు 0–7–6 లు, గ్రంథాలయమునకు రు0–2–6లు, కాంగ్రెసు కమిటీకి రు 0–2–6 లు, రామమందిరమునకు రు 0–1–3 లు, పీర్ల పంజాకు రు 0–1–3 లు, విద్యానిధికి రు 0–1–3 లు మొత్తం రు 1/– లోని భాగములప్రకారము పంపిణీచేసి గ్రామక్షేమమునకై కృషిసల్పియుండిరి. ఆదాయము ననుసరించి ఆ యా పరిసితులనుబట్టి పంపిణీవిధానమునందు మార్పుచేయుట జరుగుచుండెడిది. హరిజనులైన మాల, మాదిగల సంక్షేమమునకుకూడ యిందు కొంతభాగము కొన్ని సంవత్సరములందు ఖర్చుపెట్టబడినది. 1950 వ సం॥ లో హైస్కూలు నూతనముగా యీ గ్రామమునందు ప్రారంభించబడినపుడు విద్యార్థుల వసతికై యీ కమిటీ ద్రవ్యనిధినుండి రు 2000/– లును, 1970 వ సం॥లో పంపింగ్‌సీక్‌మ్‌కు

రు 500/- లును, 1970 లో 'బొడ్డుకాయి' 'ఆంబోతు' వేసినపుడు రు 2000/- లు వ్యయమొనర్చబడెను. ఈ కమిటీ గ్రామ సాముదాయిక పనులకు యెంతగానో ఉపయోగపడుచున్నదనుట నిర్వివాదాంశమై యున్నది. గ్రామస్థుల ఐక్యతకు యీ కమిటీ ఒక నిదర్శనము. గ్రామస్థులందు తాత్కాలికముగా అనైక్యత పొడసూపినపుడు యీ కమిటి నిర్వహణ కుంటువడుచున్నది. ఈ గ్రంథరచయిత యీ కమిటీ కార్యదర్శిగా సుమారు 20 సం॥ లు పనిచేసి గ్రామాభ్యుదయమునకు తోడ్పడెను. 1958 వ సం॥ నుండి శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావుగారు యీ కమిటి పనిని నిర్వహించుచు అభివృద్ధి కార్యక్రమములను కొనసాగించుచుండిరి. 1970-71 సం॥ నుండి శ్రీయుతులు నెల్లెం సీతారామయ్య అధ్యక్షులుగను, ముగతా జానకిరామయ్య, మాదల పసంధామయ్య, కక్కెర లచ్చయ్య, కనగాల మాధవరావు సభ్యులుగా యీ కమిటీ యేర్పడెను. ఇట్టి కమిటీలు ప్రతి గ్రామమునందు యేర్పడి పనిచేసినచో గ్రామాభివృద్ధి కార్యక్రమములు నిర్వహించుట సులభతరమగును. కావున యీ కమిటీ చిరస్థాయిగా జరుగుచుండుటకుగాను గ్రామస్థులు అభిప్రాయ బేధములు విడనాడి పాటుబడుట తమ కర్తవ్యముగా భావించవలెను.

ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీ :—

కొణకంచి బండిపాలెం గ్రామములలోని వ్యవసాయ కూలీలైన బీదహరిజనులు వెనుకబడినజాతులవారుకలిసి 1948 వ సం॥న గుంటూరు పోయినపాలెం పారెస్టుపంచాయతీ యేరియా క్రిందఉన్న ఉప్పలబీడునందు 100 ఎకరములు సేద్యము చేసికొని అనుభవించుటకుగాను పట్టాలు యిప్పించవలసినదిగా ప్రభుత్వమువారిని కోరియుండిరి. వారి పక్షమున శ్రీయుతులు కొణకంచి వెంకటేశ్వరరావు, సాతులూరి రాఘవయ్య, పొందూరి అనంతరామయ్య, బండి తిరుపతయ్యలు మద్రాసువెళ్ళి గౌరవ

నీయులైన రెవెన్యూమంత్రి శ్రీ కళా వేంకట్రావుగారికో విన్నవించి బండిపాలెం రైతులు పశుగ్రాసమునకై ఆ బీడును ఉపయోగించుచున్నా మని తెలుపగ వారభ్యంతరము చెప్పినను కృష్ణాజిల్లాకలెక్టర్ మలయ ప్పన్‌గారిచే తనిఖీచేయించి బీడలకోర్కెను మన్నించునటులొప్పించి భూమిని మంజూరుచేయించిరి. పిమ్మట ఆ భూమిని సేద్యము చేసికొను టకు ఫీలులేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ Reg. No. 1054/11-4-49 న రిజిష్టర్ చేయబడినది. గుండబోయినపాలెం, బోచంపల్లి గ్రామాదులలో ఇటివరకే యిటువంటి సొసైటీలు పనిచేయుచున్నందున యీ సొసైటీ కావలెనని కొణకంచి హరిజనులుకూడ వాంఛించిరి. 5 సం॥ల కాలమున కి. ఫారెస్టు చేయబడిన భూమియందున్న చిట్టడవిని కొట్టివేసి సాగుచేసు కొని అనుభవించుచు మంజూరుకాబడిన భూమియందు మరల చెట్లుపెంచు టయే కుమ్మీ సిస్టమనబడును. ఆ పద్ధతిపైనే యీ సొసైటీకి భూమినీయ బడెను. యింట 76 సభ్యులుకలరు. కొణకంచివారు 53, బండిపాలెం 8 గుండబోయినపాలెం 2 బండిపాలెం వడ్డెరులు 13 గలరు. ఈ సొసైటీకి శ్రీ మొండితోక మోజస్సు ప్రెసిడెంటుగా వ్యవహరించెను సమిష్టిగా కొంతకాలము వ్యష్టిగా కొంతకాలము సభ్యులు యీ భూమిని సాగుచేసు కొని యనుభవించిరి. కాని వారికి విత్తనములు ఎరువులకు తగిన పెట్టు బడి వ్యవసాయోపకరణములు పశువులు లేనందున సమకూర్చుకొను శ్రోమతలేని కారణమున వారి పక్షమున పరోక్షముగా రైతులు సేద్యము చేసి ఫలసాయమునందు భాగము తీసుకొనుచున్నందున బీద హరిజనులు తత్ఫలితముల ననుభవించకుండుటనుచేసి సొసైటీ సరిగా పనిచేయుజాలక పోయెను. ఫారెస్టు డిపార్టుమెంటువారు ఒత్తిడి చేయుచున్నను కుమ్మీ సిస్టమ్ నిబంధనలను సభ్యులు పాటించనందున యీసొసైటీపని స్థంభించి పోయి రద్దుకాక తప్పినదికాదు. ఫీల్డు లేబర్ సొసైటీలు సరియగు ఫలిత ములనిచ్చి బీదలకుపయుక్తముగా నుండునట్లు చేయవలెనన్న ప్రభుత్వము

వారు కావలసియుండు అన్ని పరపతి సౌకర్యములనందజేసి సరియగు సూపర్‌విజన్ క్రింద పనిచేయించవలెను.

పంచాయతీ కోర్టు :—

గ్రామమందుత్పన్నములగు కొట్టిపాటి సివిల్ క్రిమినల్ వ్యవహారముల పరిష్కారమొనర్చి గ్రామీణులు దూరమందున్న పట్టణముల లోని మునిసిఫ్, మెజిస్ట్రేట్ కోర్టులకు వెళ్ళి వ్యయప్రయాసలకు లోను గాకుండాచేయుటకు నుద్దేశించినట్టివే ప్రభుత్వమువా రేర్పాటుచేసిన 'పంచాయతీకోర్టు'లు. ఈగ్రామములో 1933 పంచాయతీకోర్టు యేర్పడెను. వయోజనులనుండి బహిరంగముగా చేతులుయెత్తు పద్ధతిని ప్రత్యక్షయెన్నికద్వారా ఐదుగురుసభ్యులు యెన్నుకొనబడిరి. ప్రారంభమున పోచంపల్లి, గుండబోయినపాలెం, బండిపాలెం గ్రామములు యీ కోర్టు జ్యూరిష్‌డిక్షన్‌క్రింద 15 సం॥ లుండెను. తదుపరి కొంతకాలమునకు పోచంపల్లి గ్రామమును యీ కోర్టు యధికారమునుండి తొలగించిరి. సర్వశ్రీ రేపాల లక్ష్మినారాయణ (బండిపాలెం), కొణకంచి చక్రధరరావు, అనుముల రామగోవింద శర్మ, కాకుమాను పిచ్చయ్యచౌదరి అధ్యక్షులుగా పనిచేసియుండిరి. సర్వశ్రీ రేపాల శేషయ్య, పెన్నా లక్షాధి, చిన్నం వెంకటప్పయ్య (బండిపాలెం), మునసా వెంకయ్య, మునసా పెదనరసయ్య (గుండబోయినపాలెం), పొంచూరి అప్పయ్య, నలబోతు రామనాధము, పొంచూరి సోమయ్య సభ్యులుగా వ్యవహరించిరి. సివిల్ వ్యవహారములందు రు 50/- లావాదేవీలకేసులు మూజువాణి ప్రాతపూర్వకముగ యున్నవాటిని, కొట్టుతిట్టు నేరములు విచారించుటకును కోర్టు లేచువరకు శిక్ష, 15 రూ॥ లు జరిమానావిధించు యధికారము యీ కోర్టునకుకలదు. విచారణాంశములను సాక్ష్యాధారములతో విచారించి, రికార్డుచేసి తీర్పునొసంగెడివారు. పంచాయతీబోర్డు వారికీ యధికారముల నొసంగవలెనని యుద్దేశించి పంచా

యతీబోర్డులను యేర్పాటుచేయుటకు ముందు కొద్దికాలము క్రితమే యీ కోర్టులను ప్రభుత్వము రద్దుచేసినది.

సమితి ప్రాథమిక పాఠశాల :—

ప్రథమమున యిది హిందూ ఎలిమెంటరీ పాఠశాల యను పేరిట 1912 సంవత్సరమున శ్రీ జంపాని లచ్చయ్యగారు యేకోపాధ్యాయుడుగా స్థాపించబడెను. 1913 వ సంవత్సరమున శ్రీ అయ్యదేవర లక్ష్మీనరసింహంగారు యేకోపాధ్యాయులుగా నుండ లోకల్‌బోర్డు ప్రాథమిక పాఠశాలగా మార్చబడెను. ఇయ్యది దినదినాభివృద్ధిగాంచి, 1926 నుండి 1928 వరకు ఐదు తరగతులతో నలుగురు ఉపాధ్యాయులు కలిగి యుండెను. శ్రీ సుంకర చంద్రశేఖరరావుగారు ప్రధానోపాధ్యాయులుగా నుండిరి. 5 సంవత్సరముల కాలము స్థానికుడైన శ్రీ కొణకంచి పురుషోత్తమరావుగారు యిందు పనిచేసి, పాఠశాలాభివృద్ధికి తోడ్పడిరి. క్రమేపి బాలబాలికల సంఖ్య పెరిగినందున శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు తాలూకా బోర్డు ప్రెసిడెంటుగా పనిచేయుచున్న కాలమున 1928 సంవత్సరమున 6 వ తరగతి ప్రవేశపెట్టబడి, బోర్డు హయ్యర్ యెలిమెంటరీ పాఠశాలగా రూపొందెను. 1929 వ సంవత్సరములో 7 వ తరగతి ప్రారంభించబడి, 1935 సంవత్సరము వరకు విజ్ఞాన నిధియైన శ్రీ చింతలపాటి లక్ష్మీనరసింహంగారు ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచుండ, పాఠశాల విద్యాప్రమాణమునకు మంచి పేరువహించెను. చాలామంది విద్యార్థులు ఆయనగారి బోధనల నైపుణ్యమున తెలుగునందు ప్రావీణ్యత సంపాదించగలిగిరి. వీరికి పూర్వము యస్. వి. కృష్ణారావు బి. ఏ., బి. యిడి; హెడ్ మాష్టరుగా పనిచేసి బాలుర పంఖ్యను పెంపొందించుటకు కృషిచేసిరి. వీరు కొంతకాలమునకు ఉన్నత పాఠశాలకు మార్చబడిరి. ఈ గ్రామమున 7, 8 సంవత్సరముల కాలము ప్రత్యేక బాలికాపాఠశాలకూడ పనిచేసెను.

అందు శ్రీమతి కఠారపు సుజానమ్మగారు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ప్రజాభిమానమును చూరగొన్న ఉత్తమ ఉపాధ్యాయిని. 1949 వ సంవత్సరమున యీ బాలికల పాఠశాల మూసివేయబడి, బాలుర పాఠశాల యందు కలుపబడెను. దాదాపు 10 సంవత్సరములు యీ పాఠశాలయందు ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన శ్రీ కొణకంచి వేంకటేశ్వరరావుగారు ఉన్నత విద్య నార్జించని నేటి గ్రామ యువకులలో పెక్కుమందికి జ్ఞాన భిక్షపెట్టిన గురువనుట గమనార్హము. 25 సంవత్సరములు వరుసగా యీ పాఠశాలయందు పని చేసిన శ్రీ అయ్యదేవర లక్ష్మీనరసింహంగారు ఉత్తమ ఉపాధ్యాయునిగాపేర్వడసి, యీపాఠశాల చరిత్రయందు ప్రముఖ స్థానము వహించిరి. 1-10-1962 నుండి పంచాయతీ మరియు పంచాయతీ సమితిఆధ్వర్యమున యీపాఠశాలయందు విద్యార్థులకు మధ్యాహ్నపు భోజ నపదుపాయము యేర్పాటుగావించబడెను. ఈపాఠశాలవార్షికోత్సవములలో ముఖ్యముగాపేర్కొనదగినది 1934వ సంవత్సరమున శ్రీ జన్నుమహంతి వేంకటసుబ్బారావు యమ్. ఇ. యస్; జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షతను జరుపబడినది. పాఠశాలకు స్వంత భవనము లేని కొరతను గుర్తించి శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు చిరుమామిళ్ళవారికోట ప్రదేశమును చౌకగా కొని జిల్లాబోర్డువారు నిర్దేశించిన ప్రజలు యివ్వవలసియుండిన సగము కంట్రిబ్యూషన్‌క్రింద స్థలమునుచూపించి రూ 10,000 తో పాఠశాలాభవన మును బోర్డువారిచేత నిర్మాణము గావింపజేసిరి. 15-8-1934 న యీ పాఠ శాల నూతన భవన ప్రారంభోత్సవము శ్రీ కాకుమాను పిచ్చయ్యగారిచే జరుపబడెను. విద్యార్థులసంఖ్య :- బాలురు 136, బాలికలు 96 ఉపాధ్యా యులు 6 గురు, ఒక అటెండరు.

శ్రీ నలబోతు రామనాధం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చరిత్ర —

స్కూలు స్థాపన :- కొణకంచి చుట్టుపట్లనున్న గ్రామాదులకు కేంద్రస్థానమై యున్నది. వెనుకబడిన ప్రాంతప్రజలకు ఉన్నత విద్యాసౌకర్యము కలుగజేయుటుద్దేశించి శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్య శెట్టిగారి ప్రేరణవలన, ఇతర విద్యాభిమానుల ప్రోత్సాహమువలన కొణకంచిలో బోర్డుమిడిల్ స్కూలుగా ఈ విద్యాలయము 1950 జూన్ 25 వ తేదీన స్థాపించబడినది. పాఠశాల భవననిర్మాణము నిమిత్తము 21 మందితో ఒక కమిటీ యేర్పడినది. ప్రతి మెంబరు రు 250/- లు ఎడ్వాన్సు డిపాజిట్ యిచ్చి ఒకరోజులోనే రు5000/-లు మొత్తంవసూలు పరచి కృష్ణాజిల్లాబోర్డువారికిచెల్లించబడెను. 1951 జూన్‌లో 4వ ఫారము ప్రవేశపెట్టబడి, మిడిల్‌స్కూలు హైస్కూలుగా మార్చబడెను. అప్పటి కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షులైన శ్రీ కాకాని వేంకటరత్నంగారు ఈ ఉన్నత పాఠశాల స్థాపనకు దయతో ఆమోదించి ప్రజలమన్ననలకు పాత్రులైరి.

భవన నిర్మాణము :—

పాఠశాల భవన నిర్మాణమునకు, ఆటస్థలమునకు కావలసిన స్థలము సేకరించుటకుగాను కమిటీవారు ప్రయత్నములు సలుపుచుండగ కీ॥ శే॥ శ్రీ నలబోతు రామనాధంగారు ముందుకు వచ్చి అన్ని విధముల యోగ్యమైనట్టియు; జిల్లా హెల్తుఆఫీసరు, జిల్లావిద్యాశాఖాధికారుల ఆమోదముపొందినటువంటి ఎ 5-50 సెంట్ల స్థలమును; మరియు రు 2,000/- లు నగదును మొత్తం అప్పట్లో రు 10,000/-లు విలువగల ఆస్తిని దానముగా యిచ్చి స్కూలు చిరస్థాయిగా నడుపగలందులకు తోడ్పడిరి. శ్రీ నలబోతు రామనాథముగారి ఔదార్యమునకు కృతజ్ఞతాసూచకముగా కమిటీవారు పాఠశాలను "శ్రీ నలబోతు రామనాధం బోర్డు హైస్కూలు" గ

వ్యవహరించుట శ్రీ కృష్ణాజిల్లాబోర్డువారిని కోరినంతనే వా రందుల కంగీ కరించిరి. రు 3,000/- లు విరాళమొసగినవారల పేర్లతో గదుల నిర్మా ణముచేయుటకు కమిటీవారు తీర్మానించి, ప్రకటించిన 10-3-1951 తేది విజ్ఞప్తి ప్రకారము 1 కీ॥శే॥ శ్రీ నల్ల గొండ హనుమయ్యగారు, 2 తమ తల్లి పిచ్చమ్మగారి జ్ఞాపకార్థముగ శ్రీ మహంకాళి వెంకట్రామయ్యగారు, 3 కీ॥ శే॥ పసల రంగమ్మగారు (గౌరవరం), 4 తమ భర్త వెంకటప్ప య్యగారి జ్ఞాపక చిహ్నముగ శ్రీ ముత్తవరపు లక్ష్మీనరసమ్మగారు (కాపు గల్లు), విద్యాభిమానముతో ప్రతిఒక్కరు రు 3,000/- లు విరాళమొసంగి భవన నిర్మాణమునకు తోడ్పడిరి .పాఠశాల ఆవరణయందు కీ॥ శే॥ శ్రీమతి నెచ్చెం రుక్మిణమ్మగారి స్మారక చిహ్నముగ తమ కుమా ర్తెలు శ్రీమతులు రాఘవమ్మ, లక్ష్మమ్మగారలు మంచినీటిసౌకర్యమునకై బావిని త్రవ్వించిరి. 20-8-1951 తేదీన కృష్ణాజిల్లాబోర్డువారికి శ్రీ నలబోతు రామనాథంగారిచే స్కూలు భవన, ఆట స్థలములకు ఇచ్చిన ఎ5-50 సెంట్లు స్థలము దానపత్రము రిజిష్టరుచేయబడినది. 9-11-1951 తేదీన అప్పటి జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ కాకాని వేంకటరత్నంగారిచే భవన నిర్మాణము నకు శంఖుస్థాపన జరుపబడినది. 26-12-1952 తేదీన కమిటీ పక్షమున ఆరుగురు సభ్యుల పర్సనల్ సెక్యూరిటీతో రు 40,000/- లు ఖరీదుచేయు ఆరుగదుల భవనమును నిర్మించి యిచ్చుటకు బాండు వ్రాయించి యివ్వడ మైనది. భవనమునందు ఆరు గదులే కాక అదనముగ హెడ్మాష్టరుగారి గది యొకటి డిపార్టుమెంటువారి సూపర్‌విజన్‌కు లోబడి నిర్మాణముగావిం చబడెను.


విరాళములు :—

గదుల నిర్మాణమునకు దాతలిచ్చిన విరాళములేకాక కమిటీవారు డిపాజిట్ షేర్ ధనమునందు ప్రతిఒక్కరు రు 100/- లు విరాళముగను,

రెండవపర్యాయం కమిటీసభ్యులు, ఇతరవిద్యాభిమానులు, రు 100 – 50లు షేర్ డిపాజిట్‌గాను, గ్రామ ప్రజ లందరు ఎకరాల ప్రాప్తిన వరువడి చందా రు 5000/– లు, పోచంపల్లి గ్రామ ప్రజలు రు 1500/– లు, బండిపాలెం గ్రామ ప్రజలు రు 750/– లు, నవాబుపేట గ్రామ ప్రజలు రు 800/– లును విరాళము లొసంగిరి. పోచంపల్లి వారిచ్చిన విరాళము రు 1500/– లలో రు 1000/– లు శ్రీ కాఖమూరి సీతాపతిగారొసంగి తన దాతృత్వము వెల్లడించిరి. భవన నిర్మాణము గావించుటలో కమిటీవారి ఆర్థిక లోటుపరిస్థితులను గమనించి రు 10,000/– లు భూరి విరాళమును కృష్ణాజిల్లాబోర్డువారు, రు 4,600/– లు లోకల్ డెవలప్‌మెంటు స్కీమును క్రింద ఆంధ్ర ప్రభుత్వమువారును యిచ్చి భవన నిర్మాణము పూర్తిగావించుటకు తోడ్పడిరి. అన్నిటికన్న ఉన్నత పాఠశాలయే మిన్నగా తలచి షెడ్స్‌నిర్మాణమునకు గ్రామదళవాయిపాటసంఘమువారు రు 2,000/– లు విరాళమిచ్చిరి.

ఇతర సదుపాయములు :—


కొణకంచిగ్రామ సహకార పరపతి సంఘమువారు హైస్కూలునకు రేడియోసెట్ నుచితముగ నొసంగియుండిరి. రేడియో ఎష్టాబ్లిష్‌మెంటు ఖర్చు రు 410/– లు కృష్ణాజిల్లాబోర్డువారిచ్చి మైంటినెన్సు చేయుటకంగీకరించిరి. భవన నిర్మాణము పూర్తియగువరకు ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాల భవనమునందు జరుపుకొనవలసివచ్చినది. అపుడు ప్రాథమిక పాఠశాలకు స్థానిక గ్రంథాలయమునందును, దేవాలయభవనమునందును తాత్కాలిక స్థావరమొసంగి గ్రంథాలయ కమిటి, దేవాలయ కమిటీవారలు సహాయపడిరి.



శ్రీ కె. నరసింహ్వాచార్యులు గారు B. Sc., B. Ed.


1972 లో పదవతరగతియందు నూటికినూరుశాతము ఫలితములు సాధించిన

ఈ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు



శ్రీ నకరికంటి బంగారయ్యగారు

(ధార్మికుడు)



శ్రీ కొత్త బ్రహ్మనందంగారు

మాజీ అధ్యక్షుడు - పాల సరఫరా సహకార సంఘము

కృతజ్ఞత :—

దేశభక్తుడు, త్యాగశాలియైన కీ॥ శే॥ అనుముల రామగోవింద శర్మగారు ఉన్నతపాఠశాలస్థాపించబడుటకు జరిగిన కృషిలోనిర్వహించిన పాత్ర నిరుపమానము. ఈభవన నిర్మాణమునకు పూర్తి శక్తియుక్తులనుప యోగించి స్వంత భవన నిర్మాణముగా భావించి పట్టుదలతో సకాలమున పని పూర్తిచేయించిన శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావుగారి సేవ చిర స్మరణీయము. కమిటి కోశాధ్యక్షులుగనుండి ఆర్థిక సహకారమునిచ్చిన శ్రీ నకిరికంటి విశ్వనాథముగారికృషి గణనీయమైనది. కన్సల్ టేటింగ్ ఇంజనీరుగా అమూల్య సలహాలనొసంగి భవన నిర్మాణమును పర్యవేక్షిం చిన రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. వి. అప్పారావుగారు వంద నీయులు. కష్టనష్టములను పాటించక చివరివరకు పనిచేసిన తాపీమేస్త్రి శ్రీ శంకరసెట్టి గోపాలముగారు, శంకుస్థాపన, ప్రవేశ మహోత్సవము లకు ముహూర్తములు నిర్ణయించిన పంచాంగకర్తలగు శ్రీ మేడెపల్లి వీరరాఘవసిద్ధాంతిగారు అనేకవిధములుగ సహాయపడిన పనివారలు, గ్రామస్థులయొక్క సహకారము మరువరానివి. ఈ పాఠశాలాభివృద్ధికి కావలసిన సహాయ సంపత్తులన్నియు జిల్లాబోర్డునుండి సకాలములో లభించు నట్లుచేసిన శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారియొక్కయు పాఠశాల దినదినాభివృద్ధికి అత్యంత శ్రద్ధాసక్తులతో పనిచేసి గ్రామస్థుల ఆదరాభి మానములు చూరగొన్న ప్రధానోపాధ్యాయులు 1. శ్రీ జె. శివాంజ నేయులు, 2. శ్రీ ఘట్టి లక్ష్మీనారాయణ, 3. శ్రీ సూరి కృష్ణమూర్తి 4. శ్రీ ఆర్. జనార్దనరావు, 5. శ్రీ కె. నరసింహ్వాచార్యులు గారల యితర ఉపాధ్యాయుల సేవానిరతి కొనియాడదగినది. ఈ పాఠశాల భవన ప్రారంభోత్సవము గౌరవనీయులైన మాజీ రెవెన్యూమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిచే 24-8-1956 తేదీన వైభవోపేతముగ జరుప

బడినది. విజ్ఞాన వికాసములకుగాను ఉన్నత పాఠశాలా స్థాపనకు మూల పురుషులై ఈ ప్రాంతవాసులకు విద్యాభిక్షపెట్టిన కీ॥ శే॥ శ్రీ నలబోతు రామనాధంగారికి గ్రామస్తులు మిక్కిలి కృతజ్ఞులు. ఈ పాఠశాల స్థాపన భవననిర్మాణమునందు గ్రామమందలి ఉభయవర్గములవారికి సంధానకర్తగ వ్యవహరించి, సమన్వయకృషితో పాఠశాలాభివృద్ధికి నిరంతరము శ్రమించినవ్యక్తి ఈ పాఠశాల కమిటీ కార్యదర్శి శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావుగారు.

శ్రీ నలబోతు రామనాధం జిల్లా పరిషత్ హైస్కూల్ కమిటీ: -

1. శ్రీ నలబోతు రామనాధం. (ప్రెసిడెంటు)
2. శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావు. (సెక్రటరీ)
3. శ్రీ నకరికంటి విశ్వనాధం. (కోఆప్షన్)
4. శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు. (మెంబరు)
5. శ్రీ కాకుమాను జయరామయ్య. (మెంబరు)
6. శ్రీ కాకుమాను వెంకటనరసయ్య. (మెంబరు)
7. శ్రీ కాకుమాను శీతారామయ్య. (మెంబరు)
8. శ్రీ ముగతా హానుమయ్య. (మెంబరు)
9. శ్రీ అనుముల రామగోవిందశర్మ. (మెంబరు)
10. శ్రీ కోయ రంగనాయకులు. (మెంబరు)
11. శ్రీ సాతులూరి రాఘవయ్య. (మెంబరు)
12 శ్రీ చిన్నం చెన్నయ్య. (మెంబరు)
13. శ్రీ నకరికంటి బంగారయ్య. (మెంబరు)
14. శ్రీ కనగాల నరసయ్య. (మెంబరు)
15. శ్రీ నెల్లెం పుల్లయ్య. (మెంబరు)
16. శ్రీ కక్కెర సూర్యనారాయణ. (మెంబరు)

17. శ్రీ జమ్ముల లక్ష్మయ్య. (మెంబరు)
18. శ్రీ మాదల వెంకటనరసయ్య. (మెంబరు)
19. శ్రీ చిర్రావూరి బ్రహ్మానందాచారి. (మెంబరు)
20. శ్రీ కె. హెచ్. జి. కృష్ణమూర్తి. (మెంబరు)
21. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్య(శేష్ఠి. (మెంబరు)
22. శ్రీ శివకోటి వెంకటగురునాధం. (మెంబరు)

భవననిర్మాణ నిర్వాహకులు :—

1. శ్రీ కె. వి. అప్పారావు, (రిటైర్డు అసిస్టెంటు యింజనీరు)
2 శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు.

శ్రీ నలబోలు రామనాధం, జిల్లా పరిషదున్నత పాఠశాల.

కావలసిన సౌకర్యములొనగూర్చిన దాతలు.

1. టిఫిన్ షెడ్డు:—

కొణకంచి గ్రామము తన జన్మస్థానమని అభిమానించి రు. 8000/- లు ఖరీదుచేయు "చౌడవరపు మెమోరియల్ హాలు" తండ్రి సంస్మరణ చిహ్నముగ కట్టించిన ధార్మికుడు. జగ్గయ్యపేట పురప్రముఖులు శ్రీ చౌడవరపు రామగోవిందముగారు.

2. దక్షిణ పార్శ్వపు షెడ్డు; —

షెడ్డు నిర్మాణము ఖర్చు రు. 16000/- లలో జిల్లా పరిషత్ వారు మూడువంతులు భరించగా యెనిమిదవవంతు గ్రామస్తులు భరించవలసినమొత్తం రు. 2000/- లు దానముచేసినవారు 1. శ్రీ కాకుమాను వెంకటనరసయ్య, 2. శ్రీ కాకుమాను సీతారామయ్య, 3. శ్రీ పందిటి చిననర్సిరెడ్డి.

3. రక్షిత నీటి సరఫరా పథకము :—

పథక నిర్మాణము రు. 4000/- లు ఖర్చుతో జిల్లా పరిషత్ వారు సగము రు. 2000/- లు. శ్రీ చౌడవరపు మల్లయ్యగారిభార్య పున్నమ్మ గారు రు. 1016/-లు పూర్వ విద్యార్థులలో 1. శ్రీ పొందూరు పూర్ణచంద్ర రావు రు. 101/- లు, 2. శ్రీ ఇందూరి రోసిరెడ్డి రు. 101/- లు, 3. శ్రీ చిన్నం చక్రధరరావు రు. 51/- లు, 4. శ్రీ కొత్తపల్లి శేషగిరిరావు రు. 51/- లు, 5 శ్రీ టి. జి. కృష్ణారెడ్డి రు. 51/- లు, 6. శ్రీ కె. బాబు రాజేంద్రప్రసాద్ రు. 51/- లు. ఇతరులు రు. 200/- లు గ్రామస్థులు రు. 500/- లు విరాళమిచ్చిన విద్యాభిమానులు.

4. జాతీయ జండా స్థూపము :—

తనతండ్రి కీ॥ శే॥ కొణకంచి పురుషోత్తమరావుగారి గౌరవార్థము రు. 500/- లు ఖర్చుపెట్టి స్థూపనిర్మాణమొనర్చిన వదాన్యులు పాఠశాల కమిటీశక్రటరీ, ఉపాధ్యాయుడైన శ్రీ కొణకంచి వెంకటేశ్వర రావుగారు.

5. కళావేదిక :—

రు. 116/- లు విరాళమిచ్చి కళావేదిక నిర్మాణమును గావించిన భాషాభిమాని, పూర్వవిద్యార్థి, ఉపాధ్యాయుడైన శ్రీ కామసాని కృష్ణమూర్తిగారు.

6. కళావేదిక - స్టేజి :—

రు 400/- లు విరాళమిచ్చి ఐరన్ ట్యూబ్స్‌తో స్టేజి ఆమర్చుటకు తోడ్పడిన కళాభిమాని, పూర్వవిద్యార్థియైన శ్రీ సామినేని వేంకటేశ్వర్లుగారు.

7. కాంపౌండు – గేటు – విగ్రహములు :—

1. రు. 400/– లు ఖర్చుచేసి ఇనుపగేటు సమకూర్చినదాత శ్రీ దేవర పల్లి సత్యనారాయణరెడ్డిగారు.

2. పొట్టి శ్రీరాముల విగ్రహము – దాత శ్రీ కొత్త బ్రహ్మానందంగారు

3. ప్రకాశం విగ్రహము – దాత శ్రీ నకరికంటి విశ్వనాధంగారు.

8. పాఠశాలగంట :—

రు 500/– లు విలువచేయు కంచుగంట సమకూర్చినదాతలు.

1. శ్రీ నెల్లెం పుల్లయ్యగారు, 2. శ్రీ చప్పిడి కృష్ణాదాసుగారు.

9. విద్యుచ్ఛక్తి సదుపాయము :—

విద్యుచ్ఛక్తిశాఖ సూపర్‌వైజరు పూర్వవిద్యార్థియైన శ్రీ కె. శేషయ్యగారి సహాయమున పొందబడినది.

10. సరస్వతీ విగ్రహము బహూకరణ. :—

సాహిత్యప్రియుడు 'పంచాయతీరాజ్యం' 'విశ్వశిల్పి' సంపాదకులు శ్రీ చిట్టూరి నాగభూషణాచార్యులువారి సతీమణి అక్కమాంబగారలు. ఆచార్యులుగారి తలితండ్రులు వీరభద్రయ్యగారి సంస్మరణార్థము.

11. భారత స్వాతంత్ర్య రజతోత్సవ చిహ్నము ప్రకాశం జలాశయము.

నిర్మించినదాత శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు.

వార్షిక బహుమానములు వాగ్దానముచేసిన వారలు.


1. శ్రీ నలబోతు లక్ష్మీనరసింహ్మారావు – తండ్రి రామనాధంగారి సంస్మరణార్థము.

S. S. C. (English - Best) - Prize. Rs 10/-

2. **S. S. C. Best (Total frist) Prize Worth Rs· 12/-**
   తమ తల్లి జానకమ్మగారి సంస్మరణార్థము. శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావు.
3. **S. S. C. Best (Telugu) prize worth Rs. 10/-**
   శ్రీ కాకుమాను చినపిచ్చయ్య – తండ్రి జయరామయ్య సంస్మరణార్థము.
4. **S. S. C. Best (Hindi) prize worth Rs· 10/-**
   శ్రీ కాకుమాను చౌదరయ్య.
5. **S S C Best (Maths) prize worth Rs 10/-**
   శ్రీ యస్. సుబ్బారావు **M A, Instructor**
6. **S S C Best (Science) prize worth Rs 10/-**
   శ్రీ పి. చలపతిరావు, **M. Sc., Lecturer**
7. **S S C. Best (Social) prize worth Rs. 10/-**
   శ్రీ కాకుమాను లక్ష్మీనారాయణ – దత్తతతండ్రి సీతారామయ్య సంస్మరణార్థము.
8. **S S. C Best (Harijan boy) prize worth Rs 10/-**
   శ్రీ యం. ధర్మయ్య, **Instructor I T I**
9. **S S C Best (Girl) prize worth Rs· 10/-**
   శ్రీ చిట్టావూరి బ్రహ్మానందాచారి.
10. **IX Class Best (Total) prize worth Rs 10/-**
    శ్రీ నకరికంటి విశ్వనాధం.
11. **VIII Class Best (Total) prize worth Rs· 10/**
    శ్రీ శివకోటి వెంకటగురునాధం.



శ్రీ కాకుమాను
రామకోటేశ్వరరావుగారు
ఉన్నత పాఠశాల భవన నిర్మాత
&
కమిటీ అధ్యక్షులు



ప్రకాశం జలాశయము
స్వాతంత్ర్య రజితోత్సవ చిహ్నము
దాత :
శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావుగారు

1268

12. **VII Class Best (Total) prize worth Rs 10/-**
శ్రీ కొత్త బ్రహ్మానందం.

13. **VI Class Best (Total) prize worth Rs 10/-**
శ్రీ ముగతా జానకిరామయ్య సర్పంచ్.

14. వ్యాసరచన :—

సీనియర్స్ – **Prize Rs 10/-** శ్రీ సామినేని రామకోటయ్య.
జూనియర్స్ – **Prize Rs 10/-** శ్రీ నోముల నరసింహ్మారావు.

15. వక్తృత్వము :—
సీనియర్స్ – **Prize Rs 10/-** శ్రీ చలవాది వెంకయ్య.
జూనియర్స్ – **Prize Rs 10/-** శ్రీ రేపాల రాఘవరావు.

జాతీయ నాయకుల చిత్రపటముల ఆర్టు గ్యాలరీ

విరాళము లొసంగినవారలు :—

చిత్రపటము :	దాత :
1 మహాత్మా గాంధీ	శ్రీ కోయ రంగనాయకులు
2 బాబు రాజేంద్రప్రసాద్	శ్రీ కాకుమాను చౌదరయ్య
3 రాధాకృష్ణన్	శ్రీ కొత్త బ్రహ్మానందం
4 జకీర్ హుశ్సేన్	శ్రీ షేకు మీరాసాహెబు
5 వి. వి. గిరి	శ్రీ గింజుపల్లి వీరయ్య విద్యార్థి నాయకుడు
6 జవహర్‌లాల్ నెహ్రూ	శ్రీ నెల్టెం వీరయ్య
7 లాల్‌బహదూర్ శాస్త్రి	శ్రీ కొత్త బ్రహ్మానందం
8 ఇందిరా గాంధి	శ్రీ నలబోతు నరసింహ్మారావు విద్యార్థి సంఘాధ్యక్షుడు

ఉన్నత పాఠశాల సాధించిన ఘన విజయములు

1. 1960 సంవత్సరమున జిల్లా మొత్తంమీద యస్. యస్. యల్. సి. పరీక్షయందు అత్యధికశాతము సాధించినందులకు శ్రీ గుత్తా రాజారావు షీల్డు పొందుట.
2. 1960 సంవత్సరమున జిల్లా గ్రిగ్ స్పోర్ట్సునందు వాలీబాల్ ఆటలో ఉపాధ్యాయ వర్గము ప్రథములుగ గెలుచుట.
3. 1968 **S S L C** పరీక్షయందు ఇంగ్లీషు సబ్జక్టులో అత్యధిక సరాసరి మార్కులు సాధించుట. 55%
4. 1968 **S S L C** పరీక్షలో 90% ఫలితమువచ్చి ఘనవిజయము సాధించినందులకు జిల్లాపరిషత్ చైర్మనువద్దనుంచి ప్రశంసా పత్రము పొందుట.
5. 1970 **S S C** పరీక్షలో రాష్ట్రిమొత్తమున హెచ్చుమార్కులు యీ స్కూలు విద్యార్థి పి. సుధాకరుకు వచ్చుట. 491 మార్కులు.
6. 1972 **S S C** పరీక్షయందు నూటికినూరుశాతము ఫలితముసాధించుట

శ్రీ అనుముల రామగోవిందశర్మ మెమోరియల్ లోకల్ ఫండ్ ఆసుపత్రి & మాతా శిశు పోషణాలయము

ఈ గ్రామములో 1934 సం॥న లోకల్ ఫండు రూరల్ ఆయుర్వేద డిస్పెన్సరీ స్థాపించబడెను. ప్రథమమున శ్రీ బొడ్డపాటి పూర్ణచంద్రరావు యల్. ఐ. యమ్; గారు డాక్టరుగా పనిచేసిరి. ఏ సం॥ల అనంతరము దీనిని రెగ్యులర్ డిస్పెన్సరీగా మార్చిరి. అప్పుడు డా॥ శ్రీ కైవారపు హరిగోపాలకృష్ణమూర్తి, యల్. ఐ. యమ్. గారు డాక్టరుగా

విచ్చేసిరి. వీరు మెటర్నిటీ కేసులందు పనిచేయుటలో సిద్ధహస్తులగుట వలన ప్రజాభిమానమును చూరగొనిరి. వీరు వచ్చినప్పటినుండి వైద్య సదుపాయము పెంపొందినది. ఆసుపత్రి యభివృద్ధిలోకి వచ్చుటయేగాక కాంపౌండరు నియామకము జరిగెను. శ్రీ బొబ్బిళ్ళపాటి సేతుమాధవ రావు ప్రథమ కాంపౌండరుగా పనిచేసిరి. ఈయన బీదసాదలకు యెక్కువగా సేవచేసి మంచిపేరు వహించెను. డా॥ కృష్ణమూర్తిగారు ఒకటి. రెండుసార్లు యిచ్చటినుండి బదలీ కాబడినను గ్రామస్థులకోరికపై మరల యిచ్చటికి మార్చబడిరి. డా॥ యస్. శ్రీనివాసాచారి, డా॥ శీతంరాజు కృష్ణమూర్తి, డా॥ వఱుకూరి రామచంద్రరావు, డా॥ యన్. సత్యన్నారాయణ, యిందు పనిచేసిన డాకరులలో ముఖ్యులు. డా॥ కృష్ణమూర్తి గారు యీ ఆసుపత్రిలో దీర్ఘకాలము పనిచేసి రిటైర్ అయిన తర్వాత యీ గ్రామమునందే స్వగృహము నిర్మించుకొని ప్రైవేటు ప్రాక్టీషనర్‌గా స్థిరపడిరి. ఆసుపత్రికి స్వంతభవనము లేనికారణమును తీర్చుటకు గ్రామస్థులు త్యాగమూర్తి అయిన కీ॥ శే॥ శ్రీ ఱనుముల రామగోవిందశర్మ గారి జ్ఞాపకచిహ్నముగా భవననిర్మాణమునకు పూనుకొనిరి. 6-2-1958 తారీఖున గ్రామస్థులు సమావేశమై భవన నిర్మాణ నిమిత్తము ఒక కమిటీని యేర్పాటు చేసుకొనిరి. అందు శ్రీయుతులు నకరికంటి విశ్వనాథం ప్రెసిడెంటుగను, కాకుమాను రామకోటేశ్వరరావు కార్యదర్శిగను, నలబోతు రామనాథం కోశాధికారిగను, రేపాల బుచ్చిరామశేషయ్య ట్రేష్టి కొణకంచి వెంకటేశ్వరరావు, కాకుమాను విశ్వనాథం, డా॥ కె వారపు హరిగోపాల కృష్ణమూర్తి, సాతులూరి రాఘవయ్య, సామినేని రామకోటయ్య, నార్నె వెంకటగురునాథం. నెల్టెం వీరయ్య సభ్యులుగను ఎన్నుకొనబడిరి. శ్రీమతి నల్లగొండ రాజమ్మగారు భవన నిర్మాణమునకు 25 సెంట్ల స్థలమును, రు. 1000/- లు విరాళమిచ్చి కార్యసాధనకు

ప్రోత్సాహమొసంగిరి. శంకుస్థాపన ఉత్సవము పూజనీయులైన శ్రీ కనూ గాంధీగారిచే 12-2-1958 న జరుపబడెను. ఈ కమిటి ప్రజలవద్దనుండి విరాళములు సేకరించి నిర్ణీత గడువులోపల 30-3-58 న భవన నిర్మాణము పూర్తిచేసి కటుబడికై న మొత్తము రు. 10,192-5-0 లో గవర్న్మెంటువారి లోకల్ డెవలప్‌మెంటు నిధినుండి సగము కంట్రిబ్యూషన్ పొందగలిగి. బండిపాలెంగ్రామస్థులు రు. 315/- లు విరాళము లొసంగిరి గ్రామస్థులు, యితరులు, లారీలు, బండ్లు సహాయమొనర్చిరి. భవన నిర్మాణమునకు రిటైర్డ్ యింజనీరు శ్రీ వి. అప్పారావుగారు ప్లానువేసి సూపర్‌విజన్ చేసిరి. గ్రామశ్రేయోభివృద్ధికి వలయు సౌకర్యముల సమకూర్చుకొనుటలో గ్రామప్రజల అన్యోన్య సామరస్య సమన్వయ కృషికి యిదొక తార్కాణము. భవన పరిపూర్తికి పట్టుదలతో శ్రమతో పనిచేసిన యీకమిటీ ప్రెసిడెంటు శ్రీ నకిరికంటి విశ్వనాధం, డా॥ కృష్ణ మూర్తి, శ్రీ కాకుమాను విశ్వనాధంగారలు అభివందనీయులు. ఆసుపత్రి భవనమునకు మూడుపైపుల కాంపౌండు గోడకట్టించుట ఆవరణలో బావిని త్రవ్వించుట, లెట్రిన్ యేర్పాటు చేయుట, విద్యుచ్ఛక్తి యేర్పాటు పునరుద్ధరించుట ముఖ్యావసరములై యున్నవి. 26-4-1957 శ్రీ గంగోపాధ్యాయ కృష్ణాజిల్లా కలెక్టరుగారిచే భవనప్రారంభోత్సవము చేయబడినది. ఆ ఉత్సవమునకు జిల్లాబోర్డు ప్రెసిడెంటు శ్రీ కాకాని వెంకటరత్నం, పార్లమెంటు మెంబరు డా॥ అచ్చమాంబ పాల్గొనిరి. రోగుల సరాసరి సంఖ్య రోజుకు 45 మంది. నందిగామపంచాయతీ సమితి యాజమాన్యమున యీ ఆసుపత్రి నడుపబడుచున్నది. నేడీ ఆసుపత్రియందు పేదల కందుబాటులో నుండి ప్రజాభిమానమును చూరగొనిన డాక్టర్ డి. సత్యనారాయణగారు పనిచేయుచున్నారు.

కుటుంబనియంత్రణ సంక్షేమ ఉపకేంద్రము :—

1935 వ సం॥న మాతాశిశు పోషణాలయముగా ఇది స్థాపించ బడినది. ప్రారంభమున శ్రీ మాగంటి బాపినీడు వదినగారగు కుమారి డా॥ సి. అనసూయ యల్. ఐ. యమ్, హెల్త్ విజిటర్‌గా యిందు నియమింపబడెను. మెటర్నటీ కేసులను నిర్వహించుటలో యీమె నైపుణ్యము సంపాదించినది. గ్రామస్థులనందరిని ప్రోత్సహించి ప్రతి ఒక్క గర్భిణీస్త్రీ యీ శిశుపోషణాలయమునందే ప్రసవించునట్లుచేసెను. గర్భిణీ స్త్రీలకు ఉచితవైద్య సలహాలనిచ్చుట, కాన్పులు చేయించుటయందు మంచి పేరుగాంచెను. 1935–36 సం॥లందు జరుపబడిన జాతీయ ఆరోగ్య వారోత్సవములకు నిర్వహణకమిటీ కార్యదర్శిగానుండి యుత్సవములను విజయవంతము చేసెను. శ్రీమతులు జోషి బాయి, రత్నం, లే అమ్మ మంత్రసానులు, హెల్త్ విజిటర్ కావేరిబాయి యిందు పనిచేసినవారిలో ప్రజాదరణపొందినవారు. ఆసుపత్రి భవనమునందే ఒక భాగమునందు యీ శిశుపోషణాలయము పనిచేయుచున్నది. ఇందు ప్రారంభమునుండి 12–6–1967 తేదీన యియ్యది కుటుంబ నియంత్రణ సంక్షేమ ఉపకేంద్రముగా ప్రభుత్వమువారిచే మార్చబడినది.

పో స్టా ఫీ సు

ఈ గ్రామము చుట్టుపట్టు గ్రామాదులకు కేంద్రముగా ఉండి నందున 1931 సం॥న పోస్టాఫీసు ప్రయోగార్థముగా స్థాపించబడెను. ప్రథమమున శ్రీ కాకుమాను సీతారామయ్య పోస్ట్‌మాష్టరుగా నియమింపబడిరి. అప్పట్లో దీనికి నందిగామ అకౌంటు ఆఫీసు ప్రతిరోజు టపాతీసుకొని రన్నారు నందిగామ వెళ్లచుండెడివాడు. మూడుసంవత్సరములు గడచిన తరువాత స్వయం పోషకముగా లేదని డిపార్టుమెంటువారికి నష్టదాయక

ముగా ఉన్నదని పోస్టాఫీసును యెత్తివేసిరి. అప్పటినుండి తపాలా సౌకర్యములేకుండపోయెను. శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావుగారు గుంటూరు డివిజన్ సూపరిండెంటుగారివద్దకు వెళ్ళి, గ్రామస్థులపక్షమున నిర్నిబంధమైన తిరుగు యివ్వబడని విరాళము (Un Conditional and Non-Returnable Contribusion) రు 300/– లు చెల్లించుటకు హామీపడి పోస్టాఫీసు తిరిగి నెలకొల్పుటకు కారణభూతులైరి. శ్రీ వెంకటేశ్వర రావుగారు పోస్ట్‌మాష్టరుగా నెల ఒకటింటికి 6 రూ. జీతముపై నియామకము కాబడి ప్రభుత్వమునకు చెల్లించిన కంట్రిబ్యూషన్ మొత్తమునకు గ్రామస్థులిచ్చిన విరాళము తక్కువ పడినందున ఒక సం॥కాలము తాను పొందిన జీతమును వదలుకొనిరి. మరియు రన్నరు లింగగిరి రాములు కూడ సం॥కాలపు జీతమునుండి సగము వదలుకొని కంట్రిబ్యూషను మొత్తమును పూర్తిచేసిరి. వీరిరువురి స్వచ్ఛంద త్యాగ ఫలితమే నేటి పోస్టాఫీసు నిలకడకు కొంతవరకు కారణమని చెప్పవచ్చును. బండిపాలెం పోచంపల్లి, గుండబోయినపాలెం, గౌరవరం, నవాబుపేట గ్రామములు యీ పోస్టాఫీసుక్రింద తపాలాసౌకర్యములు పొందుచుండెడివి. 3 సం॥ల ఎక్స్‌పరిమెంటల్ స్టేజి పిమ్మట పోస్టాఫీసు ఖాయపరపబడెను. 1958 వ సం॥వరకు దాదాపు యిరువదిరెండు సం॥లు శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావుగారే పోస్ట్‌మాష్టరుగా పనిచేసిరి. వారీ గ్రామమునుండి ట్రాన్స్‌ఫరు అయిసపుడు వారి తమ్ముడు శ్రీ కొణకంచి సీతారామరావు గారు పోస్టుమాష్టరుగా నియామకముకాబడి పనిచేయుచుండిరి. 26–11–1959 న యీ పోస్టాఫీసునందు సేవింగ్స్‌బ్యాంక్ సౌకర్యము కల్పించబడెను. 16–9–1968 న టెలిఫోను పబ్లిక్ కాల్‌ఆఫీసుకూడా యీ పోస్టాఫీసునందు ప్రారంభించబడెను. పోచంపల్లి, బండిపాలెం, గౌరవరం, నవాబుపేట, గ్రామములందు ప్రత్యేక పోస్టాఫీసులు స్థాపించబడినను యనేక సంస్థలు

యీ గ్రామమున నుండుటచేత యీ ఆఫీసుపని యేమాత్రము తగ్గియుండ లేదు. ప్రస్తుతము యిందు పోస్టుమాష్టర్, ఒక రన్నరు, ఒక ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఏజెంటు పనిచేయుచున్నారు.

చ ర్చి

క్రైస్తవమతము కొణకంచిలో రెవరెండ్ కట్స్‌దొరగారివలన 1911 సం॥న స్థాపించబడినది. వరుసగ శ్రీయుతులు 1. జుటిక పీటరు, 2. యినుపనూరి యేసురత్నం, 3. బి. ఆర్. మోజస్, 4. యమ్. ఫిలిప్ 5. కార్నిల్, 6. ఒంగోలు ఐజక్ 7. శేషం యేవయ్య గారలును ఫాస్టర్లుగా ఫీల్డువారు పంపియుండిరి.


క్రైస్తవమతము స్థాపించబడినను ప్రారంభమున ప్రార్థన దేవాలయము లేక వీధులలో ప్రార్థన జరుపుకొనుచుండెడివారు. 1950 వ సం॥ము జూన్‌లో ఫాస్టరుగా యమ్. ఫిలిప్‌గారిని ఫీల్డువారు కొణకంచికి పంపియుండిరి. వీరి కృషి ఫలితముగా 1958 సం॥ మార్చినెల 31 వ తేది యీ గ్రామమున క్రైస్తవ దేవాలయము స్థాపించబడినది. శ్రీమతులు జి. యి. జి. జయానందంగారిభార్య గ్రేసమ్మ, కాకుమాను సీతారామయ్య గారిభార్య రుక్మిణమ్మ చర్చి నిర్మాణమునకు ప్రధానదాతలుగా నుండిరి. శ్రీయుతులు సాతులూరి రాఘవయ్య, కాకుమాను రామకోటేశ్వరరావు, మరియు కొణకంచి పౌరులు ఎ. బి. యమ్. జాయింట్ కౌన్సిలువారు శ్రీమతి కాకుమాను జయరామయ్యగారిభార్య రమణమ్మగారల ద్రవ్యసహాయముతో క్రైస్తవులు దేవాలయమును నిర్మించుకొనిరి. కొంతకాలమునకు యీ దేవాలయము తుఫానువరదలచే కూలి పడిపోయిఉండగా గ్రామ పౌరులయొక్కయు తదితర గ్రామాదులయొక్కయు చందాల మూలమున మరల దేవాలయమును క్రైస్తవపౌరులైన శ్రీయుతులు కొండపల్లి

వీరయ్య, ఉలవలపూడి ముత్తయ్య (తండ్రి మత్తయ్య), ఉలవలపూడి ముత్తయ్య (తండ్రియేశోబ్), కనపర్తి లక్ష్మయ్య, మొండితోక యేసు గారలు కమిటీగాయేర్పడి యితర క్రైస్తవసోదరుల సహాయముపొంది యీ ప్రార్థనామందిరమును తిరిగి పునరుద్ధరించిరి. దీనికి ఎలక్ట్రిసిటీ ఏర్పాటుచేసినదాత శ్రీ కావూరి కేశవరావు కరెంటుఫీజుకూడ చెల్లించుచున్నాడు. హిందూస్త్రీలు సైతము క్రైస్తవ మందిరనిర్మాణమునకు తోడ్పడుట యీ గ్రామమందలి మత సామరస్యమునకు నిదర్శనము. మరియు క్రైస్తవ సభలందు హిందువులు పెళ్ళి పాల్గొనుట విశేషముగ చెప్పనగును.


పీర్ల చావిడి

మహమ్మదీయుల కిది ప్రార్థనామందిరము. ఇందు 'బక్రీదు' రంజాన్' పండుగలందు సామూహిక ప్రార్థనలు చేస్తూఉంటారు. మొహరమ్ పండుగయందు పీర్లను నెలకొల్పి 11 రోజుల యుత్సవములు జరి పెదరు పూర్వమునుండి మహమ్మదీయులు యీ గ్రామములో నివసించు చున్నను పీర్లచావిడి 40 సం॥లక్రితము యేర్పాటయినది. అంతకుముందు యిదొక పూరియిల్లుగాఉండెడిది. జనాబ్ షేక్ పెదగౌసాహెబ్ సాహెబ్, షేక్ కాలంసాహెబ్‌లు మేనేజింగ్ ట్రస్టీలుగను, షేకు పోలంసాహెబ్ సయ్యద్ పెద్దనబీసాహెబ్, షేకు చిననబీసాహెబ్ సభ్యులుగను ఒక ట్రస్టు కమిటీ యేర్పడి యీ చావిడి నిర్మాణమునకు పూనుకొన్నది. షుమారు రూ. 2000/- లు విరాళములను ప్రోగుచేసి రూ. 1000/- లు చావిడి నిర్మాణమున కుపయోగించి మిగత రూ. 1000/- లు నిల్వయుంచిరి. మరియు బస్తాబియ్యము ఒండుటకు వీలుగానుండు ఒక పెద్ద డెక్సాను రూ. 300/-ల ఖర్చుచేసి కొని సంఘముపయోగార్థము యేర్పాటు చేసిరి. ఈ చావిడి నిర్మాణమున పైకప్పుకు కావలసిన కలప సమకూర్చి

135 B1



పీఠపంజా



చిత్రం

13 НВ

శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు ఫ్లోరింగుకు రాళ్లు పరిపించి శ్రీ రేపాల శేషయ్యగారు సహాయపడిరి. మహమ్మదీయుల పెండ్లిండ్లు జరుపవల సొచ్చినపుడు, పీర్ల యుత్సవ సందర్భమున షేక్ బికార్‌సాహెబ్ ముజా వర్‌గా (పురోహితుడు) పనిచేయుచువచ్చెను ఇతని వంశమువారే సం॥న కొకము చొప్పున వంతులవారిగా ముజావర్ పదవిని నిర్వహించుచున్నారు. కొన్ని సంవత్సరములందు షేకు మదార్ సాహెబ్‌కూడ యీ పదవిని స్వీకరించెను. ప్రస్తుతము షేక్ మస్తాన్‌సాహెబ్ ముజావర్‌పని చేయు చున్నాడు. దాదాపు 85 సం॥లు మొదటి పీర్ల పంజాకమిటి తమ విద్యుక్త ధర్మమును నిర్వహించినపిమ్మట జనాబ్ సయ్యద్ దాదాసాహెబ్, షేక్ ఆదంసాహెబ్‌లు మేనేజింగ్ ట్రస్టీలుగను షేక్ కాసింసాహెబు, షేక్ గాలిబ్‌సాహెబ్ (తండ్రి మొహిదిన్‌సాహెబ్) సభ్యులుగ నూతన మేనే జింగ్ కమిటీ యేర్పాటుగావింపబడెను. 5 సం॥ నుండి యీ కమిటీ యుత్సవ కార్యక్రమములను జరుపుచున్నది. మొహరమ్ 10వ షరగస్తు నాడు, గుండబోయినపాలెం, పోచంపల్లి, బండిపాలెం గొల్లలవద్దగ్రామమున కొక యేటపోతును విరాళరూపముగాపొంది జారత్‌రోజున పబ్లిక్ యేలం పాటపెట్టి వాటివల్లవచ్చిన ఆదాయమును పీర్లపంజాకు జమకట్టెదరు. మహమ్మదీయులు యింటికి 2 రూ నుండి 3 రూ. లకు చందాలు వసూలు చేసి మొహరమ్‌పండుగ 11 రోజుల కర్చునకు ఉపయోగపర్చెదరు. పీరుల పండుగయందు హిందువులు, హిందువుల పండుగలయందు మహమ్మ దీయులు ఉత్సాహముగ పాల్గొనుట గ్రామ ఐకమత్యమును సూచించు చున్నది.

138

కొఱకంచి చేనేత సహకార సంఘము

Reg No. H - 20-27

శ్రీ సాతులూరి రాఘవయ్యగారి కృషివలన చేనేత పనివారికి వృత్తి కల్పించుటకు యీ సంఘము స్థాపించబడెను. ఈ సంఘమునందు 100 మంది సభ్యులుకలరు. ప్రారంభమున శ్రీయుతులు బొల్లెద్దు గోపయ్య ప్రెసిడెంటుగను పులగం చినరాయప్ప శక్రటరిగను సల్లూరి ప్రకాశము పదమూత్తం రఫీలు, బల్లి వెంకయ్య, పులగం యాకోబు సభ్యులుగను మేనేజింగ్ కమిటీ ఏర్పడెను. వర్కింగ్ మేనేజరుగ శ్రీ చెరుకూరి వెంకటరత్నముగారు పనిజేసిరి. 1955 వరకు యీ సంఘము లాభదాయ కముగా పనిచేసినను కారణాంతరమువలన పని స్తంభించి పోయెను. తిరిగి 1960 లో నూతన కమిటీ యేర్పడెను. అందు శ్రీయుతులు గండమాల అంతోని ప్రెసిడెంటు, పులగం యాకోబు శక్రటరిగను, పులగం చిన రాయప్ప, పులగం యోహాను, బొల్లెద్దు చంద్రయ్య, సభ్యులుగనుండిరి ఈ కమిటీకి వర్కింగ్ మేనేజరుగ శ్రీ కొత్త బ్రహ్మానందంగారు వ్యవ హరించిరి. చేనేత పనివారికి సరసమైన ధరలకు నూలు 10 నెం. నుండి 60 నెం. వరకు సప్లైచేసి చీరలు, ధోవతులు మొ॥నవి నేయించి ప్రజా నీకమునకు అందుబాటులోనుండు ధరలకు అమ్ముట దీనియొక్క ఆశ యమ్మై యున్నది. కాని నూలు ఖరీదు హెచ్చుటవలన చేనేత పనివారి మజూరి పెరుగుట వలనను వస్త్రములు చౌకగా ఉత్పత్తిచేయబడక పోవుట వలన సామాన్య ప్రజలు యీ సంఘమువలన ప్రయోజనమును పొందలేకపోయిరి. అందుచేత 1963 వ సం॥న యీ సంఘముయొక్క నిర్వహణ కుంటుబడెను.

కొణకంచి లేబర్ - కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ రి. నెం. H-2345

ఈ సంఘము గవర్నమెంటు పనులను కాంట్రాక్ట్ చేసి నిర్వహించి సంఘ సభ్యులకే లాభపంపిణీ చేయ నుద్దేశించి శ్రీ నలబోతు రామనాధంగారి కృషివలన 17-9-1967 న స్థాపించబడెను. ఇందు మేనేజింగ్ కమిటీసభ్యులు 7 గురు, సామాన్య సభ్యులు 50 మంది. ప్రారంభమున శ్రీ నలబోతు రామనాధం అధ్యక్షులుగను షేక్ బందీసాహెబ్ కార్యదర్శిగను, కోసూరి ఉద్దండు, సయ్యద్ చాందాసాహెబ్, లంజపల్లి యేసోబ్, పిడతల రాములు, గూడెపు వెంకటేశ్వర్లు సభ్యులుగా మేనేజింగ్ కమిటీ యేర్పడెను. రామనాధంగారి మరణానంతరము షేక్ బందీ సాహెబ్ అధ్యక్షుడుగా, లంజపల్లి యేసోబ్ కార్యదర్శిగా యెన్నుకొనబడిరి. ఈ సంఘముద్వారా ఒక్క కాంట్రాక్టు పనియు జరిగియుండక పోవుటకు గల కారణము నాగార్జునసాగర్ కాలువల త్రవ్వకము పనుల కంట్రాక్టు పెద్దమొత్తములుగా యుండుటవలన ధనికులైన కంట్రాక్టర్లే చేపట్టుట.

[ఐ ద వ భా గ ము]

శ్రీ కాకువాను విశ్వనాధం పాలసరఫరా సంఘము

రిజిష్టర్ నెం. 100 ది 31–10–70

పాడిపరిశ్రమ అభివృద్ధిచేసి బీదప్రజలకు, రైతులకు ఉపాధి కల్పించుటకుగానుద్దేశించి యీ సంఘం సాపించబడెను. పశుగణాభివృద్ధి, వ్యవసాయశాఖామాత్యులు గౌ॥ శ్రీ కాకాని వెంకటరత్నంగారిచే 22–2–1971 న ప్రారంభోత్సవము జరుపబడెను. ఈ సంఘస్థాపనకు కృషిచేసినవారలు శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి క్రొత్త బ్రహ్మానందంగారలు. ఈ సంఘమునందు 50 మంది సభ్యులుగలరు. శ్రీయుతులు క్రొత్త బ్రహ్మానందం ఆధ్యక్షులుగను, షేక్ ఆదంసాహెబ్ కార్యదర్శిగను, కన్నేటి కృష్ణారావు, వూటుకూరి సుబ్బారావు, సయ్యద్ గాలీబ్‌సాహెబ్, మొండితోక యేసోబు, ముగతా జానకిరామయ్యగారలు సభ్యులుగను మేనేజింగ్ కమిటి యేర్పడెను. ఈ సంఘపక్షమున గేదె ఒకటింటికి రూ. 800/– లు ఖరీదు చేయునట్టి 12 గేదెలు సభ్యులకు అందజేయబడెను. దినమునకు 225 లీటర్ల పాలు డిపార్ట్‌మెంటల్ వ్యాన్ ద్వారా చిల్లకల్లు పాల శీతల కేంద్రమునకు సరఫరా చేయబడుచున్నవి. వెన్నశాతమును బట్టి లీటరు ఒకటింటికి రు. 1–55 పై. వరకు గవర్నమెంటు రేటుగా నిర్ణయించబడినది. పాలను సేకరించుటకు ప్రభుత్వ పక్షమున ఒక ఉద్యోగి యీ సంఘమున పనిచేయును. ఇది మిక్కిలి ప్రజోపయోగముగా పనిచేయుచున్నది.

శ్రీ రావుగోవిందశర్మ మెమోరియల్ హరిజన బాలుర హాస్టల్

సానిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలందు చదువుచున్న బీద హరిజన విద్యార్థుల కుపయుక్తముగా నుండునట్లు యీ గ్రామమున నాలుగు హాస్టల్స్ నెలకొల్పబడినవి. అందు బాలురకొఱకై యీ హాస్టలు ది 15-8-1956 న స్థాపించబడినది. శెక్రటరీ శ్రీ చప్పిడి కృష్ణయ్య. పరమనెంట్ గ్రాంట్లు 20 మంది బాలుర కిచ్చియుండిరి. గవర్నమెంటు విధానము ననుసరించి కొలదికాలము క్రితము తీసివేయబడినది.

శ్రీ కాకుమాను పిచ్చయ్య మెమోరియల్ హరిజన బాలికలహాస్టల్

ఈ హాస్టలు బాలికల సౌకర్యము నిమిత్తము ది23-8-1956న స్థాపించబడినది. శెక్రటరీ శ్రీ చెఱుకూరి వెంకటరత్నం హాస్టల్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులుగ శ్రీ సాతులూరి రాఘవయ్యగారు, సభ్యులుగ సర్వశ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు, యెట్టం క్రిష్ణయ్య, వేల్పుల నాగయ్య గారలు, ది 18-6-1930 న శ్రీమతి చెఱుకూరి ముత్యంను శెక్రటరీగాను నియమించటమైనది. ది 16-4-65 నుండి శ్రీ పాటా జమలమ్మగారిని శెక్రటరీగా యెన్నుకొనుటమైనది. ఈమె ఒక సం॥ మాత్రమే విధినిర్వహించి మరణించినందున ఆమె స్థానమున 1966 మార్చిలో శ్రీమతి పాటా అన్నమ్మగారు శెక్రటరీగా యేర్పాటుగావించబడినది. ప్రభుత్వము వారు 13 మంది బాలికలకు గ్రాంట్లు యిచ్చియున్నారు. గవర్నమెంటు వారి విధానము ననుసరించి కొలదికాలము క్రితము తీసివేయబడినది.

శ్రీ నెహ్రూ ఆదివాసి బి. సి. బీద విద్యార్థుల హాస్టల్

ది 1-7-1964 న యీ హాస్టలు స్థాపించబడినది. సెక్రటరీ శ్రీ లంజపల్లి నాగయ్య. హాస్టలు విద్యార్థులు 15 మంది. తగినంతమంది ఆదివాసి విద్యార్థులు లేకపోవుటచే ది 24-12-1969 న హాస్టలు రద్దు చేయబడినది.

శ్రీమతి సదాలక్ష్మి ఆదివాసి బి. సి. బీద బాలికల హాస్టలు

ఈ హాస్టలు ది 1-7-1964 న నెలకొల్పబడినది. సెక్రటరీ శ్రీమతి లంజపల్లి యేశోద. హాస్టలు విద్యార్థినులు 15 మంది. తగినంత మంది బాలికలు లేకపోవుటచే యీ హాస్టలు ది 24-12-1969 న రద్దు చేయబడినది.

శ్రీ కాకాని వెంకటరత్నం హరిజన ఎలిమెంటరీ స్కూలు

ప్రత్యేకించి హరిజనుల కొఱకు మాదిగపల్లెయందు యీ స్కూలు 24-8-1974 న స్థాపించబడినది. కరస్పాండెంటు శ్రీ లంజపల్లి యేశోబ్. బాలురు 80. బాలికలు 36. మొత్తం 116 మంది యిందు విద్య నభ్యసించుచున్నారు. ఉపాధ్యాయులు ఇరువురు,

ఇతర సదుపాయములు

కచేరీ చావిడీ:—

గ్రామమధ్యమున గవర్నమెంటు స్థలమునందు అరువదిసం॥ల క్రితము శ్రీ కాకుమాను పిచ్చయ్యగారిచే యీ చావిడి కట్టుబడి చేయించ బడెను. ఇది అధికారులు క్యాంస్ చేయుటకు వసతి గ్రహముగా గ్రామో ద్యోగులు శిస్తు వసూళ్ళుచేయుటకు ఆఫీసుగ నుపయోగింప బడుచున్నది.

ఐదు సం॥లు క్రితము దీనిని శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావుగారు గవర్నమెంటువారు యిచ్చిన రు. 1700/-ల గ్రాంటులతో యీ బిల్డింగ్ నకు మరమ్మత్ చేయించిరి. అన్నివసతులు గల్గిన ఒక చిన్న అతిథి గృహముగ నుండి గ్రామమున కెంతేని సౌకర్యమొనగూర్చుచున్నది.

విద్యుచ్ఛక్తి :—

ప్రభుత్వమువారు యీ తాలూకాలో విద్యుచ్ఛక్తి సదుపాయము కలిగించుచున్న సందర్భమున శ్రీ సాతులూరి రాఘవయ్య, యెట్టం కృష్ణయ్యగారలు ఆంధ్రరాష్ట్ర రాజధానినగరమగు కర్నూలుకు వెళ్ళి చీఫ్‌ఇంజనీర్ బి. ఆర్. సోమయాజులుగారితో సాకల్యముగా చర్చించి యీ గ్రామముయొక్క ప్రాముఖ్యమును వారి దృష్టిలోనికి తీసుకొనివచ్చి గ్రామీణ విద్యుచ్ఛక్తి స్కీములలో ప్రయార్టీని సంపాదించి యీ గ్రామమున విద్యుచ్ఛక్తి యేర్పాటుచేయుటకు ప్రయత్నముచేసిరి. శ్రీ సాతులూరి రాఘవయ్యగారి తీవ్రమైన కృషిఫలితమే యీ గ్రామమున విద్యుచ్ఛక్తి సదుపాయము ది15-6-1957న పొందగలుగుట. గ్రామమునకువీరొనర్చిన మహోపకారము మరువరానిది. గ్రామమున ప్రస్తుతము 93 యిండ్లకును 59 బావులకును కరెంటు యేర్పాటు కలదు.

ఈ గ్రామమునందు విద్యుచ్ఛక్తి యేర్పాటు సాధించుటయేగాక ప్రభుత్వమువారి ద్వారా తన శక్తియుక్తులనుపయోగించి 38 హరిజనుల కిండ్ల స్థలముల సేకరించియిచ్చుటలో రెండు మంచినీళ్ళ బావుల సమకూర్చుటలో శ్రీ సాతులూరి రాఘవయ్యగారు గావించినకృషి నిరుపమానమైనది. దళిత జాతుల సముద్ధరణకై వీరొనర్చిన సేవ ఆదర్శప్రాయమై యొప్పుచున్నది.

ప్రభుత్వము మంచినీళ్ళ కరువైన గ్రామములందు రిగ్గులు వేయించి గొట్టపుబావులు త్రవ్వించిన సందర్భమున నందిగామపంచాయతీ

సమితి అధ్యక్షులు శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావుగారు పంచాయతీ వారి అభ్యర్థనను పురస్కరించుకొని కొనకంచిలో గొట్టపుబావి త్రవ్వించుటకు తోడ్పడుట ప్రజోపయోగ సౌకర్యముల సమకూర్చుటలో వారికిగల ఆసక్తికి నిదర్శనమని నుడువదగును. ఈ స్కీమునకు కృష్ణాజిల్లా కలెక్టరుగారు విద్యుచ్ఛక్తి మోటారు నిమిత్తము రు. 10,000 లు గ్రాంటు యిచ్చివుండిరి. ఈ స్కీము సత్వరితమునకై పౌరులు నిరీక్షణ చేయుచున్నారు.

వైద్య సౌకర్యము :—

వైద్యసౌకర్యమునకు యీ గ్రామమునం దొక పంచాయతీ సమితి ఆసుపత్రి గలదు. దీనికితోడు ప్రైవేటు ప్రాక్టీషనర్సు వుండుట వలన వైద్య సదుపాయమున కొంతవరకు లోపము కన్పించుటలేదని భావించవచ్చును. డాక్టరు చిట్టూరి బ్రహ్మానందాచారిగారు హోమియోపతి యందు ప్రావీణ్యుడు. డాక్టరు కైవారపు హరిగోపాల కృష్ణమూర్తిగారు ఆయుర్వేదమందు సిద్ధహస్తులు. వీరు బీదసాదలయందు సానుభూతికలిగి వైద్యవృత్తిలో నున్నందున ఒకవిధముగ ప్రజాసేవ చేయుచున్నారనుట తథ్యము.

రైసు మిల్లు :—

ఈ రైస్‌మిల్లును శ్రీ నకరికంటి వెంకటేశ్వర్లుగారు స్థాపించిరి. నూజివీడు జమీందారు శాసనసభ కాంగ్రెస్‌పార్టీ డిప్యూటీ లీడరు శ్రీ యం. ఆర్. అప్పారావు, యం. యల్. ఏ. గారిచే 1954 వ సంవత్సరమున దీని ప్రారంభోత్సవము జరుపబడెను. ప్రతి సంవత్సరము వరి ధాన్యము పండని కారణమున యీ మిల్లు గ్రామావసరమునకు సరిపోవుచున్నది. ఈ గ్రామమున గల చిన్న పరిశ్రమ యిదొక్కటే.

బృందావన భజన సమాజము :—

1933 వ సంవత్సరము శ్రీ కన్నేటి గురవయ్యగారి యాజమాన్యమున రామనాథరాజు గురువుగా యిది స్థాపించబడెను. గ్రామ మందలి యువకులు పెక్కు రిందు పాల్గొనిరి. రెండు, మూడు సంవత్సరములు సక్రమముగ నిర్వహించబడి, తదుపరి యువకులలో ఉత్సాహము తగ్గిపోవుటచే సమాజ కార్యక్రమము ముగింపు చేయబడినది. మరల 1970 వ సంవత్సరములో శ్రీ కాకుమాను సుబ్బయ్యగారి కుమారుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యమున సమాజము పునరుద్ధరింపబడెను. ఇందు సభ్యులు 25 మంది. గ్రామీణ యువకుల కియ్యది అభిమానకరమైన విషయము. దేవుని ఉత్సవములందు, ముఖ్యపండుగలయందు యీ భజన చేయుచుందురు. పూర్వమునుండి జనాదరణగాంచిన యీ చిరుతలభజన సత్కాలక్షేపముగ యెన్నదగును.


మహిళా మండలి :—

జాతీయోద్యమ దినములందు మహిళలలో రాజకీయ ప్రబోధము గావించుటకై శ్రీమతి బొడ్డుపల్లి వెంకమాంబగారు కన్వీనర్‌గా 19-9 వ సం॥ యీ మండలి నెలకొల్పబడెను. పక్షమునకొక పర్యాయము శ్రీ అనుముల రామగోవిందశర్మగారియింట మండలి సమావేశములు జరుగుచుండెడివి. ఇందు భజనచేయుట యుపన్యాసమిచ్చుట కార్యక్రమముగా నుండెను. ఒక్కొక్క సమావేశమునకు ఒక్కొక్కరు అధ్యక్షత వహించెడివారు. క్రమేపి కొందరు స్త్రీలు యుపన్యాసము లిచ్చుటయందు అనుభవము గడించిరి. శ్రీమతులు కొణకంచి అరుంధతమ్మ, కాకుమాను సీతారావమ్మ, అనుముల సీతారావమ్మ, కందుకూరి కామాక్షమ్మ మరి కొందరుస్త్రీలు వక్తలుగనుండిరి. గ్రంథాలయమందున్న పుస్తకములను స్త్రీల కుచితముగా గ్రంథాలయవర్కింగ్‌కమిటీ అధ్యక్షురాలగు వెంక

మాంబగారిద్వారా అందజేయబడుచు విజ్ఞానవ్యాప్తి గావించబడినందున స్త్రీలుకూడ అన్ని ఉద్యమములందు పాల్గొనుటకు కావలసిన చైతన్యము కలిగెను. ది 1-10-1929 న డా॥ అనిబిసెంట్ జన్మదినోత్సవము శ్రీమతి కాకుమాను సీతారావమ్మగారి అధ్యక్షతన జరుపబడెను.

చదువుకున్నస్త్రీలలో వ్యాసరచయిత ఉపన్యాసకర్తఅయిన శ్రీమతి కొణకంచి సుబ్బమ్మాదేవిగార్ని కృష్ణాజిల్లాబోర్డు సభ్యత్వమెన్ని కలో యీ గ్రామపక్షమున స్త్రీల రిజర్వుడు స్థానమునకు సభ్యురాలిగా నిలువబెట్టబడెను. కాని యెన్నికయందు కారణాంతరమువల్ల యీమె ఓడిపోయెను.

1933 వ సంవత్సరమున శ్రీమతులు సూర్యదేవర అన్న పూర్ణమ్మ, జాగర్లమూడి హనుమాయమ్మ, కట్టా రాఘవమ్మ, బొడ్డుపల్లి వెంకమాంబ, కోయ నరసమ్మలు జీవకారుణ్య సంఘాదర్శము ననుస రించి అంకమ్మ, గంటలమ్మ గ్రామదేవతల గుళ్ళవద్ద అనాదిగ వచ్చు చున్న ఆచారము జంతుబలిని నివారించుటకై పికెటింగ్‌చేసి మాన్పించ గలిగిరి. గాంధీజయంతి వర్ధంత్యుత్సవ సమయములందు గ్రామమందలి స్త్రీలు సూత్రయజ్ఞమున పాల్గొనెడివారు. [మహిళా కార్యక్రమముల క్రమ బద్ధమొనర్చుటకు 1968 వ సంవత్సరమున శాంతిసాగర్ మహిళామండలి అను పేరున రిజిష్టరునెం. 41/31-5-68 న ఈ సంఘము రిజిష్టరుచేయ బడెను. మండలి అధ్యక్షురాలు శ్రీమతి కాకుసూను లక్ష్మినర్సమ్మ, సెక్రటరీ శ్రీమతి కట్టా రాఘవమ్మ, కార్యనిర్వాహకవర్గసభ్యులు శ్రీమ తులు కాకుమాను అనసూయ, నలబోతు అచ్చమ్మ, నెల్టెం అచ్చమ్మ, కక్కెర రోశమ్మ, కాకుమాను పద్మావతి నెల్టెంసౌభాగ్యమ్మ, రామిపెట్టి శ్యామల, కొణకంచి కమలమ్మ, ధనియాల శీతారావమ్మ.] ఈ మండలి పక్షమున కుట్టుపనిశిక్షణకేంద్రము (Dress making training centre)



మహిళామండలి

1 ИНВ

27_7_1960 నుండి 20_7_61 వరకు సంవత్సరకాలము నడుపబడెను. నలుగురై దుగురికి కుట్టుపనియంత్రములు ప్రభుత్వ సబ్సిడీపై కొనియివ్వ బడెను. ముప్పదిమంది స్త్రీలు శిక్షణపొందిరి. ఈశిక్షణవలన బీదస్త్రీలకు స్వయంకృషితో సంపాదించుకొనగల వృత్తి ఏర్పడెను. ఈ మండలి తరచు సమావేశముల నేర్పాటుచేసి 1. కోళ్ళపెంపకము, 2. శిశుపోషణ 3. గర్భిణీస్త్రీ లవలంబించవలసిన నియమములు, 4. కుటుంబనియం త్రణ, 5. పోషకాహార పదార్థములు, 6. పొదుపు ఉద్యమము, 7. పరి శుభ్రమైనదుస్తులు, 8. సెప్టిక్‌టాంకు లెట్రిన్స్, 9. పెరటితోటల గురించి ఉపన్యాసముల ప్రదర్శనములద్వారా ప్రచారముసల్పి గ్రామీణ స్త్రీలలో నవచైతన్యముకలిగించి సాంఘిక సంక్షేమమునకు పాటుపడిరి.

గ్రా మా ధి కా రు లు

ము న స బు గి రి :—

గ్రామాధికారుల పదవులు వంశపారంపర్యపు హక్కులు కలిగి యుండుటచేత యీ పదవులను ఒకే వంశమువారు నిర్వహించు ఆచారమై యున్నది. హిందూరాజుల కాలములో గ్రామమునకు పెద్దరెడ్డి లేక పెద్ద కాపు అను ముఖ్య పరిపాలకుడు ఒకరుండేవారు. ఈపదవి మహమ్మదీయ పరిపాలన కాలమందు పటేలుగాను, ఆంగ్లేయుల కాలమున మునసబు గాను మార్పుచెందినది. కాకుమానువారి వంశమువారిలో పరంపరానుగత ముగ కాకుమాను రమణయ్య, ఆయన కుమారుడు రామయ్య, యీ రామ య్యగారి కుమారుడు పిచ్చయ్య, తరువాత వారి కుమారుడు సీతారామయ్య మునసబుగ నుండిరి. శీతారామయ్యగారు మరణించునప్పటికి దత్తత కుమా రుడు లక్ష్మీనారాయణ మైనరుగా నుండుటచేతను, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారము వంశపారంపర్యపు హక్కు రద్దుకావటమునుంచిన్నీ, లక్ష్మీ

నారాయణ జనకతండ్రి శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావు మునసబు గిరికి రావలసిన యోగ్యతలు కలిగియున్నందున ప్రభుత్వము యీ పదవి వారి కొసంగినది. ప్రస్తుతము రామకోటేశ్వరరావుగారే యీ పదవిని నిర్వహించుచున్నారు.

కరణీకం :—

వంశపారంపర్యపు హక్కు ప్రకారము యిది నియోగి కుటుంబమునకు చెందిన కొణకంచివారి వంశములో శ్రీ వెంకటప్పయ్యగారికి లభించినది. అంతకు పూర్వము వారి పూర్వులు ముత్తయ్య, సుబ్బరాజు యీ పదవిని నిర్వహించియుందురు. అప్పయ్యగారి తదనంతరము వారి కుమారులు వెంకట్రామనర్సయ్య, తరువాత వారికుమారుడు శీతారామయ్య కర్ణముగ నుండిరి. శీతారామయ్యగారు ఉద్యోగము సక్రమముగ నిర్వహింపజాలమికి పదవీచ్యుతులైరి. కాని మైనరు కుమారుడు వెంకట్రామనర్సయ్య పక్షమున తాత్కాలికముగ ముండ్లపాటి జగన్నాధంగారు, కొంతకాలము ముండ్లపాటి చినవెంకటేశ్వరరావుగారు నిర్వహించిరి. వెంకట్రామనర్సయ్య పెద్దవాడై కరణీకము చార్జితీసికొని ఒకటి, రెండు సంవత్సరములు చేసి మరణించెను. ఈయనకు సంతతిలేని కారణమున సమీప బంధువులలో నొకరిని దత్తుచేసుకొనగ ఆ దత్తు చెల్లనేరదని దగ్గర వారసుడ నని శ్రీ కొణకంచి చక్రధరరావుగారు కోర్టునందు దావా వేసి గెలిచిరి. కోర్టు తీర్పు ననుసరించి కరణీకము వీరికివచ్చెను. వయోవృద్ధుడనని తన దత్తత కుమారుడు చినవెంకటేశ్వరరావుపేర కరణీకము మార్పుచేయించుకొనిరి. ఈ మధ్యలో కొంతకాలము శ్రీ కొమరగిరి గురుప్రసాదరావు ఈ పదవిని నిర్వహించిరి. ప్రస్తుతము శ్రీ చినవెంకటేశ్వరరావుగారే ఈ కరణీకము చేయుచున్నారు.

మనేదారు :—

పూర్వ మీ గ్రామమున మునసబ్‌కు తోడుగ సర్కారు శిస్తు వసూలుచేయుటకు, దాచుటకు తాలూకా ట్రెజరీయందున్న షరాబ్ మాదిరి యొక చిన్న ఉద్యోగి ఉండెడివాడు. శ్రీ కొణకంచి సీతారామయ్యగారు నెలకు ఐదు రూపాయల వేతనముతో యీ ఉద్యోగమును నిర్వహించెడి వారట. వారి పూర్వీకులుకూడ ఈఉద్యోగముచేసినటుల తెలియుచున్నది. ఉద్యోగము కొద్ది దైనను బాధ్యతతోకూడుకొన్నది గావున గ్రామమునందు ప్రభుత్వ ట్రెజరరుగ పరిగణింపబడెడివాడు. కొంతకాలమున కీ పదవిని తీసివేయుటనుబట్టి ప్రస్తుతం మనేదారు యెవరీ గ్రామమునలేరు. శ్రీ కొణకంచి సీతారామయ్యగారు యీ పదవిని గొప్పగ అధికార ప్రాబల్యముతో నిర్వహించినటుల చెప్పుదురు.

మంగళ్లు :—

1973 సంవత్సర ప్రాంతములో వంగపాటి రామదాసు యీ గ్రామమునకువచ్చి స్థిరపడెను. ఇత డెచ్చటినుండివచ్చివుండెనో తెలియ కున్నది. తరువాత కొంతకాలమునకు గుంటూరుజిల్లా పసుమర్తినుండి ఐనంపూడి రాముడు గొడ్లబేరము చేసుకొనుటకువచ్చి రామదాసుతో బంధు త్వమంది యిచ్చట స్థిరనివాసమేర్పరచుకొనెను. వ్యాపారరీత్యా గుంటూరు జిల్లా కేశపాడునుండి మార్కపూడివారి కుటుంబము నూరుసంవత్సర ములక్రితము వచ్చిరి. వీరుకూడా వంగపాటివారితో బంధుత్వమునెరపిరి. నరసింహ్వాం వీరిపూర్వీకుడు ఇటీవల పది సంవత్సరములక్రితమువచ్చిరి. మార్కపూడివారు యీ గ్రామము విడచివెళ్ళిరి.

మ హ మ్మ దీ యు లు :—

ఈ గ్రామమునకు మహమ్మదీయులలో మొదటగావచ్చి స్థిర పడినకుటుంబము షేక్ బడేసాహెబుగారి ముతా. వీరు గోల్కొండరాజ్య ముసుండి 1753 ప్రాంతమునవచ్చిరి. యిప్పుడు వీరికుటుంబములు ఇరు వదిదాకావున్నవి. వీరిలో చివరివాడై పకీరుసాహెబుకు పూర్వము ఆరు తరములు గడచినవి. వీరి ననుసరించి 1800 ప్రాంతమున సైదు పిచ్చీ సాహెబ్ కుటుంబమువారు వచ్చిరి. వీరి కుటుంబములు యిప్పు డే డెని మిది ఉన్నవి. వీరిలో సయ్యద్ చందాసాహెబ్ చివరివాడు. యితనికి పూర్వము ఐదుతరములుగడిచినవి. షేక్ పోలంసాహెబ్ వంశమువారిలో పూర్వీకుడు ఆదంసాహెబ్ పటాలమునుండి డిస్‌చార్జియై షుమారు 150 సంవత్సరములకు పూర్వము యిచ్చటికి వచ్చెను. ఆయనకు వ్యవసాయము చేయుట తెలియదు. గిరకతీసికొనిత్రిప్పుచూ పకీరు వృత్తితో జీవనము గడుపుకొనుచుండెడివాడట. ఆయన మనుమడే జాతియోద్యమములో పాల్గొని శిక్షలనుపొందిన సర్దార్‌సాహెబ్ షేకులలో మరియొక తెగవారు ఎర్ర మదార్‌సాహెబ్ కుటుంబమువాడు. పూర్వీకుడు కాలంసాహెబ్ 250 సంవత్సరముల క్రితము యిచ్చటికి వచ్చెను. నాలుగవతరమువాడు చివరివాడుకూడ కాలంసాహబే, షేక్ బాపన్‌సాహెబ్ తండ్రి ఆదం సాహెబు నైజాం యిలాకా 'ఆళ్ళపాడు' నుండి నూరు సంవత్సరముల క్రితము వచ్చినాడు. వీరి కుదురులో చివరివాడు ఆదంసాహెబ్. షేకు లలో యింకొక తెగవారిలో ప్రథముడుగ వచ్చినది ఖాసింసాహెబు. తరువాత మదారుసాహెబువచ్చెను. వీరితో నాలుగవతరమువాడు చివరి వాడు గాలీబుసాహెబు. వీరు షుమారు నూరుసంవత్సరములక్రితము యిచ్చటికి వచ్చినట్లు చెప్పవచ్చును. పఠానులలో నూరుసంవత్సరముల క్రితము ఉద్దండు సాహెబు కుటుంబమువారువచ్చిరి. వీరి కుటుంబీకు లిచ్చ

చెవరునులేరు. 1948 వ సంవత్సరములో ఈ గ్రామము విడిచివెళ్ళిరి. షేక్ ఇమ్మాసాహెబ్ పూర్వీకులు తెలంగాణా ఆళ్ళపాడునుండి వచ్చినాను. వీరి పూర్వీకుడుగూడ షేక్ ఇమ్మాసాహబే. ప్రస్తుతము మహమ్మదీయ కుటుంబములు 60 వరకు గలవు. అందరు జాతీయ ముస్లింలే. కష్టపడిజీవించి స్వార్జితముగ పైకివచ్చినవారు. పూర్వము జీతనాతములు చేసి జీవించెడివారెక్కువ. వీరిలో చదువుకున్నవారు కొద్దిమంది. వీరిప్రధాన వృత్తి వ్యవసాయము, రైతుకూలి. కొందరు వీరిలో భూములు మొదలగు స్థిరాస్తులు సంపాదించుకొని సుఖజీవనము గడుపుచున్నారు.

మూదుగులు :—

మొండితోకవారి వంశమున పూర్వీకులు పెదకోటయ్య, చిన కోటయ్యలు 1675 సంవత్సరపు ప్రాంతమున యిచ్చటికి వచ్చినట్లు తెలియుచున్నది. ఘనమారు రెండువందల సంవత్సరముల క్రితము గౌరవరం నుండి మొండితోక నానయ్యకు యిల్లిటముగా ఆదూరు సుబ్బయ్యయున్నూ, మొండితోక వారిలో మరియొకరికి ఇల్లిటిముగ తక్కెళ్ళపాడు నుండి ఉల వలపూడి పాపయ్యయున్నూ, 150 సంవత్సరముల క్రితము మొండితోక పాపయ్యకు యిల్లిటముగ రావులపాడునుండి వేల్పుల సాంబయ్యయున్నూ వచ్చియుండిరి. వేములపల్లె నుండి గుంటుపల్లి వీరయ్యను మొండితోక వారికుటుంబములో ఒకరికి కడుపులో నున్న శిశువు ఆడపిల్లగ నుద్దేశించి యిల్లిటముగ తీసికొనివచ్చిరి. ఇది చాల వింత విషయముగ కన్పట్టును. బొల్లిపోగు ముత్తయ్య గుంటుపల్లి వారల మిరాశీ భాగము కొనుక్కొని ఓటుకూరు నుండి యిచ్చటికి వచ్చెను. మొండితోక నర్సయ్య భాగము నకు లంజపల్లి నాగయ్య వచ్చియుండెను. ఉత్తరాదినుండి మొండితోక కోటయ్యకు పిడమర్తి బ్రహ్మయ్య; ఈ బ్రహ్మయ్యకు కొండపల్లి వీరయ్య

యిల్లిటముగ వచ్చియుండిరి. యాభై సంవత్సరముల క్రితము వెంకటా పురం నుండి వీరయ్య మొండితోక నర్సయ్యలో భాగముకొనుక్కొనియు, గౌరవరం నుండి చింతపల్లి రత్నం యిచ్చటికి వచ్చియుండిరి. ఎనుబది సంవత్సరముల క్రితము కనపర్తి నాగయ్య వేల్పుల సాంబయ్యకు ఇల్లిటముగ మాగల్లునుండియు, అరువది సంవత్సరముల క్రితము మొండితోక యోహాను భాగము కొనుక్కొని గజ్జి మల్లయ్య బుద్ధమాధవరంనుండియు, బొబ్బెళ్ళపాటినుండి కోటయ్య యిచ్చటికి వచ్చిరి. వీరులపాడు నుండి బొబ్బెళ్ళపాటి సంగయ్య, తాడువాడ నుండి వేమవరపు వెంకయ్య కూలి నాలి చేసికొని జీవించుటకుగాను యిచ్చటికి వచ్చిరి. నలుబది సంవత్సరముల క్రితము గోళ్ళమూడి నుండి కఠారపు ఆనందం వేల్పుల వారింటికి మాతామహస్థాన మగుటంజేసియు, పల్లగిరి నుండి వేల్పుల నాగయ్య, వేల్పుల కాశయ్యకు దత్తత కుమారుడుగనున్ను యిచ్చటికివచ్చి ప్రవేశించిరి. యిరుగు డేరయ్య గింజుపల్లి నుండి, వేల్పుల హుసేన్ బండిపాలెం నుండి, వేల్పుల దానియేల్ మాతామహస్థానమైన వేల్పుల పిచ్చయ్య యింటికి, లింగాలపాడు నుండి వేల్పుల ముత్తయ్య చెల్లెలునకు ఆడబిడ్డ భాగము యిచ్చినందున ఆ భాగమునకు లచ్చయ్య తక్కెళ్ళపాడు నుండి యున్ను కొలదికాలము క్రితము యిచ్చటికి వచ్చిరి. ఆళ్ళపాటి నుండి మొండితోక వెంకయ్య వేల్పుల హుస్సేనుకు ఇల్లిటముగను, తక్కెళ్ళపాడు నుండి కొందరు కూలి నాలి వృత్తిచేసికొనుటకు ఈ గ్రామమున కిటీవలనే ప్రవేశించిరి. మాదుగులు అరువది కుటుంబములవారు గలరు. ఇటీవలనే ఈ పల్లెయందు ప్రాథమిక పాఠశాల స్థాపించబడుటవలన ఈ పల్లెవాసు లీ సౌకర్యము నుపయోగించుకొన తమ పిల్లలను విద్యా

వంతుల గావించెదరని విశ్వసింపబడుచున్నది. చర్చి యుండుటయే గాక గాంధీజీ విగ్రహముండుట యీ పల్లె కొక ప్రత్యేకత. వీరితో కులపెద్ద మొండితోక మోజస్.

మా ల లు :—

1733 వ సంవత్సరము ప్రాంతమున ఈ గ్రామమున స్థిరపడిన మొదటి మాలకుటుంబమువారు గుత్తికొండవారు. వీరి పూర్వీకుడు పెరుమాళ్ళు. ఎచ్చటినుండివచ్చిరో తెలియుటలేదు. వీరి ననుసరించి కంచర్ల శేషయ్య, చప్పిడి చన్నయ్యలు వచ్చిరి. కంచర్లవారు యాబదిసంవత్సములక్రితము ఈ గ్రామమును విడిచివెళ్ళినారు. చప్పిడివారు పలాండు నుండి వచ్చినందునను పలాటివీరులను కొలుచుటనుబట్టిన్నీ పలాటి యుద్ధమందు పాల్గొనిన జోతులని ఊహించవచ్చును. జట్టి కోటయ్య, పిల్లి రామయ్యలు డెబ్బదిసంవత్సరములక్రితమువచ్చిరి. కొంతకాలము నకు జట్టివారు 'భీమవరము' వెళ్ళిరి. పిల్లివారి కుటుంబము నశించినది. పిడతలవారు పోచంపల్లినుండి 'జంగా' వారు నిమ్మగడ్డవారి పాలెంనుండి పారావారు నవాబుపేటనుండి డెబ్బది, ఎనుబది సంవత్సరములక్రితము యిచ్చటికి వచ్చినారు. పారావారి పూర్వీకుడు పిచ్చయ్య, పిడతల పిచ్చమ్మ తల్లి జంగావారి ఆడబిడ్డ. పారావారి కుదురునకు చెందినది. పిడతలవారిలో ప్రధమమున వచ్చినవాడు నర్సయ్య. గుత్తికొండవారు మేనమామలగుటం జేసి పాకాలపాటివారి పూర్వీకుడు

రాఘవాపురమునుండి గెంటెలవారి పూర్వీకుడు వెంకట్రా మయ్య కొడవటికల్లునుండి బొల్లెద్దువారి బుచ్చెయ్య, పాపయ్యపాలెం నుండి ఎనుబదిసంవత్సరములక్రితము వచ్చినారు. దారావారి పూర్వీకుడు

వెంకయ్య పల్నాడునుండే వచ్చినాడు కాని పల్నాటిఆచారము వీరి కుటుం బమునకులేదు. పులగం పెదప్పయ్య చెరువుకొమ్మువారిపాలెంనుండి ఎను బది సంవత్సరములక్రితము యిచ్చటికి వచ్చినారు. 1951 వ సంవత్సర మున చెరుకూరి వేంకటరత్నం చెర్వుకొమ్మువారిపాలెంనుండివచ్చి బాలికల హాస్టలు నెలకొల్పి స్థిరపడినాడు. ఈ పల్లెయందు 1900 సంవత్సరమున యిరువది చేనేతమగ్గములుగలవు. నేడు యీ వృత్తి ప్రోత్సాహకరముగ లేనందున పెక్కురు వ్యవసాయకూలీలుగనున్నారు. మాలల కుటుంబ ములుమొత్తం ముప్పదిఏడు. మాలవారిలో కొందరు క్రైస్తవులైనందున యొక ప్రార్థనామందిర మేర్పాటుచేసికొనిరి. హిందువులుగనున్నవారు రామమందిరము స్థాపించుకొనుటకు ప్రయత్నించుకొనుచున్నారు. మాల పల్లెమధ్యన బొడ్డురాయి స్తంభము, ముత్యాలమ్మదేవర దద్దలముగలవు.

[ఆరవ భాగము]

సాంస్కృతిక కార్యకలాపములు

సాహిత్య సేవ :—

పూర్వము ఈగ్రామమున శ్రీ నేదునూరి భావయ్యగారు గొప్ప పౌరాణికులు. పూర్వోత్తరపురాణములన్నియు ప్రజలకు చదివివినిపించెడి వారు. చదువు లేఁకున్నను సామాన్య ప్రజలు వినికిడివలన సంపాదించిన విజ్ఞానము గొప్పగా నుండెడిదని చెప్పుటకు దృష్టాంతరము వారి సంభాషణల యందు పేర్కొనబడు నీతులు, ఉదాహరణలు, కథలు కోకొల్లలుగా యుండుటయే. శ్రీ కొణకంచి లక్ష్మీకాంతారావుగారు కవి. సులభశైలిలో చక్కని పద్యములు వ్రాసెకివారు. శ్రీ కొణకంచి సీతారామయ్యగారు తెలుగు, ఆంగ్ల భాషలందు ప్రజ్ఞాధురీణులు. ప్రభుత్వము వారితో జరుపబడిన వ్యవహారిక సంబంధమైన ఉత్తర ప్రత్యుత్తరములు ప్రౌఢమైన ఆంగ్లభాషయఁదు లిఖింపగలిగిన నేర్పరి. శ్రీ కొణకంచి చక్రధరరావుపంతులుగారు ఆంధ్ర, హిందీ, ఉర్దూ భాషలయందు గొప్ప రచయిత, వక్త. ఆయనగారు తెనిగించిన "దాసబోధ" గొప్ప వేదాంత గ్రంథము. వారి యితర గ్రంథములను వెనుకటి పుటలలో చూడ నగును. శ్రీ మాదల వెంకటస్వామి భక్తిపరుడగుటవలన 'రుక్మిణీ కల్యాణ' మను ద్విపద కావ్యమును అనిగళ్ళపాడు గ్రామ కాపురస్థులైన శ్రీ ఉండెమొదలు వెంకయ్య, శ్రీ ఏజండ్ల వెంకటస్వామిగార్లచే రచింప జేసి, ముద్రణచేయించిరి. ఇది వారి సాహిత్యాభిలాషకు నిదర్శనము. గ్రంథాలయ పక్షమున లిఖిత మాస పత్రిక నడుపబడుటవలనను, చర్చా సంఘము ద్వారాను యువకులు పెక్కుమంది చక్కని వ్యాసములు

ర్వాయుటలోను, యుపన్యాసములు గావించుటలోను నిర్దుష్టముగా భావప్రకటనచేయగల శక్తి సామర్థ్యములు సంపాదించగలిగినారు. గ్రంథాలయమందు 22-3-1932 పల్నాటికవులలో నొకరైన శ్రీ కన్నెకంటి ప్రభులింగాచార్యులుగారిచే అష్టావధానము జరుపబడెను. వీరి కవిత్వమందున్న అనర్గళ ధారాప్రవాహము, అద్భుతమేధాశక్తి పలువుర నాకర్షింపజేసెను. శ్రీ చిట్టాపూరి నాగభూషణాచార్యులుగారు వీరభద్ర గ్రంథమాలస్థాపించి 1. ఆదివాసులు, 2. పంచాయతీరాజ్యము, 3. విజయధ్వజి, 4. పంచాయతీపరిపాలనము, 5. పంచాయతీ అకౌంట్లు-ఆడిట్ మాన్యుయల్ గ్రంథములరచించి ప్రకటించుటయేగాక తమ 'పంచాయతీరాజ్యం' పత్రికలో శ్రీ చక్రధరరావుగారు రచించిన టాల్‌స్టాయి లజపతిరాయ్ భగవత్‌గీతానువాదము ధారావాహికముగ ప్రకటించిరి.

మరియు శ్రీ నాగభూషణాచార్యులుగారు 1950 లో మంగళగిరి సామీప్యమున తత్వానందశిల్పాశ్రమము 1962లో ఓరియంటల్ హైస్కూలును స్థాపించిరి. 1953 సంవత్సరమునుండి 'పంచాయతీరాజ్యము' ను 1969 నుండి 'విశ్వశిల్పి' అను మాసపత్రికను ఎడిటర్ అండ్ పబ్లిషరుగ నుండి నడుపుచుండిరి.

కలియుగద్రోణ, కలియుగభీమ ప్రొఫెసరు నాగేశ్వరరావు గారిచే 7-6-1932 బాణా విద్యాప్రదర్శనము. శాండోఫీట్సు చేయబడెను. వారి విద్యాకౌశలము యువకులందు చైతన్యముకలిగించి వ్యాయామ క్రీడలందుత్సాహము జనింపజేసెను.

నాటకప్రదర్శనములు :—

50 సంవత్సరములక్రితము ఈ గ్రామమందు ఒక నాటక సమాజము స్థాపించబడెను. శ్రీ పల్లికూన నరసింహంగారి డైరెక్షన్‌క్రింద

నాటకప్రదర్శనములు వారమునకొకసారి జరుపబడుచుండెడివి. చుట్టుపట్ల గ్రామములనుండికూడ ప్రేక్షకులు యెక్కువగావచ్చి నాటకములనుచూసి యానందించెడివారు. ఆనాటి యువకులందరు నాటకములరిదు పాల్గొనిరి. దాదాపు 25 సంవత్సరములు యీ సమాజము నిర్విఘ్నముగా ప్రదర్శనల నిచ్చినది. శివాలయ ఆవరణయందు ఒక నాటకశాల నిర్మాణము గావింప బడెను. 'నరకాసురవధ' 'కనకతార' 'గయోపాఖ్యానము' 'హరిశ్చంద్ర' 'కృష్ణరాయబారము' బహుజనామోదముపొందిన వీరి నాటకములు. సర్వశ్రీ అనుముల రామగోవిందశర్మ, జంపాని లచ్చయ్య, చిట్టూరి వీరభద్రయ్య కొణకంచి పురుషోత్తమరావు, అనుముల వెంకట్రామయ్య, కందుకూరి వెంకటప్పయ్య, మొదలగువారు నటకులుగానుండిరి. శ్రీ అనుముల సుబ్బయ్యగారి బకాసురునిపాత్ర, కొణకంచి జోగయ్యగారి భీమపాత్ర పల్లికూన నరసింహంగారి స్త్రీ వేషములు యిప్పటికిని కనులకు కట్టినట్లుగా నుండి జనుల హృదయములందు హత్తుకొనిపోయినవి. ఆ రోజులలో బెజవాడయందు మైలవరం ధియేటరువారి నాటకప్రదర్శనములు, సురభి నాట్యమండలివారి నాటకప్రదర్శనములు సుప్రసిద్ధములు. సినిమాలు అప్పటికి ప్రచారమునలేవు. ఆనాడు భారతీయ సాంస్కృతిలో నాటకము, బుఱ్ఱకథ పురాణము, హరికథ, తోలుబొమ్మలాట, వీరి భాగవతములు బహుళ ప్రచారము గాంచినవి. ఒక్కొక్క నాటకము ఒక్కొక్క ప్రత్యేకస్థానము వహించి ఒక్కొక్క నాటకసమాజమునకు పేటెంటుగా నుండెడిది. 1928 వ సంవత్సరమువరకు సినిమాలు మూవీసుగా నుండెడివి. ఒకరు కథను డైరెక్టుచేయుచు చెప్పుచుండెడివారు. పెద్దల సాంప్రదాయము ననుసరించి నాట్యకళాభిమానులు కొందరు 1938-39 సంవత్సరములలో యీ గ్రామమందు 'వరవిక్రయము' 'చింతామణి' 'పతితపావన' నాటక ప్రదర్శనములు గావించిరి. ఈ గ్రంథరచయిత ముఖ్యపాత్రధారిగా నటించిన

'పతితపావన' యను సాంఘికనాటకం యీ గ్రామమునందేగాక జగ్గయ్యపేటనందును ప్రదర్శింపబడెను. ప్రజలయందు అస్పృశ్యతానివారణ మధ్యపాన నిషేధముల ప్రచారమునకు యీ నాటకము మిగుల యుపకరించెను. 'వరవిక్రయ' నాటకమందు శ్రీ చింతలపాటి లక్ష్మీనరసింహం 'లింగరాజు శింగరాజు' పాత్ర 'పతితపావన' నాటకమునందు శ్రీ దీవి వాసుదేవాచార్యుల 'స్వాముల' వారిపాత్ర శ్రీ ముక్కామల సుబ్బారావు 'శిష్యుని' పాత్ర 'చింతామణి' యందు శ్రీ నేలంభట్ల శ్రీరాములు 'భవానిశంకరు' ని పాత్ర శ్రీ చీదెళ్ళ భగవానుశాస్త్రి 'చింతామణి' పాత్ర, శ్రీ అసుముల వెంకటరామయ్యగారి 'బిల్వమంగళు' ని పాత్ర ముఖ్యముగా మరపురానివి.

జాతీయ ఆరోగ్య శిబిర మహోత్సవము 1935 :—

ప్రపంచమున ప్రజారోగ్యము మానవకళ్యాణమున కత్యంతవసరమని గుర్తించి జనసముదాయములో ఆరోగ్యప్రచారము సలుపుట ముఖ్య కర్తవ్యమని తలచి యీ గ్రామమున జాతీయ ఆరోగ్య శిబిరోత్సవము 1935 సంవత్సరములో అనేక కార్యక్రమములతో జరుపబడి, జనులలో ఆరోగ్యసూత్రముల పాటించుటయందు శ్రద్ధాసక్తులు కలుగజేసిరి. శ్రీ కాకుమాను పిచ్చయ్యచౌదరి అధ్యక్షులుగను, శ్రీ నకరికంటి విశ్వనాధశ్రేష్ఠి ఉపాధ్యక్షులుగను, డా॥ సి. అనసూయ కార్యదర్శిగను, శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావు జాయంట్ శెక్రటరీగను, శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి కోశాధ్యక్షులుగను, 16 మంది సభ్యులతో యుత్సవ కమిటి యేర్పడెను. వారం రోజులు 24—11—1935 నుండి ప్రతి దినము ఉదయము ఆరోగ్యసూత్రములు బోధించు పతాకములతో నగర సంకీర్తన గావింపబడెను. ఆరోగ్య ప్రదర్శనము, శిశుప్రదర్శనము, పశుప్రదర్శనములు యేర్పాటుచేయబడెను ఆరోగ్యకరమైన పసిబిడ్డలను,

పశువులను పరీక్షించి బహుమతుల నొసంగుట, మాత్యత్వము, శిశుపోష ణము, అంటువ్యాధులు, మత్తుపదార్థములు. మధ్యపాననిషేధము మున్నగు విషయములపై యుపన్యాసములు, వ్యాయామక్రీడలందు పోటీపరీక్షలు, ప్రథమచికిత్స, బాలబాలికలచే ఆరోగ్య నాటక ప్రదర్శనములు ఏర్పాటు గావింపబడెను. ఈ యుత్సవములకు రు 33–14–9 ఖర్చు కాబడెను. శ్రీమతి అట్లూరి శీతమ్మ (ఉణయ భాషాప్రవీణ, జిల్లాబోర్డు మెంబరు), డా॥ మిస్. ఆరోగ్యమ్మ (జిల్లా వుమన్ మెడికల్ ఆఫీసరు), ఆర్. వీరా స్వామయ్యర్ (వెటర్నరీ సర్జన్) యీ యుత్సవములందు పాల్గొనిరి. ఇదేవిధముగా 1936 వ సంవత్సరమునందు వివిధ కార్యక్రమములతో యీ ఉత్సవములు నిర్వహింపబడెను. ఈ యుత్సవముల ఫలితముగా ప్రజ లందు పారిశుద్ధ్య అంతరాత్మ పరిపుష్టిచెందెను.

సన్మానోత్సవములు :–

'పంచాయతీరాజ్యం' త్రికాసంపాదకులు, 'ప్రాచ్య ఉన్నత పాఠశాల' 'తత్వానంద శిల్పాశ్రమ' స్థాపకులు, గ్రంథకర్తయునైన శ్రీ చిట్టూరునాగభూషణాచార్యులుగారికి 1–4–1964 న కొణకంచి, బండి పాలెం పౌరులచే సన్మానోత్సవము గావింపబడినది.

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచు' గ్రామస్తుల గౌరవాభిమానములనుపొందిన శ్రీ రాపర్ల జనార్దనరావుగారికి ది 4–11–1968 న గురుపూజా మహోత్సవము జరుపబడినది. పాఠశాల కమిటి అధ్యక్షులు శ్రీ నలబోతు రామనాధంగారిచే వీరికి సన్మానము చేయ బడినది.

ఉన్నత పాఠశాలయందు దీర్ఘకాలము పనిచేసి పాఠశాలాభి వృద్ధికి సేవచేసియున్న కమిటీ కార్యదర్శి శ్రీ కొనకంచి వెంకటేశ్వర

రావుగారి షష్టిపూర్తి మహోత్సవము ది17-1-1970 న ఉన్నత పాఠశాల యందు రిటైర్డు ప్రధానోపాధ్యాయులు శ్రీ చెరుకుపల్లి వెంకటప్పయ్య గారి అధ్యక్షతను జరుపబడినది.

కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభా సభ్యులు శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారి షష్టిపూర్తి ఉత్సవము ది 31-10-1970 న కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారి అధ్యక్షతన మిక్కిలి వైభవముగా జరిగినది.

సంస్మరణ దినోత్సవము :—

ఉన్నత విద్యాలయ భవనదాత కీ॥ శే॥ నలబోతు రామనాధం గారి సంస్మరణ దినోత్సవము ది 29-1-1971 తేదీన గ్రంథాలయ భవనమునందు జరుపపడినది.

గురుపూజ :—

ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కొనకంచి వెంకటేశ్వర రావుగారి పదవీవిరణ సందర్భమున ది10-4-1971 న 'గురుపూజ' ఉత్సవము కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యమ్ వెంకటస్వామి అధ్యక్షతను కడు జయప్రదముగా జరిగినది.

శ్రీ అనుముల రామగోవిందశర్మ, శ్రీ కాకుమాను పిచ్చయ్య గార్ల వర్ధంతోత్సవములు, శ్రీ కొణకంచి చక్రధరరావుగారి జన్మదినోత్సవములు ఒకటి రెండు పర్యాయములు జరుపబడినవి.

కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజము కన్వీనర్ శ్రీ సాతులూరి రాఘవయ్యగారి ఆధ్వర్యమున 1959 సంవత్సరమున తోటచెర్ల గ్రామమున యువకుల శిక్షణశిబిరమును కొణకంచి ఉన్నతపాఠశాలయందు మహిళా శిక్షణ శిబిరమును 10 దినములు నిర్వహింపబడెను. సమాజ కార్యక్రమ

ములు యువతీ యువకులందు సాంఘిక సేవానిరతిని ప్రోత్సహించెను. విద్యార్థినుల శిబిరమునందు శ్రీ ఆర్. వల్లభనేని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగను, శ్రీమతి రసవిహారీదేవి చీఫ్‌కాంప్‌ఆఫీసరుగవ్య వహరించిరి. మరియు శ్రీ రాఘవయ్యగారి యాజమాన్యము పటమటయందు విద్యార్థుల, యువజనుల సాంఘిక సేవాశిబిరము 1960 మే మాసమున నిర్వహింప బడెను. అందు యీ గ్రామయువకులు కొణకంచి మురళీకృష్ణారావు నెల్టెం వీరయ్య, నెల్టెం వెంకటేశ్వర్లు, మరికొందరు పాల్గొనిరి. అందు గురుప్రసాదరావు వ్యాయామోపాధ్యాయుడు శిబిర నిర్వాహకులలో నొక రుగనుండిరి.

ధర్మప్రతిష్ఠాపనలు – జాతీయ నాయకుల విగ్రహములు

గాంధీజీ :–

ఈ విగ్రహమును గాంధీ మైదానమునందుగల విశాలమైన వేదికపై 30–1–1949 న గ్రామ కాంగ్రెస్ సంఘముచే ప్రతిష్ఠించబడినది. దాత– శ్రీమతి కనగాల తిరుపతమ్మగారు. సర్దారు గొల్లపూడి శీతారామశాస్త్రి గారిచే ఆవిష్కరణచేయబడెను. విగ్రహము క్రిందనున్నదిమ్మెకు నాలుగు పైపులను గాందీజీ సూక్తులతో నున్న శిలాఫలకములను తాపటముచేసిరి.

సుభాస్ చంద్రబోస్ :–

ఈ విగ్రహము 26–1–1950 న .శ్రీ సాతులూరి రాఘవయ్య గారి కృషివలన రిపబ్లిక్ స్తూపము ప్రక్కన స్థాపించబడినది. దాత – శ్రీ సామినేని నరసయ్యగారు. ఇది సాతులూరి రాఘవయ్యగారి యింటి డాపులో నెలకొల్పబడినది.

ఆ చా ర్య ర ం గా :—

వ ర్తకుల బజారున కూడలి స్థలమునందు కృషిక్‌లోక్‌పార్టీ వారి ప్రోత్సాహమున ఇది స్థాపించబడినది. దాత – శ్రీ నకరికంటి వెంక టేశ్వర్లుగారు. 1952 వ సంవత్సరమున శ్రీ గౌతు లచ్చన్నగారిచే ఆవి ష్కరించబడినది.

ప్ర కా శ ం ప ం తు లు :—

ఇది రజకుల వీధి చివరన మంచినీళ్ళ బావి ప్రక్కన యున్న వేదికపై రజకులసహాయముతో స్థాపించబడెను. ప. కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి, పంచాయతీకోర్టు ప్రెసిడెంటు శ్రీ అనుముల రామగోవింద శర్మగారిచే 7–3–1952 న దిమ్మ శంకుస్థాపనచేయబడెను. ఈ విగ్రహ దాతలు :— డా॥ కె. హెచ్. జి. కృష్ణమూర్తిగారు, సర్వశ్రీ తులసి గోపయ్య, సంగెపుచినగోపయ్య, లింగగిరి పిచ్చయ్య, గూడెప్రబ్రహ్మయ్య, కోడి తిరుపతయ్య, పిడతల నరసయ్య, గుగ్గిళ్ళ నాగయ్య, ఐనంపూడి రాములు, రాధారపు బసవయ్య, రాచకొండ చినవెంకటేశం, బాడిశ బస వయ్య, తులసి కోటయ్య; స్త్రీలు : శ్రీమతులు నేలూరి వీరమ్మ, పులగం పిచ్చమ్మ, వీరగంధం వేణమ్మ. 9–2–1954 న ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌ॥ నీలం సంజీవరెడ్డిగారిచే విగ్రహ ఆవిష్కరణ గావింప బడినది.

గాంధీజీ (హరిజనపల్లె) :—

ఇది మాదుగులు నివసించు పల్లెయందు శ్రీ కక్కెర భద్రయ్య గారి సహాయముతో హరిజనులు విరాళములు ప్రోగుచేసి గాంధీజీ విగ్రహ ప్రతిష్ఠచేసిరి. ఆవిష్కరణ మహోత్సవము 1960 వ సంవత్సరమున

కేంద్ర జలవిద్యుత్చ్ఛాఖామాత్యులగు డాక్టర్ కె. యల్. రావుగారిచే గావింపబడెను.

ఈశ్వరమ్మ స్తంభము (హరిజనపల్లె):—

మాదుగులు నివసించు పల్లె మధ్యభాగమున శ్రీ కాకుమాను జయరామయ్యగారిచే నిర్మించబడిన వేదికపై కలదు. దీనిని డక్కల వారు పల్లె సంక్షేమము నుద్దేశించి స్థాపన చేసిరి.

గాంధీ మైదాన వేదిక:—

విశాలమైన యీ వేదిక గ్రామమధ్యమున ఆంధ్రకేసరి భవన మునకెదురుగా శ్రీ శివకోటి వెంకటగురునాధంగారి ద్రవ్యసహాయమున వారితండ్రి పిచ్చయ్యగారి స్మారకార్థము నిర్మాణము చేయబడినది. ఇది 4-1/2 అడుగులఎత్తు, 40 అడుగులపొడవు, 15 అడుగుల వెడల్పుగలిగి షహబాద్రాళ్ళ పరచబడియున్న వేదిక. దీనిపై ననే జాతీయస్థూపము, ఈశ్వరమ్మ స్తంభము గాంధీజీవిగ్రహము కలవు.

చలివేంద్ర భావి:—

విజయవాడ - హైదరాబాద్ రోడ్డుపై పై రేటుబస్సులు నడుప బడుచున్నకాలమున విజయవాడ కాపురస్థుడు పై రేటుబస్సుఓనరు సోదా గర్ అబ్దుల్ గఫూర్సాహెబ్గారి ధర్మపత్ని జీనతున్నిసాబేగంసాహెబా గారు పాలంకి సుబ్బయ్య ప్రోత్సాహమున ప్రయాణీకుల సౌకర్యార్థం నాగ వరపువాగువొడ్డున కొణకంచిఅడ్డరోడ్డునానుకొని యీబావిని త్రవ్వించెను. ది 10-6-1927 న యీ ధర్మప్రతిష్ఠాపనము జరిగెను. చలివేంద్రకు యీ బావినీరు సప్లైచేయబడుచున్నది.

గాంధీజీ విశ్రాంతి మందిరము :—

విజయవాడ – హైదరాబాద్ రోడ్డుప్రక్కన కొణకంచి అడ్డ రోడ్డు కలియుచోట ప్రయాణీకుల సౌకర్యమునిమిత్తము శ్రీ కనగాల కోటయ్యగారు ధర్మముగానొసంగిన 2 సెంట్ల స్థలమునందు పంచాయతీ వారిచే గాంధీజీ శతజయంతుత్సవచిహ్నముగా యీ మందిరము నిర్మాణము చేయబడినది. ది 22–10–1969 న ప్రముఖ కాంగ్రెస్‌వాది జయంతిపురం రాజ శ్రీ వాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాద్‌గారిచే యీ మందిర శంఖుస్థాపన గావింపబడినది. దాత బండిపాలెం వాస్తవ్యులు జాతీయాభిమాని, వైశ్యకులాగ్రణి శ్రీ రేపాల శేషయ్యగారు ఇందు వేసవికాలమున లోకల్ పంచాయతీవారిచే చలివేంద్రము నడుపబడుచున్నది.

సంఘ సంస్కరణోద్యమము

పూర్వము సాంఘిక వ్యవస్థలో ముఖ్యముగా బ్రాహ్మణులందు రజస్వలానంతర వివాహము, విధవ వివాహము నిషేధములుగా పరిగణింపబడెడివి. 14 సంవత్సరముల లోపు వయస్సుగల బాలికలకు, 18 సంవత్సరముల లోపు వయస్సు గల బాలురకు వివాహములు చేయుట నేరముగా శారదా బిల్లు పార్లమెంటునందు పాస్ చేసినపుడు మూకఉమ్మడిగా నై జాము ప్రాంతమునకు, ప్రాఁచివారి వలసల ప్రదేశములకు జనులు తరలివెళ్ళి చట్టము బారినుండి తప్పించుకొనుటకు మార్గాంతరము యాలోచించి వేల సంఖ్యలో ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డలకు సైతము బాల్య వివాహము లొనర్చిరి. ఆ చట్టము నమలుచేయుటకు యీ గ్రామమున శ్రీ అనుముల రామగోవిందశర్మ, శ్రీ కొణకంచి చక్రధరరావుగార్లు ప్రచారముగావించి బాల్యవివాహముల నరికట్టించిరి. బ్రాహ్మణులందు రజస్వలానంతర వివాహముచేయుట తప్పుకాదనియు విధవ వివాహములు

సంఘక్షేమమునకు మంచిదని ప్రజలను ప్రోత్సహించి కమ్మవారిలో ఒకటి రెండు విధవ వివాహములను జరిపించగలిగిరి. జాతరలందు దేవతలకు మేకలు, గొఱ్ఱెలు బలియిచ్చి బహిరంగముగా హింసాకాండ ప్రోత్సహించుట, మానవ నాగరికతా లక్షణము కాదని తలచి ఆర్యసమాజమువారు పెనుగంచిప్రోలు తిరుపతమ్మ గుడివద్ద సత్యాగ్రహముసల్పి జంతుబలి నివారింపగలిగిరి. ఆ విషయము యాదర్శముగా తీసుకొని శ్రీ అనుముల రామగోవిందశర్మ ఈ గ్రామమందు ప్రతిసంవత్సరము విజయదశమినాడు శమీపూజ యుత్సవమున మేకను పారువేటకు వదలినపుడు బలిమై చేచిక్కించుకొని చంపు ఆచారమును ప్రతిఘటించి సత్యాగ్రహము నొనర్చి 1932 ష సంవత్సరమున యీ మూఢాచారమును తొలగించుటలో కృత కృత్యులైరి. అప్పటినుండి నేటివరకు పారువేటయందు జంతుబలి నివారింపబడుట మంచి సాంప్రదాయముగా నెలకొనుటకు కారణమైనది.

పెనుకబడిన జాతులందు చిత్తాటలు, చదువుకొనినవారిలో పేకాటలు, వృధా కాలక్షేపములు ప్రబలుటగాంచి గ్రంథపఠనమునగాని శారీరక పరిశ్రమతోకూడిన వృత్తియందుకాని, వ్యవసాయమందుగాని కాలమును సద్వినియోగపరచవలెనని సోమరితనములేని ఉత్తమ పౌరులుగా గ్రామస్తులు రూపొందవలెనని కాంక్షించి గ్రామమునసబ్ శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు తన పలుకుబడి అధికారదర్పము నుపయోగించి, చీట్లపేకలు, చిత్తాటలు, జూదములనాడువారిని సంఘ వ్యతిరేకశక్తులుగా పరిగణించబడునట్లుచేసెను. వారి దృష్టిలో పడినచో యిట్టివారలు కఠినముగా శిక్షింపబడెదరని భయముండెడిది. మరియు వీరిని ఒక నేరము చేసినవారలుగా ప్రజలు భావించెడివారు. ఆనాటి సంఘ కట్టుబాట్లు నేడు సడలిపోయి సంఘమునందిట్టి దురాచారములు యథేచ్ఛగా కొనసాగుట సమాజ సంక్షేమమున కెటుల దోహదకారియో తెలియకున్నది. బహుశ

యిట్టి యాచారములు నేటి నాగరికతాప్రభావమని చెప్పవచ్చును. ఎవరికి వారు ఆత్మవిమర్శను చేసుకొని వ్యక్తిత్వమభివృద్ధి పరచుకొనుటకుగాని సమాజ శ్రేయస్సు కొరకుగాని యిట్టి దురలవాటులు హానికరములని గుర్తించి నడుచుకొనుట భవిష్యత్తుకలిగిన పురోభివృద్ధిగాంచవలసియున్న ప్రతియువకుని కర్తవ్యమని భావింపబడెను.

పెండ్లిండ్లందు, ఉత్సవములందు, పండుగలందు, వేడుక కొరకు బాణసంచాకాల్చుట యాచారముగ వచ్చుచున్నది. దీపావళిపండుగ నాడు ధనవంతుల పిల్లలు బాణసంచా కాల్చుచూ వినోదించుచుండ పేద పిల్లలు తల్లిదండ్రులమారాముచేసి కొట్టు, తిట్లకుగురియై హింసపొందుట, డబ్బు దుబారాగా ఖర్చుచేయుట సమాజమందు దుష్టమైన సంఘాచారమని గుర్తించి అట్టిదానిని మాన్పించినచో ఆ డబ్బుతో బీదప్రజల నుద్ధరించుటకు సహాయపడవచ్చుననిచెప్పిన గాంధీగారి ఆదేశానుసారము 1932 సంవత్సరమున శ్రీయుతులు అనుముల రామగోవిందశర్మ, కొణకంచి వెంకటేశ్వరరావుగార్లు, మరికొందరు యువకులు ప్రచారముచేసి యీ గ్రామమున దీపావళిపండుగరోజున ఒక్క యింటిలోకూడ బాణసంచా కాల్చకుండ చేయగలిగిరి. మరియు గుండబోయినపాలెం, బండిపాలెం, పోచంపల్లి, గౌరవరం గ్రామములలోకూడా యీ విషయముగూర్చి ప్రచారముచేసిరి. అట్లు కొన్ని సంవత్సరములు యీ ఆచారము పాటించబడుట ఆదర్శ గ్రామమని పిలువబడుటకు మచ్చుతునకలని భావింపనగును.

మద్యపాన నిషేధము, హరిజనులకు యిండ్లలో భోజనము లిడుట, వారొనర్చు టీ పార్టీలకు వెళ్ళుట, పైవేటు మరియు పబ్లిక్ బావులలో స్వేచ్ఛగా నీరు తెచ్చుకొనుటకు అనుమతించుట, దేవాలయ ప్రవేశము మున్నగు హరిజనోద్ధరణ విషయమందు శ్రీ అనుముల రామగోవింద

శర్మగారు, యితర కాంగ్రెస్ సభ్యులు సనాతనుల నెదిరించి సంఘసంస్కరణము గావించుటలో సత్ఫలితములను సాధించిరి.

సాంఘిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు

[1920 అర్ధ శతాబ్దమునకు ముందు]

పూర్వపు పరిస్థితులను తెలిసికొనుటకు చదువరులు కుతూహల పడుట సహజమని భావించి అర్ధశతాబ్దము క్రిందనున్న సాంఘిక - ఆర్థిక - పరిస్థితుల నివేదించెను. కుల మతాచారము లందలి భేదములు హెచ్చుగానుండినను సంఘ జీవనము సౌమ్యముగా సామరస్యపూర్వకముగా జరుగుచుండెడిది. ఉమ్మడి కార్యక్రమములు ఐక్యతతో నిర్వహింపబడెడివి. పీర్ల పండుగ ఉత్సవములందు హిందువులు, దసరా ఉత్సవమునందు మహమ్మదీయులు పాల్గొనుచు, విచిత్ర వేషధారణ చేయుచు, చందాల నొసంగి, మతభేధమును పాటించక, సోదరభావమున, పరస్పర సహకారముతో మెలగెడివారు. వేరు, వేరు కులములవారు "బావా! మామా! నాయనా!" అను సంబోధనలతో బంధువులట్లు ప్రియభాషణచేయుచు సహకార సద్భావముల మెలగెడివారు. గ్రామములందు తగాదా లుద్భవించినపుడు పెద్దమనుష్యుల పంచాయతీ తీర్పు లేదా ప్రమాణముచేయు పద్ధతికి కట్టుబడి వాటిని పరిష్కరించుకొనెడివారు.

అగ్రకులజులనబడు బ్రాహ్మణులందు భక్తి గౌరవముల చూపెడివారు. కులవృత్తి నవలంభించుట శ్రేయోదాయకమని భావించెడివారు. వృత్తి గౌరవముండెడిది. ఒక వృత్తివారు మరొక వృత్తివారితో పరస్పరము సహాయము నందజేసుకొని ఒక విధమైన బాధ్యరుశిష్ట మవలంభించెడివారు. కుమ్మరి, చాకలి, వడ్రంగి, సాలె, మాదిగ, మాల, వృత్తుల వారు ఒకరికొకరు ప్రతిఫలము ధాన్య, ద్రవ్యరూపములుగ లేకనే వృత్తి

రూపముగా సహాయమొనర్చుకొనెడివారు. ఎవరి వృత్తులలోవాళ్ళు స్వయం పోషకముగా యుండుటచే వృత్తిపై రుధ్యముకాని పోటీలుకాని లేకుండెను. వ్యవసాయదారులు భూమాతనునమ్ముకొని కష్టించి సేవ్యమొనర్చి వచ్చిన ఫలసాయముతో తృప్తిపడెడివారు. రసాయనికపుఎరువుల వాడకము క్రిమికీటకాదులకు మందులుచల్లుట మొదలగు ఆధునిక వ్యవసాయపద్ధతులు తెలియవు. పైరు పెరుగుదలను గాలిపాటుకు, పైపేచ్ఛకు వదిలెడివారు. కిరసనాయిలు బుడ్డిదీపములు, ఆముదపు ప్రమిదల మిళుకు, మిళుకుమనుచున్న గ్రుడ్డివెలుతురుతో కాలక్షేపము చేసెడివారు. వేళకు వచ్చిన అతిథులకు, అన్నార్తులకు అన్నదానముచేయుట పరమపవిత్రమైన ధర్మముగా పాటింపబడుచుండెడిది. ఎక్కువ ధాన్యము తక్కువ ధరలకు లభించెడివిగాపున మృష్టాన్నభోజనములతో విందులు సమారాధనలు జరుపుచుండెడివారు. హరిజనులపట్ల అస్పృశ్యత పాటించెడివారు కాని పరపీడనము మృగ్యము. అధికారుల జులుము పెట్టిచాకిరీలుండెడివి. హరిజనులకు దేవాలయములందు ప్రవేశ మిచ్చెడివారుకాదు. పబ్లిక్ బావులందు సైతము నీళ్ళు తోడుకొనుట కంగీకరించెడివారు కాదు. గ్రామమధ్యమున హరిజనులు నివసించుట నిషేధము. ధరవరలు చాల మందముగానుండెడివి. కరెన్సీకంటె నాణెములు ఎక్కువగ వాడుకలోనుండెడివి. పెండి రూపాయలు (తులము బరువుగలవి , పెండివి అర్ధరూపాయలు, పావలాలు, నికిల్‌లోహపు అణాలు, రాగి కానులు, పైసలు చలామణిలో నుండెడివి. ధాన్యము ధర నూరు రూపాయలకు 3 పుట్లు. జొన్నలు ఒక రూపాయికి 8 మానికెలు. పెసలు, కందులు ఒక రూపాయికి 6 నుండి 8 మానికెలు. వేరుశనగ పుట్టి ఒకటికి 9 రూపాయల నుండి 11 రూపాయలు. నేయి ఒక రూపాయికి 3 సోలలు, మానెడు. బంగారు సవరను 13 రూపాయలు. మిల్లు వస్త్రములు గ్లాస్కో చీర 3 రూపాయలు. కిరసిన్

డబ్బా 3 రూపాయలు. భూమి ఎకరము 1 కి 20 - 200 రూపాయలవరకు. వడ్డిరేటు రు 100 కి నెలకు 1 రూపాయికి మించివుండెడిదికాదు. పైర్పేటు పెట్టుబడిదారులు గ్రామమునకు ఒకరిద్దరే. ఈ గ్రామమున శ్రీయుతులు నకరికంటి వెంకయ్య, కాకుమాను పిచ్చయ్యగారలు ముఖ్య పెట్టుబడిదారులు. ఈ తాలూకాయం దంతటనూ గ్రామగ్రామమున నీలితొట్టీలు వెలసినవి. కాని ఈ గ్రామమున ఒకటియు కాన్పించదు. నీలిపంట హెచ్చుగా నుండుటవలన నీలిమందు పరిశ్రమవ్యద్ధిగాంచినది. ప్రత్తి, మిర్చి వాణిజ్య పంటలలో ముఖ్యమైనవి. ఈ తాలూకా ఆ రోజులలో ప్రత్తి పంటకు ప్రసిద్ధి. గుంటూరు ఆనాడుకూడా వాణిజ్యపంటలకు మార్కెటింగ్ సెంటరు.


బండిపోటు దొంగతనములు, అగ్నిభయములు హెచ్చు. నేరస్థులకు బండకొయ్య శిక్ష, ఎండలో నిలబెట్టుట, బహిరంగస్థలములందు శిక్షలు విధించెడివారు. పంచాయతీబోర్డులు లేనందున యెన్నికలు లేవు. పార్టీలులేవు. వీధి వీధికి పెద్దమనుషుల నెన్నుకొని గ్రామమునకు సంబంధించిన అన్ని వ్యవహారములు చక్కబెట్టుకొనెడివారు. సాముదాయిక సహకారమున సంస్థలు నెలకొల్పుట, పోషించుట జరుపబడెడిది.

వైద్యసదుపాయముతక్కువ. నాటువైద్యులు శ్రీయుతులు సాతానికులస్థుడు తిరునగరి అచ్చయ్య. పూజారి పల్లి కూన పుల్లయ్య యీ గ్రామమున వైద్యసేవ చేసెడివారు. అచ్చయ్య హస్తవాసి మంచిదని ప్రతీతి. శ్రీ నకరికంటి వెంకయ్యగారు రోగనిర్ణయమున నిష్ణాతులు మూఢనమ్మకము లెక్కువగానుండుటచే మశూచి, కలరా వచ్చినపుడు కూడ భూతవైద్యులచే బాగుచేయించెడివారు. కుష్ఠువ్యాధిగ్రస్థులు అప్పటిలో యీ గ్రామమున పెక్కురుండుట దురదృష్టకరమైన విషయము. కలిగినవారిలో స్త్రీలు, పురుషులు బంగారపునగలను వెనుకబడిన జాతుల వారు వెండి ఆభరణములను ధరించెడివారు. చేతులకు బంగారపు ముర

గులు, దండకడియములు మెడలందు గొలుసులు, పురుషులుకూడ ధరించుట ఆచారముగానుండెడిది. జుట్టున క్రాపింగ్‌లులేవు. తలపై పుచ్చడము డి. ఘోస్పాదమంత వెంట్రుకలు కల్గియుండెడివారు. దుస్తులు మర్యాదకరముగను హుందాగాను ఆంధ్రుల ప్రత్యేకతనుసూచించు చొక్కా, ధోవతి, ఉత్తరీయములు ధరించెడివారు. కొందరు తలపాగాలు నుంచుకొనెడివారు. సంగీత సాహిత్యపరులను గౌరవముతో నాదరించెడివారు. తెలుగు అంకెలు ౧ ౨ ౩ ౪ ౫ ౬ ౭ ౮ ౯ ౦ వాడుకలోనున్నవి. కానులయెరుసు మణుగులఎరుసు వీధిబండ్లలో విధిగా నేర్పెడివారు. ఉదా:- రు ౧౪-౪ వర్తకులు లెక్కలన్నియు కానుల యెరుసులో వ్రాయుచుండెడివారు. గొలుసుకట్టు తెలుగువ్రాతకు గణ్యతహెచ్చు.

ఈ గ్రామాభ్యుదయమునకు పాటుబడినవ్యక్తులు సర్వశ్రీ కాకాని వెంకటరత్నం, సుంకర నరసింహ్వం, చెరుకుపల్లి వెంకటప్పయ్య, దర్భా వెంకట్రామయ్య (విద్యాశాఖ ఇన్‌స్పెక్టరు), పండిత దూపాటి వెంకటరమణాచార్యులుగార్ల ప్రభావము ప్రత్యేకాభిమానము విస్మరించతగినవికావు.

168B



కీ॥ శే॥ కాకుమాను పిచ్చయ్య చౌదరిగారు


వక్షితతో గ్రామమున్సబ్ & నందిగామ మ్యూనిసిపాలిటీ అధ్యక్షులుగా
వ్యవహరించిరి.



కీ॥ శే॥ కొణకంచి చక్రధరరావుగారు

ఈ గ్రంథకర్త - త్రిభాషా పండితులు

1688



కీ॥ శే॥ కొనకంచి పురుషోత్తమరావుగారు

భగవద్భక్తుడు – రచయిత పితృపాదులు



కీ॥ శే॥ చిత్తూరు వీరభద్రయాచార్యులుగారు

శిల్పి – శివపూజాదురంధరులు

[వీడవ భాగము]

WHO'S WHO

ప్రముఖ వ్యక్తులు

కాకువాను పిచ్చయ్యచౌదరిగారు

1888 వ సంవత్సరప్రాంతమున వీరు జన్మించిరి. గ్రామమున నబు రామయ్యగారికి ఈయన ప్రథమపుత్రుడు ఒకదిశిస్తు జాయింటు భాగములలోనిది విడదీసి చెప్పవలెనన్న కర్ణముగారు రావలెననిచెప్పే మున్సిఫ్‌లు యిప్పటికీ యెంతోమంది పున్నారుకాని ఆకాలములో పిచ్చయ్యగారికి పట్టానెంబర్లు, సర్వేనెంబర్లు యెవరి కెంతపొలమున్నది అంతా కంఠస్తముగానుండెడిది. ఇంత తెలివితేటలను స్వయంకృషిచేత సంపాదించుటవలననే ఆయన నందిగామతాలూకాలోనేగాక జిల్లాయందున్న మున్సిఫ్‌లలో సమర్థుడైన మున్‌సిఫ్‌గా పేరుగాంచినాడు. తన బాధ్యతను నిర్వర్తించుటలో పై అధికారులనుండి ప్రశంసలు, గౌరవాన్ని బహుమానములు పొందియున్నారు. చాలాసార్లు వారు క్రొత్తగా వుద్యోగానికివచ్చిన రోజులలో పింగళి నామసంవత్సరమున గరుడాచలము బిళముల బండి పోటుదొంగలను పట్టుకొనుటలో మున్‌సబుగారు చాలాధైర్యంగాను, చాకచక్యముగను ప్రవర్తించారు. అప్పుడు వీరికి ఒక తుపాకినిగూడ ప్రభుత్వంవారు బహుమానమిచ్చినారు. పిచ్చయ్యచౌదరిగారు పశ్చిమగోదావరి కృష్ణాజిల్లాలు కలసివుండిన నాటినుండి వరుసగా రెండుదిసంవత్సరములు జిల్లాబోర్డుసభ్యులుగ యెన్నుకోబడ్డారు. జిల్లా సమస్యలను పరిష్కరించుటలో అనుభవము సంపాదించి నందిగామతాలూకాలో వసూ

లయ్యెడి లోకల్ ఫండ్ ద్రవ్యము తత్పూర్వము నోరుగల తూర్పుతాలూకా సభ్యులు తమ తాలూకాలలో రోడ్లు మున్నగు సౌకర్యములకొఱకు వినియోగించుకొనుచున్న విధానమును తన తోటి సభ్యుడైన జగ్గయ్యపేట మున్సిఫ్ వీలూరు రంగయ్యగారితోకలిసి యెంతో కృషిసలిపి ఆ పద్ధతిని నివారించి యీ తాలూకా డబ్బును యీ తాలూకాకే ఖర్చుచేసేలాగున యేర్పాటుచేశారు. ఒక సంవత్సరము తాలూకాబోర్డు ప్రసిడెంటుగాను 9 సంవత్సరములు గ్రామ పంచాయతీకోర్టు ప్రసిడెంటుగాను పనిచేసినారు. ఈ గ్రామమందు స్థాపించబడిన 'రామభజనమందిరము' 'రామచంద్ర గ్రంథాలయము', ప్రాథమిక పాఠశాల', 'మాతృశిశుపోషణాలయము', 'ఆయుర్వేద డిస్పెన్సరి' సంస్థలకు వీరే మూలపురుషులు. బెజవాడ-హైదరాబాద్ రోడ్డునుండి గ్రామములోనికి కంకరరోడ్డు వేయించవలెనని కృషి చేసి అరమైలు వేసినదిమాత్రమే తమ జీవితములో చూడగలిగారు. ఇపుడా రోడ్డు వేదాద్రి పుణ్యక్షేత్రమువరకు వేయబడి ప్రజాసౌకర్యము కల్పించుటకు పునాదివేసినది వీరేనని చెప్పవచ్చును. ప్రాథమిక పాఠశాలకు స్వంతభవనము నిమిత్తము చక్కని విశాలమైన గ్రామమధ్యమందున్న స్థలమును సులభముగా సేకరించి ప్రజలనుండి యివ్వబడవలసిన సగము కంట్రిబ్యూషన్‌క్రింద యీ స్థలము ఖరీదును నిర్ణయించి జిల్లాబోర్డువారి నొప్పించి రూ 10,000 లు ఖర్చుతో భవననిర్మాణము గావింపజేసిరి. పిల్లలచావిడి, దేవాలయపు యజ్ఞశాల కట్టించుటకు వీరేముఖ్యులు. పిచ్చయ్య చౌదరిగారువేసిన బీజములే యిపుడు వృక్షములై ఫలముల నిచ్చుచున్నవి. వీరొనర్చిన విద్యాసేవకు చిహ్నముగా నేటి గ్రంథాలయ భవనము విరాజిల్లుచున్నది. వీరు అనేకవిధాల దేశసేవచేసినారు. కొన్నికష్టాలకు కూడా గురిఅయినారు. కాంగ్రెస్ సంస్థ అంటే వీరికి అభిమానము మెండు. సమయముదొరకని కారణముగ గ్రామములోనికి రాజాలకపోవుటచే గాంధీ

మహాత్ముని మెయిన్‌రోడ్డువద్దదర్శించి రూ 11ß లు కానుక సమర్పించుటకు చౌదరిగారికృషే ప్రధానము. వారి కాంగ్రెస్‌సేవకు ఫలితమే ప్రభుత్వమువారు వీరిపై 18 కేసులు మోపుటయని గుర్తించనగును. ఖద్దరు ధరిస్తారని కాంగ్రెస్‌వారిపై రిపోర్టులు చేయలేదని కాంగ్రెస్ వాలంటీర్లకు అన్నము పెట్టారని మొదలగునవి 18 కేసులు. చివరకు ఒక సంవత్సరము సస్పెన్షన్‌కు ఒప్పుకున్నారుగాని డిఫెన్స్‌పెట్టి వాదించటానికి అంగీకరించలేదు. మధ్యవయసునందే 48 వ యేట 20_1_1936 తేదీన అకాల మృత్యువాతపడినారు యీ ప్రజ్ఞాధురీణుడు. గ్రామాభివృద్ధికి తోడ్పడిన వారిలో వీరు ప్రధములని, ప్రముఖవ్యక్తని భావింపవచ్చును.

కొణకంచి చక్రధరరావుగారు

కొణకంచి గ్రామమునం దుద్భవించిన విజ్ఞానవేత్తలలో ప్రధాన పురుషుడు. వీరి జననము 1878 సంవత్సరము. తండ్రి వెంకటప్పయ్య గారు, తల్లి రంగమ్మగారు. వీరు ఆజానుబాహుడు, స్ఫురద్రూపి, దృఢకాయుడు. వీరి అన్న వెంకటరామనరసయ్యగారు గ్రామకరణముగ పని చేయుచుండ, ఆస్తిపాస్తులు కొద్దిపాటివగుటచే స్వశక్తితో సంపాదించుటకై నైజామురాజ్యములోని వరంగల్ పట్టణ సమీపమునన్న వడ్డేపల్లి గ్రామమున పెద్ద ఆబ్కారీ కంట్రాక్టరగు పింగళి వెంకట్రామారెడ్డిగారి కార్యాలయములో గుమస్తాపదవిని చేపట్టెను. షుమారు 25 సంవత్సరము లచట ఉద్యోగముచేసి స్వార్జితమైన ద్రవ్యముతో కొణకంచికి తిరిగి వచ్చి ఒక అరక భూమిని (25 ఎకరాలు) సంపాదించిరి. వడ్డేపల్లిలో ఉద్యోగమున నుండిన సందర్భమున వరంగల్ పట్టణములోని రాజనరేంద్ర గ్రంథాలయమందు జరుగు ఆంధ్ర సభలలోను, సాహిత్య సభలలోను తరచు పాల్గొనుచుండెడివారు. తన్మూలమున అచటి భాషాభిమానులతో పరిచయమేర్పడి సాహిత్యాభిలాష పెంపొందినది. వీరికి గ్రంథపఠనము

నందు ఆసక్తి మెండు. తెలుగు భాషయందు వీరు చదవని గ్రంథము లేదనిన అతిశయోక్తి కానేరదు. వీరి ప్రోత్సాహమువలననే కాకుమాను పిచ్చయ్యగారు మరికొందరు గ్రామస్తులు కలిసి "శ్రీరామచంద్ర గ్రంథాలయము" స్థాపించుట జరిగెను. హిందీ, ఉర్దూ, తెలుగు భాషలందు వీరు పండితులు. ఆంగ్లభాషయందుకూడా కొద్ది ప్రవేశముకలదు. దైవభక్తి విశ్వాసములు కలిగి శ్రీరామనవమి రోజున నియమము తప్పక రామ కళ్యాణము చేయుచుండెడివారు. సునిశితమైన మేధాశక్తికలిగి యెంతటి క్లిష్ట సమస్యనైనను సులభముగ పరిష్కరించగల నేర్పు గలవారు. స్వయంకృషిచే పైకివచ్చిన వాడగుటవలన మితవ్యయము చేయుచు జీవితమును ఒడుదుడుకులు లేకుండా నడుపుకొనగలిగినారు. శ్రీరామచంద్ర బాలభక్త గ్రంథాలయము నడుపుచున్న యువకులకు రాజకీయమునందు, సాహిత్యమునందు అభిరుచి, ఆసక్తి కలుగజేసినది వీరే. అనర్గళముగ ఉపన్యసించగల శక్తిగల ప్రజ్ఞావంతులు. గ్రంథాలయ పక్షమున నడుప బడిన "సుజ్ఞానప్రద" యను లిఖిత మాసపత్రికకు సంపాదకుడుగా యుండి, ఉత్తేజకరమగు రచనల నందజేసి యువకుల రచనాపాటవము, ఉపన్యాసధోరణి వృద్ధిపొందుటకు మార్గదర్శకు డయ్యేను. 5 సంవత్సర ములకాలము గ్రంథాలయమునందు అష్టాదశపురాణములను శ్రీ కొణకంచి పురుషోత్తమరావుగారు పఠించుచుండ వీరు అర్థముచెప్పి గ్రామస్తులందు ధార్మికబుద్ధి దైవచింతన కలిగించినారు. గ్రంథాలయవరండాలలో నొక దాని నిర్మాణమునకు రూ 500 లు విరాళమొసగి భార్య జ్ఞాపకచిహ్నముగ నద్దాని నేర్పాటుచేసినారు. శివాజిగురువగు సమర్థరామదాసుస్వామి రచించిన 'దాసబోధ' హిందీగ్రంథమునకు తెనుగు అనువాదముచేసినఖ్యాతి యీయనకుదక్కెను. అది చాల ఉత్కృష్టమైన వేదాంతగ్రంథము. ఆ గ్రంథమును యిటీవలనే మళయాళస్వామివారు ద్వితీయ ముద్రణము

గావించిరి. లాలాలజపతిరాయ్ ప్రాసిన 'కృష్ణ జీవిత చరిత్ర' మున కను వాదముచేసిరి. 'మయూరాసనమ'ను కావ్యమును రచించిరి. వీరు రచించిన 'టాల్‌స్టాయ్ కథలు' 'బర్మాచరిత్ర' నేటికిని అముద్రిత గ్రంథములుగ యుండుట విచారకరము. అంత్యదశవరకు ప్రతినిత్యము 'శ్రీమద్భగవద్గీతాపారాయణము' చేసెడివారు. ధైర్యసాహసములు తక్కువగుటచే కాంగ్రెస్ ఉద్యమములో ముందంజ వేయజాలకపోయిరి. రాజకీయములందు ఆసక్తి మిన్నగానుండుటవలన దినపత్రికలను మొదటినుండి చివరిదనుక పఠించుచుండెడివారు. ఈ గ్రామమునందు విజ్ఞానజ్యోతిని వెలిగించిన మహాపురుషుడు తన 88 వ యేట 1959 వ సంవత్సరమున దైవ సాన్నిధ్యమునుచేరెను.

చిట్టూరు వీరబ్రహ్మాచార్యులుగారు

పార్థివ నామ సంవత్సరమున గుంటూరుజిల్లా మునుగోడు గ్రామమున జన్మించినారు. వీరి తండ్రి బ్రహ్మయ్యగారు. తల్లి వెంకమ్మ గారు. 25 సంవత్సరములలోపు వయస్సులోనే యీ గ్రామమునకువచ్చి స్థిరపడిరి. ఆజానుబాహువిగ్రహము, గాంభీర్యమైనపదనము, స్థిరసంకల్పులు, లౌకిక ప్రజ్ఞావంతుడు, క్రమశిక్షణకు పెట్టినదిపేరు. శివ పూజా దురంధరులు, స్వయంకృషి, స్వశక్తితో పైకివచ్చిన కీర్తికాముడు. బంగారపుపని వృత్తిగా చేపట్టి నీతి, నిజాయితీలతో వర్తించి ప్రజావిశ్వాసమునకు పాత్రులైరి. నేడు పోస్టాఫీసులందు చిన్నమొత్తములను సేవింగ్స్ ఎకౌంటుద్వారా యెటుల నిల్వచేయుదురో అటుల ఆ రోజులలో స్వల్పాదాయము నార్జించెడి ప్రజలు వీరివద్ద తమ ధనమును దాచుకొనెడివారు. ఆ విధముగా వీరొక సేవింగ్స్ సంస్థయనిన అతిశయోక్తికాదు. శ్రీ కాకుమాను పిచ్చయ్యగారికి ఆంతరంగికమిత్రులు ఉచి

తము కడుపునొప్పికి ద్రావకముమందు గడ్డలకు కురుపులకు మలాముపట్టి యిచ్చి ప్రజాసేవ చేసెడివారు. రాట్నకదుళ్ల బాగుచేసెడివారు. ఈ గ్రామములో యెట్టితగాదాలు సంభవించినను న్యాయమైనతీర్పును యిచ్చుటలో దిట్ట. వాస్తుశాస్త్రమునందు ప్రవేశముకలదు. నాట్యకళోపాసకులు, ఈ గ్రామమందు ఆనాడు నెలకొనియున్న నాటకసమాజమందు ప్రముఖ పాత్రలు ధరించెడివారు. నందిగామలోగల శనగపాటి వెంకయ్య విశ్వ బ్రాహ్మణ ధర్మసత్ర నిర్మాణమునకు కావలసిన సామానులు విరాళముగా నొసంగి స్వసంఘీయులకు యనేకవిధముల యెనలేని సేవచేసినారు. ప్రఖ్యాత పల్నాటికవులలో నొకరైన శ్రీ కన్నెగంటి చినలింగాచార్యులు గారిచే రచింపబడిన 'జ్యోతిష్యులు' అను ఖండకావ్యము వారి పుత్రుడు శ్రీ నాగభూషణాచార్యులుగారి ద్రవ్యసహాయమున ముద్రించబడి 1965 సంవత్సరమున శ్రీ వీరభద్రాచార్యులవారిపేరిట కృతి సమర్పణ చేయబడెను. వీరి జ్ఞాపకచిహ్నముగా వీరి పుత్రులు నాగభూషణాచార్యులు, బ్రహ్మానందాచార్యులు ఈశ్వరమ్మ స్తంభమునకు యిత్తడితొడుగు వేయించిరి. మరియు వీరిపేరిట 'వీరభద్రగ్రంథమాల' నాగభూషణాచార్యులచే స్థాపించబడెను. ఈ మహనీయుడు సర్వధారి పుష్యబహుళ అష్టమి శుక్రవారం 21-1-1949 సంవత్సరమున లింగైక్యమునొందిరి.

కొణకంచి పురుషోత్తమరావుగారు

1886 వ ప్రాంతమున సంపన్నకుటుంబమున జన్మించినారు. తండ్రి సీతారామయ్య తల్లి రామమ్మ. బాల్యమందు మేనమామ బిబ్బెళ్ళ పాటి నరసింగముగారు నైజాము రాజ్యమునందు ఉద్యోగము చేయుచుండ వారివద్దనుండుటచే ఉర్దూభాష నభ్యసించినాడు. తెలుగుభాషలో ప్రైమరీ పరీక్ష ప్యాసయినాడు. కావ్యపఠనమునిన అభిరుచిమెండు. కర్ణికమున

సబ్ పరీక్షలందు తీరుడె ణా మూడుసంవత్సరములు గుండబోయినపాలెం గ్రామకరణముగా పనిచేసినాడు. ఆ గ్రామము ఆంజనేయస్వామి దేవాలయమునకు 1933 వ సంవత్సరమున గ్రామస్థుల తోడ్పాటుతో ఖాతి స్తంభమునుతెప్పించి ధ్వజప్రతిష్ఠచేయించినాడు.

ఈ తాలూకాయందున్న చెఱువులలో చాలాభాగము ఖాతి కట్టడము వగైరా మరమ్మతులు, మైనర్ ఇరిగేషన్ శాఖద్వారా కంట్రాక్టరుగా నుండి పనిచేయించినాడు. 5, 6 సంవత్సరములు స్థానిక ప్రాథమిక పాఠశాలలో నుపాధ్యాయుడుగ నున్నాడు. దస్తూరి ముత్యాల్లాగా నుండెడిది. గ్రంథాలయము, రామభజన మందిర స్థాపకులలో ముఖ్యుడు. స్వయంకృషితో భజన మందిర నిర్మాణమును గావించిన భగవద్భక్తుడు. తన జీవితకాల మంతయు శనివారము భజనకు వెళ్ళని రోజు లేదనియే చెప్పవచ్చును. ధార్మికుడు. భజన కీర్తనలు. వ్యాసములు వ్రాయుట; ఉపన్యసించుటయందు నేర్పరి. అన్నదానము చేయుటలో అందెవేసిన చేయి. ఎవరికి కష్టము కలిగినను తనదిగ భావించెడి దయార్ద్ర హృదయుడు. అనేక విధముల యితరుల కష్టములందు పాలుపంచుకొని ఆర్థికముగ సహాయపడిన ఔదార్యవంతుడు. దస్తావేజులు వ్రాయుట, న్యాయ సంబంధమైన పరిజ్ఞానము కలిగి, గ్రామమందు తగాదాల పరిష్కారమున న్యాయమైన తీర్పుల నిచ్చెడి పెద్దమనిషిగ పేరు వహించినాడు. గ్రామ మునసబు పిచ్చయ్యగారికి ఆప్త మిత్రుడు. అన్ని వ్యవహారములందు ఆ యనగారికి చేదోడు వాదోడుగ నుండెడివాడు. కళారాధకుడు. బహుకాలము యీ గ్రామమందు నిర్వహింపబడిన నాటకసమాజమునందు పాల్గొని నాటక ప్రదర్శనమున యే పాత్రకొఅవడినను ఆ పాత్రను అప్పటికప్పుడే ధరించి పాత్ర ఔచిత్యమునకు భంగములేకుండా స్వకల్పితమగు సంభాషణతో ప్రదర్శనము జయప్రదముచేసెడి ప్రజ్ఞగలవాడు. గ్రంథాలయమున

ఐదు సంవత్సరముల కాలము శ్రీ కొణకంచి చక్రధరరావుగారితోపాటు రామాయణ, భారత, భాగవతాది పురాణములను శ్రావ్యమగు కంఠముతో రసవత్తరముగ పురాణపఠనము గావించి గ్రామస్తుల మన్ననల పొంద గలిగినాడు. ఈయనగారి జ్యేష్ఠపుత్రుడు వెంకటేశ్వరరావుగారు ఉన్నత పాఠశాల భవనము ముందుభాగమున వీరి గౌరవార్థము జాతీయజెండా స్తూపము నిర్మాణముచేసి శాశ్వత జ్ఞాపక చిహ్నము నెలకొల్పినారు. ఈ ఉదారచరితులు తన 83వ సంవత్సరమున 1969 లో నిర్యాణముచెందినారు.

నకరికంటి వెంకయ్యగారు

1870 ప్రాంతమున వీరు జన్మించిరి. తండ్రి పుల్లయ్య గారు; తల్లి పిచ్చమ్మగారు. వైశ్యకులశ్రేష్ఠుడు. లౌకిక ప్రజ్ఞావంతుడు. ధనవంతుడు. ధార్మికుడు. ఈయన కారాధ్యదైవము శివుడు. నలువురు సోదరులలో ద్వితీయు డయ్యును కుటుంబ నిర్వహణలో జ్యేష్ఠుడుగా ప్రాముఖ్యతగాంచెను. ఈ గ్రామమున ముఖ్య పెట్టుబడిదారు. అన్ని సంస్థల స్థాపనలో యీయనకు భాగస్వామ్యము గలదు. వైద్యవృత్తి నవలంబించకపోయినను అభిమానము మెండు. ఆపదలం దంచరికి యుచిత వైద్యసలహా నొసంగి తోడ్పడెడివారు. పారమార్థిక దృష్టితో గ్రామమునకు తూర్పు దిశన వన ప్రతిష్ఠకు తోడ్పడినారు. 1944 సంవత్సరమున "గరుడాచల నరసింహస్వామి" దేవాలయము కట్టుబడి చేయించి, మంటపము నిర్మించి, బావి త్రవ్వించెను. ఆ. కా. మా. వై. పౌర్ణమిల దినమున బ్రాహ్మణ సమారాధన చేసెడివారు. గౌరవరం హనుమద్దేవాలయమునకు, ముండ్లపాటి శివాలమునకు ధ్వజస్తంభముల దానమొనర్చిరి. విజయవాడ – హైదరాబాదు రోడ్డు ప్రక్కన పాంథులకు నీడ కల్పింపనుద్దేశించి కట్టించబడిన గౌరవరం ముసాఫిర్ (సత్రము) కు రు 500/-లు

విరాళమునొసంగిరి. పెనుగంచిప్రోలు కృష్ణమందిరమునకు ఒక ఎకరము మాగాణీ, బండిపాలెం రామాలయమున కొక ఎకరము మాగాణీ, గుండ బోయినపాలెం దేవాలయమునకు 50 సెంట్లు మాగాణీ ధర్మముగాయిచ్చిరి. నందిగామ వైశ్యహాస్టలునం దొక గది నిర్మాణమునకు రు 2000/- లును, కోటప్పకొండ సత్రమునకు రు 116/-లును, తిరుమలగిరి దేవాలయ మెట్ల కట్టుబడికి రు 60/- లును విరాళము లొసంగిరి. అమరావతి, నందిగామ, విజయవాడ దేవాలయములకుకూడ కొన్ని దాన ధర్మములను చేసినారు. అర్థితులకు తృణమో, ఫణమో యిచ్చి సహాయ మొనర్చెడివారు. వేళ పట్టునవచ్చిన అతిథి, అభ్యాగతులకు యాతిథ్యమిచ్చిన ఉదారస్వభావుడు. వీరి ధార్మిక జీవన మాదర్శముగ నుంచుకొని వీరికుటుంబసభ్యులు శాశ్వత స్మారక చిహ్నమొకటి నెలకొల్పుటకు ప్రయత్నించుదురని వారల కర్తవ్యమని భావింప బడుచున్నది.

ఐశ్వర్యవంతుడై, పుత్రులు లేనివాడయ్యు ధార్మిక జీవనము గడిపి సోదర పుత్రు లందరిని తన పుత్రులుగా భావించి, పెంచి, పెద్దవారినిచేసి పేరు ప్రతిష్ఠలుగాంచిన ప్రజ్ఞాశాలి. 1945వ సంవత్సరము తన 75వ యేట స్వర్గస్థులైరి.

అనుముల రామగోవిందశర్మగారు

జననము 1905. తండ్రి కోటయ్యగారు, తల్లి శేషమ్మగారు వైదికబ్రాహ్మణుడు. గంభీరమైనవ్యక్తి, ధైర్యసాహసములకు పెట్టినది పేరు. కల్లకపటము లెరుగని నిరాడంబరుడు. ధృడమైన దీక్షాదక్షతలు కలవాడు, త్యాగధనుడు. వీరికి 'అపరప్రకాశము' అను జనవాడుకగలదు. బాల్యమందు అనుముల దుర్గయ్యగారివద్ద గురుకులాశ్రమపద్ధతిని వైదిక మంత్రములు నేర్చుకొనెను. ప్రతిదినము భిక్షాటనముచేసి కుటుంబపోష

ణకు తోడ్పడెడివాడు. శ్రీ కొణకంచి పెంకటేశ్వరరావు, శ్రీ చిట్టాపూరి నాగభూషణాచార్యుల సాంగత్యమువలన గ్రంథాలయోద్యమమున ప్రవేశించి, బాలభక్త గ్రంథాలయస్థాపకులలో నొకడైనాడు. వీరికి రాజకీయములందు గురువు శ్రీ కొణకంచి చక్రధరరావుపంతులు. కొంతకాలము వారివద్దనే హిందీభాష నభ్యసించెను. బాలభక్త గ్రంథాలయమునకు ప్రప్రథమమున కార్యదర్శిగ 5 సంవత్సరములు పనిచేసి, గ్రంథాలయాభివృద్ధికి మిక్కిలికృషి సలిపినారు. భగవద్విశ్వాసము కలవాడగుటచే రామభజనలందు పాల్గొనుచు తన యింటనే కొన్నిసంవత్సరములు శ్రీరామనవమి ఉత్సవము జరిపినాడు. ఈ గ్రామమునందు సహకారపరపతిసంఘము యేర్పడుటకు మూలకారకుడు. సహకారపరపతి సంఘమునకు 17 సంవత్సరములు కార్యదర్శిగాపనిచేసి దమ్మిడీలతోసహా లెక్కలు సరిగవుంచి ప్రజాద్రవ్యమును తాత్కాలికముగనైనను సొంత వినియోగము చేసుకొనక అధికారుల ప్రజల ఆదరాభిమానముల పొందినాడు. పంచాయతీకోర్టు ప్రసిడెంటుపదవిని కొంతకాలము నిర్వహించినాడు. గ్రామములోని వివాదములను పరిష్కరించు పెద్దమనిషిగా ప్రజల విశ్వాసపాత్రుడైనాడు. మద్రాస్ కాంగ్రెస్‌సభకు వాలంటీరుగా వెళ్ళినదిమొదలు జాతీయోద్యమములో ముందడుగువేసి దేశస్వాతంత్ర్య పోరాటమునం దన్నిఘట్టములందునుపాల్గొని జైలుశిక్షల ననుభవించి గ్రామ జాతీయోద్యమచరిత్రలో వీరిపాత్ర సువర్ణాక్షరములతోలిఖింపదగినవ్యక్తిగ పేరుగాంచినాడు. జాతీయస్తూపము, ఆంధ్రకేసరిభవనము, గాంధీమహాత్మునివిగ్రహము, గాంధీమైదానవేదిక గ్రంథాలయ భవననిర్మాణములకు మూలపురుషుడు. ఉన్నత పాఠశాలస్థాపకులలో ముఖ్యుడు. జాతీయోద్యమ చరిత్రపుటలలో వీరి పాత్ర విపులముగ చూడనగును. వీరు యువకుడుగానున్నపుడు 1929 వ సంవత్సరములో కుటుంబ సమేతముగా కాశీయాత్రచేసి తమ యనుభవము

లను 'సుజ్ఞానప్రద' యను లిఖితమాసపత్రికలో లిఖించిరి. ఉద్రేకపూరితములగు ఉపన్యాసములనిచ్చి ప్రజలను స్వాతంత్ర్యపోరాటమున పాల్గొనుటకు ప్రోత్సహించినాడు. వీరి ప్రజాసేవకు చిహ్నముగా " అనుముల రామగోవిందశర్మ మెమోరియల్ ఆస్పత్రి " అండ్ " మాతాశిశు పోషణాలయము " నెలకొల్పబడెను. తన కుమార్తె వివాహసందర్భమున యీ ప్రజాసేవాపరాయణుడు 25-4-1954 న గుండెపోటువలన ఆకస్మిక మరణముచెంది అమరజీవియయ్యెను.

నలబోతు రామనాధంగారు

(పాఠశాల వ్యవస్థాపకుడు)

జననము 1917 తండ్రి కోటయ్యగారు. తల్లి పిచ్చమ్మగారు. పిన్నవయసుననే తండ్రి మరణించుటచే మేనమామ శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు పోషకులుగవుండి విద్యచెప్పించిరి. ఇంటర్మీడియట్‌లో ఇంగ్లీషు అభిమానవిషయముగ తీసుకొని పరీక్షయందు తీర్ణులైరి. ఇంగ్లీషు డ్రాఫ్టనందు సులభశైలిలో భావప్రకటనచేయగల నైపుణ్యమును సంపాదించిరి. అదృష్టవశమున తగినంత భూవసతి కలిగియుండుటచే ఉద్యోగస్వీకరణను చేయనవసరము కలుగలేదు. రాజకీయరంగమునందు శ్రీ అనుముల రామగోవిందశర్మగారు వీరికి గురువు. గ్రామకాంగ్రెస్ అధ్యక్షులుగ చాలకాలము వ్యవహరించిరి. కృష్ణాజిల్లా కాంగ్రెస్‌సభ్యుడిగా, జిల్లాకాంగ్రెస్ ఎన్నికలఅధికారిగా కృష్ణాజిల్లామార్కెటింగ్‌కమిటి అధ్యక్షులుగ, జగ్గయ్యపేట మార్కెటింగ్‌కమిటి డైరక్టరుగ ఆంధ్రకేసరి భవన ట్రస్ట్ సంఘాధ్యక్షులుగ, నందిగామకాలేజికమిటి ఉపాధ్యక్షులుగ పలుపదవుల నధిష్ఠించిరి. కొణకంచి గ్రామ గ్రంథాలయ కోశాధికారిగనుండి గ్రంథాలయాభివృద్ధికి కృషిచేసిరి. 1970 వ జూన్‌లో కొణకంచి గ్రామ

పంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవముగ ఎన్నుకొనబడిరి. బొడ్డురాయి ప్రతిష్ట మున్నగు గ్రామీణ కార్యక్రమములను జయప్రదము కావించు టకు తోడ్పడిరి.

కొణకంచి పరిసర గ్రామ ప్రజలకు ఉన్నతవిద్యా సౌకర్యము చిరకాలమునుండియు కొరవడియున్న దను విషయము గుర్తించి ఐదు న్నర ఎకరముల భూదానము, రు 2000/- లు విరాళము యిచ్చి శాశ్వత ముగ యీ గ్రామమునందు ఉన్నతపాఠశాల స్థాపనకు కారణభూతులైరి. భూరి విరాళము నొసంగిన కారణమున రామనాధంగారిపేరిటే యీఉన్నత పాఠశాల నెలకొల్పబడినది. ఉన్నతపాఠశాల కమిటీ అధ్యక్షులుగనుండి పాఠశాల భవన నిర్మాణమునందు అమిత శ్రద్ధజూపి భవన పరిపూర్తికి అవిరళకృషి సలిపిరి. గ్రామములో యే రాజకీయ సభ జరిగినను, ఉత్స వములు జరిగినను పాఠశాల వార్షికోత్సవములందు వచ్చు ఆహ్వానితులకు ఆతిధ్య మొసంగెడి గౌరవము ఆయనకే దక్కెడిది. సరస్వతీ ఆలయము నకై తాను గావించిన ధర్మఫలితమే తన ఏకైక పుత్రుడు కలుగుటయని బహిరంగ సభలలో ఒకటి రెండు పర్యాయములు వక్కాణించుట ఆయన ధార్మిక విశ్వాసమును చాటుచున్నది. ఉన్నత పాఠశాల అభివృద్ధికి అనేక విధముల తాను జీవించియున్నంతకాలము సహాయపడుచుండెడివారు.

నిరాడంబరవ్యక్తి, మితభాషి, పొదుపరి, వినమ్రతకలిగి పెద్ద లను గౌరవించెడివారు. ఎల్లప్పుడును సంతోషముతో నిండు హృదయ ముతో సంతృప్తికలిగి సంచరించెడివారు. కుల, మత, వర్గవైషమ్యముల నెరుగరు. స్వాభావికముగ నొకప్పుడు పరుషముగ మాటాడినను కపట మెరుగని నిర్మల హృదయులు. ఎవ్వరితోనైనా సంఘర్షణపడినను వెను వెంటనే కార్పణ్యము మరచి సఖ్యత నెరిపెడివారు. ఇట్టి మహనీయులు 52 వ యేటనే శరీబ్రల్ హెమరేజ్ వలన 15-1-1971 న స్వర్గస్తులైరి.

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

జంపాని లచ్చయ్య గారు

1877 ప్రాంతమున జన్మించిన శ్రీ తుమ్మలపల్లి ఆదినారాయణ బాహ్మ విగ్రహము. నల్లనివర్ణముకలిగి గంభీరమైన వదనముతో జనులకు నీలమేఘశ్యాముడుగ కన్పట్టెడివాడు. శ్రీ కొణకంచి పురుషోత్తమరావుగారికి సహాధ్యాయుడై గవర్నమెంటు ప్లీడరీపరీక్షయందు తీరుడయ్యెను. ఈ గ్రామమునందు హిందూ ఎలిమెంటరీస్కూలు 1912 లో స్థాపించబడినపుడు వీరు ఏకోపాధ్యాయులుగ నియమింపబడిరి. తెలుగుభాష లెస్సగనేర్చిన వాడగుటవలన ప్రాథమిక పాఠశాల లోకల్‌బోర్డు యాజమాన్యముక్రిందకు మార్చబడినపుడు ప్లీడరీవేటు ఉపాధ్యాయుడుగ స్థిరపడిరి. కావ్యపఠనము నందు కౌశల్యము పూర్వపులెక్కలందు ప్రావీణ్యము కలిగియున్న విద్వాంసుడు. రామభజన సమాజసభ్యులలో నొకడు. దైవభక్తి విశ్వాసములు కలవాడు. కానులఎరుసు మున్నగు పూర్వపులెక్కలు శతకములందలి పద్యములునేర్పుట చక్కని దస్తూరియందు తర్జీదుయిచ్చుటలో గట్టిచదువు చెప్పగల దిట్టయని పేరుసంపాదించినాడు. నాటక కళోపాసకుడు. ఈ గ్రామమునందు నెలకొల్పబడిన ప్రథమ నాటకసమాజమునందు ముఖ్య పాత్రలు ధరించెడి మంచినటుడు. దండుబాట సమీపమున తనకుండ బడినభూముల సేవ్యముచేసికొనుటకు సౌకర్యముగనుండునని తలచి గౌర వరం గ్రామమున స్థిరనివాసమేర్పరచుకొనెను. వేదాంత పుస్తకములను సాకల్యముగచదివినజ్ఞాని. పారమార్థిక దృష్టికలిగి గౌరవరంగ్రామమున 1941 వ సంవత్సరమున ఒక సత్రమును నెలకొల్పి అప్పటినుండి ప్రజలకు ఆధ్యాత్మిక విషయములను బోధించెడివాడు. ఈయనకు చాలమంది శిష్యబృందముకలదు. అష్టదశపద్మము వేయుటలోనేర్పరి. పంచీకరణము బాగుగతెలిసినవాడు. గుంటూరునందు స్థాపించబడియున్న హృషీకేశాశ్రమ

మునకు గిరిరాజు మహాలక్ష్మమ్మగారి తదనంతరము ఆధ్వర్యమువహించి నిర్వహించినాడు. ఈ ఆశ్రమమునకు విజయవాడ చిట్టినగర్‌నందు దుగ్గని వెంకన్న అనుబంధాశ్రమముకలదు. ఈ ఆశ్రమమునందు చాలకాలము గడిపి ఆధ్యాత్మిక జ్ఞాన ప్రబోధముగావించిన సత్పురుషుడు. వెక్కిరను వేదాంత జిజ్ఞాసకులుగనొనర్చి 19-2-1967 న దివంగతుడయ్యెను.

కాకువాను విశ్వనాధంగారు

జననం : 17-8-1932. తండ్రి వెంకటనర్సయ్య. తల్లి లక్ష్మితులశమ్మ. స్ఫురద్రూపి. పొడగరి. చిరునవ్వులొలుకు ముఖారవిందము; సౌమ్య స్వభావము; పెద్దలయెడ గౌరవము; పరోపకారము; స్నేహసౌశీల్యత వీరి సహజ లక్షణములు. బాల్యమునందు శ్రీ కొణకంచి విశ్వనాధరావు, శ్రీ రాటకొండ పార్థసారధినాయుడుగార్ల సహపాఠిగ నుండి యస్. యస్. యల్. సి. వరకు విద్యనభ్యసించినాడు. తెలుగు సాహిత్యాభిలాషి. ఆధునిక కావ్యముల పఠించుటయం దాసక్తి మెండు. తెలుగు భాషలో సులభశైలిలో భావప్రకటన చేయగల సమర్థుడు. 1958వ సంవత్సరము యీ గ్రామమునందు జరుపబడిన పంచాయతీబోర్డు ప్రథమ యెన్నికలందును, రెండవపర్యాయము యెన్నికలందునుగూడ పంచాయతీ అధ్యక్షునిగ ఎన్నిక కాబడి దాదాపు పది సంవత్సరములు వరుసగా అధ్యక్షస్థాన మలంకరించి పంచాయతీ పరిపాలనమునందు చక్కని అనుభవము సంపాదించినాడు. ఈ గ్రామమున పంచాయతీ పక్షమున రోడ్లు, విద్యుద్దీపములు మొదలగు సౌకర్యములను ప్రధమమున సమకూర్చిన దీతడే. కొంతకాలము ఆంధ్రకేసరి భవన ట్రస్టు సంఘ మెంబరుగా, జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీయందు సభ్యుడుగ, నందిగామ తాలూకా కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేపి ప్రజాసేవసి యొనర్చి ప్రజారంజకుడైనాడు. పితృభక్తికలి

గినవాడగుటచే తన తండ్రిగారి పేరిట ఉన్నత పాఠశాలయం దున్న సిమెంటురేకుల షెడ్డులో పరిషత్తువారుకోరిన ఎనిమిదవవంతు రు 600/-లు కాంట్రిబ్యూషన్ యిచ్చి యొక తరగతి నిర్మాణమునకు సహాయపడిన ఔదార్యవంతుడు. చిన్నతనమునందే మంచి పేరు సంపాదించి ఆకస్మికముగ 4-9-1969 న స్వర్గస్థు డయ్యెను. వీరిపేరు చిరస్థాయిగ నుండు నటుల ఆంధ్రకేసరి భవనము పై అంతస్తు నిర్మాణము గావింపబడెను.

ఒంటికపీటరుగారు

1908 వ సంవత్సరమున యీ పీటరు మహాశయుడు ఒంగోలు ప్రాంతమునుండి యీ గ్రామమునకు విచ్చేసెను. సాధువర్తనుడు; నిజాయితీపరుడు; సజ్జనుడు. ఈ గ్రామమున క్రైస్తవమతమభివృద్ధికి యితడే కారకుడు. మధిర ఎ. బి. యం. మిషన్ వారీయనను 1911 సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీన ఫాస్టరుగా నియామకముచేసిరి. ఈయనకు పూర్వము రాఘవాపురం ఫాస్టరు వారమున కొకపర్యాయ మొచ్చి ప్రార్థనలు చేయించెడివాడు. మనిషి పొట్టివాడైనను సమర్థుడు. మాదిగపల్లెయం దీతడు ఆదిమాంధ్ర పాఠశాలను యేర్పాటుచేయించెను. పెద్దలయందు, పిన్నలయందు గౌరవ మర్యాదలతో మెలంగి ప్రియమైన సంభాషణలచే మెప్పించెడివాడు. ఈతని కుమారులు డేవిడ్, యోశేబ్, బెంజిమెన్. వారలలో బెంజిమెన్ శ్రీ చిట్టూరి నాగభూషణాచార్యులు, శ్రీ కాకుమాను శీతారామయ్యగార్లకు నాగిరెడ్డి తోపు వృక్షముల నీడన ఆంగ్లభాషను బోధించి, యీ గ్రామమున మొదటిగా పాశ్చాత్య భాష ప్రవేశపెట్టినాడు. ఈ పీటరు క్రిష్టియన్ మతస్థులకు వివాహములొనర్చుట, శుభాశుభములందు పురోహితుడుగ పనిచేసెను. 1927-28 సంవత్సరమునందు తాలూకాబోర్డు ప్రెసిడెంటుగా శ్రీ కాకుమాను పిచ్చయ్యగారు పనిచేయుచున్నకాలమున నిమ్నజాతులపక్షమున రెవరెన్డ్పీటరు తాలూకాబోర్డు సభ్యుడుగా నామినేట్

చేయబడినారు. బహుకాలము తోటిమానవులకు సేవచేసి క్రైస్తవ మతాభి వృద్ధికి కృషిసల్పిన నిరుపమాన క్రైస్తవుడు. 75 సంవత్సరములు జీవించి బస్సుప్రమాదమునకులోనై స్వర్గస్థులయ్యెను.

నెట్టెం వెంకటనరసయ్యగారు (పెద్దకాపు)

గ్రామ పెద్దకాపు. గ్రామమందు ఉమ్మడి కార్యక్రమములు నిర్వహించుట సాంప్రదాయమైయున్నది. పూర్వమునుండి నెట్టెంవారి వంశస్థులు పెద్దకాపులుగా ఉంటూ వస్తున్నారు. శ్రీ నెట్టెం వీరయ్యగారి మరణానంతరము వారి పెద్దకుమారుడు నరసయ్యగారు, వారి తరువాత వెంకటనరసయ్యగారు పెదకాపుగా ఉండిరి. వెంకటనరసయ్యగారు 1902 సంవత్సరప్రాంతమున జన్మించిరి. వ్యవసాయపనులలో చాలా నిపుణత సంపాదించినవ్యక్తి. మేధావి, సూక్ష్మముగ విషయములను గ్రహించెడి నేర్పుగలవాడు. పశువుల కొనుగోలుయందు ప్రావీణ్యము కలవాడు. గ్రామదేవతలకు యుత్సవములు జరిపించుట, బోనములు చెల్లించుట మొదలగు కార్యక్రమములు జయప్రదముగా నిర్వహించెడివారు. ఈ గ్రామమునుండి తక్కెళ్ళపాడుపోవుమార్గమున తన స్వంతభూమిలో 40 సెంట్లస్థలమును పబ్లిక్ ఉపయోగమునిమిత్తం ప్రత్యేకించియుంచి అందు ప్రయాణీకుల సౌకర్యమునిమిత్తం ఒక మంచినీటిబావిని త్రవ్వించి కట్టు బడిచేయించెను. దీనిని చలంబావిఅందురు. ఈ బావి పశువులకు ప్రజలకు కడు ఉపయోగముగానున్నది. ఈ మహనీయుడు తన 65 వ సంవత్సర మున 1-9-67 దినమున పరమపదించెను.

కనగాల మూర్తయ్యగారు

గ్రామ ఉమ్మడి కార్యక్రమములందు చొరవతీసుకొని ఉత్సాహవంతంగా పనిచేసి వాసిగాంచిన వైతు పెద్ద. ఈయన పెనుకబడిన


జాతులవారగు చాకలి మంగలి మున్నగు వృత్తులవారియందు పొసగిన వివాదములను కడు నేర్పుగ పరిష్కరించి మంచి పలుకుబడిని సంపాదించినవ్యక్తి. శివకళ్యాణఉత్సవమునందు శ్రీ కాకుమాను పిచ్చయ్యగారికి చేదోడు వాదోడుగా యుండి పనివారలచేత చక్కగా వారి విధాయక ధర్మములను నిర్వర్తింపజేయుచు ఉత్సవమును నిర్విఘ్నముగా కొనసాగింప చేసెడివాడు. మంచి వాగ్ధాటిగల వ్యక్తి. దైవ కార్యములందు మంచి శ్రద్ధాసక్తులు చూపి స్వామిని సేవించిన భక్తుడు. 70 సంవత్సరములు జీవించి గ్రామ పెద్దలలో నొకరుగా కీర్తిగాంచి స్వర్గస్తులైరి.

నకరికంటి విశ్వనాథంగారు


జననము : 5–4–1914. ధనిక కుటుంబమున జన్మించి, స్కూల్‌ఫైనల్ వరకు నందిగామ ఉన్నత పాఠశాలయందు విద్యాభ్యాస మొనర్చెను. గణితమున నూటికి నూరు మార్కులు సాధించి ఉపాధ్యాయుల కభిమానపాత్రు డయ్యెను. తన స్వంత వ్యవహారముల చక్కగా నిర్వహించుకొనగలిగిన నేర్పరి. గ్రామమం దేర్పడిన యెటువంటి చిక్కు తగాదాలనైనను నిర్దుష్టముగ పరిష్కార మొనర్చి ఉభయ కక్షీదారుల మన్ననలను బడసిన వ్యక్తి. ఎవరి వ్యవహారమైనను తాను నిర్వర్తించవలసివచ్చినప్పుడు స్వంతపనిగ భావించి, దమ్మిడీలతోసహా లెక్కవ్రాసి వుంచి సాధ్యమైనంత తక్కువ ఖర్చుచేసి పొదుపుచేయు గుణవంతుడు. విషయముల నిర్భయముగ, నిక్కచ్చిగ వాదించగల శక్తిసంపన్నుడు. పరుల సొమ్ము నాశించక, తన ధనమును వృధాచేయకయుండుట యాయన సుగుణమైనను, ధార్మిక విషయములయందు ముందంజవేయక పోవుటచే కొందరి విమర్శకు గురికావలసినవా డయ్యెను.

ఆసుపత్రి నిర్మాణమునందు భవన నిర్మాణకమిటీ అధ్యక్షులుగ యీయనచూపిన పట్టుదల, చేసినకృషి అమోఘము. గ్రంథాలయ కోశాధ్యక్షులుగ పలుసంవత్సరములు వ్యవహరించి గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడెను. హైస్కూలు కమిటీ కోశాధ్యక్షులుగ వుండి పాఠశాల భవననిర్మాణమున సహాయపడెను. గ్రంథాలయమున దక్షిణపు వరండా తన తల్లి సుబ్బమ్మగారి జ్ఞాపకచిహ్నముగ నిర్మాణము గావించియు, హైస్కూలు గేటు స్తంభమున ప్రకాశం బస్టు విగ్రహమును ప్రతిష్ఠింపజేయుటకు ధర్మమొసంగియు, తన ఔదార్యమును వెల్లడించెను. గ్రామ ఉమ్మడి కార్యక్రమములందు శక్తివంచన లేకుండ పాల్గొని గ్రామాభివృద్ధికి పాటుబడెడువాడు. అరువది సంవత్సరములు నిండక పూర్వమే గ్రామ ముఖ్యపౌరులలోనొకడైన విశ్వనాధంగారు ఆకస్మికముగ 25-7-1973 విగతజీవుడగుట పౌరులకు సంతాపకారణమయ్యెను. ఈయనగారి సంస్మరణార్థము వీరిపుత్రులు సహకార పరపతిసంఘ భవననిర్మాణమునకు రూ 4116/-లు భూరివిరాళ మొసంగుటకు వాగ్దానమొనర్చుట ముదావహము.

186A



శ్రీ మానుకొండ సత్యనారాయణగారు
గ్రామ కాంగ్రెసు సంఘ ప్రథమ కార్యదర్శి - హాలిక సభ్యుడు



శ్రీ ముగతా వెంకటేశ్వర్లుగారు
ప్రముఖ నైతు

9981.

అనుబంధము

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు నుండి శ్రీ యన్. జి. రంగాగారు విడిపోయి కృషికార్‌లోక్‌పార్టీ స్థాపించినపుడు యీ గ్రామమునకూడ అద్దానిశాఖ యొకటి గ్రామసంఘముగ ఏర్పడినది. ఈగ్రామ కృషికార్ లోక్‌పార్టీ కార్యవర్గము:—

అధ్యక్షులు: శ్రీ నకిరికంటి వెంకటేశ్వర్లు

కార్యదర్శి: శ్రీ సామినేని రామకోటయ్య

కార్యవర్గసభ్యులు: సర్వశ్రీ 1. ఎఱ్ఱం క్రిష్ణయ్య, 2. కొత్త బ్రహ్మానందం, 3. కనగాల సత్యనారాయణ, 4. కనగాల పున్నయ్య, 5. మాదల వెంకయ్య, 6. నార్నె వెంకటగుర్నాథం, 7. చౌట వీరయ్య.

కృషికార్‌లోక్‌పార్టీ పక్షమున 1951 వ సంవత్సరమున శ్రీమతి భారతీదేవిరంగాగారు పార్లమెంటు ఎన్నికలో నిలిచి కాంగ్రెసుతో పోటీ చేసినప్పుడు గ్రామసంఘమువారు ఎన్నికల కార్యాలయము నేర్పాటు జేసికొని తీవ్రముగా పార్టీ అభ్యర్థి విజయమునకై కృషిచేసిరి. ఈ ఎన్నికల సమయమున శ్రీ రంగాగారుకూడవచ్చి బహిరంగ సభలం దుపన్యసించి ప్రచారము గావించిరి.

అదేసంవత్సరమున ఎసెంబ్లీ ఎన్నికలందు శ్రీ అడుసుమల్లి సూర్యనారాయణగారు యీ పార్టీ అభ్యర్థిగా నిలిచినప్పుడు ప్రచారము సల్పిరి. 1953 వ సంవత్సరమున ఈపార్టీ పక్షమున చందాలు వసూలు చేసి శ్రీ రంగాగారి విగ్రహమును వర్తక వ్యాపారములు జరుపబడు విపణివీధియందు ప్రతిష్ఠింప జేసిరి. కీ॥ శే॥ నకిరికంటి పుల్లయ్యగారి జ్ఞాపకార్థముగ కుమారులు నకరికంటి వెంకటేశ్వర్లు, రామకృష్ణయ్య, సుబ్బారావులు విగ్రహము ఖర్చు భరించిరి. ఆ విగ్రహ ఆవిష్కరణ, గౌరవనీయులైనఅప్పటి విద్యుచ్ఛక్తిమాత్యులు శ్రీ గౌతు లచ్చన్నగారిచే

గావింపబడెను. 1955 వ సంవత్సరమున యీపార్టీ రద్దుగావించబడి తిరిగి కాంగ్రెసులో విసీలమైనది.

కాంగ్రెసు సంస్థయందుగాని మరియు ఇతర సంస్థలందుగాని నియంతృత్వ ధోరణులు ప్రబలి ప్రజాస్వామిక పద్ధతులు లోపించినపుడు పరిపాలనా యంత్రాంగమునందు మార్పులు తీసికొనివచ్చుటకు తగు విధముగ కృషిచేసిన యువకులలో శ్రీ ఎర్రం కృష్ణయ్య ప్రధానముగ పేర్కొన దగిన వ్యక్తి.

భారతసేవకసమాజ్ పక్షమున 1963 సంవత్సరమున విజయవాడ తాలూకా గొల్లపూడి యందు కృష్ణాజిల్లా కన్వీనరు శ్రీ అక్కినేని భాస్కరరావుగారి ఆధ్వర్యమున స్వచ్ఛంద సేవాకార్యకర్తల శిక్షణ శిబిరము నిర్వహింపబడెను. అందు శ్రీ రేపాల మోహనరావు యీ గ్రామ పక్షమున ఏకైక ప్రతినిధిగ పాల్గొనెను. శ్రీ వణుకూరి సుబ్బారావు మొదలగువారలు వక్తలుగ నుండిరి.

వివిధ వర్ణములు - వంశములు - పూర్వీకులు

బ్రాహ్మణులు:—

•'ఆరువేలనాడు' అనబడు ప్రాంతము గుంటూరుజిల్లాలోని రేపల్లె తాలూకా భూభాగమైన పూర్వము వెలనాడు నందలి యొకభాగము. ఇద్దానికి షట్సహస్రదేశమనియుగూడ నందురు. వెలనాటి చోడులపరిపాలనలో నున్నది. ఆంధ్ర బ్రాహ్మణులలో నొకశాఖవారైన ఆర్వేల వియోగులు పూర్వము షట్సహస్రదేశము నందుండిరి. కనుక వీరికి ఆరువేలనాటి నియోగులు, ఆరువేల నియోగులు, ఆర్వేలవారు అను

• ఆంధ్రుల సంస్కృతి — ఖండవల్లి లక్ష్మీరంజనంగారిది.

పేళ్లు కలిగెను. నియోగులు వైదీకులు రెండుతెగలవారునూ చాలాపూర్వ మునుండి ఈగ్రామమున నుండినట్లు తెలియుచున్నది. నియోగుల యింటి పేరు ఈశ్వరప్రగడయైనను గ్రామనామమే స్థిరపడినది.

వీరివంశమునకు మూలపురుషుడు పద్మరాజు. వీరిగోత్రము కణ్వస. ఈయన కిరువురు కుమారులు. సుబ్బరాజు, వెంకమరాజు. సుబ్బరాజునకు మువ్వురు కుమారులు (1) ముత్తయ్య, (2) అచ్చయ్య (3) శేషయ్య.

ముత్తయ్యగారికి యిరువురు కుమారులు (1) పెద పిచ్చయ్య, (2) రంగయ్య. అచ్చయ్యగారి కుమారుడు చిన పిచ్చయ్య. శేషయ్య కుమారుడు వెంకట కృష్ణయ్య. పెద పిచ్చయ్యగారికి ఆరుగురు కుమారులు (1) అప్పయ్య (2) నరసింహ్యయ్య (3) గోపాలకృష్ణయ్య (4) సుబ్బయ్య (5) పట్టాభిరామయ్య (6) రామయ్య. చిన పిచ్చయ్య గారికి లక్ష్మీకాంతరావుగా రొక్కరే కుమారుడు. వెంకటమ్మ, సుబ్బమ్మ యిరువురు కుమార్తెలు గలరు.

అప్పయ్యగారి కుమారులు (1) వెంకట్రామనర్సయ్య (2) చక్రధరరావు, (3) జోగయ్య. చక్రధరరావుగారి దత్తపుత్రుడు చినవెంకటేశ్వరరావు. వెంకట్రామవర్సయ్యగారి కుమారుడు శీతారామయ్య. జోగయ్యగారికి సంతులేదు.

రెండవ కుదురునకు చెందిన లక్ష్మీకాంతరావుగారి దత్తపుత్రుడు బ్రహ్మానందరావు, మూడవకుదురు శేషయ్యగారికుమారుడు వెంకట కృష్ణయ్య. వారికుమారుడు శీతారామయ్య. వారికుమార్డు పురుషోత్తమరావు పురుషోత్తమరాపుగారి ప్రథమకుమారుడు "ఈ గ్రంథరచయిత". రెండవ కుమారుడు బ్రహ్మానందరావు కీర్తిశేషులైనారు. మూడవకుమారుడు శీతారామారావు, మొదటి కుదురునకు చెందిన రంగయ్యగారికి సంతతిలేదు.

పట్టాభిరామయ్యగారికుమారుడు జగన్నాథం కీర్తిశేషులైరి. మిగతావారెవరికి సంతతిలేదు.

నియోగులపేర్లలో పూర్వము 'రాజు' శబ్దముండుట గమనార్హము. వేంకటకృష్ణయ్యగారు భగవద్భక్తిపరుడు. శీతారామయ్యగారు ఘటనాఘటన సమర్థుడు. లౌకికప్రజ్ఞావంతుడు, గ్రామమున పెద్దభూస్వామి. వైదీకులలో భైరవభట్లరామశర్మగారి తండ్రి శోభనాద్రిగారు నలభీమపాకములు చేయగలదిట్ట. అనుముల దుర్గయ్యగారు వివాహ, ఉపనయనములు ఋణముగా చేయించగల శాస్త్రవేత్త. అనుముల ఆదినారాయణగారు మహాభక్తుడు. మహంకాళి నరసింహ్యయ్యగారు స్వయముగా నైవేద్యము చేయగలిగినశక్తివంతుడు. ఆరోజులలో సమీపముననున్న పెనుగంచిప్రోలు గ్రామమునందు వైదీకులలో తెలగాణ్యులు వెలనాడులు అనురెండుతెగలవారికి వైరుధ్యమెక్కువగనుండెడిది. ఆనాడు తెలగాణ్యులొక్కరే ఈ గ్రామమునందున్నందున దాని ప్రభావమిచ్చటకుపోకుట కాస్కారములేకపోయినది. ఇటీవల వెలనాటి కుటుంబమువాకొకరుయిచ్చటకువచ్చి స్థిరపడిరి. నలుబదిసంవత్సరముల క్రితము విరూపాక్ష శంకరాస్వామివారు ఈ గ్రామమునకు విచ్చేసినపుడు వారికి బిక్షనొసంగుటలో ముందెవరుచేయవలయునను సమస్యపై వైదీక నియోగులకు స్వల్ప భేధము పొడసూపినదికాని వెంటనే అది సమసిపోయినది. ఈ పీఠాధిపతి ఈ గ్రామములోని వైదికయువకులందరును తమ శిష్యబృందముగాచేర్చికొని కొంతకాలము పర్యటనచేసిరి. పూర్వమునుండియు వైదీక నియోగకుటుంబములవారు భేదాభిప్రాయములులేక మిక్కిలి ఐక్యతతో జీవించుచున్నారు. పూర్వ మీగ్రామమున వెలది రాజయ్య, నేదునూరి పురుషోత్తమరావు, మంత్రిప్రగడ గోపాలరావు అను నియోగు లుండిరి. ప్రస్తుతము వారి వంశమునకు చెందినవారెవరును యిచ్చటలేరు. శ్రీ నేదునూరి

పురుషో త్తమరావుగారి కుమారులు రాఘవరావు జగన్నాధరావుగారలు కారేపల్లి (తెలంగాణా) యందు స్థిరపడిరి. తెలంగాణా జాతీయోద్యమము లందు పాల్గొనిరి.

విశ్వబ్రాహ్మణులు :— వీరు పరాత్పర విశ్వకర్మ సంతతికి చెందిన వారు. వేదములలోని "విశ్వకర్మ దిశాంపతి సనఃపశూన్పాతు సోఽస్మాన్పాతు తస్మై నమః" అనుశ్రుతి శ్రీ విశ్వకర్మ భగవానుని గురించి చెప్పబడినది. ఈయన వంశీయులైన 1. మనుబ్రహ్మ సంతతి వారలు కమ్మరం, 2. మయబ్రహ్మ సంతతివారలు వడ్రంగము, 3. త్వష్టబ్రహ్మకుజెందినవారలు లోహశిల్పము, 4. శిల్పబ్రహ్మ అను యాయులు శిలాశిల్పము, 5. విశ్వజ్ఞ బ్రహ్మశాఖవారు స్వర్ణరజితలోహపు పనులను చేపట్టిరి. జీవసమాధియై గ్రామ గ్రామాన పూజింపబడుచున్న శ్రీ బ్రహ్మంగారు విశ్వబ్రాహ్మణులకి చెందినవారు. వీరిలో మహాశిల్పులు కలరు. సాంకేతిక ప్రజ్ఞాప్రావీణ్యులై నవారున్నారు.

ఈ గ్రామమున విశ్వబ్రాహ్మణులలో మొదటిగావచ్చి స్థిరపడిన వారు సానగగోత్రీకులైన తూములూరివారు. వీరి పూర్వీకులు గురవయ్య కోటయ్యలు కొమిరగ్రామమునుండి 1700 సంవత్సరప్రాంతమునవచ్చి వుండిరి. వీరి ననుసరించి కాశిగోత్రీకులైన వెలిశాలసుబ్బయ్య యల్లయ్యలు ముండ్లపాడునుండి 150 సంవత్సరములక్రితమువచ్చి వుండిరి. 1900 సంవత్సర ప్రాంతమున గుంటూరుజిల్లా మునగోడు గ్రామమునుండి ప్రత్నగోత్రీకుడైన చిట్టాపూరి వీరభద్రయ్యగారువచ్చిరి. 35 సంవత్స రములక్రితము తక్కెళ్ళపాడునుండి అభోనసగోత్రీకుడైన తుళ్ళూరి భద్రయ్య తెలంగాణా చిలుకూరినుండి హిమ్మాసుని గోత్రీకుడైన అనం తారపు జగన్నాథాచార్యులు యీ గ్రామమునకువచ్చిరి.

పైశ్యులు :— వీరి ఆరాధ్యదైవము కన్యకాపరమేశ్వరి. పశ్చిమ గోదావరిజిల్లా తణుకుతాలూకా పెనుగొండగ్రామమున నెలకొనివున్న కన్యకాపరమేశ్వరి దేవాలయము నీరికి ప్రధానయాత్రాస్థలము. పూర్వమీ గ్రామమున సుమారు రెండువందల యాబదిసంవత్సరములక్రితము స్థిరపడినపైశ్యులు ఉప్పలవారు. వీరిది తోటకులగోత్రము. వీరి పూర్వికులు వెంకయ్య గురుమూర్తులు. రెండవందల సంవత్సరములక్రితము నకరికంటివారిలో శంభుసెట్టి అను యాయన యిచ్చటికివచ్చిరి. వీరిది సూర్యకులగోత్రము. ఎచ్చటినుండివచ్చినది తెలియదు. వీరి ననుసరించి బుధనకులగోత్రీకులైన రేపాలవారు బంధురీత్యా యిచ్చటికిచేరిరి. వీరి పూర్వీకుడు రామయ్య. తరువాత నకరికంటివారి బంధురీత్యా వచ్చినవారు రెంటకులగోత్రీకులైన కొత్తవారు. గౌరవరమునుండి వీరి పూర్వీకుడు పుల్లయ్య యిచ్చటికివచ్చెను. పునగశిల గోత్రీకులైన గోళ్ళవారిలో గోవిందయ్య, రంగయ్య అనువారలు తెలంగాణా దర్శించెర్లనుండి సుమారు నూటయాబదిసంవత్సరములక్రితము వచ్చివుండిరి. యెనుబదిసంవత్సరములక్రితముబిళ్ళగోత్రీకులు చలవాదివిశ్వనాధంఅచ్చంపేటనుండివచ్చెను. బుధనకులగోత్రీకులు శివకోటివారువచ్చిరి. వీరి పూర్వీకుడు వీరయ్య అరువదిసంవత్సరములక్రితము తుమ్మేపల్లి బ్రహ్మయ్య, నవాబుపేట నుండి ఉప్పలవారి కిల్లిటముగవచ్చిరి. వీరిది తోటకులగోత్రము. పునగశిలగోత్రీకుడు చవటసుబ్బయ్య, మిధునకులగోత్రజుడు బీర్జాల నారాయణముక్త్యాలనుండి 25 సంవత్సరములక్రితమువచ్చిరి. పదిహేనుసంవత్సరములక్రితము మాషాంతకులగోత్రజుడు దేవరసెట్టి పూర్ణయ్య తెలంగాణా రఘునాధపాలెంనుండి పడిగశిలగోత్రజుడు డొంటుకూరి సుబ్బారావు తాడువాయినుండి యిచ్చటికివచ్చివుండిరి. రంగామంగమ్మకుటుంబము రావినూతలనుండి యీ గ్రామమువచ్చి యాబదిసంవత్సరములైనది.

కమ్మవారు :— ఈ గ్రామమునకు పెక్కూరు కమ్మవారు గుంటూరు మండలమునుండి వచ్చినటుల తెలియుచున్నది. ఆంధ్రరాష్ట్ర మధ్యభాగమైన గుంటూరు మండలము కమ్మవారికి పూర్వమునుండియు కేంద్రస్థానమై యున్నదనుట నిర్వివాదాంశమైయున్నది. ఆంధ్ర చోడ రాజుల కాలమున కర్మ రాష్ట్రమనునది కమ్మనాడుగ పిలుపబడినట్లు చరిత్రలు తెలుపుచున్నవి. • దుర్జయాన్యులగు కమ్మవారు కమ్మనాడున స్థావరమేర్పరచుకొని 14, 15 శతాబ్దములనాటి కాచుట్టుప్రక్కల సీమల హెచ్చుగా వ్యాపించి యా కాలపు ప్రసిద్ధరాజ వంశములవారగు చోడ చాళుక్య, హైహయ, రాష్ట్రికూట వంశీకులతో బంధుత్వములొనర్చి యొకేయొక జాతిగ వ్యవహరించి 15 వ శతాబ్దమునాటికి తమ ప్రత్యేకతను నిల్పుకొని కమ్మవారుగ ప్రసిద్ధివడసినట్లుగ తెలియవచ్చుచున్నది. శ్రీకృష్ణదేవరాయల కాలమునను కాకతీయ సామ్రాజ్యమునందును సేనానాయకులుగనుండిన వెలమ, కమ్మ, రెడ్డి, తెలగ తెగలవారు తమ బలపరాక్రమముల ప్రదర్శించి, తురుష్కుల దురాక్రమణ నెదుర్కొనుట దేశ రక్షణ హిందూమత సంరక్షణ గావించుటలో తమ ధన, మాన, ప్రాణములనొడ్డి భక్తి విశ్వాసములతో ఆ యా రాజన్యులకొల్చిరి. దేశభక్తి, రాజభక్తి పరాయణులుగ పేరెన్నికగన్న ధీశాలురు. కొండవీటిసీమలో మహమ్మదీయరాజు లాక్రమించినపుడు ముత్సద్దీలను పాలకుల కప్పగించిరి. కమ్మవారు సముత్దారు అను చౌదర్లుగవుండిరి. సముతులను పాలించుటకై దేశపాండ్యాలు దేశముఖులు, మజుందార్లను నాలుగు తరగతుల పాలకుల నియమించిరి. దేశపాండ్యాలు సముతులెక్కలనుంచు స్థల కరణములుగను మన్నెవారను దేశముఖులు మన్నెకావలిపనులు చేయుటకును చౌదర్లపై అధికారము సల్పువారలుగను మజుందార్లు వీరందరిపై

• కమ్మవారిచరిత్ర - కొత్త భావయ్యచౌదరి.

విషయములనుగ్రహించి నవాబునకు పంపు మధ్యస్థులుగనుండిరి. నాల్గవ పంతు శిస్తువసూలుచేయుట కధికారముగల వాడగుటంజేసి చౌదరి అను బిరుదు యేర్పడినట్లు కన్పట్టుచున్నది. వీరినిగురించి సమగ్రముగ ఇందు వ్రాయుట కవకాశములేదుగావున స్థూలముగ ప్రస్తావించితిని.

కమ్మవారు :—

వంశము	గోత్రము	పూర్వీకులు	ఏ ప్రాంతమునుండి ఈ గ్రామమునకు వచ్చినది.
1	2	3	4
సామివేని	వపనోళ్ళ	రమణప్ప, పేరప్ప	ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు
కోయ	మహారాష్ట్ర అనేమారిట్ల	కోటప్ప, శేషయ్య	నాగళ్ళ, గుంటూరు జిల్లా
నారెన	పులిచెర్ల	మంగయ్య, కిష్టయ్య	ఉన్నవ పాలపర్తి గుంటూరు జిల్లా
మానుకొండ	తాళ్ళూరి	ముత్తయ్య, పిచ్చన్న, శేషు. కసుకుర్తి వారి బంధురీత్యా వచ్చిరి.	నవాబుపేట
కనగాల	చంద్రూళ్ళ	నరసింహులు, కోటయ్య, లక్ష్మయ్య	తమ్మర, తెలంగాణా
కక్కెర	గోగునాళ్ళ	ఉల్లయ్య, బొల్లయ్య, పెదబసవయ్య, చినబసవయ్య. బాలబసవయ్య	పసుమర్తి, గుంటూరు జిల్లా

1	2	3	4
చిన్నం	తాటిపాళ్ళ	జగ్గయ్య, లక్ష్మయ్య- నెల్లెంవారిబంధురీత్యావచ్చిరి.	ప్రత్తిపాడు
సాతులూరి	చంద్రూళ్ళ	పేరయ్య-చిన్నం,నెల్లెం వారి బంధురీత్యా వచ్చిరి.	నల్లగొండ జిల్లా
గడుపూడి	వల్లుట్ల	నరసయ్య. సిద్దయ్య	చందర్లపాడు
కసుకుర్తి	ఇప్పర్ల	నాగన్న,చినవెంకు,వెం కటాద్రి, రమణప్ప	గుంటూరు జిల్లా
కరి	చెన్నూళ్ళ	సుబ్బన్న, నాగులు, వెంకటస్వామి	—
నలబోతు	వల్లుట్ల, ముసునూళ్ళ	వెంకయ్య, బాలయ్య వీరికి వెలమనీడు మూల పురుషుడు	మోవులూరు
క్రొత్తపల్లి	చంద్రూళ్ళ	చలమయ్య,ముత్తయ్య	—
కన్నెటి	చెరుకునూళ్ళ	వీరయ్య, పేరయ్య	లింగాలపేట
కాకుమాను	యనమదల	చెంచు అనే చెంచయ్య	కాకుమాను గుంటూరు జిల్లా
ముగతా	చంద్రూళ్ళ	వెంకయ్య, అమ్మయ్య, సుబ్బయ్య, అప్పయ్య, ముత్తయ్య.అక్కయ్య	
నెల్లెం	పన్నగిరి	వెంకన్న, లింగయ్య	కుంటుమద్ది
మాదల	గొలుసునీళ్ళ	నరసయ్య,(పానకాల పరంధామయ్య. వెంకటస్వామి, రామయ్య	ముష్టికుంటయ్య) తిరువూరు తాలూకా

1	2	3	4
ఎర్రం లేక	అయోధ్య	వెంకయ్య, రంగయ్య,	బాణాపురం
యర్రా		కిష్టన్న	తెలంగాణా
వీరగంధం	దాసూళ్ళ	లక్ష్ముడు	—
అంచా	తాడిపాళ్ళ	పరమయ్య	
యెలమ	చంద్రూళ్ళ	వెంకన్న	
ఆలా	—	వెంకయ్య, కోటయ్య	
వడ్లెలి	పేపాళ్ళ	నారాయణ	—
శింగు	పిల్లుట్ల	ముత్తయ్య	పెదమండవ
			తెలంగాణా
మాగంటి	పాలతుగు	సత్యనారాయణ	చెవిటికల్లు
ఆడుసుమల్లి	నాదెళ్ళ	కోటయ్య	సత్తెనపల్లి
ముంద్రా	ఏటిపుల్లోరి	వెంకన్న	గుంటూరు జిల్లా
కొత్త	వెంపళ్ళ	రామయ్య	—

జమ్ముల. జంపాని. దొడ్డా, లావు, బొజ్జా వారలు ఈ గ్రామము వదలి వెళ్ళినారు.

రెడ్లు :—

1	2	3	4
దేవరపల్లి	మల్లెనీల	వరసయ్య, రామయ్య,	ఉల్వపాళ్ళ
		లక్ష్మీనారాయణ	గుంటూరు జిల్లా
పండిటి	—	పాపిరెడ్డి, నరసయ్య	—

తెలగాలు :—

నారసాని	పసుపునీల	లక్ష్మయ్య, నరసింహ్యం	నవాబుపేట
పాలంకి	పాలవెల్లి	వెంకయ్య	—
ఐమ్ము	భండారు	కోటప్ప, యల్లమంద	గ్రామం విడిచి వెళ్ళిరి

1	2	3	4
దార్ల	భండారు	కిష్టమ్మ	అంబిడిపూడి గుంటూరు జిల్లా
పెద్దినీడి	—	బంగారు	—
గట్టు	చెరుకుసూళ్ళ	గోపాల్ల	—
బింగారపు	—	శేషు	చామర్తి

సాతానీ :-

ముత్తవరపు	రామానుజ	లక్ష్మణస్వామి	కలకోట తెలంగాణా
తిరునఘరి	అచ్యుత	ఆప్పయ్య, అచ్చయ్య	పూర్వంనుండి ఈ గ్రామ వాసులే
సింహాద్రి	రామానుజ	శీనయ్య	గుంటూరు జిల్లా
తాళ్ళూరి	—	కిష్టయ్య	కలకోట తెలంగాణా

మోరు :- (శివారాధకులు)

కోడగంటి	భారద్వాజస వైద్యుడు, కాటిపాపల గురువు)	రామకోటిలింగం (భూత	తెలంగాణా గ్రామమున జబ్బులు వచ్చినపుడు గ్రామాధికారులు ర ప్పించేవారు.
పెలదియేని	రామానుజ	కోటిలింగము	అనాసాగరం

సాలీలు :—

గుగిళ్ళ	మార్కండేయ	పుల్లయ్య	పూర్వము నుండి వున్నారు.
కొండా	మార్కండేయ	రామలింగము.పుల్లయ్య కు బంధురీత్యావచ్చినాడు	దెందుకూరు తెలంగాణా
తాటి	మార్కండేయ	సత్యనారాయణ ఇటీవల వచ్చినాడు	తాళ్ళూరు

కుమ్మరులు :-

1	2	3	4
కోడూరి	ధర్మపురి	గురప్ప- బాడిశవారి బంధురీత్యా వచ్చినాడు	జయంతి
బాడిశ	కాశినూళ్ల	అప్పయ్య, లింగప్ప	పూర్వంనుండి ఈ గ్రామమున ఉన్నవారు
సుంగెపు	పసుపునూళ్ల	నరసయ్య- లింగప్పకు ఇల్లిటంగా వచ్చినాడు	
కాదారపు	పసుపునూళ్ల	కోటయ్య, బసవయ్య	గుంటూరు జిల్లా
మోదెల	మైలవరపు	రామయ్య- కొలిపాక లక్ష్మమయ్య బంధురీత్యా వచ్చినాడు	జుజ్జూరు
రత్నాపురపు	పసుపునూళ్ల	బాలప్ప, వీరప్ప	

ముతరాచు లేక ముదిరాజు :-

బింతకాయల	వెంకయ్య, చినవీరయ్య	
బోయిన	అంకయ్య, కోటయ్య, నాయుడయ్య	
పేల్పూరి	అప్పయ్య మనుమడు సీతారామయ్య	

వడ్డెర్లు :-

పేపుల	పేవకాయ	గురవయ్య, కాటయ్య
గుంజి	బాలయ్య	చిల్లకలు
మక్కెళ్ల	దాసు	అనంతారం గుంటూరు జిల్లా
బండి	కోటయ్య- వీరికి ఇలవేలుపు 'పెద దేవర'	అనిగళ్ల పాడు

1	2	3	4
	చాకిలి :—		
పూసపాటి కోడి	పసుపునీళ్ల ..	ఎర్రయ్య, కిష్టయ్య లచ్చయ్య– కిష్టయ్య చెల్లెలు బాలమ్మకు ఇల్లిటం	పూర్వంనుంచి ఉండిరి
గుగిళ		కోటయ్య, కోటయ్య, చెంచు	
పెదరాచకొండ		లింగయ్య	
చినరాచకొండ		వెంకటేశం, యల్లమంద	
పెదగూడెపు		కోటయ్య, సాకంగయ్య	
చినగూడెపు		లక్ష్మయ్య	
తులసి		కోటయ్య	మలకాపురం
లింగగిరి		వెంకయ్య, యల్లమంద	
వల్లంకొండ		పుల్లయ్య – లింగగిరి వెంకయ్యకు ఇల్లిటం	పాతర్లపాడు
మామిడాల		గురవయ్య– ఇల్లిటము వచ్చినాడు	గుండబోయినపాలెం
బలుగూరి		కోటయ్య	ముప్పాళ్ల
గోనెల		వీరయ్య	ఐతవరము
దేవరకొండ		గోపయ్య	జుజూపు
	గౌడ :—		
గాలి		సోమయ్య	
కోసూరి	కమండిలీ	కిష్టమ్మ– సోమయ్యకు ఇల్లిటము	చింతలపాడు
పన్నెం		రోశన్న	గిద్దలూరు
శేషగాని		యలగొండ– రోశన్న కుటుంబమరది	గుంటూరు జిల్లా గిద్దలూరు
కాపాని		రామయ్య	కాప్పుగల్లు

1 2 3 4

యా నా ది :—

తలపల	యల్లమంద అనే చన్నాదాసు	నవాబుపేట
కొమరగిరి	కోటప్ప కుమార్తు రా గంద్రాయి మయ్య, వెంకయ్య	

నాటికి నేటికి నాగరికతలో వచ్చిన మార్పును తెలియజేయ నుద్దే శించి పూర్వము రికార్డుల దాఖలా పుండిన పేర్లు యథాతథముగ ఉదహ రించడమైనది. మట్టా, లంకెల, నల్లపాటి, బెజవాడ, నరమాల, బూదాటి ఇంటిపేర్లుగల రెడ్లు ఈ గ్రామము విడిచి వెళ్ళినారు.

ఈ గ్రామములోని ఉన్నత విద్యాధికులు

1. శ్రీ చిట్టూరి నాగభూషణాచార్యులు B. A., B. Ed., (ప్రథమ పట్టభద్రుడు)
2. శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావు ఇంటర్‌మీడియట్ ద్వితీయుండు.
3. శ్రీ కొణకంచి మార్కండేశ్వరరావు, B. Sc., M A.,
4. శ్రీ మహంకాళి వెంకట్రామయ్య L. M, E.
5. శ్రీ కొణకంచి విశ్వనాధరావు M Com L L B C A I I B
6. శ్రీ చిట్టూరి రాధాకృష్ణమూర్తి M Sc M B B S M S
7. శ్రీమతి చిట్టూరి వాగసరస్వతి M A (Music)
8. శ్రీ చిట్టూరి శివరామకృష్ణ B A L L B. P G D L, D S S,
9. శ్రీ కొణకంచి మురళీకృష్ణారావు B Sc B J
10. శ్రీ చిన్నం చక్రధరరావు L E E
11. శ్రీ కొత్తపల్లి శేషగిరిరావు L E E

12. శ్రీ చిట్టూరి శ్రీరామచంద్రమూ రి **E Sc B Ed**
13. శ్రీ చిట్టూరి శివశంకరశాస్త్రి **B Sc**
14. శ్రీ శివకోటి పిచ్చయ్య **M. Sc.,**
15. శ్రీ కైవారం వెంకట్రామశాస్త్రి **B Sc.,**
16. శ్రీ సేగు మల్లారావు **M Sc**
17. శ్రీ సాతులూరి వీరభద్రరావు **B A**
18. శ్రీ తుమ్మేపల్లి విశ్వనాధం **B Com**
19. శ్రీ కొత్త వి. ఆర్. యన్. యల్. ప్రసాద్ **M A (L L B)**
20. శ్రీ తుమ్మేపల్లి బ్రహ్మానందం **B Sc**
21. శ్రీ షేక్ గఫూర్‌సాహెబ్ **L E (Textile)**
22. శ్రీ షేక్ రఫిఅహమ్మద్‌కిద్వాయ్ **D (Pharmacy)**

ఇంటర్‌మీడియట్. యస్. యస్. యల్. సి. యస్. యస్. సి. ప్యాసైనవారలు నలుబదిమందికలరు.

పైన వివరించినవారిలో కొందరు ఉన్నతోద్యోగులుగ పనిచేయు చున్నారు.

రామాలయమునకు భక్తులు సమర్పించిన అలంకరణలు-పరికరములు

విలువ	వివరములు	ఇచ్చినవారు
1 రు 500-00	కానుకల హుండి	తల్లి మహాలక్ష్మమ్మ తండ్రి పుల్లయ్యగార్ల సంస్మరణార్థము, కుమారులు సర్వశ్రీ నకరికంటి వెంకటేశ్వర్లు, రామకృష్ణయ్య, సుబ్బారావుగారలు

వెలువ	వివరములు	ఇచ్చినవారు
2 350_00	బంగారుబొట్లు సీతా రామచంద్ర మూల విరాట్ మూర్తులకు	శ్రీ కొణకంచి చినవెంకటేశ్వర రావు, వీరి ధర్మపత్ని సరస్వతమ్మ గారలు.
3 325_00	గర్భాలయ విద్యు ద్దీపాలంకరణము	శ్రీ ముగతా వెంకటప్పయ్యగారు
4 75_00	చామరం (వింజామ రం) బంగారుబొట్లు	శ్రీమతి కొణకంచి సేతుసావిత్రి కమలమ్మగారు
5 58_00	ఉత్సవమూర్తులకు శ్రీరామచంద్రమూర్తి	శ్రీమతి కొణకంచి సేతుసావిత్రి కమలమ్మగారు
6 58_00	లక్ష్మణమూర్తి	శ్రీ చిట్టూరి శ్రీరామచంద్ర మూర్తిగారు
7 58_00	సీతాదేవి	శ్రీ గోళ్ళ రంగయ్యగారు
8 58_00	స్టీలుపలహారపళ్లెము	శ్రీ పి. ఉమామహేశ్వరరావుగారు
9 58_00	తీర్థపుబిందె-పళ్లెము ఇత్తడిది	కీ॥ శే॥ పసుమర్తి అప్పయ్యశాస్త్రి గారు
10 200_00	రజితకిరీటములు బంగారుగిల్టు వేయ బడినవి.	
11 210_00	శ్రీరామచంద్రమూర్తి	నకరికంటి కుసుమాంబగారు (భర్త బంగారయ్య)
12 210_00	సీతాదేవి	అనుముల సీతారావమ్మగారు (భర్త రామగోవిందశర్మ)
13 210_00	లక్ష్మణమూర్తి	అప్పన కాంతమ్మగారు (భర్త వైకుంఠము)

ఈ గ్రంథ ముద్రణకు విరాళములొసంగిన ఔదార్యవంతులు

1. శ్రీ సాతులూరి రాఘవయ్యగారు రూ. 501
(తల్లి నరసమ్మగారి సంస్మరణార్థము)

రూ. 116 విరాళమిచ్చినవారు

1. శ్రీ కాకుమాను రామకోటేశ్వరరావుగారు
2. శ్రీ కనగాల పున్నయ్యగారు
3. శ్రీ ముగతా జానకిరామయ్యగారు
4. శ్రీ నకిరికంటి విశ్వనాథంగారు
5. శ్రీ దేవరపల్లి సత్యనారాయణగారు
6. శ్రీ కనగాల సత్యన్నారాయణగారు
7. శ్రీ నకిరికంటి బంగారయ్యగారు
8. శ్రీ కోయ రంగనాయకులుగారు
9. శ్రీ శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగారు
10. శ్రీ వలబోతు లక్ష్మీనరసింహారావుగారు
11. శ్రీ ముగతా హనుమయ్యగారు
12. శ్రీ చలవాది వెంకటసుబ్బయ్యగారు
13. శ్రీ మానుకొండ నారాయణగారు
14. శ్రీ శివకోటి వెంకటగుర్నాథంగారు
15. శ్రీ కనగాల వెంకటేశ్వర్లుగారు
16. శ్రీ చిన్నం చక్రధరరావుగారు
(తండ్రి వెంకటప్పయ్యగారి గౌరవార్థము)

17. శ్రీ చిట్టావూరి నాగభూషణాచార్యులుగారు
8. శ్రీ కె. నరసింహాచార్యులుగారు
19. శ్రీ డా॥ కైవారం హరిగోపాలకృష్ణమూర్తిగారు
20. శ్రీ ముగతా వెంకటేశ్వర్లుగారు
21. శ్రీ వల్లూరిపల్లి తాతారావుగారు
22. శ్రీ చిన్నం చెన్నయ్యగారు
23. శ్రీ నెల్టెం అనంతరామయ్యగారు
24. శ్రీ సామినేని రామకోటయ్యగారు
25. శ్రీ కొత్తా బ్రహ్మానందంగారు

రూ. 58 ఇచ్చినవారు

1. శ్రీ కాకుమాను లక్ష్మీనారాయణగారు
2. శ్రీ నార్నె వెంకటగురునాధంగారు
3. శ్రీ కాకుమాను వీరయ్య, చౌదరయ్యగారలు

(తండ్రి కీ॥ శే॥ కాకుమాను లక్ష్మీనారాయణ సంస్మరణార్థము)

రూ. 25 ఇచ్చినవారు

1. శ్రీ షేక్ మీరాసాహెబ్‌గారు, (తండ్రి బాపన్‌సాహెబ్)
2. శ్రీ షేక్ ఆదంసాహెబ్, (తండ్రి దస్తగిరిసాహెబ్)

దాన ధర్మములు (అనుబంధము)

చర్చి అభివృద్ధి నిమిత్తం – ధర్మంచేసినవారు

రు 200/– లు శ్రీ మొండితోక ధర్మయ్య **Instructor I. T. I.**

రు 100/– లు గౌ॥ డాక్టర్ **Ch.** దేవానందరావు, మంత్రివరేణ్యులు.

రు 200/– లు శ్రీ పి. జాకబ్, హైదరాబాదు.

అల్వీన్ మెటల్ వర్క్స్ – టెక్నీషియన్

రు 100/– లు శ్రీ ప్రభుదాస్ **Instructor I. T. I.**

ద్వారా సేకరించబడినది.

బావులు

(1) గ్రామ పొలిమేరలలో దక్షిణ భాగమున చలమలవాగు సమీపమున బెల్లంకొండవారిపాలెంనకు పోవు మార్గమధ్యమున ప్రయాణీకుల సౌకర్యముకొరకు మంచివీళ్ళ బావిని త్రవ్వించిన ధార్మికుడు కీ॥ శే॥ మానుకొండ నరసింహ్యం తన తండ్రి కీ॥ శే॥ శేషయ్య స్మారకచిహ్నముగ – (1943).

(2) 1966 సంవత్సరమందు ముండ్లపాడునకుపోవుమార్గమున ప్రయాణికుల సౌకర్యార్థము, శ్రీ కక్కెర నరసయ్యగారు ధర్మంగాయిచ్చిన యం 0–10 సెంట్లభూమియందు, గ్రామస్తుల విరాళముల సహాయమున శ్రీ సామ్లనేని రామకోటయ్య కృషిమూలమున సిమెంటు వరలతో మంచినీటిబావి నిర్మాణము గావింపబడెను.

ఈ రెండుబావులు ఎడారి ప్రదేశములందుండుటచే పాంథులకెంతేని యుపయుక్తముగనున్నవి. ఇట్టి సద్ధర్మములు గావించినవారలు చిరస్మరణీయులు.

(చేర్పులు)

రు 25/– లు యిచ్చినవారు.

శ్రీ మొండితోక ధర్మయ్య **Instructor I, T. I,**

విద్యాధికులు

శ్రీ పెద్దినీడి రామకోటేశ్వరరావు **B. A., B. Ed.,**

206

ఈ గ్రంథ రచన కుపకరించిన గ్రంథముల పట్టిక

(BIBLIOGRAPHY)

1 ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి i ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం M. A,,

ii ఖండవల్లి బాలేందుశేఖరంMA

2 ఆంధ్రుల చరిత్ర – చిలుకూరి నారాయణరావు

3 ఘంటసాల చరిత్ర – గొట్టిపాటి వెంకటసుబ్బయ్య

4 కొతరం చరిత్ర – తాళ్లూరి మంగపతిరావు

5 ఆంధ్రులు – చరిత్ర – నేలటూరి వెంకటరమణయ్య

6 కమ్మవారి చరిత్ర – కొత్త భావయ్యచౌదరి

7 ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర – వీటుకూరి బలరామమూర్తి

8 విస్మృత ఆంధ్ర నాయకుల చరిత్ర – కొడాలి లక్ష్మీనారాయణ B A

9 1868 సెటిల్‌మెంటు రిజిష్టరు

10 శిలాశాసనముల రిపోర్టులు

11 "సుజ్ఞానప్రద" లిఖిత మాస పత్రికలు

12 వాసిరెడ్డీయము – అమరవాది రామకవి

13 Kristna District Manual - Mackenzie

14 Glorious Thoughts of Jawaharlal Nehrue

15 Archaological Survey of Southern India Robert Sewell

16 The ruling chiefs - Nobles and Zamindars of India, Vols I & II A Vadivelu

తప్పొప్పుల పట్టిక


పేజి	పంక్తి	తప్పు	ఒప్పు
7	23	వ్యాఖ్యానము	వ్యాఖ్యానము
12	11, 12	కబ్బిమ	కుబ్బిమ
35	17	ప్రతిష్ఠ	ప్రతిష్ఠ
48	7	ప్రతిషించి	ప్రతిష్ఠించి
52	8	లున్నటు	లున్నట్లు
64	6	మావము	మాసము
65	9	చలపల	చలపలి
65	15	రామగోవింత	రామగోవింద
69	3	అష్టైశ్యర్య	అష్టైశ్వర్య
73	5	ఖదరు	ఖద్దరు
74	21	కాగ్రెసు	కాంగ్రెసు
79	4	ఖారము	ఖారము
78	15	బాబూజీ	బాపుజీ
79	6	ఖారము	ఖారము
81	21	పతులు	పంతులు
84	12	సవత్సర	సంవత్సర
96	17	వ్యక్తిగత	వక్తృత్వ
105	11	దూడెపు	గూడెపు
105	10	యేసోజు	యేసోబు
106	15	వ్యవపాయము	వ్యవసాయము
107	13	పంఘ	సంఘ
108	20	దు-లరో	దు-లతో
135	15	యేలం	వేలం
139	1	సానిక	స్థానిక
140	20	గ్రహముగా	గృహముగా


BCi



AQUA103B109

BCi





మణిపాల్ ఫౌండేషన్ పుస్తకాల పంపిణీవాహిక

పుస్తకం సంఖ్య	AOUA103B109
పుస్తకం పేరు	కొలకంటి చంద్ర
తారీఖు	31 December 2025
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	265
పెద్ద పైజా పేజీలు	NIL
ఖాళీ పేజీలు	C, B, D
లేని పేజీలు	NO
తయారు చేసినది	Bhagyadevi, Kudithyadi (Village Assistant)
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	a Gond

2 పేజీ = D, 66

126B, 134B

206

186B/212B